


# మనసులో మాట


KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక





ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక:66:- ఆదివారం 19 అక్టోబర్ 2025:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు21:- వెలరూ/ 7-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్

## ఉద్యోగులకు




# దీపావళి కానుక

- ఉద్యోగ సంఘాలతో సీఎం చంద్రబాబు చర్చల అనంతరం 1 డీఏ ప్రకటన
- నవంబరు 1 తేదీ నుంచి అమలయ్యేలా డీఏ చెల్లింపు
- పోలీసులకూ 2 విడతల్లో 1 సరెండర్ లీవ్ చెల్లింపు
- హెల్త్ కార్డుల పూర్తి స్థాయి అమలుకు 60 రోజుల్లోగా పరిష్కారంఉద్యోగుల చెల్లింపులకు ఇది ఆరంభమే
- పీఆర్సీ విషయం నేను చూసుకుంటా
- రాష్ట్రాభివృద్ధి యజ్ఞంలో ఉద్యోగులూ భాగస్వాములే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**అమరావతి, అక్టోబర్ 18 (మనసులో మాట) :** దీపావళి పండుగ వేళ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు డీఏ కానుక అందించింది. నవంబరు 1 నుంచి పెంచిన డీఏ చెల్లించనున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. శనివారం సీఎం క్యాంపు కార్యాలయంలో ఉద్యోగ సంఘాలు, మంత్రివర్గ ఉపసంఘంతో భేటీ అనంతరం ముఖ్యమంత్రి ఈ ప్రకటన చేశారు. దీనికి ప్రతీ నెలా రూ.160 కోట్ల వ్యయం అవుతుందని సీఎం వెల్లడించారు. దీనిపై ముఖ్యమంత్రి మాట్లాడుతూ "పోలీసులకు సరెండర్ లీవుల్లో ఒక ఇంస్టాల్ మెంట్ క్లియర్ చేస్తాం. 2 విడతల్లో ఈ చెల్లింపులు చేస్తాం. ఈ ఏడాది నవంబరులో ఒక విడత, 2026 జనవరిలో మరో విడతను చెల్లిస్తాం. 1 సరెండర్ లీవ్ చెల్లింపుల నిమిత్తం రూ.210 కోట్లు వ్యయం అవుతుంది. ఉద్యోగుల హెల్త్ కార్డు పూర్తి స్థాయిలో అమల్లో ఉన్న ఇబ్బందులను పరిష్కరిస్తాం. దీన్ని 60 రోజుల్లోగా పూర్తి చేసేలా కెబినెట్ సబ్ కమిటీ చర్యలు తీసుకుంటుంది. 180 రోజుల చైల్డ్ కేర్ లీవ్స్ రిటైర్మెంట్ వరకు వినియోగించుకునే అవకాశం కల్పిస్తాం. చైల్డ్ కేర్ లీవ్స్ వినియోగంలో వయోపరిమితి లేదు. ఆర్టీసీ ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న ప్రమోషన్లు క్లియర్ చేస్తాం. ఉద్యోగ సంఘాల భవనాలకు చెందిన ప్రాపర్టీ ట్యాక్స్ మాఫీ

మిగతా 2

## మావోయిస్టు

# విముక్త భారత్

- త్వరలోనే అది నిజం చేస్తాం..
- ఒకప్పుడు 125 జిల్లాల్లో.. ఇప్పుడు 11 జిల్లాలకే పరిమితం
- మూడు రోజుల్లో 303 మంది లొంగుబాటు
- ఎన్డీటీవీ వరల్డ్ సమ్మిట్‌లో ప్రధాని నరేంద్ర మోదీ



2

# సర్కార్‌కు చెడ్డపేరు తేవొద్దు



- ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులపై నిర్లక్ష్యం సహించం
- రెండేళ్లునా కొందరు అధికారుల పనితీరులో మార్పు రాలేదు
- ఇప్పటికైనా అలసత్వం వీడాలి

2

## ఎంపీల క్వార్టర్స్‌లో

# అగ్నిప్రమాదం

- పలువురికి అస్వస్థత.. తప్పిన ప్రాణాపాయం
- ఢిల్లీలోని పార్లమెంట్ హౌస్ సమీపంలో ఘటన
- మంటలు అదుపులోకి రావడంతో ఊపిరి పీల్చుకున్న యంత్రాంగం



2

# బీసీ బంద్ సక్సెస్!

- రిజర్వేషన్లు ఇవ్వాలని నినదించిన బీసీ సంఘాలు
- కదంతొక్కిన రాజకీయ పార్టీలు
- డిపోలకే పరిమితమైన బస్సులు
- స్తంభించిన ప్రజారవాణా
- స్వచ్ఛందంగా వాణిజ్య కేంద్రాలు, దుకాణాల మూసివేత
- సకల జనుల సమ్మెను తలపిస్తూ సబ్బండ వర్ణాల మద్దతు



2

# జీఎస్టీ 2.0 ధమాకా



- దేశవ్యాప్తంగా బచత్ ఉత్సవ్
- జీఎస్టీ సంస్కరణలతో సత్ఫలితాలు
- ఎలక్ట్రానిక్, ఆటోమొబైల్ రంగాల్లో కొనుగోళ్ల జోష్
- కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్
- 'ధన్తేరాస్' ఉత్సవం సందర్భంగా న్యూఢిల్లీలో మీడియా సమావేశం

**న్యూఢిల్లీ, అక్టోబర్ 18 (మనసులో మాట) :** జీఎస్టీపై గత నెల 22న ఎన్డీయే ప్రభుత్వం తీసుకువచ్చిన '2.' సంస్కరణలతో దేశవ్యాప్తంగా వినియోగదారుల కొనుగోలుశక్తి పెరిగిందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ప్రజలు ఊహించిన దానికంటే పన్నులు తగ్గడంతో ఇప్పుడు దేశవ్యాప్తంగా బచత్ ఉత్స వం నడుస్తుందని, ఎక్కడ చూసినా పండుగ వాతావరణం కనిపిస్తుందని పేర్కొనారు. ధన్తేరాస్ ఉత్సవం సందర్భంగా శనివారం కేంద్రమంత్రులు పియూష్

మిగతా 2

## చైనా, భారత్ నేతృత్వంలో మెరుగైన

# అంతర్జాతీయ పాలనా వ్యవస్థ !



**న్యూఢిల్లీ అక్టోబర్ 18 (మనసులో మాట)** :భారత్, చైనాల మధ్య దౌత్య సంబంధాలు ఏర్ప డి ఈ ఏడాదితో 75 ఏళ్ళు పూర్తయ్యాయి. మరోవైపు ఐక్యరాజ్య సమితి కూడా 80 వసంతాలు పూర్తి చేసుకుంది. ఈ నేపథ్యంలో ఏకపక్షవాదం, ఆధిపత్యం, శతృత్వాలతో నిండ పో యిన అంతర్జాతీయ పాలనా వ్యవస్థలో సంస్క రణలు తీసుకురావాల్సిన అవసం ముందని ఆసియాలోనే అతిపెద్ద దేశాలుగా చైనా, భారత్‌లు

మిగతా 2

# తొలి విడత బ్రహ్మోస్ క్షిపణి బ్యాచ్ ప్రారంభం

- లక్నోలో బ్రహ్మోస్ ఏరోస్పేస్ యూనిట్‌ను సందర్శించిన కేంద్రమంత్రి
- ఆపరేషన్ సిందూర్ ట్రైలర్ మాత్రమేనన్న రాజ్‌నాథ్ సింగ్
- భారత్ క్షిపణి సామర్థ్యాల నుంచి పాక్ తప్పించుకోలేదని వ్యాఖ్య

**న్యూఢిల్లీ,అక్టోబర్ 18 (మనసులో మాట) :** సైన్యం అమ్ములపొదిలో మరికొన్ని బ్రహ్మోస్ క్షిపణులు చేరాయి. భారతదేశ రక్షణ తయారీ డ్రైవ్‌లో ఒక ప్రధాన మైలురాయిని సూచిస్తూ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ శనివారం లక్నోలోని బ్రహ్మోస్ ఇంటిగ్రేషన్

మిగతా 2




## రూ.7,910 కోట్లతో

# జల్ జీవన్ మిషన్ పనులు



**అమరావతి,అక్టోబర్ 18 (మనసులో మాట) :** రాష్ట్రంలో ప్రతి ఇంటికీ తాగునీరు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. జల్‌జీవన్ మిషన్ పనులపై ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామన్నారు. తొలిసారి గ్రామీణ తాగునీటి సరఫరా విభాగం సిబ్బందికి శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రూ.7,910 కోట్లతో జల్ జీవన్ పనులకు శ్రీకారం చుట్టినట్లు పవన్ వివరించారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు.

## ఇంజెక్షన్ ఖరీదు

# రూ.16 కోట్లు..

- అరుదైన వ్యాధితో బాధపడుతున్న చిన్నారి
- 18 నెలల జ్వాయన్ కు ఎస్ఎంఏ సమస్య
- మంగళగిరి సెయింట్ ఫ్రాన్సిస్
- హై స్కూల్ 4 లక్ష రూపాయలు అందజేత..
- ప్రభుత్వం, దాతలు ఆదుకోవాలని తల్లిదండ్రుల విజ్ఞప్తి



**మంగళగిరి అక్టోబర్ 18 (మనసులో మాట) :** పట్టణంలోని సెయింట్ ఫ్రాన్సిస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో శనివారం జరిగిన కార్యక్రమంలో నాలుగు లక్షల రూపాయలు చెక్కును అందజేశారు. పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి మూడున్నర లక్షల రూపాయలు వసూలు చేయగా, స్కూల్ యాజమాన్యం 50 వేల రూపాయలు కలిపి నాలుగు లక్షల రూపాయల చెక్కును షేక్ యాసిన్ కు అందజేశారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ కెవి ఫ్రాన్సిస్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయురాలు దసరా

మిగతా 2

## నేటి నుంచి 24 వరకు

# ఆస్ట్రేలియాకు మంత్రి లోకేశ్ పర్యటన

- వర్సిటీల్లో అధునాతన బోధనపై అధ్యయనం
- సీఫుడ్ ఇండస్ట్రీ ఆఫ్ ఆస్ట్రేలియా ప్రతినిధులతో భేటీ
- సీఐఐ భాగస్వామ్య సదస్సుపై రోడ్‌షో నిర్వహణ



2

## పీజీ వైద్య విద్యలో

# కొత్తగా 106 సీట్లు

- పాత ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 46, కొత్త వాటిల్లో 60 సీట్లు
- మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి



2


DR.K.ATCHUTA RAO MANAGING DIRECTOR

KANCHARLA MEDIA GROUP
BEYOND MEDIA, INTO HEARTS

KTV NEWS | KTV ENTERTAINMENT | K OTT | మనసులో మాట | SSLS creations | KANCHARLA MEDIA | K SPOT NEWS

సంబంధిత ఉద్యోగాలు

- మార్కెటింగ్ టీమ్ లీడర్స్
- మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్
- జిల్లా బ్యూరోలు
- స్టాఫ్ రిపోర్టర్‌లు
- స్ట్రింగర్స్/రూరల్ రిపోర్టర్స్
- సర్క్యులేషన్ ఇంచార్జ్ లు
- డిటిపి ఆపరేటర్స్
- సబ్ ఎడిటర్స్
- డెస్క్ ఇంచార్జ్ లు
- యాడ్ డిజైనర్స్
- కంటెంట్ రైటర్స్
- యాంకర్స్ / న్యూస్ ప్రెజెంటర్స్
- ప్రోగ్రామ్ మేనేజర్ లు
- వీడియో ఎడిటర్స్
- వీడియో గ్రాఫర్స్
- అకౌంటెంట్
- రిసెప్షనిస్ట్
- ఆఫీసు బాయ్స్

విశాఖపట్నం, విజయనగరం మరియు శ్రీకాకుళం జిల్లాలకు, ఆ జిల్లాలలోని మండలాలకు

- అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత - కొత్తవారికి అవకాశం
- స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వబడును
- జీతం : రూ.10, 000/- నుండి 40, 000/- లు వరకు ( టిఏ & డిఏ లు అదనం)
- ప్రతీ ఏటా జీతం పెరుగుదల..
- ప్రతీ ఒక్కరికీ ప్రమాద బీమా మరియు ఆరోగ్య బీమా సౌకర్యం

Head Office : Plot No. 149/12, Ushodaya Junction, Beside Ushodaya Function Hall, Visakhapatnam - 530 017
Marketing Office : Leela Sundarayya Nagar, TIC Point , Land Mark: Hindi College, Sector - 3, Arilova Main Road, Visakhapatnam -530040 Contact : 8125715809 / 0891-4540746
Branches : HYDERABAD, VIJAYAWADA, TIRUPATHI
Email : marketing.kancharlamedia@gmail.com / admin@kancharlatv.com

# సర్కార్‌కు చెడ్డపేరు తేవొద్దు

హైదరాబాద్, అక్టోబర్ 18 : అధికారులు ఎవరికి వారుగా సొంత నిర్ణయాలు తీసుకొని ప్రభుత్వానికి చెడ్డపేరు తేవొద్దని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. అన్ని విభాగాలు సమన్వయంతో ప్రజా హిత కార్యక్రమాలకు ప్రాధాన్యమివ్వాలని, ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులను అమలులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని అన్ని విభాగాల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, విభాగ అధిపతులను హెచ్చరించారుశనివారం తన నివాసంలో సీఎంవో కార్యదర్శులు, సీఎస్ రామకృష్ణారావుతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా సమావేశమై మాట్లాడారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలులో అలసత్వాన్ని సహించేది లేదని హెచ్చరిస్తూ మరింత చురుగ్గా పనిచేయాల ని సూచించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేండ్లు పూర్తయినప్పటికీ కొందరు అధికారుల పనితీరులో మార్పు లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వారు అలసత్వం వీడాలని సూచించారుపనుల పురోగతిని సమీక్షించాలన్ని విభాగాల కార్యదర్శుల నుంచి ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకొని, పనుల పురోగతిని సమీక్షించాలని సీఎస్ రామకృష్ణారావును ఆదేశించారు. ప్రభు త్వం తరఫున తీసుకోవాల్సిన చర్యలను తన దృష్టికి తీసుకురావాలని సీఎంవోలకు సూచించారు. ఎక్కడ కూడా ఫైలు, పనులు ఆగిపోవడానికి వీల్లేదని హెచ్చరించారు. కేంద్రం నుంచి రావాల్సిన గ్రాంట్లు, కేంద్ర ప్రాయోజిత పథకాల కింద రావాల్సిన నిధులను రాబట్టుకునే కార్యాచరణను వెంటనే చేపట్టాలని అన్ని శాఖ ల కార్యదర్శులకు సూచించారు. ఏయే పథకాల్లో రాష్ట్ర వాటా చెల్లిస్తే, కేంద్రం నుంచి నిధులు రావాల్సి ఉందో, వాటికి ముందుగా ప్రాధాన్యమివ్వాలని చెప్పారు. ఇకపై సీఎస్‌తో పాటు సీఎంవో అధికారులు తమ పరిధిలోని విభాగాలపై ప్రతి వారం తనకు నివేదికలు అందించాలని, స్వయంగా వాటిపై సమీక్ష నిర్వహిస్తానని సీఎం తెలిపారు.

# ఉద్యోగులకు దీపావళి కానుక

మొదటి పేజీ తరువాయి

చేస్తాం. ఉద్యోగుల అందరి గౌరవాన్ని మరింత పెంచేలా కొన్ని నామన్ క్లేచర్లను రీ డెజిగ్నేట్ చేస్తాం". అని స్పష్టం చేశారు.

**గత పాలనలో ఉద్యోగులూ బాధితులే**

"గత వ్యవస్థలో రాష్ట్రంతో పాటు ఉద్యోగులు కూడా బాధితులుగా మారారు. కనీసం ఉద్యోగులు తమ అభిప్రాయాలను కూడా చెప్పుకోలేని పరిస్థితిని గత పాలకులు కల్పించారు.ఉద్యోగుల బాధలు నాకు అర్థం అయ్యాయి. విధ్వంసాన్ని పూడ్చేందుకు 20 ఏళ్లు పడుతుందని చెప్పాను. ప్రతీ నెలా 1 తేదీనే ఉద్యోగులకు వేతనం చెల్లిస్తున్నాం, పెన్షన్ చెల్లింపులు చేస్తున్నాంరూ.15,921 కోట్ల బకాయిలు ఉద్యోగులకు క్లియర్ చేశాం. గతంలో పెట్టిన బకాయిలను రూ.23,556 కోట్లను సిస్టంలో అప్ లోడ్ చేశాం. రూ.9,371కోట్ల పాత స్కీమ్ లకు యూసీలు ఇచ్చాం. సూపర్ సిక్స్ లాంటి సంక్షేమ పథకాలను ప్రజలకు ఇస్తున్నాం. ఉద్యోగులకు మరింత సంక్షేమం అందివ్వాలన్న మనసు కూటమి ప్రభుత్వానికి ఉంది. మా ప్రభుత్వం ఉద్యోగులతో కలిసి పని చేస్తుంది. వెసులుబాటు వస్తే పీఆర్సీ కూడా ఇస్తాం. పీఆర్సీ విషయం నాకు వదిలిపెట్టమని ఉద్యోగులకు చెప్పాను. ఉద్యోగ సంఘాల సమస్యలపై కేబినెట్ సబ్ కమిటీ ఉంది. ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి వచ్చిన అంశాలపై నిర్ణయం తీసుకుంటాం. అందరికీ మెరుగైన జీవన ప్రమాణాలు ఉండాలనే ప్రభుత్వ ప్రయత్నం. ఇందులో ఉద్యోగులు కూడా భాగస్వాములే. గుంతలు పడిన రోడ్లు ఇతర రాష్ట్రాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని గుంతల మయం చేసింది. ప్రస్తుతం రాష్ట్రంలో గుంతలు పూడ్చి అభివృద్ధి దిశగా ముందుకు వెళు తున్నాం. దీపావళికి ఉద్యోగులకు శుభవార్త చెప్పాలనే ఉద్దేశంతోనే వారితో భేటీ అయ్యాను. రాష్ట్రానికి ప్రధాన రథచక్రాలు ఉద్యోగులే. 16 నెలలుగా అందిస్తున్న సుపరిపాలన ద్వారా మాత్రమే ఈ స్థాయిలో పెట్టుబడులు వస్తున్నాయి. ఆర్టీసీ సహా కొన్ని శాఖల ఉద్యోగులు అందిస్తున్న సేవలు అద్వితీయంగా ఉన్నాయి. మళ్లీ ఈ రాష్ట్రం వెనుకబడకూడదనే ధ్యేయంతో పని చేస్తున్నాం"అని ముఖ్యమంత్రి అన్నారు.

**రాష్ట్రాభివృద్ధి యజ్ఞంలో ఉద్యోగులూ భాగస్వాములే**

"గత పాలనలో జరిగిన విధ్వంసాన్ని సరిచేసేందుకే రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోంది. రాష్ట్ర అభివృద్ధిలో ప్రధాన భాగస్వాములుగా ఉన్న ఉద్యోగులందరికీ ఎక్కడా ఇబ్బంది కలుగ కూడదనే ప్రయత్నం చేస్తున్నాం. ఆర్థిక అంశాలపై ఎలాంటి దాపరికం లేదు. రాష్ట్రాభివృద్ధి యజ్ఞం చేస్తున్నాం. ఉద్యోగులతో కలిసే రాష్ట్రాన్ని తదుపరి అభివృద్ధి స్థాయికి తీసుకెళ్లగలం" అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. మరోవైపు సీఎంతో భేటీకి ఏపీఎన్జీవో, ఏపీజేఏసీ అమరావతి, ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం, సచివాలయ ఉద్యోగ సంఘం సహా ఉపాధ్యాయ సంఘాల నేతలు హాజరయ్యారు. అటు మంత్రివర్గ ఉపసంఘం సభ్యులు పయ్యావుల కేశవ్, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్, ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు

# జీఎస్టీ 2.O ధమాకా

మొదటి పేజీ తరువాయి

గోయల్, అశ్వినీ వైష్ణవ్‌తో కలిసి న్యూఢిల్లీలో నిర్వహించిన మీడియా సమవేశంలో ఆమె మాట్లాడారుప్రజలు అంచనా వేసిన దానికంటే ఎక్కువ ప్రయోజనాలను పొందుతున్నారని వివరించారు. దసరా సమయంలో ప్రజలు రికార్డు స్థాయిలో తమకు నచ్చిన వస్తువులు కొనుగోలు చేశారని వెల్లడించారు. జీఎస్టీ డబుల్ ధమాకాతో ప్రధాని మోదీ దేశప్రజల ఇంటికి లక్ష్మీదేవిని తీసుకువచ్చారని కొనియాడారు. జీఎస్టీ సంస్కరణలు అన్ని రంగా ల్లో ఉత్సాహాన్ని తీసుకువచ్చాయని తెలిపారు. ముఖ్యంగా ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్ రంగాల్లో గణనీయమైన ప్రగతి కనిపిస్తుందని, ఆయా రంగాల్లో అనూహ్యమైన కొనుగోళ్లు జరుగుతున్నాయని తెలిపారుఅలాగే సాధారణ అవసరాలైన సబ్బులు, షాంపూలతో పాటు ద్విచక్రవాహనాలు, కార్ల విక్ర యాలు జోరందుకున్నాయని తెలిపారు.

తాజాగా కొనుగోళ్ల ద్వారా రూ.2 లక్షల కోట్ల ఆర్థిక వ్యవస్థ వైపు భారత్ అడుగు పెడుతుందని ఆకాంక్షించారు. దేశవ్యాప్తంగా టెలివిజ న్, ఏసీల అమ్మకాలు గతంలో కంటే 30 శాతం పెరిగాయని వివరించారు. కేంద్ర మం త్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ.. జీఎస్టీ సంస్కరణ సమయంలో దేశంలో వినియోగం, డిమాండ్ ఎలా పెరుగుతుందనే దాని గురించి అనేక అంచనాలు రూపొందించినట్లు తెలిపారుఈ సంస్కరణల కారణంగా దేశంలో వినియోగం పెరుగుతోందని, ఈ ఏడాది సుమారు రూ.20 లక్షల కోట్ల అదనపు వినియోగం జరిగే అవకాశం ఉందని అన్నారు. అమెరికాకు స్మార్ట్ ఫోన్లను ఎగుమతి చేయడంలో భారత్ తన పొరుగు దేశాన్ని అధిగమించిందని చైనాను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఇది దేశం సాధించిన అతిపెద్ద విజయమన్నారు. ప్రపం చ వ్యాప్తంగా తయారయ్యే స్మార్ట్‌ఫోన్ల తయారీలో 20శాతం తయారీ ఒక్క భారత్‌లోనే జరుగుతుందని వివరించారు.

# తొలి విడత బ్రహ్మోస్ క్షిపణి బ్యాచ్ ప్రారంభం

మొదటి పేజీ తరువాయి

అండ్ టెస్టింగ్ ఫెసిలిటీలో ఉత్పత్తి చేయబడిన తొలి విడత బ్రహ్మోస్ క్షిపణులను జెండా ఊపి ప్రారంభించారు. ఉత్తరప్రదేశ్ డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్‌లో కీలకమైన ఈ సౌకర్యం మేలో వర్చువల్ ప్రారంభోత్సవం తర్వాత కేవలం ఐదు నెలలకే కార్యకలాపాలు ప్రారంభించింది ఏరోస్పేస్ యూనిట్ లో తయారైన తొలి విడత బ్రహ్మోస్ క్షిపణులను సైన్యానికి అప్పగించిన మంత్రి ఈ సందర్భంగా మాట్లాడుతూ... పాకిస్తాన్ భూభాగంలోని ప్రతి అంగుళం ఇప్పుడు బ్రహ్మోస్ చేతికి అందేంత దూరంలో ఉందని, ఆపరేషన్ సిందూర్ కేవలం ట్రైలర్ మాత్రమేనన్నారు. పాక్ దుస్సాహసానికి తెగబడితే ఊహించని ప్రతిస్పందన ఉంటుందని, యూపీ రక్షణ పరిశ్రమ కారిడార్ కు మైలు రాయిగా నిలుస్తుందని రాజ్ నాథ్ అన్నారు. రక్షణరంగంలో స్వావలంబనకు కొత్త శక్తినిస్తుందని, బ్రహ్మోస్‌ను కేవలం క్షిపణి కంటే ఎక్కువ అని, దీనిని భారతదేశం పెరుగుతున్న స్వదేశీ రక్షణ సామర్థ్యాలకు చిహ్నం" అని అభివర్ణించారు. రూ.380 కోట్లతో లక్నోలోని 200 ఎకరాలో నిర్మించిన ఈ కేంద్రం ఏటా దాదాపు 100 క్షిపణి వ్యవస్థలను ఉత్పత్తి చేస్తుంది. ఈ ప్రాజెక్ట్ వ్యూహాత్మక ఆస్తి మాత్రమే కాదు, ఈ ప్రాంతంలో ఉపాధి, ఆర్థిక అభివృద్ధికి కూడా ఉత్ప్రేరకం అని సింగ్ స్పష్టం చేశారు. వచ్చే ఆర్థిక ఏడాది నుండి ఈ యూనిట్ రూ.3,000 కోట్ల టర్నోవర్‌ను ఉత్పత్తి చేస్తుందని, జీఎస్టీలో దాదాపు రూ.500 కోట్లకు దోహదపడుతుందని భావించారు.

# ఇంజెక్షన్ ఖరీదు రూ.16 కోట్లు..

మొదటి పేజీ తరువాయి

సెలవులు సందర్భంగా విరాళాలు వసూలు చేసినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా యాసిన్ మాట్లాడుతూపల్నాడు జిల్లా నరసరావుపేట పనసతోటకు చెందిన షేక్ యాసిన్ షేక్ సిరిల్ దంపతుల కుమారుడు సుహమ్మద్ జ్యాయన్ ఎస్ఎంఏ (స్పైనల్ మసిలేటర్ ఆట్రోఫీ) సమస్యతో బాధపడుతున్నాడు. పదివేల మందిలో ఒక్క దికి వచ్చే ఎస్ఎంఏ వ్యాధితో ఆరు నెలల చిన్నారి అస్వస్థతకు గురయ్యాడు. హైదరాబాద్లో ఉద్యోగం చేసుకుంటున్న షేక్ యాసిన్ కుమారున్ని తొలుత బిందు స్కూరో కిర్లో చూపించాడు. ఇది సాధారణ సమస్య కాదని గుర్తించిన వైద్యులు జెనిటిక్ పరీక్షకు పంపించగా అందులో పాజిటివ్ వచ్చింది. సెకండ్ ఒపీనియన్ కోసం సికిం ద్రాబాద్ రెయిన్బో ఆస్పత్రికి వెళ్లగా అక్కడ కూడా పాజిటివ్ వచ్చిందని యాసిన్ తెలి పారు. ఈ వ్యాధి చికిత్సకు అవసరమైన ఇంజెక్షన్ అమెరికా నుంచి తెప్పించాలని దాని ఖరీదు రూ.16 కోట్లని వైద్యులు చెప్పారని యాసిన్ వాపోయారు. ప్రభుత్వం తల్లిదండ్రులు వేడుకుంటున్నారు. మానవ త్వంతో స్పందించి దాతలు 9177634384 చిన్నారి జ్యాయన్ షేక్ యాసిన్, స్పందించి తమ కుమారుడ్ని కాపాడాలని సిరిల్ దంపతులు నంబరుకు ఫోన్ చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ షబానా ఫ్రాన్సిస్,వైస్ ప్రిన్సిపాల్ రజియా సుల్తానా తదితరులు పాల్గొన్నారు

# మావోయిస్టు విముక్త భారత్

న్యూఢిల్లీ, అక్టోబర్ 18: 'కేవలం 75 గంట ల్లో ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర పోలీసుల ఎదుట 303 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిలో గురువారం ఒక్కరోజే ఛత్తీస్‌గఢ్‌లో ఆయుధాలు అప్పగించి 170 మంది మావోయిస్టులు లొంగిపోయారు. ఇది మా వోయిస్టుపార్టీకి తిరుగులేని దెబ్బ. పదేళ్ల క్రితం దేశవ్యాప్తంగా 125 జిల్లాల్లో మావోయిస్టుల ప్రాబల్యం ఉండేది. ఇప్పుడా సంఖ్య 11కు పడిపోయింది. లొంగిపోయిన వారిలో పార్టీ అగ్రనేతలు ఉన్నారు. వారి తలలపై రూ.కోట్లు, రూ.లక్షల రివార్డులు ఉన్నాయి.యూపీఏ ప్రభుత్వం తీవ్రవాదం, ఉగ్రవాదం గురించి పట్టించుకోలేదు. ఎన్డీ యే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వా త ఆ రెండింటిపై ఉక్కుపాదం మోపాం. త్వరలోనే భారత్ మావోయిస్టు విముక్త దేశమవు తుంది' అని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. న్యూఢిల్లీలో శుక్రవారం రాత్రి జరిగి న ఎన్‌డీటీవీ వరల్డ్ సమ్మిట్ 2025లో ఆయన ప్రసంగించారు. ఆ పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యుడు అశన్న అలియాస్ రూపేశ్ అలియాస్ తక్కెళపల్లి వాసుదేవరావు 200 మందికి పైగా పార్టీ సభ్యులతో లొంగిపోవడం కేంద్ర ప్రభుత్వ నైతికవిజయమని అభి వర్ణించారుయూపీఏ హయాంలో అర్బన్ నక్సల్స్ వ్యవస్థ చాలా బలంగా ఉండేదని, సమాజంలో మేధావులు, సామాజిక కార్యకర్తల ముసుగులో ఉంటూ వారు మావోయిస్టులకు సహాయ, సహకారాలు అందించేవా రని ఆరోపించారు. తమ ప్రభుత్వం వచ్చాక వారి ఆగడాలకు అడ్డుకట్ట వేశామని వివరించారు. ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ ప్రాంతానికి మావోయిస్టుల నుంచి విముక్తి లభించిందని, ఈ దీపావళి ఆయా ప్రాంతాల ప్రజ లకు ఎంతో ప్రత్యేకమని పేర్కొన్నారు. ఒకప్పుడు బస్తర్ పేరిట బాంబ్ బ్లాస్టింగ్స్, జవా న్ల హత్య, వాహనాల దహనం వంటి వార్త లు చూసేవాళ్లమని, ఇక ఆ ప్రాంతం అభివృద్ధి పథంలో ముందుకెళ్తుందని ఆకాం క్షించారు.భారతేశం త్వరలోనే వందశాతం మావోయిస్టు విముక్తి దేశం కాబోతున్నదని, ఆ రోజు ఇక ఎంతోదూరంలో లేదని చెప్పుకొచ్చారు. మావోయిస్టు పార్టీ దశాబ్దాలుగా సాగించిన హింసాత్మక, విధ్వంసక చర్యల వల్ల వేలాది మంది ప్రజలు కన్నుమూశారని వాపోయారు. నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో కనీసం స్కూళ్లు, ఆసుపత్రులు సైతం నిర్మించేందుకు వీలుండేది కాదని వివరించారు. ప్రభుత్వ వైద్యశాలల్లో వైద్యులను అడుగుపెట్టనీయలేదని వెల్లడించారు. మావోయిస్టు పార్టీ ఆదివాసీలకు మౌలిక వసతులను దూరం చేసిందని ఆరోపించారు.యువతను తమ బాటలోకి తెచ్చుకుని వారి భవిష్యత్తును అంధాకరం చేసిందని మండిపడ్డారు. మావోయిస్టుపార్టీ వేధింపులు, దాడులకు తాళలేని ఎంతోమంది బాధితులు ఇటీవల ఢిల్లీకి వచ్చి తమకు మొరపెట్టుకున్నారని గుర్తుచేశారు. సమ్మిట్‌కు శ్రీలంక ప్రధాని హరిణి అమరసూర్య, ఆస్ట్రేలియా మాజీ ప్రధాని టోనీ అబాట్, బ్రిటన్ మాజీ ప్రధాని రిషి సునక్ తదితరులు హాజరయ్యారు.

## ఎంపీల క్వార్టర్స్‌లో అగ్నిప్రమాదం

న్యూఢిల్లీ, అక్టోబర్ 18: దేశ రాజధాని న్యూఢిల్లీలోని బీడీ మార్గ్ ఎంపీల నివాస సముదాయంలో శనివారం ఉదయం అగ్నిప్రమాదం సంభవించింది. సముదాయంలో ని బ్రహ్మపుత్ర అపార్ట్‌మెంట్స్‌లో ఒక అంతస్థుకు అంటుకున్న మంటలు క్రమంగా మూ దంతస్థులకు అంటుకున్నాయి. పెద్దఎత్తున మంటలు వ్యాపించాయి. సమాచారం అం దుకున్న అగ్నిమాపక బృందాలు 14 ఫైర్ ఇంజిన్ల సాయంతో కొన్నిగంటల పాటు శ్ర మ పడి మంటలను అదుపులోకి తీసుకువచ్చారుఆయా అపార్ట్‌మెంట్లలో పలువురు లోక్‌సభ, రాజ్యసభ ఎంపీల కుటుంబాలు నివసిస్తున్నాయి. ప్రమాదాన్ని సత్వరం గు ర్తించడంతో ప్రాణాపాయం తప్పింది. కొంద రు మాత్రం అస్వస్థతకు గురైనట్లు తెలిసింది. ఈ గృహ సముదాయం 2020ంలో ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రారంభమైంది. చిన్నారులు పటాకులు కాలుస్తుండగా, ఓ అపార్ట్‌మెంట్‌లోని ఫర్నీచర్‌కు అంటుకున్న మంటలు క్రమంగా మూడంతస్థులకు వ్యా పించాయని కొందరు చెప్తుండగా, షార్ట్‌సర్క్యూట్ సంభవించి మంటలు వ్యాపించాయని మరొకందరు వెల్లడిస్తున్నారు. పార్లమెంట్ హౌస్‌కు కేవలం 200 మీటర్ల దూ రంలోనే అగ్నిప్రమాదం సంభవించడంతో యంత్రాంగం ఒకింత ఆందోళనకు గురైంది. అగ్నిమాపకశాఖ మంటలను అదుపు తీసుకురావడంతో ఊపిరి పీల్చుకున్నది.

## చైనా, భారత్ నేతృత్వంలో మెరుగైన అంతర్జాతీయ పాలనా వ్యవస్థ !

మొదటి పేజీ తరువాయి

భావిస్తున్నాయి. తాము ప్రత్యర్థులం కాదని భాగస్వాములమని ఇరు దేశాల నేతలు జిన్‌పింగ్, నరేంద్ర మోడీ ప్రతీసారీ స్పష్టం చేస్తూనే వస్తున్నారు. 2014 నుండి ఇప్పటివరకు ఈ ఇరువురు నేతలు 18సార్లు భేటీ అయ్యారు. షాంఘై సహకార సంస్థ (ఎస్‌సిఒ), బ్రిక్స్ సభ్య దేశాలుగా భారత్, చైనాలు అంతర్జాతీయ పాలనా వ్యవస్థను సంస్కరణకు చర్యలు తీసుకుంటూ, న్యాయాన్ని పరిరక్షిస్తూ బహుళపక్షవాదాన్ని బలోపేతం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఈ ఏడాది తియాన్‌జిన్‌లో జరిగిన షాంఘై సదస్సులో చైనా నేత జిన్‌పింగ్ గ్లోబల్ గవర్నెన్స్ ఇనీషియేటివ్ (జిజిఐ)ని ప్రతిపాదించారు. సార్వభౌమాధికార సమానత్వం, చట్టబద్ధ పాలన, బహుళపక్షవాదం, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అభివృద్ధిని సాధించడం వంటి అంశాల ప్రాతిపదికన గ్లోబల్ గవర్నెన్స్ వుండాలని సూచించారు. భారత ప్రధాని మోడీ కూడా ఇవే అభిప్రాయాలు వ్యకం చేశారు.నిష్పాక్షికతతో కూడిన, బహుళ ధ్రువ ప్రపంచ వ్యవస్థను సృష్టించడంలో సహ భాగస్వామ్య దేశాలుగా చైనా, భారత్ తమ దార్శనికతను చాటి చెప్పాయి. నియంతృత్వ వైఖరి, ఏకపక్షవాదం స్థానంలో బహుళపక్షవాదం, అందరినీ కలుపుకుని పోవడం వుండాలని భావిస్తున్నాయి. చైనా, భారత్ సంయుక్త నాయకత్వాన 21వ శతాబ్దపు అంతర్జాతీయ పాలనా వ్యవస్థను పునర్నిర్వచించవచ్చని ఇరు దేశాలు భావిస్తున్నాయి. వర్ధమాన దేశాల మధ్య సుహృద్భావం, సంఘీభావం పెంపొందాలని కోరుకుంటున్నాయి. వాస్తవంగా అంతర్జాతీయ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలకు సుస్థిరమైన పరిష్కారాలను కనుగొనాల్సి వుందని, ఇందుకు అభివృద్ధి చెందిన దేశాలు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సి వుందని జిన్‌పింగ్ తియాన్‌జిన్ సదస్సులో పేర్కొన్నారు. చైనా, భారత్‌లు పరస్పరం సహకరించుకుంటూ, కలిసి పనిచేయడం వల్ల 280 కోట్ల మంది ప్రజల సంక్షేమ సౌభాగ్యాలు మెరుగవుతాయని, వర్ధమాన దేశాల వాణి మరింత బలపడుతుందని, నిజమైన 'ఆసియా శతాబ్దం' సాకారానికి దోహదపడుతుందని ఇరువురు నేతలు భావిస్తున్నారుపశ్చిమ దేశాల ఆధిపత్యం క్రమేపీ క్షీణిస్తూండడం, ఆసియా/యూరోసియా దేశాల ప్రాముఖ్యత పెరుగుతుండడం పైగా వాతావరణ మార్పులు, ఉగ్రవాదం, కరోనా వంటి మహమ్మారులు, ఆర్థిక అసమానతలు వంటి అంతర్జాతీయ సవాళ్ల నేపథ్యంలో పటిష్టమైన అంతర్జాతీయ పాలనా వ్యవస్థ కోసం డిమాండ్లు తలెత్తుతున్నందున చైనా, భారత్‌ల సహకారం కీలకంగా మారుతోంది.

## బీసీ బంద్ సక్సెస్!

హైదరాబాద్, : ఉద్యమాల పురిటిగడ్డగా పేరొందిన తెలంగాణ మ రో చరిత్రాత్మక ఉద్యమానికి నాంది పలికింది. నాడు తెలంగాణ రాష్ట్ర సాధనలో ముందుండి ప్రత్యేక రాష్ట్రం సిద్ధించడంలో కీలక పాత్ర పోషించిన బీసీల ప క్షాన నేడు యావత్తు ప్రజానీకం నిలబడింది. బీసీల ఆకాంక్షల సాధన లక్ష్యంగా రాష్ట్రంలో చేపట్టిన బీసీ బంద్‌కు తెలంగాణ సకలం మద్దతుగా నిలిచిందిఏళ్ల తరబడి నిరీక్షిస్తున్న బీసీలకు అండగా ప్రతి ఒక్కరూ కదిలారు. రాష్ట్రమంతటా కుల, మత, రాజకీయాలకు అతీతంగా అందరూ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. మేము సైతం అంటూ సబ్బండ వర్ణా లు బీసీల కోసం బంద్‌కు సహకరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే అంశం ఇంకా కొలిక్కి రాకపోవడంతో బీసీలంతా ఏకమయ్యారుబీసీ జేఏసీగా ఏర్పాటై ఉమ్మడిగా పోరాటాన్ని బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తున్నారు. అందులో భాగంగా శనివారం రాష్ట్రవ్యాప్త బంద్‌కు పిలుపునిచ్చారు. బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు తెలంగాణ బీసీ బంద్ ప్రశాంతంగా మొదలై విజయవంతంగా ముగిసింది. రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు, కుల సంఘాలు బంద్‌లో పాల్గొన్నాయి. ముఖ్యంగా ప్రభుత్వంలో ఉన్న కాం గ్రెస్, ప్రతిపక్ష పార్టీలు బీఆర్ఎస్, బీజేపీ, వామపక్షాలు, ఆమ్ ఆద్మీ, బీఎస్పీ, టీజేఎస్ మద్దతు తెలిపాయిబీసీలకు అందరి అండ..రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో బంద్ విజయవంతమైంది. ఆర్టీసీ బస్సులు డిపోల్లోనే నిలిచిపోయా యి. ప్రజా రవాణా పూర్తిగా స్తంభించింది. పాఠశాలలు, వ్యాపార కేంద్రాలు, మార్కెట్లు స్వచ్ఛందంగా మూసేయడంతో బంద్ ప్రశాంతంగా ముగిసింది. పోలీసులు వ్యూహాత్మకంగా భద్రతా బలగాలను మోహరించి బంద్‌ను పర్యవేక్షించారు. అయితే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధించడమే లక్ష్యంగా పిలుపునిచ్చిన బీసీ బంద్‌కు ప్రజల నుంచి బలమైన మద్దతు కనిపించిందిఅన్ని రాజకీయ పార్టీల నాయకులతోపాటు ప్రజలు ర్యాలీల్లో పాల్గొన్నారు. బంద్‌లో భాగంగా 42 శాతం రిజర్వేషన్ల కోసం బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపుతో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు స్వచ్ఛందంగా పాల్గొన్నా రు. సామాజిక, ఆర్థిక, రాజకీయంగా ఏళ్ల తరబడి నిర్లక్ష్యానికి గురవుతున్నా వెనుకబడిన తరగతులకు తెలంగాణ రాష్ట్రం అండగా ఉందని బంద్‌ను విజయవంతం చేయడం ద్వారా స్పష్టంచేశారు. ఫలితమే మిగిలి ఉందిబీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు కోసం బీసీలు పోరాటం చేస్తూ వస్తున్నారు. అయితే అన్ని వర్గాలు ఒకే వేదికపైన మూకుమ్మడిగా బీసీలకు మద్దతు తెలపడం విశేషం గా మారింది. ఇప్పటివరకు ఆయా రాజకీయ పార్టీలు, కుల సంఘాలు, ఇతరులు ఎవరికి వారుగా బీసీ రిజర్వేషన్ అంశానికి సహకరించాయి. ప్రస్తుతం రాజకీయాలకు అతీతంగా ముందడుగు పడింఈ పరిణామం బీసీల దశాబ్దాల పోరాటానికి మరింత ఊతమిచ్చినట్టు అయింది. ఇంతకాలం బీసీలు చేసిన ప్రయత్నాలు సాకారమవుతాయనే నమ్మకాన్ని వారిలో కల్పించేందుకు తెలంగాణలో విజయవంతమైన బీసీ బంద్ ఎంతో దోహదపడుతుంది. రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన బీసీ బంద్ సామాజికంగా, రాజకీయంగా విజ యం సాధించింది. తమ హక్కులను సాధించుకుంటామనే భరోసాను బీసీల్లో నింపిందిబీసీ బంద్ నేపథ్యంలో హామీ ఇచ్చినవారు, అమలు చేయాల్సినవారు, బీసీల పక్షాన పోరాటం చేస్తున్న వారందరూ రిజర్వేషన్ ఫలితం పొందాల్సిన బీసీలకు మద్దతు నిలవడంతో ఇకనైనా బీసీ ఆకాంక్షలకు తెరపడు తుందని విశ్వసిస్తున్నారు. బీసీ బంద్ విజయంతో బీసీలకు అనుకూలంగా ఇక నిర్ణయాత్మక ఫలితమే మిగిలి ఉందని అభిప్రాయం వ్యక్తమవుతున్నది.బీసీ కోటా డిమాండ్ అత్యంత న్యాయమైనది. అగ్రకుల పేదలకు ఈడబ్ల్యూఎస్ కోటా అమలవుతున్నప్పుడు బీసీలకు కోటా ఎందుకివ్వరుఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి, బీసీ కోటా బిల్లుకు ఆమోదం తెలపాలి. త్వరలోనే ప్రధాని మోదీని కలుస్తాంచట్ట సభల్లో బీసీ కోటా సాధించే వరకు తెగించి పోరాడుతాం. బంద్ విజయవంతమైంది. అందరికి కృతజ్ఞతలు. త్వరలో భవిష్యత్ ప్రణాళికబీసీ ఉద్యమాన్ని ఆపేదిలేదు. బీసీల తడాఖా ఏంటో చూపిస్తాం. బంద్‌తో బీసీల ఐక్యత చాటిచెప్పాం. ఇప్పటికైనా ప్రభుత్వాలు కళ్లుతెరవాలిబీసీ కోటాకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగ రక్షణ కల్పించాలిసీఎం అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలి. లేదంటే తెలంగాణ ఉద్యమం వలే బీసీ ఉద్యమాన్ని రగిలిస్తాం.

# పీజీ వైద్య విద్యలో కొత్తగా 106 సీట్లు

అమరావతి (మనసులో మాట) :

ప్రభుత్వ వైద్య కళాశాలల్లో పీజీ వైద్య విద్యలో సీట్లు భారీగా పెరిగాయి. గైనిక్, జనరల్ మెడిసిన్, ఇతర స్పెషాల్టీ కోర్సుల్లో ప్రస్తుతం ఉన్న వాటి కంటే అదనంగా 106 సీట్ల (బ్రాడ్ స్పెషాల్టీ కోర్సులు) భర్తీకి జాతీయ వైద్య కమిషన్ ఆమోదం తెలిపిందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ నేడొక ప్రకటనలో వెల్లడించారు. ఇందులో 5 వైద్య కళాశాలల్లో కొత్తగా వచ్చిన సీట్లు 60 వరకు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం పీజీ వైద్య విద్యలో ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 1,763 బ్రాడ్ స్పెషాల్టీ, 4 డిప్లొమా కోర్సు సీట్లు ఉన్నాయి. రాష్ట్రం లోని ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఈ సీట్ల కేటాయింపు విషయమై కేంద్ర ఆరోగ్య శాఖా మంత్రి జేపీ నడ్డాతో మంత్రి సత్యకుమార్ యాదవ్ స్వయంగా మాట్లాడారు

జనరల్ మెడిసిన్, గైనిక్ కోర్సుల్లో 20 వంతున...!కిందటేడాది చివర్లో కూటమి ప్రభుత్వం పీజీ వైద్య విద్యలో అదనపు సీట్ల మంజూరుకు అనుమతి కోరుతూ నేషనల్ మెడికల్ కౌన్సిల్(ఎన్ఎంసి) కి కళాశాలల వారీగా దరఖాస్తు చేసింది. ఈ మేరకు ఎన్ఎంసీ నుంచి తాజాగా వచ్చిన సమాచారంలో 11 ప్రభుత్వ వైద్య కళాశాలల్లో కలిపి 106 సీట్లు కొత్తగా వచ్చాయి. మొత్తమ్మీద జనరల్ మెడిసిన్ కోర్సులో 20, గైనిక్లో 20, పీడియాట్రిక్-26, ఎనస్థీషియా-12, రేడియాలజీలో 4, ఇతర విభాగాల్లో మరికొన్ని సీట్లు ఎన్ఎంసి మంజూరు చేసింది.

**కొత్త 5 కళాశాలలకు తొలిసారిగా..**

కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలలకు పీజీ సీట్లు తొలిసారిగా వచ్చాయి.

మచిలీపట్నం కళాశాలలో 12, నంద్యాల-16, రాజమహేంద్రవరం-16, విజయనగరం-12, ఏలూరు వైద్య కళాశాలలో నాలుగు చొప్పున సీట్లు కొత్తగా ఎన్ఎంసి కేటాయించింది.

**పాత కళాశాలల్లో...**

గుంటూరు మెడికల్ కళాశాలలో రేడియోలజీ 4, ఆంధ్ర మెడికల్ కళాశాలలో ఎమర్జెన్సీ మెడిసిన్ 4, పీడియాట్రిక్ లో 4 చొప్పున సీట్లు వచ్చాయి. అనంతపురం వైద్య కళాశాలకు - 15, కడప - 7, కర్నూల్ -4, శ్రీకాకుళం కళాశాలకు 8 చొప్పున సీట్లు అదనంగా వచ్చాయి.

**తిరుపతి స్విమ్స్ కు 13 సీట్లు**

తిరుపతి స్విమ్స్ కు మరో 13 పీజీ వైద్య విద్యలో సీట్లకు ఎన్ఎంసీ ఆమోదం తెలిపింది. ఎనస్తీషియా, ఈఎన్టీ, గైనిక్, ఆర్థో, ఆప్తమాలజీ, పీడియాట్రిక్స్ కోర్సుల్లో ఈ సీట్లు ఉన్నాయి.

## నేటి నుంచి 24 వరకు ఆస్ట్రేలియాకు మంత్రి లోకేశ్ పర్యటన

**అమరావతి, అక్టోబర్ 18 (మనసులో మాట) :**రాష్ట్ర మానవ వనరులు, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ ఆదివారం నుంచి శుక్రవారం(ఈనెల 24) వరకు అస్ట్రేలియాలో పర్యటించనున్నారు. స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్(ఎసవీపీ)లో పాల్గొనాల్సిందిగా అస్ట్రేలియా ప్రభుత్వం నుంచి వచ్చిన ఆహ్వానం మేరకు లోకేశ్ ఈ పర్యటనకు వెళ్తున్నారు. మానవ వనరులు, సాంకేతికాభివృద్ధి రంగాల్లో ఏపీ నాయకత్వాన్ని ప్రశంసించిన ఆస్ట్రేలియా.. మంత్రి లోకేశ్‌ను ప్రత్యేక పర్యటనకు ఆహ్వానించింది. ఈ పర్యటనలో ఆస్ట్రేలియాలోని విశ్వవిద్యాలయాలను సందర్శించి అక్కడి అధునాతన విద్యాబోధనపై అధ్యయనం చేస్తారు. అదేవిధంగా వచ్చే నెల 14, 15 తేదీల్లో విశాఖలో జరగనున్న పారిశ్రామిక భాగస్వామ్య సదస్సులో పాల్గొనాలని అక్కడి ప్రముఖ పారిశ్రామిక సంస్థలను కోరనున్నారు. అదేవిధంగా రోడ్‌షోలోనూ పాల్గొంటారు.

పర్యటన షెడ్యూల్ ఇలా.

19న: ఉదయం 11.30కు సిడ్నీ చేరుకుంటారు. సాయంత్రం 5 నుంచి రాత్రి 8 గంటల వరకు సిడ్నీ క్రికెట్ గ్రౌండ్స్ ఆవరణలో తెలుగు దయాస్పోరాలో పాల్గొంటారు20న: ఉదయం 9 గంటలకు రాండ్విక్‌లోని యూనివర్సిటీ ఆఫ్ న్యూసౌత్‌వేల్స్‌ను సందర్శిస్తారు. మధ్యాహ్నం ఒంటిగంటకు బిజినెస్ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రేలియా ఆధ్వర్యంలో న్యూసౌత్ వేల్స్ ఎంపీలు, వ్యాపార ప్రతినిధులతో సమావేశమవుతారు. సాయంత్రం 3కు అస్ట్రేలియా స్కూల్ అండ్ ట్రైనింగ్ మంత్రి ఆండ్రూగిల్స్‌తో కలసి టాఫే ఎన్ఎసడబ్ల్యూ అల్టిమో క్యాంప్‌సను సందర్శిస్తారు. 6.30కు ఎన్ఎసడబ్ల్యూ పార్లమెంట్ హౌస్ ఆవరణలో ఆస్ట్రేలియా-ఇండియా బిజినెస్ కౌన్సిల్ ప్రతినిధులతో కలసి రోడ్‌షోలో పాల్గొంటారు21న: ఉదయం 8.30కు పర్రమట్టలో సీఫుడ్ ఇండస్ట్రీ ఆఫ్ ఆస్ట్రేలియా నిర్వహించే ఆక్వా ప్రతినిధుల సమావేశంలో పాల్గొంటారు. ఉదయం 11కు వెస్ట్రన్ సడ్నీ వర్సిటీకి వెళ్తారు. ఈ వర్సిటీలో సీనియర్ ఎగ్జిక్యూటివ్, వ్యవసాయ సాంకేతిక నిపుణులతో సమావేశమవుతారు. 2 గంటలకు న్యూసౌత్‌వేల్స్ ఇన్నోవేషన్ సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి అనోలాక్ చాంధివోంగ్‌తో భేటీ అవుతారు.22న: ఉదయం 9 గంటలకు గోల్డ్ కోస్ట్ సౌత్ పోర్టులోని గ్రఫీత్ వర్సిటీకి వెళతారు. మధ్యాహ్నం 2కు బ్రిస్బేన్‌లో క్వీన్స్‌లాండ్ ట్రేడ్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 3కు క్వీన్స్‌లాండ్ మంత్రితో సమావేశమవుతారు. సాయంత్రం 4కు రాష్ట్రంలో అధునాతన స్పోర్ట్స్ స్టేడియం నిర్మాణంపై ఆర్కిటెక్ లీడర్‌షిప్ టీమ్‌తో భేటీ అవుతాం23న: ఉదయం 9.30కు వర్సిటీ ఆఫ్ మెల్‌బోర్న్‌కు వెళతారు. మధ్యాహ్నం 2కు విక్టోరియా స్కిల్స్ మినిస్టర్ బెన్ కరోల్‌ను కలుస్తారు. సాయంత్రం 4.30కు యర్రావ్యాలీలో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన వైన్ ఇండస్ట్రీని, ట్రెజరీ వైన్స్

# మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం..8 మంది మృతి



**మహారాష్ట్ర,అక్టోబర్ 18 (మనసులోమాట) :** మహారాష్ట్రలోని నందూర్భార్ జిల్లాలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎనిమిది మంది మృతి చెందారు. చాంద్శైలి ప్రాంతంలో ప్రయాణికులతో వెళ్తున్న వాహనం అదుపు తప్పి లోయలో పడిపోయింది. అక్కడికక్కడే ఆరుగురు చనిపోగా, ఆస్పత్రికి తరలిస్తుండగా మరో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంలో 28 మంది గాయపడ్డారు. వీరిలో 15 మంది పరిస్థితి విషమంగా ఉంది. మూల మలుపు వద్ద డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో ఈ ప్రమాదం జరిగినట్టు తెలుస్తోంది. బాధితులంతా దడ్గావ్ తాలూకా లోని అస్లి వద్ద అష్టంబ (అశ్వత్థామ ) రుషి తీర్థయాత్రకు వెళ్లి తిరిగి వస్తున్నసమయంలో ఈ ప్రమాదం సంభవించింది. ఏటా దీపావళి సందర్భంగా ఈ తీర్థయాత్ర నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. పోలీసులు, సహాయక బృందాలు అక్కడకు చేరుకుని గాయపడిన వారిని సమీపం లోని ఆస్పత్రులకు తరలించారు. మృతుల్లో ఐదుగురు నందూర్భార్ తాలూకా లోని ఘోటానే నివాసితులుగా సమాచారం.

# కీలక ప్రాజెక్టులకు, చట్టాలకు హిందీ, సంస్కృతం పేర్లెందుకు పెడుతున్నారు

**చెన్నై అక్టోబర్ 18 (మనసులోమాట) :** దేశంలోని కీలకమైన ప్రభుత్వ ప్రాజెక్టులకు, చట్టాలకు హిందీ, సంస్కృతం పేర్లు పెట్టడంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె స్టాలిన్ కేంద్రాన్ని తీవ్రంగా విమర్శిం చారు. కేంద్రం పాల్పడుతున్న ఈవిధమైన చర్యలపై దేశవ్యాప్తంగా ఉన్న ప్రజలకు అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయని స్టాలిన్ అన్నారు. అవినీతిపరులైన వ్యక్తులు బిజెపి కూటమిలో చేరిన తర్వాత 'వాషింగ్‌మెషిన్'లో మరకలు పోయి తెల్లగా అయినట్లు.. వీరెలా అవినీతిమరకలు పోయి నీతిమంతుల వుతారు? అని స్టాలిన్ ప్రశ్నించారు. దేశంలోని ముఖ్యమైన ప్రాజెక్టులకు, చట్టాలకు హిందీ, సంస్కృతంలో మాత్రమే పేర్లు పెట్టడం ఎలాంటి అహంకారం? కేంద్ర మంత్రులే మన పిల్లలకు శాస్త్రానికి విరుద్ధంగా మూఢనమ్మకాలను ఎందుకు బోధిస్తున్నారు? ప్రతిపక్ష పార్టీలు పాలించే రాష్ట్రాల్లో గవర్నర్ల

### కేంద్రానికి స్టాలిన్ ప్రశ్న

ద్వారా గందరగోళం సృష్టించడం ద్వారా మీరు ఏమి సాధించాలనుకుంటున్నారా? అని స్టాలిన్ ప్రశ్నించారు. ఇటీవల ఇసి చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియ పైనా ఆయన ప్రశ్నించారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి విజయం కోసం ప్రజల ఓట్లను దోచుకునే ఓట్ల దొంగతనానికి ఎస్ఐఆర్ ఎందుకు మద్దతు ఇస్తుంది? తమిళనాడు శాస్త్రీయంగా నిరూపించినా.. దానిని ఎందుకు అంగీకరించడం లేదు? దానికెందుకు అయిష్టత చూపుతున్నారు? ఈ ఎస్ఐఆర్ నివేదిక ఓ కిలాడి నివేదిక. ఇది కిలాడి నివేదికను కాదని ఎందుకు ఎదురుదాడికి దిగుతున్నారు? వీటన్నింటికీ సమాధానాలు దొరుకుతాయా? లేదా? ఎప్పటిలాగే వాట్సాప్ విశ్వవిద్యాలయం ద్వారా తప్పుడు ప్రచారం చేయడం ప్రారంభిస్తారా? అని స్టాలిన్ కేంద్రంపై ప్రశ్నలు సంధించారు.



# గరీబ్ రథ్ రైలులో మంటలు

**అమృత్‌సర్,అక్టోబర్ 18 (మనసులోమాట) :** గరీబ్ధ్ రైలులో మంటలు. గరీబ్ధ్ రైలులో మంటలు. పంజాబ్ లోని అమృత్‌సర్ నగరం నుంచి శనివారం ఉదయం 7.30 గంటల సమయంలో బయలుదేరిన అమృత్‌సర్‌సహర్సా గరీబ్ధ్ ఎక్స్‌ప్రెస్ రైల్లో శిర్హింద్ స్టేషన్ వద్ద ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. జి19 ఎసీ బోగీలో మొదట పొగలు రావడాన్ని జీఆర్‌పి అధికారి ఒకరు గుర్తించారు. ఈ క్రమంలో ఓ ప్రయాణికుడు బోగీ లోని చెయిన్ లాగి రైలును ఆపేశారు. ఆ తరువాత ప్రయాణికులను సురక్షితంగా కిందకు దించేశారు. ఈలోగా మంటల్లో చిక్కుకుని బోగీ మొత్తం తగలబడి పోయింది. సమీపం లోని మరో రెండు బోగీలకు కూడా మంటలు వ్యాపించి అవి పాక్షికంగా దెబ్బతిన్నాయి. మూడు కోచ్‌లను రైలు నుంచి వేరు చేసి



అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పేశారు. ఈ ప్రమాదంలో ఒక వ్యక్తికి గాయమైందని రైల్వేబోర్డు ప్రకటించింది. కాలిన గాయాలైన మహిళను (32) ఫతేగఢ్ సాహిబ్ లోని సివిల్ ఆస్పత్రికి తరలించినట్టు శిర్హింద్ జీఆర్‌బీ స్టేషన్ హౌస్ ఆఫీసర్ రతన్‌లాల్ తెలిపారు.

# బెంగళూరు రోడ్లపై మజుందార్ షా విమర్శలు.. వ్యంగ్యంగా బదులిచ్చిన డీకే



**బెంగళూరు,అక్టోబర్ 18 (మనసులోమాట) :** రోడ్ల పరిస్థితిపై ఇటీవల తీవ్ర చర్చ జరుగుతుంది. ఈ విషయంపై బయోకాన్ లిమిటెడ్ వ్యవస్థాపకురాలు కిరణ్ మజుందార్ షా విమర్శలు చేయడం చర్చనీయాంశంగా మారింది. తాజాగా ఈ విషయంపై డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ వ్యంగ్యంగా బదులిచ్చారు. మజుందార్ షా రోడ్లను అభివృద్ధి చేయాలనుకుంటే చేయొచ్చంటూ డీకే పేర్కొన్నారు. ఆమె వచ్చి అడిగితే.. ఆ గుంతలు పూడ్చేందుకు నిధులు కేటాయిస్తామన్నారు. ఈ సందర్భంగా బెంగళూరు నగర అభివృద్ధికి తమ ప్రభుత్వం పెద్ద మొత్తంలో నిధులు కేటాయించిందన్నారు. గత కొంతకాలంగా బెంగళూరు రోడ్ల పరిస్థితిపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో బయోకాన్ పార్క్‌కు వచ్చిన ఓ విదేశీ విజిటర్.. నగరంలోని రోడ్లు, చెత్తపై చేసిన వ్యాఖ్యలతో తాను ఇబ్బంది పడ్డానని ఆమె ఓ పోస్టులో వెల్లడించారు. ఇది కాస్త వైరల్ అయ్యింది. దీనిపై కర్ణాటక మంత్రి ప్రియాంక్ ఖర్గే స్పందించారు. బెంగళూరులో అభివృద్ధి శరవేగంగా జరుగుతోందన్నారు. మౌలిక సదుపాయాలకు అవసరమైనవన్నీ చేస్తున్నామ న్నారు. ఈ విషయంపై బ్లాక్‌బక్' అనే కంపెనీ సీఈఓ రాజేశ్ యాబాజీ కూడా గతంలో ఓ పోస్టు పెట్టారు.

# మాకు దీపావళి నవంబర్ 14నే.. చిరాగ్ కీలక వ్యాఖ్యలు



**బిహార్ అక్టోబర్ 18 (మనసులోమాట) :** అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆ రాష్ట్రంలో రాజకీయ వాతావరణం వాడీవేడిగా ఉంది. ఈ తరుణంలో లోక్ జన్‌శక్తి పార్టీ (రాంవిలాస్) చీఫ్ చిరాగ్ పాసవాన్‌కీలక వ్యాఖ్యలు చేశారు. తాము నవంబర్ 14న దీపావళి చేసుకుంటామని మీడియాతో వ్యాఖ్యానించారు"ఎన్డీయేలో సీట్ల ఎంపిక, అభ్యర్థుల ఖరారు విషయంలో ఎన్ని ఊహాగానాలు వచ్చినా.. అన్నీ సజావుగా జరుగుతాయని నేను పదేపదే చెప్తున్నాను. మహాగఠ్‌బంధన్ ఒక గందరగోళ కూటమి. చరిత్రాత్మక విజయం దిశగా ఎన్డీయే ముందుకు వెళ్తోందని నేను ధీమాగా చెప్తున్నాను. ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ నేతృత్వంలో మేం ఎన్నికల్లో పోటీపడుతున్నాం. నాకు కూటమిలోని ఏ ఒక్క పార్టీతో ఒక్క శాతం వివాదం కూడా లేదు. నవంబర్ 14న మేం దీపావళి చేసుకుంటాం అని పాసవాన్ విజయంపై ధీమా వ్యక్తంచేశారు.బిహార్ శాసనసభ ఎన్నికల్లో ఎన్డీయే కూటమిలోచెరో 101 స్థానాల్లో పోటీ చేయనున్నాయి. 243 స్థానాలు ఉన్న అసెంబ్లీలో లోక్‌జన్‌శక్తి (రాంవిలాస్) 29 చోట్ల, హిందుస్థాన్ అవాం మోర్చా (హెచ్ఏఎం) ఆరుచోట్ల, రాష్ట్రీయ లోక్‌మోర్చా (ఆర్ఎల్ఎం) ఆరుచోట్ల బరిలో దిగేలా సీట్ల సర్దుబాటు కుదిరిందని జేడీయూ కార్యనిర్వాహక అధ్యక్షుడు సంజయ్‌కుమార్ ఝా, ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌధరీ (భాజపా), కేంద్ర మంత్రి చిరాగ్ పాస్వాన్ (ఎల్‌జేపీ–ఆర్) తమతమ 'ఎక్స్' ఖాతాల్లో ప్రకటించిన సంగతి తెలిసిందే.

# జుబీన్ మరణం వెనుక వాస్తవాలు వెంటనే తేలాలి

**గువాహటి,అక్టోబర్ 18 (మనసులోమాట) :** అస్సామీ గాయకుడు జుబీన్ గర్గ్ మరణం విషయంలో వాస్తవాలు వెంటనే తేలాలని, కుటుంబసభ్యులు, అభిమానులకు సింగపూర్‌లో ఆయనకు ఏం జరిగిందో తెలుసుకునే హక్కు ఉందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ వ్యాఖ్యానించారు. గువాహటి శివారైన సోనాపుర్‌లోని జుబీన్ సమాధి వద్ద రాహుల్ శుక్రవారం నివాళులు అర్పించారు. అస్సాం సాంప్రదాయ కండువా(గమోసా), పుష్పగుచ్ఛాన్ని జుబీన్ సమాధి వద్ద ఆయన ఉంచారు. కాంగ్రెస్ అస్సాం ప్రదేశ్ అధ్యక్షుడు గౌరవ్ గొగొయ్ సహా పలువురు నేతలు ఈ కార్యక్రమానికి హాజరై ప్రార్థనలు చేశారు. అనంతరం జుబీన్ నివాసాన్ని సందర్శించి కుటుంబసభ్యులను రాహుల్ పరామర్శించారు.ఇన్ని రోజుల తర్వాతారాహుల్ సందర్శనపై అస్సాం సీఎం హిమంత బిశ్వ శర్మ స్పందించారు. "జుబీన్ మృతిచెందిన 28 రోజుల తర్వాత సంతాపం తెలిపేందుకు రాహుల్ విచ్చేశారు. అసలు రాకపోవడం కన్నా ఆలస్యంగా రావడం మంచిదే. కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్, ప్రియాంకాగాంధీ, పలువురు సీనియర్ నేతలు జుబీన్ అంత్యక్రియలకు హాజరవుతారని భావించాం" అని శర్మ వ్యాఖ్యానించారు. జుబీన్ కేసులో అరెస్టయిన శేఖర్ జ్యోతి గోస్వామి, అమృత్‌ప్రవ మహంతలకు కోర్టు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీని విధించింది. జుబీన్ మృతి కేసులో



విచారణకు మరో మూడు నెలలు లేదా అంతకంటే ఎక్కువ సమయం పట్టొచ్చని సింగపూర్ పోలీసులు తెలిపారయూపీలో దళితుల అణచివేత గరిష్ఠ స్థాయికి చేరుకొంది: రాహుల్‌ఉత్తర్‌ప్రదేశ్‌లోని రాయ్‌బరేలీలో దళిత వ్యక్తి హరిఓం వాల్మీకిని తీవ్రంగా కొట్టి దారుణంగా హత్యచేసిన ఘటన దేశ ప్రజల మనస్సాక్షిని కదిలించిదని రాహుల్ వ్యాఖ్యానించారు. ఫతేపూర్‌లో మృతుడి కుటుంబాన్ని కలిసి పరామర్శించిన రాహుల్ బాధిత కుటుంబసభ్యులను కలవకుండా ఆపడానికి అధికారులు ప్రయత్నించారని ఆగ్రహం వ్యక్తంచేశారు. "ప్రభుత్వం తప్పు చేసిన వారికి రక్షణ కల్పిస్తూ బాధితులను శిక్షిస్తోంది. న్యాయం చేయాలని కోరుతున్న బాధితులను బెదిరించి ఇంట్లోనే నిర్బంధించారు. భాజపా పాలనలో దళితుల అణచివేత గరిష్ఠ స్థాయికి చేరుకొంది" అని రాహుల్ 'ఎక్స్'లో పోస్ట్‌చేశారు.


# రష్యా చమురుపై ట్రంప్ వ్యాఖ్యలు.. మోదీ మౌనంపై కాంగ్రెస్ విమర్శలు



**రష్యా అక్టోబర్ 18 (మనసులోమాట) :** చమురు కొనుగోళ్లపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ దేశం నుంచి భారత్ ఇక చమురు కొనుగోలు చేయదని మళ్లీ ప్రకటించారు. ట్రంప్ వ్యాఖ్యల నేపథ్యంలో ప్రధాని మోదీ పై కాంగ్రెస్ విమర్శలు గుప్పిస్తుంది. అధ్యక్షుడి మాటలపై మౌనం వహించడాన్ని తీవ్రంగా తప్పుబడుతుంది.కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ ఈమేరకు ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టారు. రష్యా నుంచి చమురు దిగుమతులను భారత్ తగ్గిస్తుందని తన మంచి స్నేహితుడు (మోదీని ఉద్దేశిస్తూ) తనకు హామీ ఇచ్చాడంటూ ట్రంప్ పేర్కొన్న విషయాన్ని ప్రస్తావించారు. 'ఆపరేషన్ సిందూర్‌ను ఆపేశానంటూ, రష్యా ఇంధన కొనుగోళ్లను భారత్ తగ్గిస్తుందంటూ ట్రంప్ చెప్పినప్పుడల్లా.. ఆయన మంచి స్నేహితుడు అకస్మాత్తుగా మౌనీ బాబా అయిపోతారు' అంటూ రమేశ్ విమర్శలు చేశారు.ఉక్రెయిన్‌లో యుద్ధం ముగించే అంశంపై చర్చలు జరిపేందుకు ఆ దేశాధ్యక్షుడు జెలెన్‌స్కీతో ట్రంప్ వైట్‌హౌస్‌లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన రష్యా నుంచి భారత్ ఇక చమురు కొనుగోలు చేయదని పేర్కొన్నారు. ఇప్పటికే వాటిని తగ్గించుకుందని వ్యాఖ్యానించారు. ఇంతకుముందు కూడా ట్రంప్ ఇలాంటి ప్రకటనలే చేశారు. ఈ చమురు కొనుగోళ్లు ఆపేయడంపై తనకు మోదీ నుంచి హామీ వచ్చిందంటూ ట్రంప్ పేర్కొన్నారు. అయితే, భారత్ వాటిని ఖండించింది. ఇరువురి నేతల మధ్య అలాంటి సంభాషణ జరగలేదని స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే భారత వినియోగదారుల ప్రయోజనాల మేరకే ఇంధన కొనుగోలు ఎంపికల్లో ప్రాధాన్యం ఉంటుందని తేల్చిచెప్పింది.

# 68 వేలు దాటిన గాజా మరణాలు

**అక్టోబర్ 18 (మనసులోమాట) :** ఇజ్రాయెల్–హమాస్ యుద్ధంలో ఇప్పటివరకు 68వేల మంది పాలస్తీనీయులు ప్రాణాలు కోల్పోయినట్లు గాజా ఆరోగ్యశాఖ వెల్లడించింది. కాల్పుల విరమణ అమల్లోకి వచ్చి వారమైన తర్వాత మరణాలు సంఖ్య పెరిగినట్లు తెలిపింది. అయితే, శిథిలాల తొలగింపు ప్రక్రియ ముమ్మరం చేయడం, ఈ నేపథ్యంలో మరిన్ని మృతదేహాలు బయటపడుతుండడంతో ఈ సంఖ్య పెరుగుతున్నట్లు పేర్కొంది.హమాస్ లక్ష్యంగా చేపట్టిన ఇజ్రాయెల్ దాడులకు ఈ అక్టోబర్ 8తో రెండేళ్లు పూర్తయ్యింది. ఇజ్రాయెల్ దళాలు జరిపిన దాడుల్లో 68వేల మంది పాలస్తీనీయులు మరణించగా.. వేలాది మంది శిథిలాల కింద సమాధి అయినట్లు అంచనా. మరో 1.70 లక్షల మంది గాయపడినట్లు అంతర్జాతీయ నివేదికలు వెల్లడించాయి. వీరిలో దాదాపు 40 వేల మంది సాధారణ



జీవనం కొనసాగించలేని పరిస్థితి ఉన్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనా వేసింది. ఐడీఎఫ్ దాడుల్లో గాజాలో లక్షకుపైగా భవనాలు నేలమట్టమయ్యాయి.

## సరికొత్త రికార్డు 'దోసె'య్యడానికి సిద్ధమైన నాగ్‌పూర్ చెఫ్

**(మహారాష్ట్ర), అక్టోబర్ 18 (మనసులోమాట) :** తనకున్న ప్రతిభతో మరో ప్రపంచ రికార్డు 'దోసె'య్యడానికి ప్రఖ్యాత చెఫ్ విష్ణు మనోహర్‌సిద్ధమయ్యారు. నాగ్‌పూర్‌లోని పాత బైపాస్‌లో ఉన్న గున్వంత్ లాన్‌లో 25 గంటల పాటు దోసెలు వేసి, సరికొత్త రికార్డు సృష్టించడానికి నడుం బిగించారు శనివారం ఉదయం 7 గంటల నుంచి రుచికరమైన అట్లు వెయ్యడం ప్రారంభించారు. వీటిని తినడానికి ఆహార ప్రియులు గుమిగూడారు. ఇప్పటి వరకు విష్ణు మనోహర్ ఈ విధంగా తన స్టైల్లో వంటలు చేస్తూ.. 30 రికార్డులు నెలకొల్పారు. గతేడాది దీపావళి వేళ 24 గంటల పాటు నిరంతరాయంగా దోసెలు వేసి వరల్డ్ రికార్డ్స్ బుక్ ఆఫ్ ఇండియాలో చోటు దక్కించుకున్నారతాజాగా అమరావతిలో 25 గంటల పాటు దోసెలు వేసి రికార్డు సృష్టించే పనిలో ఉన్న విష్ణు మనోహర్ భవిష్యత్తులో పుణె, హైదరాబాద్, కాన్పూర్, శంభాజీ నగర్‌లలో ఒక్కో గంట పెంచుతూ రికార్డు సాధిస్తానని అన్నారు. ఈటీవీ తో కలిసి తాను 11 ఏళ్లుగా పని చేస్తున్నానని.. దానివల్లే తనకు ప్రజల్లో గుర్తింపు వచ్చిందని పేర్కొన్నారు. ఆదివారం



ఉదయానికి తాను పెట్టుకున్న 25 గంటల సమయం పూర్తవుతుందన్నారు. అప్పటి వరకు 15,000 దోసెలు వేసే అవకాశం ఉందన్నారు.

## మీరు రగిలించిన నిప్పు.. మీ ఇంటినే కాలుస్తోంది: అసీం మునీర్‌పై తీవ్ర విమర్శలు



**పాకిస్థాన్ అక్టోబర్ 18 (మనసులోమాట) :** అఫ్గానిస్థాన్ మధ్య ఘర్షణలు మళ్లీ భగ్గుమన్నాయి. అఫ్గాన్ లోని పాక్టికా ప్రావిన్స్‌పై పాక్ వైమానిక దాడులకు పాల్పడింది. ఈ ఘటనలో ముగ్గురు యువ క్రికెటర్లు సహ పలువురు మృతి చెందారు. ఈ క్రమంలో పాక్ ఆర్మీ చీఫ్ అసీం మునీర్ )పై అఫ్గాన్ మాజీ ఎంపీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మునీర్ ఎగదోస్తున్న ఉగ్రవాదం అనే మంట.. ఆయన ఇంటినే (పాక్‌ను ఉద్దేశిస్తూ) కాల్చేస్తోందని వ్యాఖ్యానించారు.తాజా దాడులపై అఫ్గాన్ మాజీ ఎంపీ మరియం సోలైమాంఖిల్ ఓ వార్తా సంస్థతో మాట్లాడారు. పాక్‌ది పిరికి చర్య అంటూ దాడులను తీవ్రంగా ఖండించారు. భారత్, అఫ్గాన్‌లపై పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐ, దాని సైన్యం దశాబ్దాలుగా ఇదే హింసకు పాల్పడుతోందన్నారు. వాళ్లు చేసే దాడుల్లో యువ క్రికెటర్లు, చిన్నారులు ప్రాణాలు కోల్పోవడం హృదయ విదారకరమన్నారు. ఈ క్రమంలోనే ఆమె పాక్ ఆర్మీ చీఫ్ అసీం మునీర్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దశాబ్దాలుగా ఉగ్రవాదుల్ని పెంచి, వారిని ఆయుధాలుగా ఉపయోగిస్తున్నారన్నారు. 'మీరు ఎగదోసిన మంటే.. మీ సొంత ఇంటిని కాల్చేస్తోందని గుర్తుపెట్టుకోండి' అని వ్యాఖ్యానించారు.ఇక, అఫ్గాన్‌కు భారత్ మద్దతును ఆమె ప్రశంసించారు. ఇటీవల అఫ్గాన్ విదేశాంగ మంత్రి అమీర్ ముత్తాఖీ ఇక్కడ పర్యటించిన విషయాన్ని ప్రస్తావించారు. భారత్‌కు అఫ్గాన్ దగ్గరవ్వడాన్ని పాక్ సహించలేకపోతుందని విమర్శించారు. మా ఇరుదేశాల మధ్య శాంతిని చూడలేకపోతుందని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా తీవ్రవాద భావజాలానికి వ్యతిరేకంగా భారత్– అఫ్గాన్‌ల మధ్య బలమైన సహకారం ఉండాలని ఆమె పిలుపునిచ్చారు. శుక్రవారం అర్ధరాత్రి అఫ్గాన్‌పై పాక్ వైమానిక దాడులకు పాల్పడింది. ఈ ఘటనలో 10 మంది మృతి చెందినట్లు తెలుస్తోంది. ఇందులో ముగ్గురు క్రికెటర్లు ఉన్నారు. ఈ నేపథ్యంలోనే వచ్చే నెలలో పాకిస్థాన్, శ్రీలంక జట్లతో తలపడబోయే ముక్కోణపు సిరీస్ నుంచి వైదొలుగుతున్నట్లు అఫ్గానిస్థాన్ క్రికెట్ బోర్డు (%ఏూజదీ%) ప్రకటించింది. 48 గంటల కాల్పుల విరమణ పూర్తయిన వెంటనే ఈ దాడులు జరగడం గమనార్హం.

## బోటు బోల్తా.. ముగ్గురు భారతీయులు మృతి

**ఆఫ్రికా అక్టోబర్ 18 (మనసులోమాట) :** దేశమైన మొజాంబిక్‌లో బెయిరా ఓడరేవు సమీపంలో బోటు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ముగ్గురు భారతీయులు మృతి చెందగా.. మరో అయిదుగురు గల్లంతయ్యారు. 14 మంది భారతీయ సిబ్బందితో సహా మరికొందరిని తీసుకెళున్న బోట్ బోల్తా పడిన ఘటనలో ముగ్గురు భారతీయులు మరణించగా, ఐదుగురు గల్లంతై నట్లు భారత హైకమిషన్ శనివారం ధ్రువీకరించింది. మిగిలిన వారిని స్థానిక సిబ్బంది రక్షించినట్లు తెలిపింది. శుక్రవారం బెయిరా ఓడరేవు వద్ద సిబ్బంది బదిలీ ఆపరేషన్ల సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు వెల్లడించింది.బోటు బోల్తా పడటానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదని.. ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని అధికారులు పేర్కొన్నారు. గల్లంతైన వారికోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయన్నారు. క్షతగాత్రులు బెయిరాలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు భారత హైకమిషన్ వెల్లడించింది. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను తమ అధికారులు సందర్శించారని తెలిపింది. మృతుల కుటుంబాలను సంప్రదించి.. వారికి కావాల్సిన సహాయాన్ని అందిస్తున్నట్లు పేర్కొంది. అయితే మృతుల పేర్లు, వివరాలు తెలియాల్సి ఉంది. గల్లంతైన వారి ఆచూకీ కోసం స్థానిక అధికారులు, సముద్ర సంస్థలు, భారత దౌత్య కార్యాలయం సమన్వయంతో పనిచేస్తున్నాయని అధికారులు పేర్కొన్నారు.

# మా త్యాగాలను అర్థం చేసుకోలేదు



**అఫ్గానిస్థాన్,అక్టోబర్ 18 (మనసులోమాట) :** పాకిస్థాన్ మధ్య ఘర్షణలు మరోసారి భగ్గుమన్నాయి. ఈ రెండు దేశాల మధ్య సాయంత్రం కాల్పుల విరమణ ఒప్పందం ముగిసిన నేపథ్యంలో పాక్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ అఫ్గాన్‌కు వార్నింగ్ ఇచ్చారు ఈ సందర్భంగా మరోసారి భారత్‌పైనా ఆరోపణలు చేశారు"ఇకనుంచి నిరసన తెలియజేయడాలు, శాంతి కోసం పిలుపునివ్వడాలు ఉండవు. కాబుల్‌లో మా ప్రతినిధుల బృందం పర్యటించదు. ఉగ్రవాదానికి మూలం ఎక్కడ ఉన్నా.. భారీ మూల్యం చెల్లించక తప్పదు భారత్‌కు కాబుల్ అనుబంధ సంస్థలా వ్యవహరిస్తోంది. రెండూ కలిసి పాక్‌కు వ్యతిరేకంగా కుట్రలు పన్నుతున్నాయి. తెహ్రీకీ

### అఫ్గాన్‌తో ఘర్షణల వేళ వాపోయిన పాక్ మంత్రి

తాలిబన్ పాకిస్థాన్ కూడా ఈ కుట్రలో భాగమవుతుంది. ఇప్పుడు అఫ్గాన్‌ను పాలిస్తున్నవారు (తాలిబన్లు) ఒకప్పుడు మాపై ఆధారపడ్డారు. మా దేశంలో తలదాచుకున్నారు. అఫ్గాన్‌తో గతంలో మాదిరిగా సంబంధాలు కొనసాగించలేం" అని సామాజిక మాధ్యమాల వేదికగా వ్యాఖ్యలు చేశారు. "మా దేశంలో నివసిస్తోన్న అఫ్గాన్ ప్రజలు వారి స్వదేశానికి వెళ్లిపోవాలి. వారికి ఇప్పుడు వారి సొంత ప్రభుత్వం ఉంది. మా వనరులు మా ప్రజల కోసం మాత్రమే. కొన్నేళ్లుగా మేం ఎన్నో త్యాగాలు చేసినప్పటికీ.. కాబుల్ నుంచి సానుకూల స్పందన రాలేదు" అని మంత్రి వాపోవడం ఇదిలాఉంటే.. శుక్రవారం రాత్రి అఫ్గాన్‌పై పాక్ వైమానిక దాడులు నిర్వహించింది. ఈ ఘటనలో 10 మంది మరణించినట్లు తెలుస్తోంది. వారిలో ముగ్గురు క్రికెటర్లు ఉన్నారని అఫ్గానిస్థాన్ క్రికెట్ బోం వెల్లడించింది. తాజా దాడులతో 48 గంటల కాల్పుల విరమణ ఒప్పందం వీగిపోయింది. ఇప్పుడు రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు ఏస్థాయికి చేరతాయోననే ఆందోళన వ్యక్తమవుతోంది. ఇదిలాఉంటే.. అఫ్గాన్‌కు భారత్ సహకరిస్తోందంటూ పాక్ పదేపదే చేస్తోన్న ప్రేలాపనలకు మన విదేశాంగ శాఖ గట్టి కౌంటర్ ఇచ్చింది. తన అంతర్గత వైఫల్యాలకు పొరుగు వారిని నిందించటం ఆ దేశానికున్న అలవాటని మండిపడింది.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# సంపాదకీయం

## రిటైర్డ్ ఉద్యోగులకు భద్రత కరువు!

వెంకగారి భూమయ్య :విశ్రాంతి తీసుకోవాల్సిన సమయంలో తమ ఆర్థిక, నిత్య జీవిత అవసరాల కోసం అప్పులు చేయడం, వాటిని తీర్చలేక కొందరు పెన్షనర్లు ఆత్మహత్యలకు పాల్పడడం లాంటి సంఘటనలు కోకొల్లలు. ప్రభుత్వం తాము ఇచ్చిన హామీ మేరకు పెన్షనర్లకు సత్వరమే న్యాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందిప్రభుత్వానికి తమ జీవిత సారా న్ని సేవగా అంకితం చేసిన వేలాది మంది రిటైర్డ్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, అధికారులు నేడు కనీస ఆర్థిక భద్రత కోసం పరితపిస్తూ కన్నీరు పెడుతుండడం శోచనీయం. తమ న్యాయమైన ఆర్థిక ప్రయోజనాల కోసం ఇవాళ వీళ్లం తా రోడ్డున పడే దుస్థితి ఏర్పడింది. ఈ దు స్థితికి ప్రభుత్వ వైఫల్యమే కారణమంటూ.. రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం హెచ్చరికలు జారీ చేయడం గమనార్హం.పదవీ విరమణ బకాయిలను తక్షణమే చెల్లించకపోతే, రిలే నిరాహార దీక్షలతో రా ష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని పెన్షనర్ల సంఘం అల్టిమేటం ఇచ్చిం ది. గత రెండు ఆర్థిక సంవత్సరాల కాలం లో పదవీ విరమణ పొందిన పెన్షనర్లందరికీ ప్రభుత్వం నుంచి రావాల్సిన రిటైర్మెం ట్ బకాయిలు ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉ న్నాయి. పదవీ విరమణ చేసిన ఉద్యోగికి ఆర్థిక భద్రత కల్పించే కీలక ప్రయోజనాలైన గ్రాట్యుటీ, జనరల్ ప్రావిడెంట్ ఫండ్, తెలంగాణ స్టేట్ గవర్నమెంట్ లైఫ్ ఇన్సూరెన్స్, సరెండర్ లీవ్స్ (లీవ్ ఎన్‌క్యాష్ మెంట్) వంటి మొత్తాలను ప్రభుత్వం ఒకేసారి చెల్లించాలి.ఉద్యోగుల స్థాయి, సర్వీసును బట్టి ఒక్కొక్కరికి రూ. 35 లక్షల నుంచి రూ. 75 లక్షల వరకు అందాల్సిన ఈ మొత్తం చెల్లింపుల్లో జరుగుతున్న జా ప్యం వారి జీవితాలను అల్లకల్లోలం చేస్తోం ది. రాష్ట్రవ్యాప్తంగా ఈ పెండింగ్ బకాయి ల విలువ సుమారు రూ. 8 వేల కోట్ల వర కు ఉంటుందని అంచనా. ఆర్థిక భారంతో పెన్షనర్లకు రావాల్సిన తమ సొంత సొమ్మును ఇవ్వకుండా ప్రభుత్వ నిర్లక్ష్య ధోర ణి ప్రదర్శించడం విమర్శలకు తావిస్తోంది. ఆత్మహత్యల పర్వపదవీ విరమణ ప్రయోజనాలు సకాలంలో చేతికి అందక అనేక మంది పె న్షనర్ మిత్రులు అకాల మరణం పాలవుతున్నారని, సరైన వైద్యం చేయించుకోలేక జీవితాలను కోల్పోతున్నారని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం వ్యవస్థాపక నాయకులు త మ ఆవేదనను, గోడును వెల్లబోసుకున్నారు. విశ్రాంతి తీసుకోవాల్సిన సమ యంలో తమ ఆర్థిక, నిత్య జీవిత అవసరాల కోసం అప్పులు చేయడం, వాటిని తీ ర్చలేక కొందరు పెన్షనర్లు ఆత్మహత్యలకు పాల్పడడం లాంటి సంఘటనలు రాష్ట్రం లో కోకొల్లలుగా ఉన్నాయి.ఈ నేపథ్యం లో పిల్లల పెళ్లిళ్లు, ఉన్నత విద్య, కుటుంబ సభ్యుల అనారోగ్య చికిత్సల వంటి అత్యవసర అవసరాలకు ప్రభుత్వం ఇచ్చిన హా మీల మేరకు బకాయిలను తక్షణమే చెల్లించాలని రిటైర్డ్ పెన్షనర్ల సంఘం డిమాండ్ చేస్తోంది. సాధారణ రెగ్యులర్ పెన్షనర్లతో పాటు, పదవీ విరమణ పొందిన ప్రతి ఒక్కరికీ బకాయిలను అందజేయాలని కోరిం ది. పెన్షనరీ సదుపాయాలు సకాలంలో అందక పెన్షనర్లు ఆత్మహత్యలకు పాల్పడుతుండడంతో, ఆయా కుటుంబాల సభ్యుల సంక్షేమం దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం వెంటనే స్పందించాల్సిన అవసరముంఒకేసారి అందాల్సిన రిటైర్మెంట్ బకాయిలతో పాటు, ప్రతి నెలా పెన్షన్‌తో పాటు జీవన వ్యయానికి అనుగుణంగా అందాల్సిన డియర్‌నెస్ రిలీఫ్ బకాయిలను సైతం ప్రభుత్వం సకాలంలో విడుదల చేయడం లేదు. ఈ కరువు భత్యం చెల్లింపులో జాప్యం జరగడం వల్ల పెన్షనర్లు నిత్యం పెరుగుతున్న ఖర్చులతో తీవ్ర ఆర్థిక భారాన్ని మోయాల్సి వస్తోంది. ఇది కూడా పెన్షనర్ల ఆందోళనకు ఒక ప్రధాన కార ణంతాము ప్రభుత్వానికి ఎన్నో సంవత్సరాలు సేవ చేసినందుకు ప్రతిఫలంగా ఈ ప్రయోజనాలను హక్కుగా అడుగుతున్నామని సంఘం పేర్కొంది.ప్రభుత్వం నిధుల లేమిని కారణంగా చూపి, ఇతర సంక్షేమ పథకాలకు నిధులు మళ్లిస్తూ, తమ సొంత డబ్బు విషయంలో నిర్లక్ష్యం వహించడం అత్యంత అన్యాయమని, ఇది ఆర్థిక క్రమశిక్షణారాహిత్యమని రిటైర్డ్ ఉద్యోగులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారఆదేశాలు భేఖాతరుగతంలో రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించడంలో జరుగుతున్న జాప్యంపై అనేక మం ది పెన్షనర్లు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు, రిటైర్డ్ ఉద్యోగులకు రావాల్సిన అన్ని ఆర్థిక ప్రయోజనాలను నిర్ణీత గడువులోగా వడ్డీ తో సహా చెల్లించాలని ప్రభుత్వాన్ని స్పష్టం గా ఆదేశించింది. అయినప్పటికీ హైకోర్టు ఆదేశాలను కూడా రాష్ట్ర ప్రభుత్వం పూర్తి గా లెక్కచేయకుండా, ఉద్దేశపూర్వకంగా జాప్యం చేస్తోందని పెన్షనరీ సంఘాలు ఆరోపిస్తున్నాయిరిటైర్డ్ ఉద్యోగుల పట్ల ప్రభుత్వం అవలంబిస్తున్న ఈ తీరు, పాలకులకు పౌరుల హక్కులపై ఉన్న గౌరవాన్ని ప్రశ్నిస్తోంది. తమకు రావాల్సిన సొమ్ము కోసం కోర్టుకు వెళ్లి న్యాయం తమ వైపు ఉందని సంబరపడుతున్నప్పటికీ, ప్రభు త్వం స్పందించకపోవడం దారుణమని పెన్షనర్లు వాపోతున్నారు. దేశ మొత్తం మీద అన్ని రాష్ట్రాల్లోనే రిటైర్డ్ ఉద్యోగుల బాధ వర్ణణాతీతంగా మారిపోయిందిభరోసా ఏదీపెన్షనర్ల సమస్యపై సరైనటువంటి స్పందన చూపకుండా రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తే పరిస్థితి చేయి దాటిపోయే అవకాశముందని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం వాపోయింది. ఈ సమస్యను రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకెళ్తామని ప్రకటించింది. పెండింగ్ బకాయిల తో పాటు ఇతర పెన్షనరీ సమస్యలపై కూ డా ఏకకాలంలో రిలే నిరాహార దీక్షలకు సిద్ధమవుతామని స్పష్టం చేసింది. 'హక్కుల కోసం మరోసారి ఉద్యమం చేయడానికి మేమెప్పుడు సిద్ధం' అంటూ పెన్షనర్లంద రూ అధైర్య పడకుండా పోరాటానికి సన్న ద్ధం కావాలని సంఘం పిలుపునిచ్చింది.పారదర్శకతతో కూడిన పాలనను ఆశిస్తున్న తమకు ఈ జాప్యం తీవ్ర నిరాశను మిగుల్చుతోందని పెన్షనర్ల సంఘం ఆం దోళన వ్యక్తం చేసింది. సకాలంలో తమ సొంత డబ్బు అందకపోవడం వల్ల ఆర్థికం గా తీవ్ర ఇబ్బందులు పడుతున్న రిటైర్డ్ ఉ ద్యోగులకు న్యాయం చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది. నిధులు లేవనే సాకుతో సాకులు చెప్పకుండా, ప్రజల ఆరోగ్య భద్రతకు, పెన్షనర్ల గౌరవానికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరముంది.

డాక్టర్ కంచర్ల అచ్చుతరావు
ఎడిటర్, మనసులో మాట దిన పత్రిక



# ఆధ్యాత్మిక శీర్షిక....

## పూర్వజన్మల శాపం ఎలా ఉంటుందో తెలుసా..!?



మనకు పూర్వ జన్మ కర్మల వలననే ఈ జన్మలో, తల్లి, తండ్రి, అన్న, అక్క, భార్య, భర్త, ప్రేమికుడు, ప్రియురాలు, మిత్రులు, శత్రువులు మిగతా సంభంధాలు ఈ ప్రపంచంలో మనకు లభిస్తాయి. ఎందుకంటే మనం వీళ్లకు ఈ జన్మలో ఏదో ఒకటి ఇవ్వవలసి, లేదా తీసుకొన వలసి రావచ్చును.

మనకు సంతాన రూపంలో ఎవరెవరు వస్తారు

మనకు పూర్వ జన్మలో సంబంధం వున్న వాళ్ళే

ఈజన్మలో సంతాన రూపంలో జన్మిస్తారు, అవ్వే మన శాస్త్రాల ప్రకారం నాలుగు రకాలుగా వున్నట్లు చెబుతారు.

**ఋణానుబంధం:-**

గత జన్మలో మనం ఎవరి వద్దనైనా రుణం తీసుకుని వుండచ్చు లేదా ఎవరో ఒకరి ధనాన్ని నష్ట పరచి వుండచ్చు. అటువంటి వాళ్ళు మీకు సంతాన రూపంలో జన్మించి లేదా ఏదైనా వ్యాధి రూపంలో వచ్చి మీ వద్ద వున్న పూర్తి ధనం ఖర్చు అయ్యే వరకూ వుండి ఆ పాత ఖర్చులు సరి సమానం అయ్యేవరకు మనతోనే వుంటారు.

**శత్రువులు - పుత్రులు:-**

మన పూర్వ జన్మలో శత్రువులు మనపై వారు తమ తమ కక్షను తీర్చుకోవటానికి మన ఇంట్లో సంతాన రూపంలో తిరిగి పుడతారు. అలా పుట్టి తల్లి దండ్రులతో పెద్దయ్యాక కొట్లాటలు, నానా గొడవలూ చేస్తారు. జీవితమంతా ఏదో ఒక విషయంలో ఏడిపిస్తూనే వుంటారు. ఎల్లప్పుడును తల్లితండ్రులను నానా యాతన పెడుతూ వాళ్ళ పరువు తీసి వాళ్ళను దుఃఖితులను చేస్తూ ఆనంద పడుతుంటారు.

**తటస్థ పుత్రులు**

వీళ్ళు ఒక వైపు తల్లి తండ్రులకు సేవ చెయ్యరు... మరో వైపు సుఃఖంగా కూడా వుంచరు, వాళ్ళను వాళ్ళ మానానికి వాళ్ళను వదిలేసి వెళ్తారు. వాళ్ళ వివాహానంతరం తల్లిదండ్రులకు దూరంగా జరిగి పోతారు.

**సేవా తత్పరత వున్న పుత్రులు**

గత జన్మలో మీరు ఎవరికైనా బాగా సేవచేసి వుండవచ్చును, ఆ రుణాన్ని తీర్చుకోవటానికి మీకు కొడుకు లేదా, కుతూరు రూపంలో ఈ జన్మలో వస్తారు. అలా వచ్చి బాగా సేవను చేస్తారు. మీరు గతం లో ఏది చేసుకున్నారో ఇప్పుడు అదే సంప్రాప్తిస్తుంది. మీరు గత జన్మలో ఎవరికైనా సేవ చేస్తే, ఈ జన్మలో మన ముదుసలి తనం లో మనకు సేవ చేస్తారు. లేకపోతే మనకు వృద్ధాప్యంలో గుక్కెడు నీళ్లు పోసే వారుకూడా మనవద్ద వుండరు.ఇది పూర్తిగా మనుష్యులకు మాత్రమే అమలు అవుతుంది అని అనుకోవద్దు. ఈ క్రింద చెప్పిన ప్రకారం ఎలాంటి విధంగానైనా పుట్టవచ్చును. ఒకవేళ మీరు ఒక ఆవుకి నిస్వార్థమైన సేవ చేసి వుండవచ్చును వాళ్ళే మీ కొడుకు లేదా, కూతురుగా మీ ఇంట పుట్టవచ్చును. ఒక ఆవుకి తన దూడకు సమంగా పాలు తాగనియ్యాకుండా దూరంగా వుంచిన పాపానికి వాళ్ళే కొడుకు లేదా, కూతురుగా మీ ఇంట పుడతారు. లేదా మీరు ఏదైనా నిరపరాధి జీవిని సతాయించారనుకో, వాళ్ళు మీకు శత్రువు రూపంలో పుట్టి మీతో తన గత శత్రుత్వం యొక్క కక్ష తీర్చుకుంటారు. అందుకనే జీవితంలో ఎవరికీ కూడా కీడు, చెడు చెయ్యవద్దు. ఎందుకనగా ప్రకృతి నియమం ప్రకారం మీరు ఏది చేస్తే దానికి ఈ జన్మలో లేదా వచ్చే జన్మలో నూటికి నూరు శాతం ఎక్కువ చేసి అనుభవంలో కి తెస్తుంది. మీరు ఒక వేళ ఎవరికైనా ఒక్క రూపాయి దానం చేస్తే అది మీ ఖాతాలో నూరు రూపాయలుగా జమ చెయ్యబడతాయి. ఒకవేళ మీరు ఎవరి వద్దయినా ఒక్క రూపాయి లాక్కుంటే మీ ఖాతా నుంచి నూరు రూపాయలు తీసివేయబడతాయి. (అనగా పాప పుణ్యాలు కొద్దిగా ఆలోచించండి " మీరు మీతో కూడా ఎంత ధనాన్ని తెచ్చుకున్నారు, మళ్లీ ఎంత ధనాన్ని మీ వెంట తీసుకెళ్తారు..? ఇప్పటివరకు పొయినవాళ్లు ఎంత బంగారం, వెండి పట్టుకుపోయారు..? మీరు పోయె ముందు మీ బ్యాంకులో ఉన్న నగా, నట్రా, డబ్బు మూలుగుతుందో అదిపూర్తిగా పనికి రాని సంపాదన కాదా..? ఒకవేళ మీ మీ సంతానం సమర్థులైతే మీరు వదిలిన డబ్బు దస్కం వాళ్లకు అనవసర వస్తువు కాదా..? వాటి అవసరం వాళ్లకు లేదు కదా..? ఒక వేళ వాళ్ళు ఆ డబ్బు దస్కం వాడుకున్నట్లయితే వాళ్ళు ఎందుకూ కొరగాని వాళ్ళుగా, చేతకాని వాళ్ళుగా అయిపోతారు కదా. వాళ్ళు సదరు డబ్బు, నగానట్రా వాడుకుని కొద్ది రోజుల్లోనే వాళ్ళని వాళ్ళే నాశనం చేసుకుని తీరుతారు. ఆ తర్వాతే వాళ్లకు శాంతి లభిస్తుంది. నేను, నాది, నీది అన్నది అంతా ఇక్కడికిక్కడే పనికి రాకుండా పోతుంది. ఏది కూడా వెంట రాదు. ఒకవేళ మీ వెంట వస్తే గిస్తే మీ పుణ్య ఫలం వెంట వస్తుంది. కావున ఎంత వీలయితే అంత మంచికర్మలు చెయ్యండి

డా. కే.హరి హర నాథ రాజు
9177445591



# మన మంత్రకూటం మంథని



మంథని అని పిలుస్తున్న మంత్రకూటనగరం ఒకప్పుడు ప్రముఖమైన విద్యాపీఠం. 'వింధ్యాద్రి దక్షిణప్రాంతే విలసద్గౌతమీతటే' (వింధ్యపర్వతాలకు దక్షిణ ప్రాంతంలో విలసితమైన గౌతమీ(గోదావరి) నదీతీరంలో ఉన్నది మంత్రకూటం. దేశమంతటిలో కీర్తిగాంచిన వేదపండితులిక్కడ వుండేవారని, మంత్రకూటం వేదపీఠంగా ప్రఖ్యాతమైనదని తెలుస్తున్నది.గోదావరి(గౌతమి)నది ఒడ్డున వెలసిన మంత్రకూటం బ్రహ్మపురాణంలో పేర్కొనబడ్డట్లు 'మన్యుతీర్థం'గా పేరుగాంచింది. రాక్షసులబాధ పడలేక పారిపోయివచ్చిన దేవతలు మంత్రకూటంలో గౌతమేశ్వరునిగా క్షేత్రమూర్తిగావున్న ఈశ్వరుణ్ణి శరణు కోరినారట. గౌతమేశ్వరుడు తననుంచి మన్యువును పుట్టించాడట. ఆ మన్యువు రుద్రసమానుడు రాక్షసులను సంహరించాడట. అందువల్ల ఈ మంథనికి మంత్రకూటమనే పేరేకాక మన్యు/మనుపురంగా పిలువబడ్డదని చరిత్రస్కాందపురాణాంతర్గతమైన కాళేశ్వరఖండంలో మంత్రకూట ప్రస్తావన, ప్రశస్తులున్నాయికుండస్య పశ్చిమే భాయోజన త్రితయాంతమేంత్రకూట ఇతి ఖ్యాతమునీనామాశ్రమో మహాంత పోధన నివాసత్వా త్సర్వర్తుభి రలంకతతత్రోద్భవాద్విష జన్మానోభవే యుర్వేదపారగమనీనా మత్రకూటత్వాత్ మంత్రకూట ఇతి శ్రుతః' (కాళేశ్వరఖండం-తతీ యాధ్యాయం)(తాత్పర్యం: యమకుండం (విశ్వకర్మ నిర్మితం) పడుమట మూడు యోజనాల దూరంలో మంత్రవేత్తలైన మునులకు ఆవాసం కావడం వల్ల మంత్రనగరిగా పేరుపొందిన మంత్రకూటం వెలసింది. తపోధనుల కారణంగా అన్ని రుతువులు ఇక్కడ వుంటాయి. ఇక్కడ పుట్టిన బ్రాహ్మణులు వేదపండితులౌతారకాళేశ్వరఖండంలోనే గౌతమమహర్షి కూడా ఇక్కడ వుందని చెప్పబడ్డది. మంత్రకూటంలోవున్న గౌతమేశ్వరాలయంలోని ఈశ్వరుణ్ణి గౌతమమహర్షి ప్రతిష్ఠించడం చేత ఈ గుడికి గౌతమేశ్వరాలయం అని కలిగిం చారిత్రకంగా 10వ శతాబ్దం వరకు మంత్రకూట చరిత్ర బయటపడలేదు. ఈ కాలంలో పశ్చిమ (కళ్యాణి) చాళుక్య చక్రవర్తి త్రిభువనమల్లుని రాజప్రతినిధిగా గుండరాజు మంత్రకూటం రాజధానిగా ఈ ప్రాంతాన్ని పాలించినాడుమంథనికి దక్షిణంగా గ్రామాన్నానుకుని పారే బొక్కలవాగులో ఒడ రాజు వేయించిన శాసనమొకటి దొరికింది. రామప్పగుడి శాసనంలో కూడా గుండరాజు ప్రస్తావన వుంది. ఇతనినే కాకతీ 2వప్రోలరాజు చంపివేసినట్లు శాసనాధారం లభిస్తున్నదిరుద్రదేవుని అనుమకొండ శాసనం:"కద్దేనోద్ధుర మంత్రకూట నగరీనాథోధయోనిస్త్రఎగుండః ఖండిత ఏవ ముండిత శిరః క్రోడాంక వక్షఃస్థలఏడో డింబకవత్సాయనపరో జాతో గతః స్వాంపుమాహూతోపి నపేశ్వరస్య పురతః ప్రోలేన యుద్ధాయతత్'గుండరాజు మరణాంతరం ప్రోలరాజు మొదలు ప్రతాపరుద్రుని వరకు ఈ ప్రాంతం కాకతీయుల ఏలుబడిలోనికి వెళ్లిపోయిందిరుద్రమదేవి దేవగిరి రాజు మహాదేవుణ్ణి తరుముతూ మంత్రకూటం సమీపంలోనే పాదాక్రాంతుణ్ణి చేసుకున్నట్లు చెప్తారు. ఇక్కడ నదిలో రుద్రపాదాలు అనేచోట రాతిగుండ్ల మీద వీరులప్రతిమలు, ఏనుగులు, గుర్రాలు వంటి యుద్ధచిహ్నాలు చెక్కబడివున్నాయి.కాకతీ ప్రతాపరుద్రదేవుడు మంత్రకూటాన్ని గోపాలస్వామి అనే బ్రాహ్మణునికి మళ్లీ అగ్రహారంగా దానమిచ్చాడట. ప్రతాపరుద్రునిగురువు మల్లికార్జునసూరి మంత్రకూట వాసియే. ప్రతాపరుద్రుని తండ్రికి అతనిబదులుగా మల్లికార్జునసూరి, తనభార్యతో గయ, కాశీలో శ్రాద్ధకర్మలను జరిపించాడని ప్రతాపరుద్రుని 'గయా శాసనం' (డీసీ సర్కారు పరిశోధన) తెలియజేస్తున్నది. గయాశాసనానికి సంబంధించిన శాసనం మంథని తమ్మచెరువుకట్ట కింద ఆంజనేయస్వామిగుడిలో వుంది. ఈ రెండు శాసనాలలో 'మంత్రకూట గోపీజన వల్లభాయ నమః' అని సమానంగా వుంది. దీనినిబట్టి గోపాలకష్ణుని గుడి మంథనిలో వుండేదని చెప్పవచ్చు.రామగిరిపట్టణం రాజధానిగా ముప్పభూ పాలుడు పాలించినట్లు మడికి సింగనామాత్య 'పద్మపురాణోత్తర ఖండం'లో రాసాడు. ముప్ప భూపాలుని మంత్రి కందనామాత్యునికే మడికి సింగన తన పద్మపురాణోత్తరఖండం అంకితమిచ్చాడు. కాకతీయుల పిదప ఈ ప్రాంతాన్ని వెలమలు పాలించిన ఆధారాలు లభించాయికులీకుతుబ్ షా 1498లో ఈ ప్రాంతాన్ని బహమనీపాలకులకప్పగించాడు. కుతుబ్షాహీల శాసనమొకటి రామగిరికోట 2వ ద్వారం మీద వుంది. అబ్దుల్లా కుతుబ్షా తన 2వ కూతురిని ఔరంగజేబు కొడుకు ముఆజంకు ఇచ్చి రామగిరి పరగణాను కట్నంగా ఇచ్చాడు.1676లో ఔరంగజేబు గోల్కొండ మీద దాడిచేసినపుడు రామగిరిని సైనికకేంద్రంగా చేసుకున్నాడు.ఆ సమయంలో మంథనికి దగ్గరిలోని కూచిరాజుపల్లె(బోయినిపేట) గ్రామాన్ని ఆ ఊరి బెస్తలకే జాగీరుగా ఇచ్చాడట.ఒకసారి ఔరంగజేబు పల్లకీలో కూర్చొని, కొద్ది పరివారంతోడురాగా ప్రయాణం చేస్తున్నపుడు దారిలో తనకు బాగా ఆకలి వేసిందట. వెంట భోజనం లేని కారణంగా పల్లకిమోస్తున్న బెస్తలను వారి ఆహారాన్ని తనకిమ్మని అడిగాడట. ఆ ఢిల్లీ పాదుషా వారిచ్చిన అంబలిని కడుపారా తాగి, ఆకలి తీర్చుకున్నాడట. వారు తన ఆకలి తీర్చినందుకు వారికి కూచిరాజుపల్లెను స్వయంగా రాసి సనదులిచ్చినాడట. ఈ సనదులు మంథని బెస్తలవద్ద ఉన్నాయంటారు1798లో మంత్రకూట నివాసి బ్రాహ్మణుడు కర్దలా సమరం తర్వా నానాఫడ్నవీసుతో పట్టబడ్డ హైదరాబాద్ మంత్రి అరస్తుజాను జైలునుంచి విడిపించినాడట. అందుకు అతడు ఆ బ్రాహ్మణుని మానేరు ఒడ్డునవున్న అడవిసోమనపల్లె గ్రామాన్ని జాగీరుగా ఇచ్చాడఆ తర్వాత మంత్రకూటప్రాంతం వెలిగందల జిల్లా కేంద్రంగా హైద్రాబాద్ నిజాం నవాబుల పాలనలోనికి వచ్చింది. సాలార్జంగుహయాంలో జిల్లాల పునర్విభజన సమయంలో వెలిగందల జిల్లాకేంద్రం కరీంనగరుకు మార్చబడ్డది. తాలూకా కేంద్రం ఆరాంగీరు నుంచి మహదేవపురానికి, తర్వాత మంథనికి 1920లో మార్చబడిందిమంత్రకూట ప్రాంతంఈ ప్రాంతమంతటా పురాతన పట్టణాలు, వివిధ మతాలు, సంస్కృతులు వెల్లివిరిసిన జాడలు కనిపిస్తాయి. ఈ ప్రదేశంలో వైదిక మతమే కాదు జైనమతం బలంగా వున్నట్లు నిదర్శనాలున్నాయి. మంథని పరిసరాల్లో, పరిసర గ్రామాల్లో జైనులుండిన గుహలు, జైన శిల్పాల చారిత్రక అవశేషాలుగుపిస్తుంటాయి. మంత్రకూటంలో భిక్షేశ్వరస్వామి గుడి బయట జైనశిల్పాలు, బల్లేర హనుమంతుని గుడి పరిసరాల్లో జైనుల బావులు, కొండమీద అంబగుళ్ళు అనే జైన గుహాలయాలు జైనమతం ఆనవాళ్లు. బౌద్ధమతం జాడలున్నా ఎక్కువ ఆధారాలు లభించలేదకాకతీయులు ఇక్కడ అనేక శివాలయాలను కట్టించారు. శివలింగ ప్రతిష్ఠలు చేశారు. చంద్రవల్లి శివాలయం, గౌతమేశ్వరాలయాలు, మంథనిలో శీలేశ్వర, సిద్ధేశ్వర, భిక్షేశ్వరాలయాలు కాకతీయుల నిర్మాణాలే. అష్టదిశాలయంలో అష్టలింగాలున్నాయి. మయవాస్తుశాస్త్ర ప్రకారం పరమశాయిక పథకంపై కట్టిన శివక్షేత్రంశైవమతం తర్వాత ఇక్కడ వ్యాప్తిచెందిన మతం వైష్ణవం. ఇక్కడ వైష్ణవాలయాలను చూడగలంఇక్కడ పూర్వమున్న పండితులు చతుర్వేదాలు, జ్యోతిష, తర్క, యోగ, మంత్ర, లౌకిక శాస్త్రాలలో, సంస్కృతం, ఆంధ్రభాషల్లో ఆరితేరినవారుమంత్రకూటం పరిసరాల్లో రామగిరి, చంద్రవల్లి, కాశీపేట, నైనగుళ్ళు, బహుగుళ్ళ ప్రఖ్యాత చారిత్రక ప్రదేశాలు.రామగిరి రాజధానిగా ముప్పభూపాలుడు పాలించినట్లు చరిత్ర. రామగిరి వైష్ణవాలయం వున్నట్లు మడికి సింగన తన కావ్యం పద్మపురాణోత్తరఖండంలో రాసాడు. రామగిరి మీద కోట, కోటకు సప్త(7)ప్రాకారాలు, కోట బురుజులు, కోట ద్వారాలు శిథిలాలై అగుపిస్తుంటాయి. రామగిరి మీద పాతనగరం ఆనవాళ్లు, కోనేరులు, సవాలక్షగాదెలనబడే ఆగారాలు, చెరువు వున్నాయి. కుండపెంకులు, గాజుపూసలు, నాణాలు ఈ పరిసరాల్లో లభించేవని ప్రజలు చెప్పుతుంటారు. రామగిరికి సమీపంలో బెల్లం రామయ్య మెట్టలు అను గుట్టలలో కొండరాళ్ల మధ్య గుహ వుంది. దీంట్లో రామపట్టాభిషేకం చెక్కబడివుంది. ఇంకా లోపల శివలింగం, అక్కడొక జలపాతం వున్నాయి. రామగిరి వనమూలికలకు, విలువైన రాళ్లకు పేరుగాంచింది.

# చారిత్రక సాక్ష్యాలు కనుమరుగు!



శత్రుదుర్భేద్యమైన కోట బురుజులు.. శతాబ్దాల నాటి కట్టడాలు.. గౌనీలు, ఆరు చిన్న దొడ్డీలు, ఒక సొరంగ మార్గం.. ఇలా చెప్పుకుంటూ పోతే పురాతన చరిత్రకు అందోల్ ఆలవాలం.. కానీ ఇది ఒకప్పటి మాట. చరిత్రకు ఆనవాళ్లుగా నిలిచిన ఈ కట్టడాలు, శిల్పాలు నేడు శిథిలావస్థకు చేరుకున్నాయి. ఆ అపురూప కట్టడాలు కూలిపోతున్నా.. వాటిని పరిరక్షించాల్సిన బాధ్యతను పాలకులు విస్మరించడంతో ఆ ఆనవాళ్లు కనుమరుగయ్యే పరిస్థితి దాపురించింది. ఇప్పటికే కొన్ని కట్టడాలు కూలిపోగా మిగిలిన గుర్తులు చెరిగిపోయే దశకు చేరుకున్నాయిఉమ్మడి మెదక్ జిల్లాకు ప్రధాన కేంద్రంగా ఉన్న పట్టణం సంగారెడ్డి. దీనికి చరిత్ర పుటల్లో ఒక ప్రత్యేక స్థానం ఉంది. సంగారెడ్డి జిల్లాలో ఒకటైన అందోల్ పరసర ప్రాంతాల్లో చరిత్రకు సంబంధించిన ఆనవాళ్లు నేటికీ పత్యక్షమవుతాయి. కానీ అధికారుల నిర్లక్ష్యానికి శిథిలావస్థకు చేరిన పరిస్థితి ఏర్పడింది. చరిత్రను నిర్వీర్యం చేసిన స్థితిగతులు వాటి పరిరక్షణకు అధికార యంత్రాంగం తీసుకున్న చర్యలు కానరావడం లేదు. ఎప్పుడు కూలుతాయోనని.అందోల్‌లో ప్రవేశించగానే రాజుల పాలన నాటి కట్టడాలు కనిపిస్తాయి. కానీ, అవి ప్ర స్తుతం శిథిలావస్థకు చేరాయి. మున్సిపాలిటీగా ఉన్న అందోల్‌లో నాడు నిర్మించిన ప్ర హరీ అదృశ్యమైంది. అక్కడక్కడ మాత్రమే ఆనవాళ్లు కనిపిస్తున్నాయి. అందోల్- జోగిపేట్ పురపాలక పరిధిలో ఘన చరిత్ర కలిగిన బురుజులు మరమ్మతులకు నోచుకోక కూలిపోయే దశకు చేరాయిఅప్పట్లో ఈ ప్రాంతంలో 3 గౌనీలు, 36 బురుజులు ఆరు చిన్న దొడ్డీలు, ఒక సొరంగ మార్గాన్ని నిర్మించుకున్నారు. ఇప్పుడు మాత్రం గత వైభవం తాలుకు ఆనవాళ్లు పూర్తిగా మాయంచేస్తూ సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇంకొన్ని చోట్ల ఉన్న వాటిని పునరుద్ధరించకపోవడం వల్ల అవి ఎప్పుడు కూలుతాయోనని స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు.కోట బురుజులు మాయంఅందోల్ కేంద్రంగా రాణి శంకరమ్మ పాలించినట్లు చరిత్ర చెబుతోంది. ఆమె పాలనలో అందోల్ సంస్థానాన్ని శత్రువుల నుంచి కాపాడేందుకు శత్రుదుర్భేద్యమైన కోట బురుజులు నిర్మించారు. ప్రస్తుతం ఆ చరిత్ర దాదాపు కనుమరుగయ్యే పరిస్థితి. అందోల్ చరిత్ర ప్రకారం పాపన్నపేట సంస్థానాధీశుడు ఈ ప్రాంతాన్ని సామంత రాజ్యంగా పాలించాడు. దేశాయిని తన సామంతరాజుగా నియమించుకుని ఈ కోటలను వారి కాలంలో నిర్మించారుఅప్ప టి రాజుల పాలనకు ఇవి చారిత్రక ఆనవాలు గా నిలుస్తున్నాయి. రాణి శంకరమ్మ పరిపాలిస్తున్న కాలంలో రాత్రి 7గంటలు దాటితే గ్రామంలోనికి వీటి నుంచి ప్రవేశం ఉండేదికాదు. అత్యవసరమైతే పక్కనే ఉన్న చిన్న గేటు ద్వారా లోనికి అనుమతించే వారుఅంత పటిష్ట బందోబస్తు ఉండేదని స్థానికు లు చెబుతున్నారు. ఇవి ప్రభుత్వ భూములు కావడంతో ఆక్రమణకు గురవుతున్నా ఎలాంటి చర్యలు చేపట్టడంలేదనే ఆరోపణలున్నాయి. అదే క్రమంలో ఆక్రమణకు గురైన భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి. చరిత్ర గుర్తులను పదిలం చేస్తే రాబోయో తరాలకు దిక్సూచిగా అందోల్ నిలుస్తుందని స్థానికులు చెబుతున్నారు .వెయ్యేళ్లనాటి శిల్పాలు అందోల్‌లోని రంగనాయకసాగర్ (అందోల్ పెద్దచెరువు) కట్టపైనున్న శిల్పాలు దాదాపు వెయ్యేళ్ల కిందటివని ప్రముఖ పురావస్తు పరిశోధకుడు, ప్లీచ్ ఇండియా సీఈవో డాక్టర్ ఈమని నాగిరెడ్డి తెలిపారు. శ్రీరంగనాథాలయం గోపురం ముందున్న మహిషాసుర మర్దిని తదితర శిల్పాలు.. రాష్ట్రకూటులు, కల్యాణి చాళుక్యుల హయాం క్రీస్తుశకం 9-11 శతాబ్దాల మధ్య చెక్కినవని వెల్లడించారు.

# వైకాపాది రాజారెడ్డి రాజ్యాంగం అని నిరూపించిన ఘనత టిడిపి న్యాయవిభాగానిది

గాజువాక అక్టోబర్ 18 (మనసులోమాట) : మాజీ ముఖ్య మంత్రిజగన్మోహన్ రెడ్డి తాత రాజా రెడ్డి రాజ్యాంగంతో ప్రజలను. ప్రతిపక్షాలను భయభ్రాంతులను చేస్తే. అంబేద్కర్ రాజ్యాంగంతో తిప్పి కొట్టిరాష్ట్ర ప్రజలకు న్యాయం చేసిన ఘనత టిడిపి లీగల్ కు దక్కుతుందని గాజువాక నియోజకవర్గం ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రసాదుల శ్రీనివాస్ అన్నారు.. ఈరోజు గాజువాక పార్టీ కార్యాలయంలో నియోజవర్గ నూతనముగా నియమించబడ్డ గాజువాక టిడిపి లీగల్ సెల్ కార్యవర్గం మొట్టమొదట సమావేశం జరిగింది. సీనియర్ న్యాయవాది టిడిపి లీగల్ సెల్ నాయకులు వెన్నెల ఈశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ. రాష్ట్ర ప్రజలను భయభ్రాంతులను చేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ వ్యతిరేకంగా పోరాడి రద్దు చేసిన ఘనత టిడిపి న్యాయవిభాగానికి దక్కుతుంది అన్నారు. కూటమి ప్రభుత్వంలో న్యాయవాదులకు ఇచ్చిన అన్ని హామీలు పరిష్కారం అవుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ లాయర్ వెన్నల ఈశ్వరావు %ూ%.




రాంబాబు, . శాంతి, లీగల్ సెల్ ప్రెసిడెంట్ మండ నరేంద్ర, జనరల్ సెక్రెటరీ దుగ్గు చిరంజీవి,వైస్ ప్రెసిడెంట్ ముమ్మడి వరపు రాము, వైస్ ప్రెసిడెంట్ బండారు శశికళ, వైస్ ప్రెసిడెంట్ కర్ణం రాజేష్,అధికార ప్రతినిధి పల్లా శ్రీనివాసరావు, అధికార ప్రతినిధి గొల్లవిల్లి వెంకట సత్యప్రసాద్, ఆర్గనైజషన్ సెక్రటరీ లు మాత ప్రవీణ్ కుమార్ రాంప్రసాద్, అర్గన సెక్రెటరీ పోలమరశెట్టి నరేష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ సత్యాల ప్రమీల సెక్రటరీలు కిరణ్ కుమార్,రామారావు, ముద్వల ఈశ్వరరావు,ఎలమంచిలి నర్సింగరావు, సెక్రటరీ పెంటకోట వెంకట సత్యనారాయణ,సెక్రెటరీ బంక శివరాం, సోషల్ మీడియా కోఆర్డినేటర్ కుప్పిల రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాలకు నోటిఫికేషన్లు వెలువడినా ట్రస్ట్ బోర్డు నియామకాలలో తీవ్ర జాప్యం




## భక్తుల హక్కులకు రక్షణ కల్పించాలని

## సీఎం, డిప్యూటీ సీఎంలకు 'ఎక్స్' వేదికగా కాండ్రేగుల వెంకటరమణ వినతి

అనకాపల్లి, అక్టోబర్ 18 (మనసులోమాట)

అనకాపల్లి లోని ప్రధాన దేవస్థానాలకు నోటిఫికేషన్ వెలువడిన ట్రస్ట్ బోర్డు నియామకాల లో తీవ్ర జాప్యం కనిపిస్తుంది. ఈ నేపథ్యంలో భక్తుల హక్కులకు రక్షణ కల్పించాలని, ట్రస్ట్ బోర్డు లను తక్షణం నియమించాలని



ఆర్టీఐ, వినియోగదారుల చట్టాల ఉద్యమకర్త, ప్రభావితులు కాండ్రేగుల వెంకటరమణ డిమాండ్ చేశారు. ఈ మేరకు సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం కె.పవన్‌కళ్యాణ్ లకు 'ఎక్స్' వేదిక గా పంపిన వినతిపత్రం లోని వివరాలను శనివారం ఆయన మీడియాకు వివరించారు. ఏటా అయిదు కోట్ల రూపాయల ఆదాయం సమకూరుతున్న అనకాపల్లి గవరపాలెం శ్రీ నూకాంబిక అమ్మవారు , సత్యనారాయణపురం శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయం, అనకాపల్లి శ్రీ జగన్నాధస్వామి దేవాలయం, గవరపాలెం శ్రీ భోగలింగేశ్వర స్వామి దేవాలయం , కశింకోట శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయం తదితర దేవస్థానాలకు ట్రస్టు బోర్డుల నియామకాల కోసం నోటిఫికేషన్లు (ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రెవిన్యూ (ఎండోమెంట్స్-11) శాఖ జీవో ఆర్.నెం 861 తేది 7-8-2025, దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వులు (ఆర్సి. నెం. బి1 సీఒఇ-12026(31) 4/2025-5, తేది 6-5-2025) వెలువడి వరుసగా రెండు, ఆరు నెలలు దాటినా నియమించకపోవడం సిగ్గుచేటని ఆయన ధ్వజమెత్తారు. కారణాలే మైనప్పటికీ ట్రస్టు బోర్డుల నియామకం లో జరుగుతున్న జాప్యం వల్ల దేవాలయాల్లో పారదర్శకత, జవాబుదారీతనం లోపించిందని, భక్తుల హక్కులకు భంగం కల్గుతుందని ఆయన ఆరోపించారు. భక్తుల కానుకలతో నడుస్తున్న దేవాలయాల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు, అధికారులు జీతాలు పొందుతుండగా భక్తులకు దక్కాల్సిన హక్కులను మాత్రం దక్కనీయకుండా 'కొన్ని' వర్గాలు అడ్డుకోవడం సబబుకాదని కాండ్రేగుల వెంకటరమణ విమర్శించారు. ఆచార వ్యవహారాలు, ఆగమ శాస్త్రంపై అవగాహన ఉన్న అర్హులను మాత్రమే ధర్మకర్తలుగా నియమించాలని, ఆలయాల్లో ముడుపులు, మొక్కుబడులు, కానుకలు, దక్షిణాలును స్వీకరించడాన్ని పూర్తిగా నిషేధించాలని, రాజకీయ పార్టీల ప్రమేయాన్ని తగ్గించాలని ఆయన కోరారు. జిల్లాలోని దాదాపు అన్ని దేవస్థానాలకు ట్రస్టు బోర్డులను నియామకం జరిగినప్పటికీ చైతన్యవంతమైన అనకాపల్లి లోని దేవాలయాలకు నియమించకపోవడం విచారకరమన్నారు. ఇప్పటికైనా తక్షణం ట్రస్టు బోర్డులను నియమించాలని ఆ వినితి పత్రంలో వెంకట రమణ కోరుతున్నారు.

# మాజీమంత్రి గుడివాడ అమర్‌నాథ్‌పై విమర్శించే టీడీపీ నేతలు గూగుల్ సంస్థ ప్రతినిధులతో చెప్పించాలి



## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గండి రవికుమార్ సవాల్

సబ్బవరం , అక్టోబర్ 18 (మనసులోమాట)

రాష్ట్ర మాజీ మంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర నాయకులు గుడివాడ అమర్నాథ్ పై సెటైరికల్ గా మాట్లాడే తెలుగుదేశం పార్టీ నేతలు, దమ్ముంటే విశాఖలో నెలకొల్పే" గూగుల్ డేటా సెంటర్లో" ఎంతమంది ఉద్యోగ కల్పన చేస్తారో ప్రకటించాలని వైఎస్ఆర్సిపి సీనియర్ నేత గండి రవికుమార్ సవాల్ విసిరారు. సబ్బవరం మండలం మొగలి పురం గ్రామంలో తన స్వగృహంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ను, ఆంధ్రప్రదేశ్ సీడ్స్ అండ్ గ్రో వర్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, గండి బాబ్జి అన్ పార్లమెంటరీ లాంగ్వేజ్ తో ప్రెస్ లో మాట్లాడడాన్ని రవి కుమార్ ఖండించారు. రాజకీయాల్లో సుదీర్ఘమైన అనుభవం గల ముఖ్యమంత్రి గా ప్రచారం చేసుకుంటున్నా నారా చంద్రబాబునాయుడు, ఆయన తనయుడు నారా లోకేష్ లు విశాఖపట్నంలో నెలకొల్పే గూగుల్ డేటా సెంటర్లో లక్షల ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించడంపై, గోరంతల కొండలు చేసే ప్రకటనలకు స్వస్తి చెప్పి, గూగుల్ సంస్థ సంబంధిత ప్రతినిధితో ప్రెస్ మీట్ లో ప్రకటింప చేయాలని కోరడం మాజీ మంత్రి అమర్నాథ్ చేసిన తప్పఎలా అవుతుందని అని ప్రశ్నించారు.సబ్బవరం మండలంలో రైతులకు ఎరువుల సరఫరా విషయంలో జరుగుతున్న అన్యాయంపై, ఇరువాడకు చెందిన టిడిపి నేత గ్రూపుల్లో తన ఆవేదన వ్యక్తం చేయడానికి సందర్భంగా గుర్తు చేశారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే, గూగుల్ డేటా సెంటర్లో ఎంతమంది నిరుద్యోగు లకు ఉద్యోగాలు కల్పిస్తారో ఆ సంస్థ సీఈవో ద్వారా ప్రెస్ మీట్ పెట్టి చెప్పించాలని డిమాండ్ చేశారు. ఈ మీడియా సమావేశంలో, పెందుర్తి నియోజకవర్గం వైసీపీ యువ నేత ఎడ్ల నాయుడు, ఎమ్మెల్యే దేముడు లు పాల్గొన్నారు.

# వేంకటాద్రిపై ముగిసిన చాతుర్మాస దీక్షలు

పెందుర్తి అక్టోబర్ 18 (మనసులోమాట) ఉత్తరాంధ్ర తిరుపతిగా భాషిల్లుతున్న పెందుర్తి వేంకటాద్రిపై చాతుర్మాస దీక్షలు ముగిసాయి. ఆఖరి రోజున స్వామి వారికి విశేష సేవలు నిర్వహించారు. మొదటిగా స్వామివారిని మేల్కొల్పి సుప్రభాత సేవ, తోమాల సర్వ, సహస్ర నమార్చన, సహస్ర





దీపర్చన, మొదలగు సేవకాలం పూర్తిచేసుకుని 108 కల్యాణ దంపతులతో స్వామి వారి కల్యాణం నిర్వహించారు మహా పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. సుమారు 1000 మంది భక్తులకు అన్నప్రసాద వితరణ చేసినట్లు ఆలయ ప్రదానార్చకులు మహర్తి రామానుజాచార్యులు, ఈఓ నీలిమ తెలియచేసారు

# అభివృద్ధి పనులు పరిశీలించిన కార్పోరేటర్ కన్నా

పెందుర్తి అక్టోబర్ 18 (మనసులోమాట)బీజీవీఎంసీ 93 వ వార్డు బాలాజి గార్డెన్స్ లో జీవిఎంసీ నిధులతో చేపట్టిన అబివృద్ది పనులను స్థానిక కార్పోరేటర్ రాపర్తి కన్నా పరిశీలించారు. శ్రీ వరసిద్ధి వినాయక వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్యక్షరాలు సుజాత , సెక్రటరీ పద్మావతి, సభ్యులు ఎమ్ కోటేశ్వ్రరావు, జే.డీ. చక్రవర్తి , యన్ ప్రసాద రావు, సత్యారావులతో కలసి రోడ్డు పనులను పరిశీలించిన కార్పోరేటర్ నాణ్యతాప్రమాణాలతో నిర్మాణం పూర్తి చేయాలనిఅధికారులు, కాంట్రాక్టర్ కు సూచించారు. అలాగే జీవీఎంసీ 93వ దుర్గ నగర్ దుర్గ గుడి దగ్గర, ప్రహ్లాదపురం పార్కు స్థలంలో నూతనంగా ఏర్పాటు చేసిన రెండు ఐమాక్స్



లైట్లను స్థానిక కార్పొరేటర్ రాపర్తి కన్నా ప్రారంభించారు. అక్కడ హైమాక్స్ లైట్లు ఏర్పాటు కావడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అన్న ప్రసాదం వితరణ



గాజువాక అక్టోబర్ 18 (మనసులోమాట) జీవీఎంసీ 65వ వార్డు వాంబే కాలనీ గరుడాద్రి కొండపై వెలసిన వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల, ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో ఆలయ సేవకులు వారి ఆర్థిక సహాయంతో అన్న ప్రసాదం వితరణ జరిగినది. ముఖ్య అతిథులు చేతులు మీదుగా అన్న ప్రసాదం వితరణ జరిగినది. వారు మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామిని కొలిచిన వారికి కోరిన కోరికలు ఏడు వారాలు స్వామివారి దీక్షలు చేసినవారికి స్వామివారి నిదర్శనం ఉంటుందని అన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు అడపాల నరసింహాచార్యులు పర్యవేక్షణలో స్వామివారికి ప్రత్యేక అలంకరణ పూజలు నిర్వహించారు. బుధవారం అమావాస్య సందర్భంగా కాలభైరవ స్వామికి మహాభిషేకం నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలియజేశారు. కార్తీక మాసం సందర్భంగా ఆకాశ దీపారాధన తేదీ 21 - 10 - 25 నుండి 20- 11- 25 వరకు ప్రతిరోజు సాయంత్రం 6 గంటలకు భక్తులు పాల్గొంటారని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో గాజువాక అయ్యప్ప స్వామి పీఠం గౌరీ పరమేశ్వరుల ఆలయ కమిటీ సభ్యులు గుణ శ్రీనివాస్ రావు, సావిత్రమ్మ,ఉషారాణి,పద్మ, హిమజ, చిట్టమ్మ, లక్ష్మి, కాంతమ్మ, మంగమ్మ ,నాగమణి, పైడమ్మ ,రమ ,కుమారి మరియు ఆలయ కమిటీ సభ్యులు పోషకులు,ఆలయానికి ఆర్థికంగా సహాయం చేసిన భక్తులందరూ పాల్గొన్నారు

# బాణసంచా విక్రయ కేంద్రాలను ను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, పరిశీలన



అనకాపల్లి, అక్టోబర్ 18 (మనసులోమాట)

జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ శనివారం పట్టణంలోని ఎన్టీఆర్ మైదానంలో ఏర్పాటు చేసిన బాణాసంచా విక్రయ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ జోనల్ కమిషనర్ చక్రవర్తి , అగ్నిమాపక శాఖ ఇతర సంబంధిత శాఖాధికారులతో కలిసి మొత్తం 44 షాపుల వద్ద భద్రతా ఏర్పాట్లు, అగ్ని నియంత్రణ పరికరాల లభ్యత వంటి అంశాలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాణాసంచా విక్రయాలు పూర్తిగా ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా జరగాలని, భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని విక్రేతలకు సూచించారు. ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణలో ఎటువంటి నిర్లక్ష్యం జరగకూడదని కూడా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకట్ నారాయణ, అనకాపల్లి టౌన్ ఇన్స్పెక్టర్ ప్రేమ్ కుమార్, ఎస్సై సంతోష్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## ప్రజారవాణా వ్యవస్థలను వినియోగించుకోవాలి

అనకాపల్లి, అక్టోబర్ 18 (మనసులోమాట)

ప్రతి ఒక్కరు స్వచ్చత కార్యక్రమాలలో పాల్గొని శ్రమదానం చేయాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ పిలుపునిచ్చారు. రాష్ట్రం మరియు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా కలెక్టరు కార్యాలయంలో నిర్వహించిన స్వచ్చత కార్యక్రమంలో జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ పాల్గొని శ్రమదానం చేసారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత కొరకు ప్రతిరోజు కొంత సమయం కేటాయించాలని తెలిపారు. స్వచ్ఛమైన గాలి అనే నినాదంతో నిర్వహించిన ఈ రోజు కార్యక్రమంలో ఉద్దేశాన్ని సాధించుటకు వాహన కాలుష్యాన్ని తగ్గించవలసిన అవసరం ఉందన్నారు. ఆరోగ్యకరమైన జీవనం కొరకు స్వచ్ఛమైన గాలి అవసరమని అందుకొరకు ప్రజా రవాణా వాహనాలను ఉపయోగించుట, విరివిగా మొక్కలు నాటడం, సోలార్ విద్యుత్ వినియోగం వంటి పద్ధతులను ప్రతి ఒక్కరు ఆచరించాలని, ఇతరులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తెలిపారు. అనంతరం ఒక అడుగు ముందుకు స్వచ్ఛత వైపు అంటూ అధికారులు, సిబ్బంది స్వచ్ఛఆంధ్ర ప్రతిజ్ఞ నిర్వహించారు.



## రెవెన్యూ ఇనస్పెక్టర్లు

# ప్రభుత్వ భూములను పరిరక్షించాలి

## జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్



అనకాపల్లి, అక్టోబర్ 18 (మనసులోమాట)

ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురికాకుండా రక్షించాల్సిన భాద్యత రెవిన్యూ ఇనస్పెక్టర్లపై ఉందని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తెలిపారు. శనివారం సాయంత్రం జిల్లాలోని 26 మంది రెవిన్యూ ఇనస్పెక్టర్లకు 30.68 లక్షల రూపాయలు విలువచేసే మోటారు సైకిళ్లను జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ అందజేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ మాట్లాడుతూ రెవిన్యూ ఇనస్పెక్టర్లు విధులను దృష్టిలో ఉంచుకొని వారు క్షేత్రస్థాయిలో పర్యటనలకు గాను ఎ.ఎమ్./ ఎన్.ఎస్. ఇండియా కంపెనీ వారు సి.ఎస్.ఆర్. నిధులతో అందించిన మోటారు సైకిళ్లను అందించటం జరిగిందన్నారు. ఈ వాహనాలను వినియోగించుకొని క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యటించి ప్రభుత్వ భూములను రక్షించాలని తెలిపారు. ప్రతి వారం కనీసం రెండు గ్రామాలలో పర్యటించి 22(ఎ) భూములను పరిశీలించాలన్నారుఈ కార్యక్రమంలో జాయింటు కలెక్టరు ఎం. జాహ్నవి, జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, పరిపాలనాధికారి విజయకుమార్, తహశీల్దార్లు, రెవిన్యూ ఇనస్పెక్టర్లు పాల్గొన్నారు.

# నిభంధనలు పాటించకపోతే అనుమతులు రద్దు.



పెందుర్తి( మనసులోమాట) అక్టోబరు 18బీ దీపావళి బాణాసంచా విక్రయదారులు తప్పనిసరిగా నిభంధనలు పాటించాలని పెందుర్తి సిఐ కే.వీ. సతీష్ కుమార్ సూచించారు. నిభంధనలు పాటించకపోతే అనుమతులు రద్దు చేస్తామని హెచ్చరించారు. షాపు వద్ద తప్పనిసరిగా నీటిని నిల్వ ఉంచాలని, రాపోకలకు అనువుగా షాపులు ఏర్పాటు చేసుకోవాలని, చిన్నపిల్లలను షాపులో అమ్మకాలకు నియమించరాదని సిఐ సూచించారు. ప్రతీ షాపు వద్ద తప్పనిసరిగా నీటిని నిల్వ ఉంచాలని సిఐ సూచించారు. సిగరెట్లు కాల్చేవారు, మద్యం సేవించిన వారిని షాపుల వద్దకు రానీయవద్దని తెలిపారు.

## గూగుల్ డేటా సెంటర్

# ఉద్యోగాలపై వైసీపీ ఫేక్ ప్రచారం మానుకోవాలి

## మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీష్



అనకాపల్లి, అక్టోబర్ 18 (మనసులో మాట):గూగుల్ డేటా సెంటర్ విశాఖపట్నం కి రావడం తో ప్రత్యేకమైన ప్రాధాన్యత ఏర్పడుతుంటే మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఇప్పటికైనా కళ్ళు తెరిచి రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీష్ అన్నారు. గూగుల్ ఏఐ డేటా సెంటర్ వల్ల ఉద్యోగాలు రావని దుష్ప్రచారం మానుకుని ప్రజాహితం వైపు నడవాలని ఆయన హితవు పలికారు. ఆంధ్రప్రదేశ్ పేరు గూగుల్ రావడంతో జాతీయ అంతర్జాతీయంగా మారు మోగుతుందని, దేశంలో అన్ని ప్రముఖ చానల్స్ లో, జాతీయ పత్రికల్లో విస్తృతంగా ప్రచారం చేశాయని, ఇతర రాష్ట్రాల్లో ప్రజలు విద్యార్థులు మేధావులు మన రాష్ట్రంలో ఎందుకు రావలేదని ఒత్తిడి తీసుకు వస్తున్నారని సోషల్ మీడియాలో చూస్తున్నామని నాగ జగదీష్ అన్నారు. రాష్ట్రంలో ఏకో సిస్టమ్ ఏర్పడేందుకు ఇదొక వేదికని పారిశ్రామిక వేత్తలు పరుగులు తీస్తున్నారని, అమరావతి సైతం పెట్టుబడులు ఆకర్షించడంలో దూసుకుపోతుందని, అమరావతి నగరం ఐటీ విద్య రంగములో వందల కోట్లు ఆకర్షిస్తుందని, ఆర్థికవేత్తలు పేర్కొంటున్నారని, వాల్ స్ట్రీట్ జనరల్ లాంటి పత్రికలో గూగుల్ తో ఒప్పందంపై కథనాలు ప్రచురించాయని ఆయన అన్నారు. ఇప్పుడా ఆంధ్రప్రదేశ్ పేరు ప్రపంచానికి పరిచయం అయిందని, దీనంతటికీ కారణం గూగుల్ ఒప్పందమేనని నాగ జగదీష్ చెప్పారు. కాగా గతంలో వైసీపీ సాధించిన పరిశ్రమలు చేపల మార్కెట్, తాండ్ర పరిశ్రమ, అప్పడాలు వంటి వాటికి పరిమితం అయ్యారని నాగ జగదీష్ ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 16 మాసాల్లో అటు అభివృద్ధి ఇటు సంక్షేమం తో పాటు పెట్టుబడిపై దృష్టి సారించిందని, దీనికి అంతటికి కారణం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రతిభ పాటవాలు ఐటీ నిపుణతను ఉపయోగించి విశాఖపట్నం ఐటి హబ్ గా, ఆర్థిక రాజధానిగా 1.33 లక్షల కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ప్రపంచ టెక్ దిగజం ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకోవడం వల్ల ఆంధ్రప్రదేశ్ చరిత్ర ప్రపంచ పటంలో ఆంధ్రప్రదేశ్ ముఖచిత్రాన్ని ప్రతిబింబించే విధంగా చేశారని నాగ జగదీష్ అన్నారు.

# సమరశీల ఐక్య పోరాటాలను ఉధృతం చేయాలి

**గాజువాక (మనసులోమాట) అక్టోబర్ 18** :కార్మిక వర్గం సమరశీల ఐక్య పోరాటాలను మరింత ఉధృతంగా చేయాలని సిపిఎం పార్లమెంట్ సభ్యులు కె రాధాకృష్ణన్ పిలుపునిచ్చారు. నేడు స్టీల్ సిఐటియు 12 వ మహాసభను ఉక్కునగరం గురజాడ కళాక్షేత్రంలో ఈరోజు రేపు నిర్వహిస్తున్నారుఈ మహాసభల ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఎం పార్లమెంట్ సభ్యులు కె రాధాకృష్ణన్ మాట్లాడుతూ నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ పరిశ్రమలపై దాడి చేస్తూ, వాటిని నిర్వీర్యం చేస్తూ, తమ తాబేదారులకు కట్టబెడుతోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ పరిస్థితిని ఎదుర్కోవడానికి సమరశీల ఐక్య పోరాటాలను కార్మిక వర్గం చేయడం తప్ప మరొక మార్గం లేదని ఆయన స్పష్టం చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ పై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం పెద్ద ఎత్తున పోరాటాలను చేయడం ద్వారానే నేటికీ ప్రభుత్వ రంగంలోనే ఈ పరిశ్రమ కొనసాగుతోందని ఆయన అన్నారు. ఈ పరిశ్రమ కాపాడుకోవడం కోసం పార్లమెంటు వేదికగా పోరాట గలాన్ని వినిపించే ప్రయత్నం కొనసాగిస్తామని ఆయన హామీ ఇచ్చారుస్టీల్ వర్కర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షులు డివిఎస్ రెడ్డి




మాట్లాడుతూ నేడు ప్రభుత్వం కార్మిక సంఘాలు లేని కర్మగారాలను దేశవ్యాప్తంగా సృష్టించాలనే ప్రయత్నాన్ని అత్యంత వేగంగా అమలు చేస్తోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. అందులో భాగంగానే కార్మిక ఐక్యతను, కార్మిక సంఘాల ఐక్యతను విభజిస్తూ కర్మాగారాలపై దేశ విదేశీ పెట్టుబడిదారుల ఆధిపత్యాన్ని పెంచుతున్నారని ఆయన వివరించారు.ఐక్యతకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్న సిఐటియు బలహీనపరిచే విధంగా అనునిత్యం తమ ఎత్తుగడలను ప్రదర్శిస్తూనే ఉందని ఆయన అన్నారు. ఈ పరిస్థితులను ఎదుర్కొంటూ ఐక్య ఉద్యమాలను మరింత బలోపేతం చేయడం ఈ మహాసభ ద్వారా జరగాలని ఆయన ఆకాంక్షించారురాష్ట్ర సిఐటియు ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింగ రావు మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ రక్షణకు అత్యంత ప్రాధాన్యత కలిగించే విధంగా స్టీల్ సిఐటియు పని మరింత మెరుగుపరచుకోవాలని ఆయన అన్నారు. మన పోరాటం మరియు రాష్ట్ర ప్రజల మద్దతుతో కేంద్ర ప్రభుత్వం తప్పనిసరి పరిస్థితులలో ప్యాకేజీని ప్రకటించిందని కర్మాగారం ఉపశమనం కంటే కార్మిక వర్గంపై పెద్ద ఎత్తున నిరంకుశ నిర్బంధాన్ని వేగం చేసిందని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికే కర్మాగారంలో కార్మికుల సంఖ్య తగ్గి అది ఉత్పత్తి పై తీవ్ర ప్రభావాన్ని చూపుతోందని ఆయన వివరించారు. నిర్వాసితుల మరియు కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై ఈ మహాసభ ద్వారా సమరశీల పోరాటాలను నిర్మించే విధంగా తమ కార్యాచరణను ఏర్పరచుకోవాలని ఆయన సూచించారుఈ సమావేశంలో జిల్లా సిఐటియు ఉపాధ్యక్షులు ఎం జగ్గ నాయుడు, జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి ఆర్ ఎస్ వి కుమార్, జిల్లా సిఐటియు నాయకులు ఎన్ రామారావు, స్టీల్ సిఐటియు గౌరవాధ్యక్షులు జె అయోధ్యరామ్, స్టీల్ సిఐటియు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వైటి దాస్, యు రామస్వామి, నాయకులు పి శ్రీనివాసరాజు, కె గంగాధర్, బి తౌడన్న, టి వి కె రాజు, బి అప్పారావు, పుల్లారావు, యు వెంకటేశ్వర్లు, నీలకంఠం, వి మురళి, బి మహేష్, ఆర్ రాజేశ్వరరావు, ఏ శ్రీనివాస్, వి ప్రసాద్ తదితరులతోపాటు వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు మరియు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# డీఈవో కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

**అనకాపల్లి, అక్టోబర్ 18 (మనసులో మాట):**
అనకాపల్లి జిల్లా విద్యాశాఖ కార్యాలయం పరిసరాల్లో శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పరిసరాలు పరిశుభ్రం చేసి, వ్యర్థాలు తొలగించి, మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనకాపల్లి జిల్లా విద్యాశాఖ అధికారి గిడ్డి అప్పారావునాయుడు, జిల్లా ఉప విద్యాశాఖ అధికారి పొన్నాడ అప్పారావు ల ఆదేశాలతో విద్యాశాఖ కార్యాలయ పరివేక్షకురాలు పార్వతి సారథ్యంలో సీసీ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ముందుగా స్వచ్ఛంద ప్రతిజ్ఞ చేశారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే అందరికీ అవసర మైన స్వచ్ఛమైన గాలి లభిస్తుందన్నారు. స్వచ్ఛమైన ఆక్సిజన్ తోనే ప్రతి ఒక్కరి జీవన వ్యవస్థ మెరుగుపడుతుందన్నారు. రసాయనాలు, పొగ, మసీ తదితర వ్యర్థాలు గాలిలో కలవ కుండా చూసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పెట్రో ఉత్ప త్తుల వినియోగానికి దూరంగా ఉండాలన్నారు. వాహనాల వినియోగాన్ని వీలైనంతవరకు తగ్గించుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పెంచాల్సిన అవసరం



ఉందన్నారు. పర్యవేక్షకులు రామలింగేశ్వరరావు, ఏ.సీ. శ్రీధ ర్ రెడ్డి, డీ. సీ. పెనుమత్స కృష్ణంరాజు, విశ్రా%శీ%త మం డల విద్యాశాఖాధికారిఅచ్యుతరావు, సంతోష్ కుమార్ శర్మ, ఝాన్సీ, సాంబ, శ్రావణి, షబీరా, ఆశ, సౌమ్య, సంతోష్, భాగ్యరాజ్, రవి, ప్రసాద్, శేషు, శ్రీకాంత్, రాము తదితరులు పాల్గొన్నారు

# విశాఖ ఉక్కు ను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలి




**గాజువాక (మనసులోమాట)అక్టోబర్ 18:**
విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రభుత్వ రంగం లోనే కొనసాగించాలని ఎ.ఐ.టి.యూ.సి రాష్ట్ర సమితి డిమాండ్ చేసింది. తాడేపల్లి గూడెం లో రెండు రోజులుగా జరుగుతున్న ఎ.ఐ.టి.యూ.సి రాష్ట్ర సమితి సమావేశాలు శనివారం సాయంత్రం ముగిసాయి . ఈ సమావేశం లో ఎ.ఐ టి.యూ.సి రాష్ట్ర అధ్యక్షులు ఆర్. రవీంద్ర నాథ్ మాట్లాడుతూ విశాఖ ఉక్కు కర్మాగారాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడానికి పూనుకోవడం దుర్మార్గ మన్నారు . వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్న ఉక్కు కర్మాగారాన్ని అమ్మాలని ప్రయత్నిస్తే ఎ.ఐ టి యూ సి చూస్తూ ఊరుకోదని , ఉక్కు కర్మాగారాన్ని ప్రభుత్వ రంగం లోనే కొనసాగించాలని , లేని పక్షం లో ఆందోళనకు పూనుకోవలసి వస్తుందని హెచ్చరించారు. ప్రైవేట్ ఉక్కు కర్మాగారాలకు సొంత గనులు కేటాయించిన కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ పరిశ్రమైన విశాఖ ఉక్కు కర్మాగారానికి సొంత గనులు కేటాయించక పోవడం కేంద్ర ప్రభుత్వ ద్వంద వైఖరి కి నిదర్శన మని అన్నారు . సమావేశం లో ఎ.ఐ టి యూ సి జాతీయ సమితి సభ్యులు జె. రామకృష్ణ విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రభుత్వ రంగం లోనే కొనసాగించాలని తీర్మానం ప్రవేశ పెట్టారు . ఇంకా ఈ సమావేశం లో ఎ.ఐ టి యూ సి రాష్ట్ర సమితి సభ్యులు జి ఎస్. జె అచ్యుత రావు , కె. రాజ బాబు , బూ సి వెంకటరావు , కె.సత్యాంజ నే య , ప డా ల రమణ తదితరులు పాల్గొన్నారు

# అనకాపల్లి పట్టణ వైఎస్ఆర్సీపి ప్రధాన కార్యదర్శి గా ఆడారి శ్రీనివాసరావు నియామకం

**అనకాపల్లి, అక్టోబర్ 18 (మనసులో మాట):**
అనకాపల్లి పట్టణ వైఎస్ఆర్సీపి ప్రధాన కార్యదర్శులు గా ఆడారి శ్రీనివాసరావు, అల్లు త్రినాథ్ లు నియమితులయ్యారు. అలాగే అనకాపల్లి పట్టణ వైఎస్ఆర్సీపీ ఉపాధ్యక్షులు గా కుండల రామకృష్ణ, పట్టణ యువజన విభాగ అధ్యక్షులు గా వేగి త్రినాథ్ లను నియమించడం జరిగింది. మాజీ మంత్రి అనకాపల్లి జిల్లా అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్, అనకాపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ లకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాగా పట్టణం లోని ఉడ్ పేట లో జానీ క్యాంపు కార్యాలయం లో శనివారం నూతనంగా నియమితులైన ఆడారి శ్రీనివాసరావు, అల్లు త్రినాథ్, కుండల రామకృష్ణ, పట్టణ యువజన విభాగ అధ్యక్షులు వేగి త్రినాథ్ లకు పట్టణ వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు మందపాటి జానకి రామరాజు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో పట్టణ వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్టీఆర్ ఏరియా ఆసుపత్రి లో కిడ్నీ పేషెంట్ల కు మెడికల్ క్యాంపు



**అనకాపల్లి, అక్టోబర్ 18 (మనసులో మాట):**
ఎన్టీఆర్ ఏరియా అసుపత్రి లో శనివారం కిడ్నీ వ్యాధిగ్రస్థ లకు మెడికల్ క్యాంపు నిర్వహించారు. అనకాపల్లి మండలం లోని కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న పేషెంట్లను గుర్తించడానికి డయాలసిస్ యూనిట్ సిబ్బంది ఇంటింటికి తిరిగి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకుని కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తులను గుర్తించి వారందరినీ ఎన్టీఆర్ ఏరియా ఆసుపత్రిలో మెడికల్ క్యాంపు డాక్టర్ల పర్యవేక్షణలో నిర్వహించామని హాస్పటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు ఆళ్ల రామచంద్రరావు తెలియజేశారు. అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ అదేశాల మేరకు ఈ మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. కాగా వివిధ గ్రామాలకు చెందిన 50 మంది కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న వారిని పరీక్షలు నిర్వహించి, వారందరికీ ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందని, మందులతో వ్యాధి నివారణ కాని వారికి దయాలసిస్ చేయడం జరుగుతుందని ఆసుపత్రి సుపరెండెంట్ డాక్టర్ కృష్ణారావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ సబీనా, దయాలసిస్ యూనిట్ ఇన్చార్జ్ వీర్రాజు, అభివృద్ధి కమిటీ సభ్యులు డాక్టర్ డి డి నాయుడు, సభ్యులు గొర్ల శేఖర్, ఉల్లింగల రమేష్, రొంగలి రామకృష్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జిఎస్టీ తగ్గింపుతో అనకాపల్లి షాపింగ్ ఫెస్టివల్

### అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ప్రారంభం

**అనకాపల్లి, అక్టోబర్ 18 (మనసులో మాట):**
అనకాపల్లి పట్టణంలోని మెయిన్ రోడ్డు వద్ద జివిఎంసి జోనల్ కమిషనర్ అధ్వర్యంలో శనివారం జీఎస్టీ తగ్గింపు తో అనకాపల్లి షాపింగ్ ఫెస్టివల్ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ షాపింగ్ ఫెస్టివల్ అవగాహన కార్యక్రమాన్ని అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ప్రారంభించారు. సూపర్ జీఎస్టీ తగ్గింపులు ప్రజలందరూ సద్విని యోగం చేసుకోవాలని, సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్ పై మండలాలు, గ్రామాలలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి పిలుపునిచ్చారు. తాజాగా తగ్గించిన జీఎస్టీ రేట్ల ప్రయోజనాలను ప్రజలకు చేరువ చేయడం, వినియోగదారుల్లో సరైన అవగాహన కల్పించడం, చిన్న వ్యాపారులు, మధ్యతరగతి కుటుంబాలు మరియు గృహాల కోసం లభించే పొదుపులపై స్పష్టతనివ్వడం ఈ ప్రచార లక్ష్యమని జాయింట్ కలెక్టర్ జాహ్నవి తెలిపారు. జీఎస్టీ రేటు తగ్గింపు వల్ల వస్తువుల ధరలు తగ్గి ప్రజల కొనుగోలు శక్తి పెరగడం, ఆర్థిక చైతన్యం నెలకొనడం, మరియు పన్ను వ్యవస్థపై విశ్వాసం పెరగడం వంటి సానుకూల మార్పులు చోటు చేసుకుంటాయని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు. అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ జీఎస్టీ రేటు తగ్గింపుతో వస్తువుల ధరలు తగ్గి ప్రజలకు గణనీయమైన ఉపశమనం లభిస్తుందని, ముఖ్యంగా చిన్న వ్యాపారులు, వినియోగదారులు ఇద్దరికీ లాభదాయకమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆర్థిక భారాన్ని తగ్గించడానికి ఈ నిర్ణయం తీసుకోవడం ప్రశంసనీయం అని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని స్థానిక



మార్కెట్లను అభివృద్ధి చేయాలని ఆయన కోరారు. అనకాపల్లి షాపింగ్ ఫెస్టివల్ సందర్భంగా స్థానిక వ్యాపారులు, వాణిజ్య సంస్థలు పెద్ద ఎత్తున పాల్గొని తమ ఉత్పత్తులు, సేవలను ప్రజలకు అందుబాటులో ఉంచారు. ఫెస్టివల్ లో వినియోగదారుల కోసం ప్రత్యేక ఆఫర్లు, తగ్గింపులు, అవగాహన స్టాల్స్, వినోద కార్యక్రమాలు, కస్టమర్ కౌన్సిలింగ్ బూత్‌లు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఆర్డీఓ షేక్ అయేషా, జివిఎంసి జోనల్ కమిషనర్ ,జిల్లా మరియు మండల స్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అడుగుకో సౌకర్యం.. సౌఖ్యంగా ప్రయాణం

### ప్రయాణికుల కోసం విశాఖ రైల్వే స్టేషన్‌లో ఎన్నెన్నో

**విశాఖపట్నం,అక్టోబర్ 18 (మనసులో మాట):**నిత్యం భారీగా వచ్చే ప్రయాణికులతో విశాఖ రైల్వే స్టేషన్ కిటకిటలాడుతుంది. ఇటీవల ఆ సంఖ్య మరింత ఎక్కువగా ఉంది. ఈ నేపథ్యంలో ప్రయాణికుల సౌకర్యం నిమిత్తం పలు సదుపాయాలు, వసతులు ఏర్పాటు చేశారు. అవేంటి...ఎక్కడెక్కడ ఉన్నాయో తెలుసుకుందాం.

శుద్ధ జలం: స్టేషన్‌లోని అన్ని ప్లాట్ ఫాలపై శుద్ధజల కేంద్రాలు 17 చోట్ల అందుబాటులో ఉన్నాయి. నీళ్ల సీసా తీసుకువెళ్తే లీటరు రూ.5కు కొనుగోలు చేసుకోవచ్చు. సీసాతో కావాలంటే లీటరుకు రూ.8 చెల్లించాలి.

పోలీసు సేవలకు : ఒకటో నెంబరు ప్లాట్‌ఫాంపై మూడో నంబరు గదిలో గవర్నమెంటు రైల్వే పోలీసు స్టేషన్ ఉంది. మహిళా సహాయక కేంద్రం కూడా అక్కడే. ప్రయాణికుల వస్తువులు దొంగతనానికి గురైనా , మొబైల్‌ఫోన్లు పోయినా అక్కడ ఫిర్యాదు చేయొచ్చు.

బ్యాటరీ కార్లు : స్టేషన్ ప్రధాన ప్రవేశ ద్వారంలో గేటు నంబరు 3, జ్ఞానాపురం వైపు గేటు నంబరు 5 వద్ద 24 గంటలూ అందుబాటులో ఉంటాయి. 70754 44930, 70754 44931 నంబర్లకు ఫోన్ చేస్తే స్టేషన్‌లో మనం ఉన్న చోటుకొచ్చి తీసుకువెళ్తారు. ఒక్కొక్కరికి రూ.50 చెల్లించాలి.

పర్యాటక ప్యాకేజీలు : స్టేషన్ ప్రధాన ప్రవేశ ద్వారం వద్ద పర్యాటకశాఖ, ఐఆర్‌సీటీసీ పర్యాటక సమాచార కేంద్రాలు నిర్వహిస్తున్నాయి. పర్యాటక ప్యాకేజీలు బుక్ చేసుకోవచ్చు. సమాచారం తెలుసుకోవచ్చు.

క్యాప్సుల్ హొటల్ : ఒకటో నెంబరు ప్లాట్‌ఫాంకు మూడో నెంబరు గేటు నుంచి వెళ్లే దారిలో మొదటి అంతస్తులో ఉంది. సింగిల్ బెడ్ ఏసీ 3 గంటల వరకైతే రూ.200, ఒక రోజుకైతే రూ.400, డబుల్ బెడ్ మూడు గంటలకైతే రూ.300, ఒక రోజుకు రూ.600 చెల్లించాలి. ఫ్రెష్ అవ్వడానికి గంటకు రూ.100.

ఏసీ లాంజ్ : ప్రయాణికులు డబ్బులు చెల్లించి విశ్రాంతి తీసుకునేందుకు ఒకటో ప్లాట్‌ఫాంలోని మూడో గేటు వద్ద ప్రీపెయిడ్ ఏసీ లాంజ్ అందుబాటులో ఉంది. గంటకు రూ.35, పిల్లలకైతే రూ.18 చెల్లించాలి.

వీల్‌ఛైర్ కావాలంటే: ప్రధాన ప్రవేశ ద్వారం వద్ద వీటిని



అందుబాటులో ఉంచుతున్నారు. అవసరమైతే 0891-2882949 నంబరుకు ఫోన్ చేస్తే తీసుకొస్తారు.

తల్లిపాలిచ్చే గదులు : స్టేషన్‌లో రెండు చోట్ల తల్లిపాలిచ్చే గదులు న్నాయి. మొదటి ప్లాట్‌ఫాంలోని సాధారణ ప్రయాణికుల విశ్రాంతి గదిలో ఒకటి... 8వ నంబరు ప్లాట్‌ఫాంపై మరొకటి ఉన్నాయి.

ప్రత్యేక వస్తువులు : ఒక స్టేషన్..ఒక ఉత్పత్తి కింద స్థానికంగా డిమాండున్న వస్తువులను అందుబాటులో ఉంచుతున్నారు. ఒకటో ప్లాట్‌ఫాం మీద ఏటికొపాక బొమ్మలు, 8వ నంబరు ప్లాట్‌ఫాం మీద తినుబండారాలు

# విశాఖలో భారీ పెట్టుబడి

**విశాఖపట్నం, అక్టోబర్ 18 (మనసులో మాట):**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మరోసారి భారీ పెట్టుబడికి కేంద్రబిందువుగా మారింది. విశాఖపట్నం లో ప్రముఖ రియల్ ఎస్టేట్ దిగ్గజం కె. రహేజా కార్పొరేషన్ భారీ స్థాయి లో పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమైంది. ఈ సంస్థ దేశ వ్యాప్తంగా పలు ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తి చేసిన అనుభవం కలిగి ఉంది. ఇప్పుడు ఆ అనుభవాన్ని ఆంధ్రప్రదే శ్‌లోని తూర్పు తీర ప్రాంతం ౦ విశాఖ( లో ప్రదర్శించ నుంది.కె. రహేజా సంస్థ ఐటీ కంపెనీలకు అవసరమైన వాణిజ్య మరియు నివాసభవనాలను నిర్మించేందుకు రూ.2,172.26 కోట్ల పెట్టుబడి పెట్టాలని నిర్ణయించింది. దీనికోసం 27.10 ఎకరాల భూమి కేటాయించాలని కోరింది. ఈ ప్రాజెక్టు పూర్తి స్థాయిలో అమలు అయితే, దాదాపు 9,681 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

# నావెల్ డాక్ యార్డు వంతెనను పరిశీలించిన ఎమ్మెల్యే

**సింధియా,అక్టోబర్ 18 (మనసులో మాట):** సర్దార్ వల్లభాయ్ పటేల్ (నావెల్ డాక్ యార్డు సమాంతర) వంతెన నవంబర్ 1 లేదా 2 తేదీల్లో ప్రారంభం కానున్న నేపథ్యంలో వెస్ట్ ఎమ్మెల్యే గణ బాబు శనివారం నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విశాఖ నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తోందన్నారు. త్వరలో నగరంలో జరగనున్న పెట్టుబడుల సదస్సు, నేవీ నిర్వహించే ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూలను విజయవంతం చేయడంలో ఈ నావెల్ డాక్ యార్డు వంతెన ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.



# హరిత శోభకు బహుమతులు

### ఎదరామభద్రపురం ఉన్నత పాఠశాల

**పాయకరావుపేట, అక్టోబర్ 18 (మనసులో మాట):**
విద్యాలయాలను పచ్చని మొక్కలతో నిండిన నందన వనాలు, మౌలిక వసతులకు కేంద్ర ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. హరితశోభతో అలరారేలా.. బడులకు పచ్చదనం చేకూర్చే దిశగా ప్రోత్సాహకాలు అందించనుంది. ప్రభుత్వ, ప్రైవేట్‌బడులు, కళాశాలల్లో చక్కటి మొక్కలతో ఉండేందుకు కేంద్ర విద్యాశాఖ ఈ ఏడాది నుంచి స్వచ్ఛ ఏవమ్ హరిత విద్యాలయ్ రేటింగు (ఎస్ఏహెచ్‌విఆర్)ను అందుబాటులోకి తీసుకొచ్చింది. దీనిలోభాగంగా ఆహ్లాదకరమైన వాతావరణం ఉన్న పాఠశాలలకు రేటింగు ఇవ్వనున్నారు. దీనిలో జాతీయస్థాయికి అర్హత సాధించిన పాఠశాల, కళాశాలలకు నగదు బహుమతి అందించనున్నారు.అన్ని బడులకూ అవకాశదీనికి ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో పాఠశాలలు, కళాశాలలకు అవకాశం కల్పించారు. అన్ని యాజమాన్యాల్లోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలలకు వర్తిస్తుంది. దీనికి సంబంధించి నీటి వసతి, మరుగుదొడ్ల నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ, చేతుల పరిశుభ్రత, విద్యార్థుల ప్రవర్తన మార్పు, సామర్థ్యాల నిర్వహణ తదితర 60 అంశాలను ఎస్ఏహెచ్‌విఆర్ పోర్టల్‌లో నమోదు చేయాలి. ఫొటోలను



అప్‌లోడు చేయాలిపరిశీలన.. రేటింగ్ ఈనెల 16 నుంచి నమోదు చేసిన వివరాలను అధికారులు పరిశీలిస్తారు. ఎంపిక చేసిన పాఠశాలలను క్షేత్రస్థాయిలో పరిశీలించి రేటింగ్ ఇస్తారు. జాతీయస్థాయిలో మంచి రేటింగ్ సాధించిన పాఠశాలకు రూ. లక్ష నజరానాగా ఇస్తారశతశాతం నమోదు...జిల్లాలోని అన్ని యాజమాన్యాల్లోని పాఠశాలలు, కళాశాలలు నిబంధనలకు అనుగుణంగా శతశాతం అప్‌లోడ్ చేశాం. మౌలిక వసతులు, పచ్చదనం, పాఠశాల పనితీరు మెరుగుపర్చడం పథకం ఉద్దేశం.

# లంచమడిగితే '1064'కి ఫోన్ చేయండి..

**విశాఖపట్నం, అక్టోబర్ 18 (మనసులో మాట):**ప్రభుత్వ ఉద్యోగులు అవినీతికి పాల్పడినా, లంచాలు అడిగినా ప్రజలు అవినీతి నిరోధక శాఖకు సమాచారం అందించవచ్చని పేరు, వివరాలు గోప్యంగా ఉంచుతామని అవినీతి నిరోధకశాఖ బ్యూరో డైరెక్టర్ జనరల్ అతుల్‌సింగ్ తెలిపారు. పాత డెయిరీఫారం కూడలిలోని అవినీతి నిరోధక శాఖ కార్యాలయాన్ని శుక్రవారం ఆయన సందర్శించి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత 1064 టోల్‌ఫ్రీ నెంబర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. అవినీతికి పాల్పడుతున్న ఉద్యోగి వివరాలు, ఆధారాలతో ఈ నెంబర్‌కు ఫోన్‌చేస్తే రికార్డు అవుతుందని, ఆ ఆధారాల ఆధారంగా విచారణ ప్రారంభించి తగిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామన్నారు. అవినీతికి పాల్పడుతూ ఆధారాలు దొరక్కుండా చూస్తున్న ఉద్యోగులను గుర్తించి సంబంధిత శాఖలో అప్రాధాన్య పోస్టుకు పంపిస్తామన్నారు. తరువాత లోతైన విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. పెరిగిన జిల్లాల మేరకు కార్యాలయాలు ఏర్పాటు చేయాలని, సిబ్బందిని నియమించాలని ప్రభుత్వానికి నివేదిక పంపామన్నారు. సమర్థ, చురుకైన, యువ అధికారులతో బృందాలు ఏర్పాటు చేసి అవినీతి రహిత అధికార యంత్రాంగాన్ని తయారు చేస్తామన్నారు. అవినీతి అంతం కావాలంటే ప్రజల సహకారం అవసరమని, అవినీతి నిరోధక శాఖకు సమాచారం ఇచ్చేందుకు ముందుకు రావాలన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో అనిశా ఫోన్ నెంబర్లు, సంప్రదించాల్సిన అధికారులు, కార్యాలయాలు తదితర వివరాలతో కూడిన బోర్డులు ఏర్పాటు చేశామని తెలిపారు. దీన్ని మరింతగా ప్రజల్లోకి తీసుకుని వెళ్లేందుకు అక్టోబరు 27 నుంచి నవంబరు 2వ తేది వరకు సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని విజిలెన్స్ వారోత్సవాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

# రూ. 14 కోట్లతో రహదారుల అభివృద్ధి పనులు : మంత్రి

**పాయకరావుపేట,అక్టోబర్ 18 (మనసులో మాట):** పాయకరావుపేట నియోజకవర్గంలో రూ. 14 కోట్లతో గ్రామీణ రహదారులను అభివృద్ధి చేస్తున్నట్లు హోం మంత్రి అనిత పేర్కొన్నారు. పాయకరావుపేట మండలం రాజగోపాలపురం గ్రామంలో రహదారి అభివృద్ధి పనులకు హోంమంత్రి శంకుస్థాపన చేశారు. హోం మంత్రి మాట్లాడుతూ.. పల్లె పండుగ-2 లో భాగంగా గ్రామాల్లో డ్రైనేజీలు, సీసీ రహదారులు, తాగునీటి పథకాలు వంటి మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు వెల్లడించారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా అన్ని అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేస్తామని వెల్లడించారు. త్వరలోనే నగరంలో అన్న క్యాంటీన్‌ను ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. నాయకులు పెద్దిరెడ్డి చిట్టిబాబు, గోవింద్ రెడ్డి, కాంతారెడ్డి, రమాకుమారి పాల్గొన్నారు.



మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
కోస్తాంధ్ర
తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా
గుంటూరు | ప్రకాశం | నెల్లూరు
ఆదివారం 19 అక్టోబర్ 2025





## మంత్రి ఆడియో లీక్
# టీ కప్పులో తుఫాన్

**▶▶ నెల్లూరులో ప్రారంభమై విశాఖ తీరం వద్ద శాంతించింది..**

**▶▶ ఊపిరి పీల్చుకున్న టీడీపీ శ్రేణులు**




**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 18:** మంత్రి నారాయణ ఆడియో లీక్ తెలుగుదేశం పార్టీ శ్రేణులలో అలజడిని సృష్టించింది. పిఠాపురంలో అయితే ఆ పార్టీ శ్రేణులకే కాకుండా నియోజకవర్గ ప్రజలలో ఒకింత ఆగ్రహం పొడుచుకు వచ్చింది. వారందర్నీ పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ సముదాయించారు. నెల్లూరు సిటీలో పుట్టిన ఈ తుఫాను విశాఖ తీరం దగ్గర శాంతించింది. రెండు రోజుల పాటు అధికార విపక్షాలలో ఉత్కంఠ నెలకొన్న ఈ రాజకీయ దుమారం..ఎట్టకేలకు వర్మ, మంత్రి నారాయణ కలయికతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. కొన్ని గంటల పాటు ఉద్రిక్తల నడుమ గడిపిన పిఠాపురం వర్మ అభిమానులు, టీడీపీ శ్రేణులు శాంతించారు. టీ కప్పులో తుఫాన్ మాదిరిగా శాంతించింది.

**'వర్మ జీరో కాదు..హీరో'**


-వర్మతో కలిసి మీడియాతో మాట్లాడిన మంత్రి నారాయణ

'పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మను జీరో అని ఎందుకంటా..ఆయన హీరో' అని మంత్రి నారాయణ అభివర్ణించారు. రెండు రోజుల క్రితం నెల్లూరు సిటీ టీడీపీ శ్రేణులతో మంత్రి నారాయణ నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్ ఆడియో లీక్ అయిన విషయం తెలిసిందే. ఆ ఆడియో సామాజిక మాధ్యమాలలో వైరల్ అయింది. ఆడియోలో మంత్రి నారాయణ పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ పేరును ప్రస్తావిస్తూ చేసిన వ్యాఖ్యలే రాద్ధాంతానికి కారణమైంది. మంత్రి నారాయణ నెల్లూరు సిటీ నాయకులతో టెలీకాన్ఫరెన్స్ లో మాడ్లాడుతూ..'నేను కాకినాడ జిల్లా ఇన్చార్జి మంత్రిని. పార్టీలో నాయకుల మధ్య విభేదాలను అస్సలు సహించను. ఎంత శాంతంగా ఉంటానో..అవసరమైతే అంత రఫ్ గా ఉంటాను. పిఠాపురంలో వర్మను జీరో చేశాం. చేయక తప్పలేదు. ఎన్డీఏలో ఉన్నప్పుడు క్రింది స్థాయి నాయకుల మధ్య స్వల్ప వివాదాలు ఉంటాయి. సహజం. వాటిని పరిష్కరించుకుని ముందుకు పోవాలి. వర్మ విషయంలో ఇబ్బందులు వస్తే చంద్రబాబు ఆయనను పిలిచి వార్నింగ్ ఇచ్చారు. ఇష్టం వచ్చినట్లు మాట్లాడవద్దు. జనసేన పార్టీ వాళ్లు పిలిచి ఏదైనా మాట్లాడమంటే మాట్లాడు అని చెప్పారు..అక్కడ 2014లో వర్మకు టీడీపీ టికెట్ ఇవ్వకపోతే ఇండిపెండెంట్ గా పోటీచేసి నెగ్గాడు..పిఠాపురంలో రాజకీయ సమస్యలు ఉన్నాయి'..అంటూ మంత్రి నారాయణ చేసిన సంచలన వ్యాఖ్యల ఆడియో కాల్ సోషల్ మీడియాలో లీకైంది. ఇది రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర దుమారాన్ని రేపింది. పిఠాపురం టీడీపీ శ్రేణులలో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. వర్మ ఒకింత అసహనం వ్యక్తం చేశారు. వెంటనే మంత్రి నారాయణకు ఫోన్ చేసి వర్మ మాట్లాడారు. విశాఖ పర్యటనలో ఉన్న మంత్రి నారాయణ పరిస్థితి చేయి దాటుతోందని గ్రహించి.. వెంటనే వర్మను విశాఖపట్నం రమ్మన్నారు. అక్కడ వర్మకు 'అసలేం జరిగిందంటే..' అంటూ మొత్తం వివరించారు. బుజ్జగింపు చర్యలు చేపట్టారు. శుక్రవారం రాత్రి విశాఖలో వర్మ సమక్షంలో మంత్రి నారాయణ మాట్లాడారు. 'పేటీఎం బ్యాచ్ తను మాట్లాడిన వ్యాఖ్యలను ఆడియోలో ఎడిట్ చేసి పూర్తిగా తప్పుడు సంకేతాలతో సోషల్ మీడియాలో వదిలారన్నారు. పిఠాపురంలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ గెలిచారని, అక్కడ 'కూటమి' క్రింది స్థాయి నేతల మధ్య కొద్ది పాటి అరమరికలు ఉంటే వాటిని పరిష్కరించామని, రాజకీయ సమస్యలు జీరో చేశామని నేను చెబితే.. వర్మను జీరో చేశామని ఆడి యోను క్ ట్ అండ్ పేస్ట్ చేసి లేనిపోని రాద్ధాంతం చేయడానికి కొంతమంది ప్రయత్నించారని మంత్రి నారాయణ చెప్పారు. వర్మ నేరుగా తనకు ఫోన్ చేసి మాట్లాడారు. విశాఖపట్నం రమ్మని చెప్పి జరిగిన విషయం చెప్పాను. పిఠాపురంలో 2014లో స్వతంత్ర అభ్యర్థిగా 50 వేల ఓట్ల మెజారిటీతో వర్మ విజయం సాధించారంటే అక్కడ ఆయనపై ప్రజలకు ఉన్న అభిమానం ఎంతో తెలుసుకోవచ్చు అన్నారు. అటువంటి నాయకుడిని జీరో అని ఎలా అంటానన్నారు. ప్రజాభిమానం గల నాయకులను ఎలా వదులుకుంటాం. మొన్న కాకినాడ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వస్తే వర్మను అభిమానంగా ఆయన దగ్గరికి పిలిచి.. మైక్ ఇచ్చి మాట్లాడమన్నారని మంత్రి నారాయణ గుర్తు చేశారు. పిఠాపురంలో కూటమి నేతల మధ్య రాజకీయ విభేదాలు లేవని, వర్మ హ్యాపీగానే ఉన్నారని మంత్రి నారాయణ అన్నారు. పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ మాట్లాడుతూ పచ్చగా ఉన్న కాపురాలను చెడగొట్టే పనిలో కొన్ని ఛానల్స్ ఉన్నాయన్నారు. చంద్రబాబు దూకమంటే దూకుతా..ఆగమంటే ఆగుతా అన్నారు. 23 ఏళ్ళుగా టీడీపీలో కొనసాగుతున్నాను..చంద్రబాబు, లోకేష్ తనని ఎంతో ప్రేమగా చూస్తారని, నేనూ వారిని అంత ప్రేమగా గౌరవంగా చూస్తాననే విషయం టీడీపీలోనే కాదు.. పిఠాపురం నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసునన్నారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికలలో చంద్రబాబు ఆదేశాల మేరకు నేనూ, నా భార్య, నా కుమారుడు పవన్ విజయానికి కష్టపడినట్టు చెప్పారు. కూటమి బలోపేతంగా ఉండాలన్నదే తన ఆకాంక్ష అని, లక్ష్మణ రేఖ దాటనని వర్మ చెప్పుకొచ్చారు. మొత్తంపై నెల్లూరులో ఆడియో లీక్ తుఫాన్ విశాఖ సముద్ర తీరం వద్ద సద్దుమణిగింది. టీడీపీ శ్రేణులు ఊపిరి పీల్చుకున్నారు.

### పీపీపీ విధానాన్ని వెంటనే
# ఉప సంహరించాలి..

**- రచ్చబండలో మాజీ ఎంపీ మార్గాని భరత్ డిమాండు**

**- కూటమిని నమ్మి ప్రజలు మోసపోయారని ఆవేదన**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 18:** పేదలకు మెరుగైన వైద్యం అందించాలని, పేద మధ్య తరగతి వర్గాల విద్యార్థులను డాక్టర్లుగా తయారు చేయాలనే సంకల్పంతో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి తెచ్చిన 17 మెడికల్ కళాశాలను ప్రైవేటు పరం చేయడానికి వీల్లేదని మాజీ ఎంపీ, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, సిటీ కో ఆర్డినేటర్ మార్గాని భరత్‌రామ్ డిమాండు చేశారు. పీపీపీ విధానాన్ని ఉప సంహరించుకునే వరకు కూటమి ప్రభుత్వంపై ప్రజల పక్షాన వైసీపీ పోరాటం చేస్తుందని ఆయన వెల్లడించారు. స్థానిక భారత బొమ్మల వద్ద 28, 29, 30 డివిజన్లకు సంబంధించిన రచ్చబండ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. వైసీపీ అధినేత జగన్ ఆదేశాల మేరకు మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ ప్రజల వద్ద నుంచి సంతకాల సేకరణ చేపట్టారు. మాజీ ఎంపీ భరత్, మాజీ ఎమ్మెల్యే, రుడా మాజీ ఛైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు, ఇతర నాయకులు హాజరయ్యారు. మార్గాని భరత్ మాట్లాడుతూ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతతన్యం తెస్తున్నామన్నారు. చంద్రబాబు, పవన్ ఇచ్చిన హామీలను చూసి ఓట్లేసి మోసపోయామని ప్రజలు గగ్గోలు పెడుతున్నారన్నారు. ఇప్పుడు సేకరించిన సంతకాలను గవర్నర్‌కు పంపి పీపీపీ విధానాన్ని ఉపసంహరించుకునేలా పోరాటం చేస్తామన్నారు. జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలను కూటమి ప్రభుత్వం తుంగలోకి తొక్కిందని ధ్వజమెత్తారు. అమ్మ ఒడి, రైతు భరోసా, పింఛన్ల కోసం ప్రజలను ఇబ్బందుల పాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తల్లికి వందనం కింద చంద్రబాబు ప్రభుత్వం బకాయి పడిన రూ.36 వేల కోట్లను వెంటనే చెల్లించాలని డిమాండు చేశారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నమ్మి మోసపోయామని ప్రజలు తమ వద్ద ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, వారికి ఈ మూడేళ్లు అండగా నిలబడి పోరాటం చేస్తామని, మళ్లీ జగన్‌ను ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. నగరంలోని 28, 29, 30 డివిజన్లకు కార్పొరేటర్ అభ్యర్థులుగా బిల్డర్ చిన్నా, సేపేని మునీశ్వరరావు, కాటం రజనీకాంత్ పేర్లను ప్రకటించారు. వారు ప్రజల సమస్యలపై పోరాడుతూ అండగా నిలబడతారన్నారు. మాజీ ఎమ్మెల్యే రౌతు మాట్లాడుతూ పేదలకు వైద్యం అందించేందుకు జగన్ తెచ్చిన మెడికల్ కాలేజీలను చంద్రబాబు డబ్బున్నవాళ్లకు దోచి పెడుతున్నారన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేద వర్గాలకు విద్య, వైద్యం, పింఛన్లు అమల్లోకి తెచ్చారన్నారు. ఆయన బాటలో నడుస్తూ జగన్మోహన్ రెడ్డి 17 మెడికల్ కళాశాలలు తెస్తే చంద్రబాబు ప్రభుత్వం వాటిని ప్రైవేటీకరణ చేయడం దారుణమన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు మార్తి లక్ష్మి, మజ్జి అప్పారావు, గుర్రం గౌతమ్, పోలు విజయలక్ష్మి, దాసి వెంకట రావు, సంకిస భవానీప్రియ, కానుబోయిన సాగర్, తిరగటి దుర్గ, గణేష్, మార్గాని సురేష్, అనంతలక్ష్మి, కృష్ణవేని, అనురాధ, రేగుళ్ల నాని, రోకం శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# దీపావళి శుభాకాంక్షలు



**◆ పండుగను ఆనందంగా సురక్షితంగా జరుపుకోవడానికి చర్యలు తీసుకోవాలని క్షేత్రస్థాయి సిబ్బందిని ఆదేశించిన ఆర్డీవో కే మాధవి**

**అమలాపురం (మనసులో మాట) అక్టోబరు 18:** దీపావళి పండుగను ఆనందంగా, సురక్షితంగా జరుపు కోవడానికి చర్యలు తీసుకో వాలని క్షేత్రస్థా యి సిబ్బం దిని ఆర్డీవో కే మాధవి ఆదేశించారు. శనివారం ఆమె డివిజన్ ప్రజానీకానికి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజ లందరూ దీపావళి వండుగను సురక్షితంగా జరుపుకోవడానికి చర్యలు తీసుకోవాలన్నారు, భద్రతా చర్యలు, నిబంధనల పాటింపు, తదితర అంశా లపై అన్ని మండలాల తాహసిల్దార్లు, పోలీసు, అగ్నిమాపక శాఖ విద్యుత్ శాఖలు అవగాహన పెం చాలన్నారు. అగ్ని ప్రమా దాలు జరగకుండా నివారించేందుకు ప్రభుత్వం ఇచ్చిన సూచనలు అన్నింటిని టపాసులు అమ్మే షాపుల యాజమాన్యం వారు పాటించేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనలు, అన్ని రకాల భద్రత చర్యల ను తప్పక పాటిస్తూ సంప్రదాయ పండుగను సంతోషంగా నిర్వహించుకు నేలా రెవెన్యూ, పోలీసు అగ్నిమాపక శాఖ విద్యుత్ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు . షాపులు ఏర్పాటు చేసిన ప్రాంతంలో వాహనాల పార్కింగ్, పబ్లిక్ అడ్రస్ సిస్టం ను ఏర్పాటు చేయా లన్నారు. విద్యుత్, అగ్నిమాపక, పోలీసు, మున్సిపల్, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో ప్రజలు దీపావళి పండుగను సంతోషంగా, సురక్షితంగా జరుపుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు.



## సురక్షితంగా ఉండండి...
# ఆనందంగా దీపావళిని జరుపుకోండి

**జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 18 :** జిల్లా ప్రజలు కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా, సురక్షితంగా దీపావళి పండుగను జరుపు కోవాలని తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి శనివారం ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలియజేశారు. "మీ జీవితాల్లో ఆనందం వెల్లివిరియాలని, వెలుగు పండుగ అందరికీ సుఖశాంతులను తీసుకురావాలని కోరుకుంటున్నాను. వాతావరణ కాలుష్యం, శబ్ధ కాలుష్యం తక్కువగా ఉత్పత్తి చేసే టపాసులు మాత్రమే కాల్చి, నూనే దీపాలు వెలిగించి పండుగను సాంప్రదాయబద్ధంగా జరుపుకోవాలి" అని కలెక్టర్ సూచించారు. అగ్నిమాపక శాఖ సూచించిన నిబంధనలను పాటించి, జాగ్రత్తలు తీసుకుంటూ దీపావళి పండుగను కుటుంబ సభ్యులతో కలిసి సురక్షితంగా జరుపుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

**ఈ నెల 20న పీజీఆర్ఎస్ జరగదు :కలెక్టర్ కీర్తి చేకూరి**

దీపావళి పండుగ సందర్భంగా ఈ నెల 20న (సోమవారం) రాష్ట్ర ప్రభుత్వ సెలవు రోజు ను పురస్కరించుకుని జిల్లా డివిజన్ మండల, సచివాలయ స్థాయిలో నిర్వహించే పీజీఆర్ఎస్ ను నిర్వహించడం లేదని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలియజేశారు. ప్రజలు వారి సమస్యలను 1100 టోల్ ఫ్రీ నెంబర్ కు లేదా meekosam.ap.gov.in ద్వారా తెలియజేయవచ్చని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రకృతిని పరిరక్షిద్దాం...

**- స్వచ్ఛమైన గాలికి సమిష్టిగా కృషిచేద్దాం: జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి**

**- నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో 'స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర' కార్యక్రమం**

**- కాలుష్య రహిత సమాజ స్థాపన ప్రతిఒక్కరి లక్ష్యం కావాలి: ఎమ్మెల్సీ సోము వీర్రాజు**

**- హరితాంధ్ర నిర్మాణం కోసం అడుగేద్దాం: ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి**

**- పర్యావరణ పరిరక్షణలో ప్రజాచైతన్యమే కీలకం: కమిషనర్ రాహుల్ మీనా**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 18:** ప్రకృతిని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యతనీ, పచ్చదనం పెంచి, పర్యావరణహిత జీవనశైలిని అలవర్చుకుని, స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర సాధనలో భాగస్వాముల మవుదామని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి పిలుపునిచ్చారు. నగరంలోని వీఎల్ పురంలో శనివారం ఆర్ఎంసీ ఆధ్వర్యంలో "స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా "క్లీన్ ఎయిర్" థీమ్‌తో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, నగర కమిషనర్ రాహుల్ మీనా, ఇతర ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ నిర్మాణమే లక్ష్యమని, భావితరాల భవిష్యత్తు మన చేతుల్లోనే ఉందని అన్నారు. పర్యావరణ హిత జీవన శైలిని అలవర్చుకోవడం ద్వారా స్వచ్ఛమైన గాలిని, ఆరోగ్యకరమైన జీవనాన్ని పొందవచ్చన్నారు. ప్రతి నెలా మూడవ శనివారం ప్రత్యేక థీమ్‌తో 'స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర' కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. హరిత విస్తీర్ణం పెంపుతో పాటు ప్రజా రవాణా, సౌర విద్యుత్తు వినియోగం ప్రోత్సాహం వంటి చర్యల ద్వారా కాలుష్యాన్ని తగ్గించవచ్చన్నారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ ఓజోన్ పొర పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, పర్యావరణాన్ని కాపాడేందుకు సామూహిక చైతన్యం అవసరమన్నారు. గ్లోబల్ వార్మింగ్ వలన పెరుగుతున్న ఉష్ణోగ్రతలు మనుగడకు ముప్పు తెస్తున్నాయని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని తమ ఇంటి నుండే ప్రారంభించాలని సూచించారు. ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ పుడమితల్లి సంతోషంగా ఉంటేనే మనమందరం సంతోషంగా ఉంటామన్నారు. హరిత ఆంధ్ర లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి వాటిని సంరక్షించాలన్నారు. కమిషనర్ రాహుల్ మీనా మాట్లాడుతూ నగర పాలక సంస్థ వాయు కాలుష్య నియంత్రణలో దృఢంగా అడుగులు వేస్తోందని తెలిపారు. ఇప్పటి వరకు నగరంలో 4,780 మొక్కలు నాటినట్లు వివరించారు. ఈ దీపావళిని పర్యావరణ హితంగా జరుపుతూ హానికర టపాసుల బదులు గ్రీన్ టపాసులు ఉపయోగించాలన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ పీవీ రామలింగేశ్వర్, ఎస్ఈ (ఇంఛార్జి) రీటా, ఎంహెచ్ఓ వినూత్న, ఈఈ మదర్షా అలీ, ఏడీహెచ్ అనిత, సీఎంఎం రామలక్ష్మి తదితర అధికారులు పాల్గొన్నారు.



### పర్యావరణాన్ని పరిరక్షించి భావితరాలకు
# ఆరోగ్యమైన వాతావరణాన్ని అందించండి

**జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి**



**ఏలూరు జిల్లా/ పెదవేగి, అక్టోబరు 18(మనసులో మాట)..** పెదవేగి మండలం నడిపల్లి కొత్తూరు కాలనీ, మెయిన్ సెంటరు వద్ద శనివారం జిల్లా కలెక్టరు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వీకరించాలన్నారు. స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా ఈ రోజు " క్లీన్ ఎయిర్" స్వచ్ఛ గాలి థీమ్ తో కార్యక్రమాన్ని జిల్లాలో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, మొక్కలు నాటితే సరిపోదని సంరక్షించే బాధ్యతను కూడా తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ సైకిల్ వినియోగానికి, నడకకు ప్రాధాన్యతను ఇవ్వాలని దీనివలన పర్యావరణ పరిరక్షణకు, మన ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరం అన్నారు. వాతావరణ కాలుష్యం ప్రజలు ఆరోగ్యంపై ఏటువంటి దుష్ప్రభావం ఉంటుందో ప్రతి ఒక్కరికి తెలియజేయవలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో మొక్కలునాటే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టామని, సంరక్షించే బాధ్యతను కూడా తీసుకుని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. చిన్న చిన్న పనులకు సైకిల్ వినియోగం, ప్రతిరోజు నడక, యోగా, వ్యాయామం వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలు గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పరిశ్రమలు యూనిట్లలో వాతావరణం కలుషితం కాకుండా తీసుకోవలసిన చర్యలపై ఆ యాజమాన్యాలకు అవగాహన కల్పించాలన్నారు. వ్యర్థ పదార్థాలను కాల్చడం ద్వారా వాతావరణం కలుషితం అవుతుందన్న విషయాలను ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సోలార్ యూనిట్లు వినియోగాన్ని ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. కట్టెలు పొయ్యి స్థానంలో ఎల్పిజి వాడకాన్ని ప్రోత్సహించాలన్నారు. దీపావళి రోజున వాతావరణం కలుషితం చేయని క్రాకర్స్ ను మాత్రమే వాడాలని సూచించారు. స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించి జిల్లాను ప్రథమ స్థానంలో ఉండేలా అధికారులు కృషి చెయ్యాలని జిల్లా కలెక్టరు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గృహనిర్మాణ పిడి జి.సత్యనారాయణ, జిల్లా ఆర్ డబ్ల్యూ యస్ ఎస్ఈ జి.త్రినాధ బాబు, జిల్లా పంచాయతీ అధికారి కె.అనురాధ, తహశీల్దారు యస్.డి. బ్రమరాంబ, యంపిడివో కె.రవి కుమార్, డిఇ టి.వివేకానందరావు, గృహనిర్మాణ లబ్ధిదారులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## భరత్.. మేమంటే
# ఎందుకంత కక్ష ?

- తూర్పు కాపు సంఘీయులు ఆగ్రహం
- కష్టార్జితంతో ఎదిగిన మజ్జి రాంబాబుని బద్నామ్ చేస్తారా
- తూర్పు కాపు సంఘీయులను టార్గెట్ చేయడం దారుణం
- ఏఐ తో చేసిన వాయిస్ తో రాద్ధాంతం
- ఆర్థికంగా బలం లేకపోవచ్చు.. సంఖ్యాపరంగా శక్తివంతులం
- నిలదీసిన అన్నపూర్ణమ్మ పేట తూర్పు కాపు సంఘ అధ్యక్షుడు పోలాకి పరమేష్




**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 18:** కష్టార్జితంతో ఎదిగిన నగర టీడీపీ అధ్యక్షుడు మజ్జి రాంబాబుని మాజీ ఎంపీ భరత్ పనిగట్టుకుని బద్నాం చేయడం దారుణమని అన్నపూర్ణమ్మ పేట తూర్పు కాపు సంఘ అధ్యక్షుడు పోలాకి పరమేష్ అన్నారు. ఏఐతో చేసిన వాయిస్ తో రాద్ధాంతం చేస్తున్నారని ఆయన విమర్శించారు. శనివారం ఉదయం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పరమేష్ మాట్లాడుతూ రాజమండ్రి సిటీ, రూరల్ లో మొత్తం 60వేలమంది తూర్పు కాపు సంఘీయాలున్నారని, ఆర్థికంగా తాము బలంగా లేకపోయినా సంఖ్యాపరంగా బలంగా ఉన్నామని అన్నారు. అందరితో తమ సంఘీయులు సఖ్యతగానే ఉంటున్నారని అయితే తమ సంఘీయులను భరత్ టార్గెట్ చేయడం దారుణమన్నారు. తూర్పు కాపు సంఘ నగర కార్యదర్శిగా పనిచేస్తున్న మజ్జి రాంబాబు ఇటీవల రుంకాని వెంకటేశ్వరరావు అనారోగ్యం కారణంగా అధ్యక్ష బాధ్యతలు కూడా రాంబాబు సమర్ధవంతంగా నిర్వహిస్తున్నారని ఆయన అన్నారు. పదేళ్లు ఎమ్మెల్యేగా చేసిన రౌతు సూర్య ప్రకాశరావుని కూడా భరత్ అధికారంలో ఉండగా ఎలా నలిపేశారో తాము ఇంకా మర్చిపోలేదన్నారు. మళ్ళీ ఇప్పుడు రాంబాబు విషయంలో అలాగే వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. నిజానికి అప్పుడే ప్రెస్ మీట్ పెడదామని అనుకున్నామన్నారు. తూర్పు సంఘీయులంటే భరత్ కి ఎందుకంత కక్ష అని పరమేష్ ప్రశ్నించారు. కూరగాయల మార్కెట్ తరలింపు కోసం మజ్జి రాంబాబు ఎన్నో సార్లు వైసీపీ అధికారంలో ఉండగా కల్సిన విషయం మరిచారా అని భరత్ ని పరమేష్ ప్రశ్నించారు. ఇప్పుడు ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు హయాంలో కూరగాయల మార్కెట్ తరలింపునకు నోచుకుందన్నారు. పాతికేళ్ల క్రితం తమ సంఘీయుడైన ఇయ్యపు కూర్మరావుని నగర టీడీపీ అధ్యక్షునిగా గోరంట్ల బుచ్చయ్య చౌదరి నియమించారని పరమేష్ గుర్తుచేశారు. మళ్ళీ ఇన్నాళ్లకు నగర టీడీపీ అధ్యక్షునిగా తమ సంఘీయుడు మజ్జి రాంబాబు నియమితులయ్యారని అన్నారు. రాజకీయంగా బద్నామ్ చేయాలని భరత్ ప్రయత్నాలు చేయడం తగదన్నారు. నగర ప్రజలు అన్నీ గమనిస్తున్నారని ఆయన అన్నారు. చింతా జోగినాయుడు మాట్లాడుతూ ఫోన్ కాల్ వాయిస్ కి మజ్జి రాంబాబు వాయిస్ కి ఏ మాత్రం సంబంధం లేదని, కావాలనే బద్నామ్ చేస్తున్నారని అన్నారు. కుట్రలు చేసే ముందు తాము సంఖ్యాపరంగా బలంగా ఉన్నామన్న విషయం గుర్తించాలన్నారు. మీడియా సమావేశంలో తూర్పు కాపు సంఘీయులు అగురు ధన్ రాజు, చింతా జోగినాయుడు, మీసాల నాగమణి, శనపతి సత్తిబాబు, కే వెంకటేష్, మారి శ్రీనివాస్, బాలకృష్ణ, చిన్న, కృష్ణ, సందక లక్ష్మణరావు, త్రినాధ్, మురళీకృష్ణ, అప్పారావు, భాస్కరావు తదితరులు పాల్గొన్నారు.

## లిక్కర్ సిండికేట్ లో అడ్డంగా దొరికేసి..
# ఇప్పుడు బుకాయింపా

- కులాన్ని అడ్డుపెట్టుకుని తప్పించుకోవటం టీడీపీ నాయకులకే చెల్లు
- అక్టోబరు 14 నుంచి 16వ తేదీ వరకు మజ్జి రాంబాబు వినియోగించిన ఫోన్ కాల్ డేటా బయట పెట్టాలి
- తూర్పు కాపులకు ప్రాధాన్యత ఇచ్చింది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాత్రమే



**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 18:** లిక్కర్ సిండికేట్ వ్యవహారంలో అడ్డంగా దొరికిపోయిన తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షుడు మజ్జి రాంబాబు కులాన్ని అడ్డుపెట్టుకుని తప్పించుకునేందుకు ప్రయత్నిస్తున్నాడని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ ఇంచార్జ్ మజ్జి అప్పారావు విమర్శించారు. శనివారం రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తూర్పు కాపులకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చిందని తెలిపారు. మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ తూర్పు కాపులకు స్థలం కేటాయించారని గుర్తు చేశారు. గతంలో రాజమహేంద్రవరంలో తూర్పు కాపు నాయకులైన ఇయ్యపు కూర్మారావు, రుంకాని వెంకటేశ్వరరావు తదితరులను టీడీపీ వాడుకుని వారికి ప్రాధాన్యత ఇవ్వలేదని అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి తూర్పు కాపులను గుర్తించి 2004 , 2009 లలో పార్టీ టికెట్ ఇచ్చి గెలిపించారని అన్నారు. ఆ సమయంలో మీరు రాజకీయాల్లోనే లేరన్నారు. 2014లో తూర్పు కాపులకు సీటు కేటాయిస్తే వారిని ఓడించేందుకు టీడీపీ నాయకులు కృషి చేశారని అన్నారు. అయితే రుడా చైర్మన్ మార్గాని భరత్ రామ్ తూర్పు కాపు సామాజికవర్గానికి చెందిన రౌతు సూర్యప్రకాష్ రావుకు కేటాయించినట్లు వివరించారు. ఈ మధ్య కాలంలో టీడీపీకి చెందిన కొందరు నేతలు తూర్పు కాపు కులానికి ద్రోహం చేశారని అన్నారు. ఆర్యాపురం కో– పరేటివ్ అర్బన్ బ్యాంకు పదవిలో ఉన్న పోలాకి పరమేష్ ను 15 నెలల్లోనే రాజీనామా చేసి వెళ్లిపోయేలా కుట్ర చేశారని అన్నారు. ఆయనను తిరిగి ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. అధిష్టానం మెప్పు కోసం ఆయనను తప్పించడం నిజం కాదా అని ప్రశ్నించారు. తూర్పు కాపులకు వైఎస్ జగన్మోహన్ రెడ్డి హయాంలోనే న్యాయం జరిగిందని స్పష్టం చేశారు. లిక్కర్ సిండికేట్ వ్యవహారంలో అడ్డంగా దొరికిపోయి తప్పించుకునేందుకు కులాన్ని అడ్డుపెట్టుకుంటున్నారని ఆరోపించారు. ఆ వ్యవహారంలో సంబంధం లేకపోతే ట్రూత్ టెస్ట్ కు మీరు సిద్ధంగా ఉన్నారా అని ప్రశ్నించారు. అక్టోబరు 14 నుంచి 16వ తేదీ వరకు టీడీపీ నగర అధ్యక్షుడు మజ్జి రాంబాబు కాల్ డేటాను బయటపెట్టాలని సవాల్ చేశారు. విలేకర్ల సమావేశంలో వైసీపీ ట్రేడ్ యూనియన్ నాయకులు సాప్పు నారాయణ, వైఎస్ఆర్సీపీ తూర్పు గోదావరి జిల్లా అధికార ప్రతినిధి రూకం త్రినాథ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్యామ్, సిటీ సెక్రెటరీ అజ్జవరపు శ్రీను, చంద్రమోహన్, నంద స్వామి, శివ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## కార్తీక మాసం నేపథ్యంలో భక్తులకు కావాల్సిన
# ఏర్పాట్లు చేయండి

**గోదావరి స్నానపు ఘాట్లను పరిశీలించిన సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 18:** కార్తీక మాసం సమీపిస్తున్న నేపథ్యంలో గోదావరి పుణ్య స్నానాలు ఆచరించేందుకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు, సమస్యలు తలెత్తకుండా కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేయాలని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) నగర పాలక సంస్థ అధికారులకు సూచించారు. కార్తీక మాసం నేపథ్యంలో కోటిలింగాల రేవు, చింతాలమ్మ రేవు తదితర రేవులను కూటమి నాయకులు, నగర పాలక సంస్థ అధికారులతో కలిసి శనివారం తెల్లవారు ఝామున పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసు అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆ పరమేశ్వరుడికి కార్తీక మాసం ఎంతో ప్రీతికరమైనదన్నారు. ఈ నేపథ్యంలో రాజమండ్రి, ఆ చుట్టు పక్కల ప్రాంతాల నుంచి వేలాదిగా తరలివచ్చి గోదావరి పుణ్య స్నానాలు ఆచరించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. భక్తులకు ఇబ్బంది లేకుండా షల్టర్లు, షవర్లు ఏర్పాటు చేయాలని, మహిళ భక్తులకు ఇబ్బంది లేకుండా వారు దుస్తులు మార్చుకునేందుకు గదులు ఏర్పాటు చేయాలని, ఉన్న గదులను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు సూచించారు. పుష్కరాల రేవు నుంచి కోటిలింగాల రేవు వరకూ ఉన్న ఘాటు వెంబడి ఇసుక వేయించాలన్నారు. 250 నావలను సిద్ధంగా ఉంచుతున్నారని తెలిపారు. ఒక్కో నావలో ఇద్దరు చొప్పున ఈతగాళ్లను సిద్ధంగా ఉంచడం జరుగుతోందన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ కోసం 80 మందిని కాంట్రాక్టు పద్ధతిలో అదనంగా తీసుకోవడం జరుగుతోందన్నారు. ఎక్కడికక్కడ మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మంచినీటి పాయింట్లు కూడా ఏర్పాటు చేశామన్నారు. భక్తులకు సేవ చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఎమ్మెల్యే వాసు నగర ప్రజలను కోరారు. కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు ఆయన వెంట ఉన్నారు.

# 1695 వివిధ దశల్లో ఉన్న ఇళ్లను నెలాఖరిలోగా పూర్తి చేయాలి: కలెక్టర్



**ఏలూరు జిల్లా/పెదవేగి, అక్టోబరు 18 (మనసులో మాట)** పెదవేగి మండలం నడిపల్లి కొత్తూరు కాలనీలో శనివారం వివిధ దశల్లో ఉన్న గృహాలను స్వయంగా పరిశీలించి, లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సాయంతో పాటు డ్వాక్రా సంఘాల్లో ఉంటే మరో రూ 35 వేలు సాయం తీసుకుని పూర్తి చేసుకోవాలి కదా, ఎస్సి,ఎస్టీ, బిసి అయితే అదనంగా రూ 50 వేలు సాయం కూడా అందజేశాము కదా అని జిల్లా కలెక్టరు తెలిపారు. చిన్న చిన్న పనులు పెండింగు ఉన్నవి కూడా ఇల్లు పూర్తిచేసుకోలేక పోతే ఏలా అని జిల్లా కలెక్టరు ప్రశ్నించారు. బిల్లులు జమ అయినప్పుడు సిబ్బంది మీకు వచ్చి చెబుతున్నారా అని జిల్లా కలెక్టరు ఆరా తీశారు. వేరే ఇంటిలో అద్దెకు ఉంటున్నారు, కనీసం రూ 2 వేలు బాడుగ ఇస్తారు కదా ఇల్లు పూర్తి చేసుకుంటే రూ 2 వేలు ఆదా అవుతుందికదా అని జిల్లా కలెక్టరు హితవు పలికారు. ఇంత సమయం ఇచ్చినా ఇల్లు పూర్తి చేసుకోలేకపోయారని, వేరే వారికి కేటాయించుట పెద్ద పనికాదని, అయితే ఇల్లు మీతో పూర్తి చేయించి, గృహప్రవేశాలు చేయించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ఆశయం, జిల్లా యంత్రాంగం పట్టుదల అని జిల్లా కలెక్టరు హితబోధ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ఈ గ్రామంలో 169 మంజూరు కాగా 79 మంది ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. అయితే మిగతా 90 ఇళ్ళ నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయని ఈ రోజు ఇళ్లను పరిశీలించి, లబ్ధిదారులకు ఉన్న ఇబ్బందులు తెలుసుకుని, ఈ నెల చివరినాటికి పూర్తి చెయ్యాలని అవగాహన కల్పించామన్నారు. ప్రతి లబ్ధిదారులతో ఎప్పటిలోగా పూర్తి చేసుకుంటారో అని ఒక కాగితం మీద వ్రాసి ఇమ్మన్నామని, దీనివల్ల వారికి బాధ్యతతో పాటు మన 'ఇల్లు – మన గౌరవం'తో పూర్తి చేసుకుంటారనే ఆలోచనతో ఈ రోజు జిల్లా వ్యాప్తంగా 31 మెగా హౌసింగ్ డే అవగాహన సదస్సులు ఏర్పాటు చేశామని, మిగిలిన 1695 గృహ నిర్మాణాలు పూర్తిచెయ్యాలని లక్ష్యంతో ముందుకు వెళుతున్నామని అన్నారు. అధికారులు, సిబ్బంది కలిసికట్టుగా పనిచేసి మంచి ప్రగతిని సాధించి, గృహప్రవేశాలకు సిద్ధం చెయ్యాలని ఆదేశించామని తెలిపారు. అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో మకాం వేసి ఈ నెల చివరినాటికి నూటికినూరుశాతం ఇండ్లను పూర్తి చేసి పూర్తిస్థాయిలో నివేదికను సమర్పించాలని ఆదేశించామని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా గృహనిర్మాణ పిడి జి.సత్యనారాయణ, జిల్లా ఆర్డబ్ల్యూయస్ యస్ఇ జి.త్రినాధబాబు, జిల్లా పంచాయతీ అధికారి కె.అనురాధ, తహశీల్దారు యస్.డి.భ్రమరాంబ, యంపిడివో కె.రవికుమార్, డిఇ టి.వివేకానంద రావు, ఏఇ కె.ఉదయ కిరణ్ చౌదరి, ఇంజనీరింగు అసిస్టెంట్లు, మండల ఇంచార్జిలు, గృహ నిర్మాణశాఖ ఉద్యోగులు, లబ్ధిదారులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## 58 కేసుల్లో పట్టుబడిన 3403.753
# కేజీల గంజాయి దహనం

**ఏలూరు, అక్టోబర్ 18(మనసులో మాట)...** ఏలూరు జిల్లా పోలీసు యంత్రాంగం ద్వారా 58 కేసులలో పట్టుబడిన 3403.753 కేజీల గంజాయిని పర్యావరణ అనుకూల పద్ధతిలో ధ్వంసం చేసేందుకు చర్యలు చేపట్టామని జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ శనివారం మీడియా సమావేశంలో తెలిపారు. డ్రోన్ సహాయముతో గంజాయి వాడే వ్యక్తులను గుర్తించి వారికి సప్లై చేసే వారిని కూడా అరెస్టు చేయడం జరిగిందన్నారు. గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. గుంటూరు జిల్లాలో జిందాల్ అర్బన్ వేస్ట్ మేనేజ్మెంట్ సెంటర్ లో అధునాతన యంత్రాల్లో దాహనం చేసే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఈ పద్ధతి ద్వారా దహనం చేయటం వల్ల కాలుష్యం అతి తక్కువగా ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రంలో మాదకద్రవ్యాల నియంత్రణపై ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ ఉక్కుపాదం వేసింది అన్నారు. యువత, ప్రజలు డ్రగ్స్ గంజి వంటి వాటికి దూరంగా ఉండాలని లేని పక్షంలో చట్టప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.




# హామీలిస్తారు..
# అమలు చేయరు

- ఇదీ చంద్రబాబు మార్క్
- కాతేరులో నిర్వహించిన 'రచ్చబండ'లో వైసీపీ జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన

**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 18:** అధికారంలోకి రావటానికి అమలుకు సాధ్యం కాని పథకాల పేరుతో హామీలిచ్చి..గెలిచిన తరువాత ఆ హామీలను విస్మరించడం చంద్రబాబుకు అలవాటని మాజీ మంత్రి, వైసీపీ జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన వేణు గోపాల కృష్ణ ఎద్దేవా చేశారు. రాజమహేంద్రవరం రూరల్ కాతేరు గ్రామంలో యెజ్జు వాసు, ఆచంట కళ్యాణ్ సంయుక్త ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ వైద్య కళాశాలలను పీపీపీ విధానంలో ప్రైవేటీకరణ దిశగా అడుగులు వేస్తున్న కూటమి ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చెల్లుబోయిన హాజరై సీఎం చంద్రబాబు, కూటమి పాలనపైనా పలు విమర్శలు చేశారు. చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు ప్రతి ఆడబిడ్డకు నెలకి రూ.1500లు చొప్పున ప్రతి నెల తమ అకౌంట్లో డబ్బు జమ చేస్తామని, అలాగే నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి కింద ప్రతి నెల రూ.3 వేలు ఉద్యోగం వచ్చే వరకు అందిస్తామని హామీలు ఇచ్చారన్నారు. ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండు సంవత్సరాలు కావస్తున్నా ఈ నాటి వరకు ఆ పథకాలు అమలు కాలేదన్నారు. కనీసం వాటి వైపు చూసే తీరిక కూడా ముఖ్యమంత్రికి లేదని ఎద్దేవా చేశారు. సామాన్యులకు వైద్య విద్యను దూరం చేసేందుకు ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటు పరం చేసేందుకు సీఎం చంద్రబాబు తీసుకున్న నిర్ణయాన్ని ప్రతీ ఒక్కరూ తీవ్రంగా ప్రతిఘటించాలని చెల్లుబోయిన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు నక్కా రాజబాబు, నియోజవర్గ పరిశీలకుడు నక్క నగేష్, నేతలు బొప్పన సుబ్బారావు, అత్తిలి భీమశంకరం, దాసరి శివకుమార్, అంగాడ సత్యప్రియ, దేవులపల్లి సరిత రాణి, రుఖియా సయ్యద్, కొత్తపల్లి నాగేశ్వరావు, మద్ద దుర్గారావు పెనుమాక సునీల్, అరిగేల హరీష్, కొల్లి నానీ, దేవ మాత, వీణం దేవి, షేక్ రేష్మ, చీకట్ల రంజిత్, కాగిత అశోక్, సూర్య, కానేటి నాని, నక్క ధనరాజ్, చింతపర్తి రాంబాబు, పాస్టర్ విజయ సారథి, షట్టర్ భాష, చొల్లంగి సత్యగిరి, రొంగల వెంకటేష్, చింతపర్తి చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

# విద్యను మించిన ఆయుధం మరొకటి లేదు

**మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి - మహిళలతోనే మంచి సమాజం సాధ్యం - సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ సత్యం**



**కాజులూరు, మనసులో మాట అక్టోబర్ 18:** విద్యను మించిన ఆయుధం మరొకటి లేదని, మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా పోటీ పడుతుతూ అత్యున్నత స్థాయికి చేరుకోవాలని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం పిలుపునిచ్చారు. శనివారం కాజులూరు జిల్లా పరిషత్ హై స్కూల్లో తాళ్లరేవు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఇంచార్జ్ సిడిపిఓ వై శ్రీదేవి అధ్యక్షతన జరిగిన అంతర్జాతీయ బాలిక దినోత్సవం ముగింపు, 8 వ రాష్ట్రీయ పోషణ మాసం ముగింపు సభలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి తండ్రి వాసంశెట్టి సత్యం ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. స్త్రీ లేనిదే జననం లేదని.. కుటుంబాన్ని చక్కదిద్దడంలో మహిళలు పోషించే పాత్ర వర్ణించలేనిదన్నారు. మహిళలు ఓర్పు, సహనం కు మారుపేరని, అట్టి స్త్రీ మూర్తిలను ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. బాలికలు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణిస్తుండడం శుభపరిణామం అన్నారు. దేశ ప్రథమ పౌరురాలు ద్రౌపది ముర్ము, అంతరిక్ష యానం చేసిన సునీత విలియమ్స్ లను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. తల్లి/ తండ్రి లేని 125 మంది విద్యార్థులను సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా దత్తత తీసుకొని వారికి ఉద్యోగం వచ్చేవరకు చదివిస్తున్నామన్నారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సహకారంతో అనారోగ్యంతో బాధపడే వారికి కార్పొరేట్ ఆసుపత్రిలో సైతం వైద్యం అందేలా కృషి చేస్తున్నామన్నారు. ఆరోగ్యపు అలవాట్లు, జీవనశైలి అలవరచుకోవడం ద్వారా మంచి ఆరోగ్యం పొందవచ్చునన్నారు. బాలికలు పోషకాహారం తీసుకుని శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలని అన్నారు. కలలు కనండి వాటిని సహకారం చేసుకోండి అనే ఏపీజే అబ్దుల్ కలాం మాటలను స్మరణకు తెచ్చుకుని, ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని దాని సాధనకు నిరంతరం కృషి చేయాలని సూచించారు. ఏఎంసీ చైర్మన్ అక్కల రిష్వంతరాయ్, ఎంపీడీవో రాంబాబులు మాట్లాడుతూ మహిళలు నింగి నుంచి నేల వరకు ఎదిగి దేశాన్ని పాలించే స్థాయికి ఎదగడం ఆనందకరమన్నారు. దేశ ప్రథమ పౌరురాలు ద్రౌపది ముర్ము, సునీత విలియమ్స్, ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ వంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం, సిడిపిఓ వై శ్రీదేవి ఇతర అతిథులచే ఘనంగా శ్రీమంతం చేశారు. చీరలు, గాజులు,పళ్ళు అందించి నిండు మనసుతో దీవించారు. అనంతరం బాల్య వివాహాలు నిషేధం తదితర అంశాలపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలైన వారికి ముఖ్యఅతిథి వాసంశెట్టి సత్యం, ఎంపీడీవో రాంబాబు, ఎ ఏం సి చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్,తాళ్ళరేవు ఐసిడిఎస్ సిడిపిఓ వై శ్రీదేవి తదితరుల చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ మండల అధ్యక్షుడు డాక్టర్ బాబు, అన్యం శ్రీరామ్, ఐసిడిఎస్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర తో పర్యావరణ పరిరక్షణ




**కాజులూరు (మనసులో మాట) అక్టోబరు 18:** స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్రతో పర్యావరణ పరిరక్షణ కలుగుతుందని ఎంపీడీవో జే .రాంబాబు, డిప్యూటీ ఎంపీడీవో ఎం చక్రపాణి అన్నారు. శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన కాజులూరు, మండల గ్రామాలలో పర్యావరణం పై ర్యాలీలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాంబాబు , డిప్యూటీ ఎంపీడీవో చక్రపాణిరావు మాట్లాడుతూ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సంపదలకే కాకుండా సంస్కృతి, సంప్రదాయాలకు పుట్టినిల్లని. స్వర్ణ ఆంధ్ర అనే పదం ఒక అభిలాష, అభివృద్ధికి అర్థం అని అదే విధంగా స్వచ్ఛ ఆంధ్ర అనేది ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి తొలి మెట్టనీ ఈ రెండు లక్ష్యాలు పరస్పరంగా కలిసే అద్భుతమైన లక్షణాలు అభివృద్ధి సాధించాలంటే పరిశుభ్రత మొదటి అంకం అవుతుందనీ తెలిపారు.స్వర్ణ ఆంధ్ర అంటే స్వర్ణ యుగంలా వెలిగే రాష్ట్రం అని మంచి సౌకర్యాలు, విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉండే, వ్యవసాయ, పరిశ్రమల పరంగా అభివృద్ధి చెందిన, సాంకేతికతతో ముందుకు సాగే రాష్ట్రం. ఇది ప్రజల సహకారంతోనే సాధ్యం అవుతుందనీ అన్నారు

స్వచ్ఛ ఆంధ్ర అనే లక్ష్యం, ప్రధానమంత్రి స్వచ్ఛ భారత్ అభియానం స్ఫూర్తిగా రాష్ట్రానికి ఒక పరిశుభ్రతపైనే ఆధారిత అభివృద్ధి దిశను సూచిస్తుంది. మలిన నివారణ, మురుగునీటి పారుదల వ్యవస్థలు, కట్టుదిట్టమైన మురికి నిర్వహణ, ప్లాస్టిక్ నిషేధం వంటి అంశాలు ఇందులో ముఖ్యమైనవి. స్వచ్ఛత ఒక అలవాటు అయితేనే అది శాశ్వతంగా మారుతుంది. పిల్లల దగ్గర నుంచి పెద్దల వరకు ప్రతి ఒక్కరు పరిశుభ్రత పాటించినపుడే "స్వచ్ఛ ఆంధ్ర" సాధ్యమవుతుంది. గ్రామీణ ప్రాంతాల్లో సచివాలయాల నిర్మాణం, నగరాల్లో కంచె వేసిన చెత్త తొలగింపు కేంద్రాలు, గ్రీన్ టెక్నాలజీ వాడకం వంటి మార్గాల్లో ముందడుగు వేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీటీసీ సభ్యులు, సచివాలయం సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
రాయలసీమ
కర్నూలు | అనంతపురం
చిత్తూరు | కడప
ఆదివారం 19 అక్టోబర్ 2025


## కళ్యాణ్ రేవులో గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం



**పలమనేరు అక్టోబర్ 18 ( మనసులో మాట) :** కళ్యాణ్ రేవులో గల్లంతయిన యువకుడి శవం ఎట్టికేళ్లకు లభ్యం అయింది. గత మూడు రోజుల క్రితం స్నేహితులతో కలిసి కళ్యాణ్ రేవుకు యూనిస్ (23) ఈతకు వెళ్లడం జరిగింది. అక్కడ ప్రమాదవశాత్తు మృతి చెందినాడు. మూడు రోజులుగా పోలీస్, అగ్నిమాపక శాఖ అధికారులు, మూడు రోజులుగా ఆ ప్రాంతాన్ని గాలించడం జరిగింది. శనివారం మధ్యాహ్నం మృతి చెందిన ప్రాంతం నుండి 2 కిలోమీటర్ల దూరంలో ఆ యువకుడి శవం లభ్యమైంది. ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి పోలీస్ సిఐ మురళీమోహన్ ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. మృతుని కుటుంబానికి వెళ్లి వారి తల్లిదండ్రులను ఓదార్చడం జరిగింది. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ అధికారి మనోగరన్, రెడ్డప్ప రెడ్డి, ఫైర్ మాన్, సుమన్, శివరాజ్, యూనస్, యోగానంద్, తదితరులుపాల్గొన్నారు

## పత్రికా స్వేచ్ఛను కాపాడండి

**పలమనేరు అక్టోబర్ 18 ( మనసులో మాట) :**అన్నమయ్య జిల్లా మొలకలచెరువులో వెలుగు చూసిన నకిలీ మద్యం కుంభకోణం పై ఇటీవల దినపత్రికలో వరుస వార్త కథనాలు ప్రచురితమయ్యాయి. ఇందులో ఏవైనా పొరపాట్లు ఉంటే.. పాలకుల గాని అధికారులు కానీ ఖండించాల్సింది పోయి పత్రికపై కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నారు. ఇందులో భాగంగానే పత్రిక కార్యాలయానికి వెళ్లి సోదాలు చేయడం,ఎడిటర్ కి నోటీసులు ఇచ్చి వేదించడం రాష్ట్రంలోని పలు జిల్లాల్లోని పాత్రికేయులపై కేసుల నమోదు చేయడం జరుగుతుంది. ఇది ప్రజాస్వామ్యంలో ఏమాత్రం ఆమోదయోగ్యమైన విషయం కాదు. ఇలాంటి చర్యలు ప్రజల్లో తప్పుడు సంకేతాలు తీసుకెళ్లడంతో పాటు.. భారత రాజ్యాంగం కల్పించిన భావవ్యక్తీకరణ హక్కును కూడా కాలరాయడమే అవుతుంది. కావున దీనిని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ( ఏపీయూడబ్ల్యూజే) చిత్తూరు జిల్లా శాఖ తీవ్రంగా ఖండిస్తోంది. ఇలాంటి చర్యలు



పునరావతం కాకుండా ప్రభుత్వం - పోలీసులు బాధ్యతాయుతంగావ్యవహరించాలని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాము. అనంతరం ఆర్డీవో కార్యాలయం కి వెళ్లి అధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం, ఆదిశేషయ్య, మురళి, రమేష్, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు సంతోషంగా ఉండాలి

### చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్



**పెనుమూరు , అక్టోబర్18 (మనసులో మాట):**వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు సంతోషంగా ఉండాలని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ తెలిపారు. గంగాధరనెల్లూరు నియోజకవర్గం పెనుమూరు మండలం కలవగుంట ఎన్టీఆర్ జలాశయంలో శనివారం ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ జల హారతి ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు ఎన్టీఆర్ జలాశయం పూర్తి స్థాయిలో నిండడం ఆనందంగా ఉందన్నారు. చిత్తూరు పట్టణ ప్రజల దాహార్తి తీరుస్తున్న ఎన్టీఆర్ జలాశయాన్ని దశలవారీగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ ఎన్టీఆర్ జలాశయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి గంగమ్మకు పసుపు, కుంకుమ, వస్త్రం, హారతి సమర్పించారు. చివరగా జలాశయం గేట్లు ఎత్తి మిగులు జలాలు నీవ నదిలో వదిలారు. కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, కమిషనర్ పి.నరసింహ ప్రసాద్, ఎంఈ వెంకటరామి రెడ్డి, డీఈలు శ్రావణి, రమణ, నగర అధ్యక్షుడు నరేష్, తెలుగు మహిళా నగర అధ్యక్షులు నళిని, నాయకులు వెంకటేష్ యాదవ్, వరలక్ష్మీ, మోహన్ రాజ్, సబిత, ప్రతిభ, నీరజాక్షులు నాయుడు, ఉదయ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరం బాలికలు అంతర్జాతీయ క్రీడా రంగంలో మెరిసిన ఘనత

### సింగపూర్ ఫ్లోర్బాల్ టోర్నమెంట్‌కు ఎంపిక మంత్రి సత్యకుమార్ యాదవ్ నుండి రూ.5 లక్షల ఆర్థిక సహాయం

**ధర్మవరం అక్టోబర్ 18 (మనసులో మాట):**కృషి, పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదు అనే స్ఫూర్తితో ధర్మవరం పట్టణంలోని బీఎస్ఆర్ మున్సిపల్ గర్ల్స్ హైస్కూల్ విద్యార్థినులు అంతర్జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చాటుకున్నారు. తక్కువ సౌకర్యాల మధ్య కష్టపడి సాధన చేసి, నవంబర్‌లో సింగపూర్‌లో జరగనున్న ఇంటర్నేషనల్ ఫ్లోర్బాల్ పోటీలకు భారత జట్టులో 10 మంది విద్యార్థినులు ఎంపిక కావడం ధర్మవరం ప్రజలకు గర్వకారణంగా మారింది. బీఎస్ఆర్ మున్సిపల్ గర్ల్స్ హైస్కూల్ పీఈటీ కనుముక్కల లక్ష్మీనారాయణ, ఇంచార్జ్ హెడ్‌మాస్టర్ దేవి ప్రకాష్, ఈ విషయాన్ని మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు ని కలిసి వివరించారు. అనంతరం హరీష్ బాబు ఈ విశేషాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కి తెలియజేశారు. మంత్రి వెంటనే వీడియో కాల్ ద్వారా విద్యార్థినులతో మాట్లాడి వారిని అభినందించారు. విద్యార్థినుల క్రీడా పట్ల చూపిన ఆసక్తి, కృషి, పట్టుదలపై ప్రశంసలు కురిపించారు. అంతేకాకుండా వారి ప్రయాణ ఖర్చుల కోసం రూ.5 లక్షల ఆర్థిక సహాయం ప్రకటించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ మీ పిల్లల భవిష్యత్తు కోసం ప్రభుత్వం, నేను ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటాం. మీరు నన్ను ఆశీర్వదించి ధర్మవరం నియోజకవర్గ శాసనసభ్యునిగా, మంత్రిగా చేసినందుకు



కృతజ్ఞతలు. ఇప్పుడు మీ పిల్లలు ప్రపంచస్థాయిలో జెండా ఎగరేయబోతున్నారు అని తెలిపారు. ఇది మనందరి గర్వకారణం అన్నారు. మహిళా శక్తి యువ శక్తి కలిసినప్పుడు భారత్ విజయాన్ని సాధించకుండా ఉండలేరు అని,ఈ బాలికలు భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ వేదికలపై భారత్ తరపున మెరిసేలా ఆశిస్తున్నానని పేర్కొన్నారు. అనంతరం హరీష్ బాబు మాట్లాడుతూ ధర్మవరం బాలికలు తమ ప్రతిభతో పట్టణం పేరు గర్వంగా నిలిపారు. సత్యకుమార్ యాదవ్ మార్గదర్శకత్వంలో యువతకు, విద్యార్థులకు ఇలాంటి ప్రోత్సాహం ఎల్లప్పుడూ లభిస్తూనే ఉంటుంది. తదనంతరం ఎంపికైన 10 మంది విద్యార్థినులు హరీష్ బాబు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, పి.టి. లక్ష్మీనారాయణ, ఇంచార్జ్ హెడ్మాస్టర్ దేవి ప్రకాష్, విద్యార్థినిల తల్లిదండ్రులు, మంత్రి కార్యాలయ సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టూరిజం స్పాట్ గా కైగల్ అభివృద్ధికి కృషి

### దుముకురాళ్ళ జలపాతాన్ని సందర్శించిన ఎమ్మెల్యే అమర్



**పలమనేరు అక్టోబర్ 18 ( మనసులో మాట):**బైరెడ్డిపల్లి మండలంలోని కైగల్ జలాశయ ప్రాంతాన్ని టూరిజం స్పాట్ గా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు పలమనేరు శాసనసభ్యులు అమరనాథ రెడ్డి పేర్కొన్నారు. ఆ మేరకు బైరెడ్డిపల్లి మండల తెలుగుదేశం పార్టీ నాయకులకు కలిసి శనివారం ఆయన కైగల్ దుముకురాళ్ళ జలపాతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జలాశయంలో ఉధృతంగా ప్రవహిస్తున్న నీటిని ఆయన పరిశీలించారు. జలాశయాన్ని సందర్శించేందుకు వచ్చిన ప్రజలతో ఆయన కొంతసేపు గడిపారు. అనంతరం స్థానిక రెవిన్యూ అధికారులతో కలిసి టూరిజం ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు ఎంత మేర ప్రభుత్వ స్థలం అందుబాటులో ఉందనే అంశాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఈ ప్రాంతాన్ని టూరిజం స్పాట్ గా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రైవేటు లేదా పిపిపి ఈ విధానంలో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనుకుంటూన్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కిషోర్ గౌడతో పాటు పలువురు నాయకులు తహసిల్దారు ప్రసన్నకుమార్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ ఆకుల గజేంద్రప్రసాద్ కు సన్మానం

**పలమనేరు అక్టోబర్ 18( మనసులో మాట):** అన్నమయ్య జిల్లాలోని కదిరి ప్రాంతానికి చెందిన బలిజ సంఘం నాయకులు డాక్టర్ ఆకుల గజేంద్రప్రసాద్ ను సేవ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రమేష్ రాయల్ మిత్ర బృందం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం



**పలమనేరు అక్టోబర్ 18( మనసులో మాట):** ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు డాక్టర్.యుగంధర్ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ నాగరాజు ఆధ్వర్యంలో "స్వచ్ఛ ఆంధ్రా స్వర్ణ ఆంధ్రా" కార్యక్రమం విజయవంతంగా నిర్వహణరాష్ట్ర ప్రభుత్వం ప్రతీ నెల మూడవ శనివారంలో నిర్వహిస్తున్న "స్వచ్ఛ ఆంధ్రా" కార్యక్రమం భాగంగా, పలమనేరులోని ఏరియా ఆసుపత్రిలో డాక్టర్ యుగంధర్ గారి ఆధ్వర్యంలో అక్టోబర్ నెలకు సంబంధించి "స్వచ్ఛ ఆంధ్రా స్వర్ణ ఆంధ్రా" పేరుతో ప్రత్యేక కార్యక్రమం విజయవంతంగానిర్వహించబడింది. ఈ నెల థీమ్ "క్లీన్ ఎయిర్" (శుభ్రమైన గాలి)గా నిర్ణయించబడింది. వాయు కాలుష్యాన్ని తగ్గించడం, ప్రజల్లో పర్యావరణ అవగాహన పెంచడం, ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అలవర్చుకోవడం వంటి లక్ష్యాలతో ఈ కార్యక్రమం చేపట్టబడింది.ఈ సందర్భంగా చెట్లు నాటడం,ప్రజా రవాణా వినియోగాన్ని ప్రోత్సహించడం,కార్ ఫ్రీ / బైక్ ఫ్రీ డే పాటించడం, సైక్లింగ్ ను ప్రోత్సహించడం వంటి పలు కార్యకలాపాల గురించి పూర్తి అవగాహన కల్పించడం జరిగింది. అలాగే రూఫ్‌టాప్ సోలార్ వంటి పునరుత్పత్తి శక్తి వనరుల వినియోగంపై అవగాహన కల్పించడం, పరిశ్రమల్లో శుభ్రమైన ఉత్పత్తి పద్ధతులను అవలంబించేలా సూచనలు ఇవ్వడం, స్టబుల్ బర్నింగ్ (పంట అవశేషాలు దహనం) నివారణకు ప్రజలలో చైతన్యం కల్పించడం వంటి చర్యలు చేపట్టబడ్డాయి. అదేవిధంగా వాయు కాలుష్యం తగ్గించడానికి ప్రజల్లో అవగాహన కల్పించే విధంగా సూచనలు అందించడం జరిగింది. కార్యక్రమ ఫలితంగా గాలి నాణ్యత మెరుగుపడటమే కాకుండా కాలుష్య కారణంగా కలిగే నష్టాలు తగ్గుతాయని తెలిపారు. పునరుత్పత్తి శక్తి వినియోగం పెరిగి, పర్యావరణం కాపాడటానికి ఇది ఒక స్ఫూర్తిదాయక అడుగుగా నిలుస్తుందని పేర్కొన్నారు. సైక్లింగ్ నడక వంటి అలవాట్లు ఆరోగ్యకర జీవనశైలికి దోహదపడతాయని,ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో సమష్టి అవగాహన పెరిగిందని డాక్టర్.యుగంధర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్.విబాలాజీ,రాష్ట్ర కురభ కార్పొరేషన్ డైరెక్టర్ సుబ్రమణ్యం గౌడ్,జిల్లా మైనారిటీ ప్రెసిడెంట్ ఖాజా, పలమనేరు టౌన్ టీడీపీ సెక్రెటరీ గిరిబాబు, పలమనేరు గంగమ్మ గుడి డైరెక్టర్ చిన్ని, పలమనేరు ఏరియా ఆసుపత్రి డాక్టర్స్ నర్సింగ్ ఆఫీసర్స్,శానిటేషన్ వర్కర్స్, ప్రజలు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజారోగ్యానికి కూటమి ప్రభుత్వం భరోసా

### కార్యకర్తల కోసం ఆలోచించే పార్టీ తెలుగుదేశం
### సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ సందర్భంగా పరిటాల శ్రీరామ్
### 25 మందికి రూ. 22.41 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ
### ఇటీవల ప్రమాదంలో మరణించిన టిడిపి కార్యకర్తకి రూ.5లక్షల బీమా



**ధర్మవరం అక్టోబర్ 18 (మనసులో మాట):** ప్రజల ఆరోగ్యానికి ఈ ప్రభుత్వం భరోసాగా ఉందని. కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా ఆదుకునేది తెలుగుదేశం పార్టీ మాత్రమేనని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. అనంతపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. 25 మంది లబ్ధిదారులకు 22 లక్షల 41 వేల రూపాయల చెక్కులను ఆయన అందజేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు, పరిటాల శ్రీరామ్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. మరోవైపు పోతుకుంట బీసీ కాలనీకి చెందిన గుజ్జల ఆది నరసింహులు అనే టిడిపి కార్యకర్త ఇటీవల ప్రమాదవశాత్తు మరణించారు. నరసింహులుకు టిడిపి సభ్యత్వ నమోదు ఉండటంతో... పార్టీ తరఫునుంచి ఐదు లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్కు అందింది. ఈ నేపథ్యంలో నరసింహులు సతీమణి లక్ష్మి ఇతర కుటుంబ సభ్యులు టిడిపి కార్యాలయంలో పరిటాల శ్రీరామ్ ను కలిశారు. వారు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, పరిటాల శ్రీరామ్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ దేశంలో ఏ రాజకీయ పార్టీ చేయని విధంగా కార్యకర్తల సంక్షేమం కోసం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బీమా సౌకర్యాన్ని తీసుకొచ్చారన్నారు. గతంలో కేవలం 100 రూపాయలతో రెండు లక్షల రూపాయలు వరకు బీమా సౌకర్యం ఉండేదని.. కానీ ఇప్పుడు దానిని ఐదు లక్షల రూపాయలకు పెంచారన్నారు. కార్యకర్తలు ఎవరైనా ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబాలకు ఇది పెద్ద అండగా నిలుస్తోందన్నారు. కార్యకర్తల గురించి ఇంత గొప్పగా ఆలోచించింది నారా లోకేష్ తప్ప మరే నాయకుడు లేరన్నారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. అందులో భాగంగా ఎన్టీఆర్ వైద్య సేవలను మరింత విస్తృతం చేస్తున్నారన్నారు. అనుకోని పరిస్థితుల్లో ఎన్టీఆర్ వైద్య సేవలు అందక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్సలు పొందుతున్న వారిని సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకుంటున్నట్లు శ్రీరామ్ తెలిపారు. ఇప్పటికే ధర్మవరం నియోజకవర్గానికి సంబంధించి చాలా మందికి సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకున్నట్లు చెప్పారు. ఇందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు శ్రీరామ్ తెలిపారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన- ఏఎంసి చైర్మన్, సభ్యులు

**పలమనేరు సెప్టెంబర్ 18 ( మనసులో మాట)**పలమనేరు మార్కెట్ కమిటీ నూతన కార్యవర్గం స్థానిక శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డిని శనివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. పలమనేరు మార్కెట్ కమిటీలు తమకు చోటు కల్పించినందుకు ఆయనకు ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం వారు సమావేశమై ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆలకుప్పం రాజన్న, డైరెక్టర్లు రుద్రమూర్తి నాయుడు, కుమార్ రఘు, సోమశేఖర్, రెడ్డెప్ప,



నదీమ్,శంకరప్ప లతో పాటు నాయకులు రామచంద్ర నాయుడు,రాంబాబు,చంద్రశేఖర్, హరి,బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా విజయవంతమైన పాఠశాల స్థాయి చెకుముకి సంబరాలు



**పలమనేరు అక్టోబర్ 18( మనసులో మాట):** రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైన చెకుముకి సంబరాలలో భాగంగా శనివారం చిత్తూరు జిల్లా వ్యాప్తంగా దాదాపు 320 పాఠశాలల్లో 8,9,10 తరగతుల విద్యార్థులు 22 వేల మంది పాఠశాల స్థాయి చెకుముకి పరీక్షలు రాశారు.చెకుముకి లో ప్రశ్నలు వినూత్నంగా,విజ్ఞాన దాయకంగా,ఆలోచన రేకెత్తించే విధంగా ఉన్నాయని ఉపాధ్యాయులుపలువురు విద్యార్థులు పేర్కొనడం గమనార్హం.ఈ పరీక్షలో పాఠశాల స్థాయిలో 8,9,10 తరగతులలో ప్రథమ స్థానం పొందిన ముగ్గురు విద్యార్థులు ఒక టీముగా మండల స్థాయి పరీక్షల్లో పాల్గొంటారు. తదుపరిమండల స్థాయి నవంబర్ 1న, జిల్లాస్థాయి నవంబరు 23 న, రాష్ట్రస్థాయి డిసెంబరు 12,13,14 మూడు రోజులపాటు చెకుముకి సంబరాలు జరుగుతాయని చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి యుగంధర్ బాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల స్థాయి చెకుముకి సంబరాల నిర్వహణలో సహకరించిన ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు,జన విజ్ఞాన వేదిక కార్యకర్తలు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

## ఎం వి ఆర్ డిగ్రీ కాలేజీలో సిపిఆర్ డే కార్యక్రమం

**పలమనేరు అక్టోబర్ 18 ( మనసులో మాట) :**ఎం వి ఆర్ డిగ్రీ కాలేజీ లో పలమనేరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి డా.యుగంధర్ ఆధ్వర్యంలో " సిపిఆర్ డే" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ప్రాణరక్షణకు అత్యంత అవసరమైన సిపిఆర్ (కార్డిపుల్మనరీ రెసుసైటేషన్) పద్ధతుల గురించి పూర్తి స్థాయిలో అవగాహన కల్పించడం జరిగింది. డా. యుగంధర్ హార్ట్ ఎటాక్, అపస్మారక స్థితి లేదా శ్వాస ఆగిన సందర్భాల్లో ఎలా తక్షణ చర్యలు తీసుకోవాలి, సి పి ఆర్ ఎలా చేయాలి. అనే అంశాలను ప్రత్యక్ష ప్రదర్శనలతో విద్యార్థులకు వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో ఒకరి ప్రాణాన్ని కాపాడటానికి ప్రతి ఒక్కరూ ఈ పద్ధతిని నేర్చుకోవడం ఎంత ముఖ్యమో ఆయన వివరించారు. విద్యార్థులు కార్యక్రమంలో చురుకుగా పాల్గొని, ప్రాక్టికల్ డెమోలను ఆసక్తిగా వీక్షించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ప్రథమ చికిత్స (ఫస్ట్ ఎయిడ్) ప్రాణరక్షణ పద్ధతులపై అవగాహన పెరిగిందని కాలేజ్ ప్రిన్సిపల్ లక్ష్మీ సుధా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన




మాట్లాడుతూ....ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు విద్యార్థుల్లో సామాజిక బాధ్యతా భావం పెంపొందించడంలో ఎంతో దోహదపడతాయని అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో డాక్టర్.యుగంధర్, డాక్టర్ యుగేష్, డాక్టర్ మంజు శ్రీ, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సిబ్బంది, కాలేజ్ సిబ్బంది, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ధర్మవరం 'సాసా' కార్యక్రమంలో మంత్రి హరీష్ బాబు




**ధర్మవరం అక్టోబర్ 18 (మనసులో మాట) :**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు, ధర్మవరం పట్టణంలో శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర : స్వచ్ఛమైన గాలి ఆరోగ్యమైన జీవనం కార్యక్రమం ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు పాల్గొని ప్రజలను స్వచ్ఛమైన, హరితమైన పర్యావరణం సృష్టించడంలో భాగస్వాములుగా మారాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అనేది కేవలం చెత్త తొలగింపు కార్యక్రమం మాత్రమే కాకుండా మన జీవన విధానంలో మార్పు తేవాల్సిన ఒక సాంస్కృతిక ఉద్యమమని, మంత్రి సత్య కుమార్ యాదవ్ మార్గదర్శకత్వంలో ధర్మవరం పట్టణాన్ని పరిశుభ్రత, హరిత వాతావరణం, ఆరోగ్యకర జీవన విధానంతో కూడిన ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దడమే ఎన్డీఏ కూటమి లక్ష్యమని అన్నారు. ప్రజలందరూ స్వచ్ఛతను తమ జీవితంలో భాగంగా చేసుకోవాలని, స్వచ్ఛమైన గాలి అంటే ఆరోగ్యమైన జీవనం అని గుర్తుచేశారు. కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పలు ప్రాంతాల్లో మొక్కలు నాటడం, టెర్రేస్ గార్డెన్ల ప్రోత్సాహం, రోడ్ల పక్కన మరియు కాలువల్లో చెత్త తొలగింపు కార్యక్రమాలు కార్యక్రమాల గురించి వివరించారు. వాయు కాలుష్యాన్ని తగ్గించడంలో భాగంగా సైకిల్ వాహనాలు, ఎలక్ట్రిక్ వాహనాలు వంటి పర్యావరణహిత రవాణా పద్ధతులను ఉపయోగించాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రతి పౌరుడు తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి అందించడమే కాకుండా, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలన్నారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల ప్రకారం ధర్మవరం నియోజకవర్గ వ్యాప్తంగా చేపట్టిన స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా ప్రతి వార్డు, ప్రతి వీధి, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, ప్రజా ఆరోగ్యం పై అవగాహన పెంపునకు కృషి జరుగుతోందని వారు తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర అంటే అందరి కల, దాన్ని సాధించేది మన సమిష్టి కృషి ద్వారానే సాధ్యమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ సాయి కృష్ణ, డి.ఈ. వీరేష్, శానిటరీ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ శాంసన్, బిజెపి నాయకులు బిల్లే శ్రీనివాసులు, జనసేన నాయకులు రాజారెడ్డి, అడ్డగిరి శ్యామ్, డిష్ రాజు, మున్సిపల్ సిబ్బంది సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగా పరిచయమైన ఆకతాయి వ్యక్తుల మాయమాటలకు లొంగకండి అని మేల్కొలిపిన న్యాయమూర్తి లిఖిత

**పలమనేరు అక్టోబర్ 18 ( మనసులో మాట):**పలమనేరు మండల న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ న్యాయమూర్తి వావిలి ఆదినారాయణ ఆదేశాల మేరకు గంగవరం మండలం జి.ఎల్.ఎన్ ఫారం, హై స్కూలు నందు నైస్ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేయడమైనది. ఈ న్యాయ విజ్ఞాన సదస్సులో జూనియర్ సివిల్ న్యాయమూర్తి లిఖిత మాట్లాడుతూ....బడి ఈడు పిల్లలందరూ ఖచ్చితంగా విద్యను అభ్యసించాలని తెలిపారు. బాల్య వివాహాలు,ఉమెన్ ట్రాఫికింగ్ గురించి, ప్రస్తుతం ఉన్న యూట్యూబ్లో, ఫేస్బుక్లలో కొత్త పరిచయమైన వ్యక్తులతో సన్నిహితంగా ఉండడం సరికాదు అని తెలిపారు. పిల్లలకు ఫండమెంటల్ రైట్స్ అండ్ డ్యూటీస్ గురించి క్లుప్తంగా వివరించారు. కొత్త వ్యక్తులు



పరిచయమైనప్పుడు వాళ్ళ యొక్క మాయమాటలకు ఆశపడి భవిష్యత్తును నాశనం చేసుకోకండి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలమనేరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎల్. భాస్కర్,సీనియర్ న్యాయవాది ఆరిపుల్లాఖాన్, గంగవరం మండల విద్యాశాఖ అధికారి వేణుగోపాల్ రెడ్డి, హై స్కూల్ హెచ్.ఎం. విజయకుమార్, ఉపాధ్యాయులు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# జెవివి జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టర్ బషీర్



**ధర్మవరం అక్టోబర్ 18 (మనసులో మాట)**ప్రతి విద్యార్థి సృజనాత్మకంగా ఆలోచించి , ప్రతీ అంశాన్ని పరిశీలనాత్మకంగా , హేతుబద్దంగా చూడాలని జెవివిజిల్లా గౌరవాధ్యక్షుడు డాక్టర్ బషీర్ పేర్కొన్నారు. జేవీవీ ఆధ్వర్యంలో స్థానిక గణేష్ మునిసిపల్ హై స్కూల్ లో శనివారం ఇంచార్జి హెచ్ ఎం లక్ష్మయ్య అధ్యక్షతన నిర్వహించిన చెకుముకి సైన్సు సంబరాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ బషీర్ మాట్లాడుతూ సైన్సు మరియు శాస్త్రీయ పరిజ్ఞానం అనేవి ఒక తరగతి గదికి లేదా ఒక హైస్కూల్ కు పరిమితం కాదని, అవి విశ్వవ్యాప్తమైనవని మానవ జీవితానికి నష్టం కలిగించే ఆచారాలు, నమ్మకాలను వ్యతిరేకిస్తూ, ప్రయోగానికి తట్టుకొని నిలబడ గలిగే నిజమైన వాటిని మాత్రమే జెవివి ప్రచారం చేస్తుందని అన్నారు.విద్యార్థులు కూడా ఇతరులు చెప్పిన ప్రతి విషయాన్ని నమ్మనవసరం లేదని శాస్త్రీయ దృక్పథంతో ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని అప్పుడే సంపూర్ణ జ్ఞానాన్ని పొందగలగుతారని ఆయన విద్యార్థులను ఉద్దేశించి తెలియజేశారు.చెకుముకి సైన్సు సంబరాల్లో పాల్గొనడం వల్ల ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు.సైన్సు లేనిదే ఈ భూమి మీద మానవుని మనుగడ సాధ్యం కాదని సైన్సు ను ప్రతి ఒక్కరూ హక్కు గా భావించాలన్నారు, సామాజిక సమస్యల పరిష్కారానికి ఉపయోగపడే సైన్సు ను ప్రచారం చేయడంలో జెవివి కృషి అభినందనీయమన్నారు. యూరోపియన్ దేశాల్లో ఆ దేశాల అభివృద్ధికి పిల్లలే అద్భుతమైన సలహాలు ఇస్తున్నారన్నారు.గుడ్డిగా దేన్నీ నమ్మకుండా విభిన్నంగా ఆలోచించినప్పుడు మాత్రమే సమస్యకు పరిష్కారం దొరుకుతుందన్నారు. జెవివి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఆదిశేషు మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధి చెందినప్పటికీ చేతబడి, బాణామతి చేస్తున్నారని అమాయకులను చంపేస్తున్నారంటే దానికి కారణం మూఢనమ్మకాలేనన్నారు.టీవీలు సినిమాలు ద్వారా మూఢనమ్మకాలను, వాస్తు ,జ్యోతిష్యం వంటి వాటిని ప్రచారం చేయడానికి అనుమతులు ఇస్తున్నారన్నారు.జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి వి లోకేష్, ఇన్చార్జ్ హెడ్మాస్టర్ లక్ష్మయ్య మాట్లాడుతూ ఈ సమాజం ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు పరిష్కార మార్గం చూపేది ఒక్క సైన్స్ మాత్రమే అన్నారు. నిరక్షరాస్యులే కాదు బాగా చదువుకున్న వాళ్ళల్లో కూడా మూఢనమ్మకాలు ఎక్కువగా వున్నాయనీ, చివరికి శాస్త్రవేత్తల్లో కూడా శాస్త్రీయ దృక్పథం లేకపోవడం బాధాకరం అన్నారు దీనికి కారణం సైన్సును ఒక సబ్జెక్టు గా మాత్రమే చూడడం, నిత్యజీవితంలో సైన్స్ ను పాటించకపోవడమేనన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హరి క్రిష్ణ, రామకృష్ణ ,హనుమంతు,రామ్మోహన్ మరియు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన ఫ్రెషర్స్ డే. ప్రిన్సిపాల్ మల్లికార్జున



**ధర్మవరం అక్టోబర్ 18 (మనసులో మాట)**: డిగ్రీ మొదటి సం విద్యార్థులకు ఫ్రెషర్స్ పార్టీ వేడుకలు పద్మావతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మల్లికార్జున ఆధ్వర్యంలో ఎస్ ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించుకున్నారు. డిగ్రీ మొదటి సం విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు భారతీయ సంస్కృతి సంప్రదాయాలు జానపదాలు, కోలాటం ఆట పాటలతో ఆనందంగా ఆడుతూ పాడుతూ సంబరాలు చేసుకున్నారు.తదుపరి కళాశాల ప్రిన్సిపాల్ మల్లికార్జున మాట్లాడుతూ జీవితం ఆనందంగా ఉండాలంటే చదవాల్సిన వయసులో భాద్యతగా పెంచి పెద్ద చేసిన తల్లిదండ్రులు,విద్యాబుద్దులు నేర్పుతున్న అధ్యాపకులు చెప్పిన విషయాలు విని సవ్యమైన మార్గంలో ఎవరైతే ఎంచుకుంటారో వారుమాత్రమే ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి చేరుకుంటారు. అని తెలిపారు.ఈకార్యక్రమంలో డైరెక్టర్ బయన్న, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# చేతికందిన కుమారులు చేయ్యి: జారి

**గోనెగండ్ల అక్టోబర్ 18 (మనసులో మాట)**:చెట్టంత ఎదిగిన కుమారులు నీటిపాలు కావడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు. చదువుకొని ఉన్నత ఉద్యోగాలు సాధించి కుటుంబాలకు ఆసరాగా నిలుస్తారని వారు కన్న కలలు ఆవిరయ్యాయి. గోనెగండ్ల మండలంలోని గాజులదిన్నె జలాశయం గేట్ల ముందు పారుతున్న జలకళలు, ఈత సరదా కోసం వెళ్లిన యువకులు నీటి గుంతలో పడిన విషయం తెలిసిందే. ఇద్దరు విద్యార్థులు గల్లంతు కాగా.. ఒకరి మృతదేహం గురువారం లభ్యమైంది. మరొకరి మృతదేహం శుక్రవారం లభించింది. ఎమ్మిగనూరు మండలం ఎర్రకోటలో ఇంజినీరింగ్ కళాశాలలో ఉదయ్‌కుమార్(20), చెన్నారెడ్డి(20) బీటెక్ చదువుతున్నారు. ఎనిమిది మంది మిత్రులతో కలిసి గోనెగండ్ల మండలంలోని గాజులదిన్నె జలాశయం సందర్శనకు గురువారం వచ్చారు. గేట్ల వద్ద ప్రకృతి అందాలను ఆస్వాదించారు. గేట్ల లీకేజీతో వస్తున్న నీటి జలపాతాలను సెల్‌ఫోన్లలో స్వీయ చిత్రాలు తీసుకునే క్రమంలో ఉదయ్‌కుమార్, చెన్నారెడ్డి ప్రమాదవశాత్తు జారి నీటిగుంతలో గల్లంతయ్యారు. గురువారం సాయంత్రానికి చెన్నారెడ్డి మృతదేహం లభించింది. శుక్రవారం తహసీల్దారు పి.రాజేశ్వరి, రెవెన్యూ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని మత్స్యకారులతో గాలింపు చర్యలు చేపట్టారు. మత్స్యకారుల వలకు మృతదేహం తగలడంతో మరికొంత మంది నీటిలోకి దిగి ఒడ్డుకు చేర్చారు. కేసు నమోదు చేసినట్లు సీఐ విజయభాస్కర్ చెప్పారు.కిడ్నీల వ్యాధితో బాధపడుతూ.. ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన మౌలీశ్వర్‌రెడ్డి, శకుంతలమ్మ దంపతులది నిరుపేద కుటుంబం. వీరికి ఏకైక కుమారుడు చెన్నారెడ్డి. ఇద్దరు కుమార్తెలు. చిన్న హెూటల్ నడుపుతూ జీవనం



సాగిస్తున్నారు. మౌలీశ్వర్‌రెడ్డి మూడేళ్లుగా కిడ్నీల వ్యాధితో బాధపడుతున్నారు. రేయింబవళ్లు ఎన్నో కష్టాలు దిగమింగుకొని కుమారుడిని చదివిస్తున్నారు. ఉన్నతమైన చదువులు చెప్పించి మంచి ఉద్యోగంలో స్థిరపడితే కష్టాలు తీరుతాయని ఆశపడ్డామని తల్లిదండ్రులు విలపించారు. ఎవరి కోసం బతకాలి..ఎందుకు బతకాలని కన్నీరుమున్నీరుగా విలపించారు. చేనేత పని చేస్తూ.. ఉదయ్‌కుమార్ తల్లిదండ్రులు గోవిందు, రాధ. ఇద్దరు కుమారులు. చేనేత వృత్తే వీరి జీవనాధారం. పెద్దకుమారుడు బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నారు. చిన్న కుమారుడు ఉదయ్ బీటెక్ చదువుతున్నాడు. చేనేత పని చేస్తూ ఇద్దరు కుమారులకు ఉన్నతమైన చదువులు చెప్పించారు. చదువు పూర్తయితే చిన్నకుమారుడు కూడా మంచి ఉద్యోగంలో స్థిరపడతాడని ఆశ పడ్డామని తల్లిదండ్రులు విలపించారు

# టపాసుల బేరం చకచకా అనుమతులు



**కర్నూలుఅక్టోబర్ 18 (మనసులో మాట)**:దీపావళి సమీపిస్తోంది.. బాణసంచా విక్రయాలకు సంబంధించిన వ్యాపారులకు తాత్కాలిక అనుమతుల జారీ ప్రక్రియ కొనసాగుతోంది. పోలీసు, విపత్తు స్పందన అగ్నిమాపక శాఖల నుంచి నిరభ్యంతర పత్రాలు పొందినవారికి ఆర్డీవోలు తాత్కాలిక అనుమతులు జారీ చేయనున్నారు. జిల్లా పరిధిలో గతేడాది కర్నూలు, ఆదోని, ఎమ్మిగనూరు, పత్తికొండ ప్రాంతాల్లో 130 మందికి బాణసంచా విక్రయాలకు తాత్కాలిక అనుమతులు ఇచ్చారు. అధికంగా కర్నూలులో 100 మందికి అనుమతులు జారీ చేశారు. ఈసారి ఆ మేరకే అనుమతులు ఇవ్వనున్నారు. దుకాణాల ఏర్పాటుకు సంబంధించి ఎక్కువమంది పాత వ్యాపారులే దరఖాస్తు చేసుకున్నారు. ఎన్‌వోసీల మంజూరు ప్రధాన మంత్రి పర్యటన నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు గురువారం రాత్రి వరకు వివిధ పనుల్లో నిమగ్నమయ్యారు. ఈ నేపథ్యంలో బాణసంచా దుకాణాలకు సంబంధించిన అనుమతులపై దృష్టి సారించలేదు. 20వ తేదీ దీపావళి కావడం.. సమయం దగ్గర పడటంతో పోలీసు, అగ్నిమాపకశాఖ స్టేషన్ అధికారులు శుక్రవారం ఎన్‌వోసీలు జారీ చేశారు. ఆర్డీవోలు వీటిని పరిశీలించి శనివారం తాత్కాలిక అనుమతులు జారీ చేసే అవకాశముంది. మైదానాల్లో ఇనుప రేకులతో తాత్కాలిక దుకాణాలు నిర్మించి విక్రయాలు జరిపేలా చర్యలు చేపట్టారు. అగ్నిప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని పోలీసు అధికారులను ఎస్పీ విక్రాంత్‌పాటిల్ అప్రమత్తం చేశారు. బాణసంచా అక్రమ నిల్వలపై నిఘా ఉంచాలని, అనుమతిలేని ప్రదేశాల్లో నిల్వ ఉంచితే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. అగ్నిమాపక, రెవెన్యూ శాఖల అధికారులు సైతం అక్రమ విక్రయాలు, నిల్వలపై ఆరా తీస్తున్నారు.ఎస్టీబీసీలోనే ఏర్పాటు కర్నూలులో ఎప్పటిలాగానే ఎస్టీబీసీ మైదానంలో బాణసంచా దుకాణాలు ఏర్పాటు చేస్తున్నారు. దుకాణాల ఏర్పాటు పనులను శుక్రవారం ప్రారంభించారు. లక్కీడిప్ విధానంలో దుకాణాలు కేటాయిస్తారు. 15 రోజుల గడువుతో తాత్కాలిక అనుమతులు ఇచ్చినా కేవలం మూడు, నాలుగు రోజుల వరకు మాత్రమే విక్రయాలకు అనుమతులు ఇవ్వనున్నారు. అగ్నిప్రమాదాలు జరగకుండా ఇసుక, నీరు, అగ్నిమాపక పరికరాలతోపాటు అగ్నిమాపక వాహనం ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టారు.కచ్చితంగా అనుమతి తీసుకోవాల్సిందే: విక్రాంత్‌పాటిల్, ఎస్పీఅనుమతులు లేకుండా బాణసంచా విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం. దుకాణాల వద్ద ఇసుక, నీరు, అగ్నిమాపక పరికరాలు సిద్ధంగా ఉంచుకోవాలి. అక్రమంగా నిల్వ ఉంచుకున్నట్లు సమాచారం తెలిస్తే డయల్ 112 లేదా 100కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు.

# స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



**ధర్మవరం అక్టోబర్ 18 (మనసులో మాట)** పట్టణంలోని కే హెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర అనే కార్యక్రమం ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ వర్షాకాలం ప్రకృతికి పునరుద్ జీవనాన్ని అందించే ఋతువు అని తెలిపారు. ప్రకృతిని ప్రేమిస్తూ ప్రతి వ్యక్తి తమ జీవన విధానములో ప్రకృతిని మొదటి స్థానంలో అనుసరించే విధంగా నడుచుకోవాలని తెలిపారు. పరిశుభ్రత లోపం వల్ల అనేక రకాల వ్యాధులకు కారణమవుతుందని తెలిపారు. పర్యావరణ పట్ల అందరూ కూడా వ్యక్తిగతంగా బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. అనంతరం కళాశాల ఆవరణలో ఉన్న చెత్తను శుభ్రపరిచి మొక్కలను నాటి విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ చిట్టెమ్మ, అధ్యాపకులు కిరణ్ కుమార్, త్రివేణి, షమీవుల్లా, పావని ,హైమావతి ,పుష్ప, ఆనంద్, మీనా, ధనుంజయ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

### వాతావరణ పరిరక్షణ

# అందరి బాధ్యత. ఆర్డీవో మహేష్



**ధర్మవరం అక్టోబర్ 18 (మనసులో మాట)**: వాతావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ఆర్డిఓ మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీవో ఆధ్వర్యంలో శాస కార్యక్రమంలో ఎంపీడీవో సాయి మనోహర్ కూడా పాల్గొన్నారు. ఈ శాస కార్యక్రమం మండల పరిధిలోని ఏలుకుంట్ల గ్రామంలో నిర్వహించారు. అక్కడి గ్రామస్తులకు వాయు కాలుష్య కారణాలు, దాని పరిష్కార మార్గాలు, వాతావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపుదల లాంటి వాటిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటి పైకప్పులపై సోలార్ ప్యానెల్స్ ఉపయోగ గురించి కూడా అవగాహన కల్పించడం జరిగిందని వారు తెలిపారు. అదేవిధంగా ప్రధానమంత్రి సూర్యా గృహ సౌర పతకం గురించి వివరించడం జరిగిందన్నారు. ఈ పథకాన్ని ప్రజలకు లబ్ధికరంగా ఉపయోగపడతాయని వారు మార్గ నిర్దేశములు నిర్వహించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తూ మొక్కలు నాటే కార్యక్రమాలు కూడా వారు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# చెబితే చేశాం మేమంతా కూలీలం



**కడప అక్టోబర్ 18 (మనసులో మాట)** : ములకలచెరువు: 'మేమంతా కూలీలం. నకిలీ మద్యం తయారీ వ్యవహారం తెలియదు. డబ్బులిస్తే బతుకుదెరువుకు పని చేశాం. రసాయనం ఎలా తయారు చేయాలి. సీసాలకు ఎలా నింపాలి వంటి విషయాలన్నీ వాళ్లే నేర్పారు. అరెస్టు చేసే వరకు నకిలీ మద్యమని కూడా తెలియదు' ఇవీ నిందితులు విచారణలో పోలీసులకు చెప్పిన మాటలు. పది మందికి వైద్య పరీక్షలు: ములకలచెరువు నకిలీ మద్యం కేసులో నిందితులైన సయ్యద్ హాజీ, చుక్కల బాలరాజు, గణేషన్ మణిమరన్, అనంతన్ శ్రీనివాసన్, వెంకటేషన్ సురేష్, సూర్యవిఘ్నేషన్, వెంకటేషన్ సురేష్, మిథున్‌దాస్, అంటాదాస్, కట్టా సురేంద్ర నాయుడు, కె.నాగరాజులను ఎక్సైజ్ పోలీసులు శుక్రవారం కస్టడీకి తీసుకున్నారు. నిందితులను మదనపల్లె సబ్‌జైలు నుంచి బయటికి తీసుకొచ్చి ప్రభుత్వాసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించారు. అనంతరం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారించారు. ప్రధాన నిందితులుగా ఉన్న సయ్యద్‌హాజీ, కట్టా సురేంద్ర నాయుడులను వేర్వేరుగా సాయంత్రం వరకు విచారించారు. ఆ ఇద్దరే తీసుకొచ్చారు: ఏ2 కట్టా రాజు, ఏ3 సయ్యద్ హాజీలకు ముందుగా పరిచయం ఉంది. వీరిద్దరూ కలిసి నకిలీ మద్యం తయారీలో పనిచేసేందుకు విజయవాడ, కుప్పం తదితర ప్రాంతాల్లో పనిచేస్తున్న ఒడిశా, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన కూలీలను తీసుకొచ్చినట్లు అంగీకరించారు. తాను నడిపే మద్యం దుకాణాన్ని బలవంతంగా లాక్కుని కూలిగానే వాడుకున్నారని, నకిలీ మద్యం విషయం తెలియదని సురేంద్రనాయుడు వివరించారు. మద్యాన్ని బెల్ట్ షాపులకు తరలించడం, అమ్మకాల డబ్బులు వసూలు చేయడం చేసినట్లు అంగీకరించారు

## పీలేరులో వర్షం జలమయమైన బస్టాండు

పీలేరు పట్టణం **అక్టోబర్ 18 (మనసులో మాట)**: అన్నమయ్య జిల్లా పీలేరులో శనివారం భారీ వర్షం కురిసింది. దీంతో ఆర్టీసీ బస్టాండు, రహదారులు జలమయమయ్యాయి. బస్టాండుకు వచ్చిన ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. వర్షం కురిసిన ప్రతిసారి బస్టాండులో నీరు నిలవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నానయని, నీరు నిలవకుండా చర్యలు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# ఉల్లాస్ అక్షర ఆంధ్ర శిక్షణా కార్యక్రమం.. ఎంఈఓ రాజేశ్వరి దేవి




**ధర్మవరం అక్టోబర్ 18 (మనసులో మాట)**: పట్టణంలోని ఎర్రగుంట లో గల దుర్గ భవాని మండల మహిళా సమైక్య భవనంలో ఉల్లాస్ అక్షర ఆంధ్ర కార్యక్రమములో వాలంటీర్ టీచర్లకు ఒకరోజు శిక్షణ తరగతులను నిర్వహించడం జరిగిందని ఎంఈఓ రాజేశ్వరి దేవి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమంలో కేంద్రాల నిర్వహణ వయోజనులకు బోధించే విధానం గూర్చి వివరించడం జరిగిందన్నారు. మరిన్ని వివరాలను వయోజన విద్యా పర్యవేక్షకులు వెంకటరమణ కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు. చదువుకున్న యువత సేవాభావంతో వాలంటీర్లుగా ముందుకొచ్చి ధర్మవరం మండలంలో సంపూర్ణ అక్షరాస్యత సాధనకు కృషి చేయాలని వారు తెలిపారు. ఏబీఎన్ రఘునాథరెడ్డి మాట్లాడుతూ వెలుగు అన్మినేటర్, తమ పరిధిలో వాలంటీర్ల సహకారంతో మండలంలోని వయోజనులందరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్ది ధర్మవరం మండలాన్ని అక్షరాస్యతలో అగ్ర భాగాల నిలవాలని తెలిపారు. అనంతరం అక్షర ఆంధ్ర వాచకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య అధ్యక్షురాలు ప్రమీల, సీసీలు, అకౌంటెంట్లు, అన్మినేటర్లు, అక్షర ఆంధ్ర వాలంటీర్లు పాల్గొన్నారు.

# దీపావళి సురక్షితం కావాలి టపాసుల నిబంధనలు కఠినంగా పాటించాలి



**ధర్మవరం అక్టోబర్ 18 (మనసులో మాట)**: దీపావళి పండుగ సందర్భంలో ధర్మవరం నియోజకవర్గంలోని తాత్కాలిక టపాసుల అనుమతులపై భారతీయ ప్రభుత్వ చట్టాలు సుప్రీం కోర్టు ఆదేశాలు కచ్చితంగా అమలు చేయాలని బహుజన సమాజ్ పార్టీ సాకే వినయ్ కుమార్, బోయ సాంబ తెలిపారు. అనంతరం రోజు ధర్మవరం అగ్నిమాపక శాఖాధికారి వినతిపత్రం సమర్పించారు. మాట్లాడుతూ టపాసుల అమ్మకాలు, నిల్వ పేలుడు పదార్థాల చట్టం, 1884 మరియు పేలుడు పదార్థాల నియమావళి, 2008 కింద నియంత్రించబడుతాయని వారు గుర్తు చేశారు. ప్రతిఒక్క దుకాణానికి జిల్లా యంత్రాంగం నుండి తాత్కాలిక లైసెన్స్ మరియు అగ్నిమాపక శాఖ నుండి నిరభ్యంతర పత్రం తప్పనిసరి,ప్రతి దుకాణంలో కనీసం రెండు అగ్నిమాపక యంత్రాలు, 200 లీటర్ల నీటి డ్రమ్ములు ఇసుక బకెట్లు ఉండాలి, రెండు టపాసుల దుకాణాల మధ్య కనీసం మూడు మీటర్లు దూరం నివాస ప్రాంతాల నుంచి తగిన సురక్షిత దూరం పాటించాలి, దుకాణాల పైకప్పులు మంటకాదని పదార్థాలతో మాత్రమే ఉండాలి అని తెలిపారు. 18 ఏళ్లకు లోపు బాలులను విక్రయం లేదా సేవల్లో పాల్గొనకుండా నిషేధించాలి అని తెలిపారు.

# అన్నింటా ఆమె కన్నీట

**కడప అక్టోబర్ 18 (మనసులో మాట)** : ఆందోళన కలిగిస్తున్న పరిస్థితులు భద్రతకు ప్రశ్నార్థకంగా పరిణామాలు 2024 జులై 12: రేష్మ(23) అనే యువతిని అనుమానంతో కట్టుకున్నోడే ప్రొద్దుటూరులో కడతేర్చాడు. 2025 జనవరి: తొండూరులో శ్రీలక్ష్మి(37), గంగోత్రి(13) అనే భార్య, కుమార్తెను ఓ వ్యక్తి కిరాతకంగా హతమార్చాడు.2025 ఆగస్టు 1: చిన్నారిపై 16 ఏళ్ల బాలుడు కలసపాడులో అత్యాచారానికి పాల్పడ్డాడు. 2025 ఆగస్టు 29: ప్రొద్దుటూరుకు చెందిన 17 ఏళ్ల బాలికపై 42 ఏళ్ల వ్యక్తి అత్యాచారానికి పాల్పడి గర్భవతిని చేశాడు.సృష్టికి మూలం మహిళ.. అలాంటి మహిళలకు ఇంటా.. బయట వేధింపులు తప్పడం లేదు. అత్తమామల మాట వినడం లేదనో.. అధిక కట్నం తేలేదనో.. అనుమానంతోనో.. చివరికి కుమారుడిని కనలేదనో ఏదో ఒక కారణంతో మహిళలు వేధింపులకు గురవుతున్నారు. సంరక్షణకు అనేక చట్టాలున్నా నేరాలకు అడ్డుకట్ట పడటం లేదు. 2023 జాతీయ నేర గణాంక విభాగం(ఎన్‌సీఆర్‌బీ) ఈ విషయాన్ని వెల్లడించింది. అందులోని పరిస్థితులనూ తెలిపింది.తెలిసిన వాళ్లే తోడేళ్లు: జిల్లాలో చిన్నారులపై చోటుచేసుకుంటున్న నేరాలు ఆందోళన కలిగిస్తున్నాయి. నిందితులు ఎక్కువగా తెలిసిన వారు, బంధువులు, నివాసాల పక్కనున్న వారే ఉంటుండటం ఆందోళన కలిగించే పరిణామం. కట్టుకున్నోడికి తోడు అత్తమామల వేధింపులూ అతివలకు తప్పడం లేదని పోలీసు రికార్డులు వెల్లడిస్తున్నాయి. వారంతా ఏమవుతున్నారు?జిల్లాలో పోక్సో కేసుల తర్వాత అదృశ్యమవుతున్న వారి సంఖ్య గణనీయంగా పెరుగుతున్నట్లు నమోదైన కేసులు కలకలం రేపుతున్నాయి. జిల్లాలో ప్రతి



రోజూ ఎక్కడో ఓ చోట కనీసం ఇద్దరు చొప్పున కనిపించకుండా పోతున్నారు. వీరిలో 18 ఏళ్ల లోపు వారు, పెళ్లైనవారూ ఉంటున్నారు. పద్దెనిమిదేళ్ల లోపు వారికి ప్రేమ అనే ఆకర్షణకు గురై వెళ్లిపోతున్నట్లు ఠాణాల్లో నమోదైన కేసులు చెబుతున్నాయి. పెళ్లైన వారు కొందరు వివాహేతర సంబంధాల మోజులో భర్తను, పిల్లలను వదిలేసి వెళ్తున్ననట్లు అదృశ్య కేసులు నమోదవుతున్నాయి.జిల్లాలో 2022లో పై వాటితో పాటు ఇతరత్రా 732, 2023లో 729 నేరాలు నమోదయ్యాయి.

# పెద్దాసుపత్రిలో ఆగిన శస్త్రచికిత్సలు



**కర్నూలు అక్టోబర్ 18 (మనసులో మాట)** :వైద్యాలయం: ఉమ్మడి కర్నూలు జిల్లా వాసులకు 'ప్రాణం' పోస్తున్న సర్వజన ఆసుపత్రిలో యూరాలజీ, న్యూరాలజీ, ఆర్థోపెడిక్ విభాగాల్లో ఆపరేషన్ థియేటర్లు(ఓటీ) పనిచేయక రోగులు ఇబ్బంది పడుతున్నారు. విధిలేక ప్రైవేటు ఆసుపత్రులకెళ్తున్నారు. ఒక్కొక్కరిపై రూ.50 వేల నుంచి రూ.లక్ష వరకు భారం పడుతోంది.ఓర్వకల్లుకు చెందిన మరియమ్మ కింద పడి భుజానికి గాయం కావడంతో కర్నూలు సర్వజన ఆసుపత్రికొచ్చారు. ఈ నెల 9న ఆర్థోపెడిక్ విభాగంలో చేరారు. 13వ తేదీన శస్త్రచికిత్స చేస్తామని వైద్యులు చెప్పడంతో ముందు రోజు రాత్రి ఆమె ఆహారం తీసుకోలేదు. మరుసటి రోజు ఉదయాన్నే ఆపరేషన్ థియేటరు(ఓటీ)కు తీసుకెళ్లారు. ఓటీలో షార్ట్‌సర్క్యూట్ జరగడంతో శస్త్రచికిత్సను వాయిదా వేశారు. నిరీక్షించలేక ఆమె ఇంటికెళ్లిపోయారు.అన్నీ అక్కడే చేయాలట యూరాలజీ విభాగంలో శస్త్రచికిత్సలు ఆగిపోవడంతో బాధితులను ఆర్థోపెడిక్ విభాగానికి పంపించి వైద్య సేవలు అందిస్తున్నారు. ఇక్కడున్న ఓటీల్లోనూ షార్ట్ సర్క్యూట్ సంభవించడంతో ఆపరేషన్లు ఆగిపోయాయి. ప్రత్యామ్నాయంగా శుశ్రుత భవన్‌లోని ఈఎన్‌టీ, ప్లాస్టిక్ సర్జరీ విభాగాలకు పంపిస్తున్నారు. ఇక్కడ ఆర్థోపెడిక్, యూరాలజీ విభాగాల శస్త్రచికిత్సలు మూడు రోజులు, ఈఎన్‌టీ, ప్లాస్టిక్ సర్జరీలు మరో మూడు రోజులు చేస్తున్నారు. శస్త్రచికిత్స చేయించుకోవాల్సిన బాధితులు పెరగడంతో నిరీక్షించాల్సి వస్తోంది. నిధులున్నా పనులు చేపట్టరు కర్నూలు సర్వజన వైద్యశాలకు నిత్యం మూడు వేల వరకు ఓపీ ఉంటుంది. ఉమ్మడి కర్నూలు, అనంతపురం, వైఎస్సార్ కడప, తెలంగాణ రాష్ట్రం జోగులాంబ గద్వాల జిల్లా నుంచి రోగులు వస్తుంటారు. అవసరమైన వారిని శస్త్రచికిత్సలు చేస్తున్నారు. యూరాలజీ, న్యూరోసర్జరీ విభాగాల్లోని మాడ్యులర్ ఓటీలు (ఆపరేషన్ థియేటర్ జనవరిలో మరమ్మతులకు గురయ్యాయి. ఈ రెండు విభాగాలను బాగుచేసేందుకు ఆసుపత్రి నిర్వహణ కింద రూ.3 కోట్లు మంజూరు చేశారు. ఓటీ పనులకు రూ.55 లక్షలు కేటాయించారు. పనులు చేసేందుకు నారాయణరెడ్డి అనే గుత్తేదారుడు ముందుకొచ్చారు. ఆయన ఉప గుత్తేదారుడికి పనులు అప్పగించారు. ఇప్పటి వరకు పూర్తి చేయలేదు. అయినా ఆసుపత్రి అధికారులు పట్టించుకోవడం లేదు. ఆలస్యం అవుతున్న ఆపరేషన్లు ఆర్థోపెడిక్, యూరాలజీ విభాగాల్లో ఓపీల్లో వచ్చిన కేసులు.. అత్యవసర విభాగం నుంచి వచ్చిన సీరియస్ కేసులను గుర్తించి వారిని అడ్మిట్ చేసుకుంటారు. ఈ రెండు విభాగాల్లో ఆరోగ్యశ్రీ కింద శస్త్రచికిత్సలు చేయించుకునేవారి సంఖ్య ఎక్కువగా ఉంటుంది. వార్డులో అడ్మిట్ చేసుకున్న తర్వాత నాలుగు లేదా ఐదు రోజుల్లో శస్త్రచికిత్స చేసేవారు. ఆర్థోపెడిక్ విభాగంలో నెలకు 120 నుంచి 150, యూరాలజీ విభాగంలో 150 నుంచి 175 వరకు శస్త్రచికిత్సలు చేసేవారు. ఈ లెక్కలు పరిశీలిస్తే ఒక్కో విభాగంలో రోజుకు సరాసరిన 5 ఆపరేషన్లు జరిగేవి. ప్రస్తుతం శుశ్రుత భవన్‌లో ఉన్న ఈఎన్‌టీ, ప్లాస్టిక్ సర్జరీ విభాగాల్లోనే ఆర్థోపెడిక్, యూరాలజీ విభాగాలకు సైతం కేటాయించడంతో శస్త్రచికిత్సలు బాగా ఆలస్యమవుతున్నాయి.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
తెలంగాణ
హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ
నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం
ఆదివారం 19 అక్టోబర్ 2025


# టపాసుల నిల్వ విక్రయాల్లో నిబంధనలు తప్పనిసరి



**నంద్యాల అక్టోబర్ 18 (మనసులో మాట)** :దీపావళి పండుగ సందర్భంగా టపాసులు నిల్వ చేసే విషయంలో పోలీసు నియమ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా అక్రమంగా టపాసులు విక్రయిస్తున్నా వెంటనే డయల్ నెంబర్ 112 /100 కు లేదా సంబంధిత పోలీసు స్టేషన్ కు సమాచారం చేరవేసిన వారిని వారి వివరాలను గోప్యంగా సమాచారాన్ని ఉంచాలన్నారు, ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.రానున్న దీపావళి సందర్భంగా అనుమతులు పొందిన ప్రతి ఒక్కరూ టపాసులు నిల్వ ఉంచే ప్రాంతాలతో పాటు అమ్మకాలు చేపట్టే దగ్గర ప్రతి ఒక్కరూ నియమ నిబంధనలు తప్పక పాటించాలన్నారు.టపాసులు విక్రయించే ప్రాంతాలలో తీసుకోవలసిన జాగ్రత్తలకు పై నియ నిబంధనలను తెలియజేశారు.ప్రమాదాలకు తావులేకుండా, సరైన భద్రతా ప్రమాణాలు, సూచనలు పాటిస్తూ షాప్ లు ఏర్పాటు చేసుకొని టపాసులను విక్రయించాలని విక్రయదారులకు, సంబందిత అదికారులకు ఆదేశించారు.దీపావళి పండుగ నేపథ్యంలో ఫైర్ క్రాకర్స్ షాపు నిర్వహకులు ఎక్కువగా క్రాకర్స్ నిల్వలు ఉంచిన, వాటిపై ఫైర్ సేఫ్టీ నిబంధనలకు అనుగుణంగా వ్యవహరిస్తున్నారా లేదా అనే విషయమై పోలీసు అదికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించడము జరుగుతుందన్నారు.దీపావళి టపాకాయలు విక్రయదారులు జనసంచారం ఉన్న ప్రదేశాలలో, ప్రజల నివాస ప్రాంతాలలో టపాకాయలు విక్రయించరాదని, ప్రభుత్వ అధికారులు నిర్దేశించిన ప్రదేశాలలో మాత్రమే ప్రభుత్వ నిబందల ప్రకారం దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. బాణసంచా విక్రయదారులు చట్టం సూచించిన నిబంధనలు, జాగ్రత్తలు పాటించాలి.నీరు, ఇసుక, తదితర అగ్నిమాపక సామాగ్రిని తప్పనిసరిగా టపాసుల విక్రయ దుకాణాల్లో సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.చిన్న పిల్లలను తపాకాల విక్రయాల పనుల్లో ఉంచుకోరాదన్నారు.ఫైర్ సేఫ్టీ ప్రికాషన్స్ తప్పనిసరిగా పాటించాలన్నారు.ఏదైనా అగ్ని ప్రమాదం సంభవిస్తే తీసుకోవలసిన చర్యలపై అవగాహన కలిగి ఉండాలన్నారు.

## ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మెగా జాబ్ మేళా



**నల్గొండ జిల్లా అక్టోబర్ 18 ( మనసులో మాట)** ఉమ్మడి నల్లగొండ జిల్లా నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పిస్తూ నిరుద్యోగాన్ని పారద్రోహులలోనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం,సింగరేణి కాలరీస్ ఆధ్వర్యంలో అక్టోబర్ 25,2025 న సూర్యాపేట జిల్లా, హుజూర్ నగర్ లోమెగా జాబ్ మేళా నిర్వహించనున్నారు. మొదలుకొని , బి టెక్,ఫార్మాసి,ఐటీఐ ఇలా వివిధ కోర్సులలో ఉత్తీర్ణులైన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా చర్యలు తీసుకున్నారు. నల్లగొండ జిల్లా ఉమ్మడి ప్రాంతంలో నివసించే నిరుద్యోగులందరికీ ఉద్యోగాలిచ్చేందుకు 150 పెద్ద కంపెనీలు హుజూర్ నగర్ కు వస్తున్నాయి. కనుక ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఉన్న నిరుద్యోగులందరికీ మిత్రులందరు త్వర పడి తమ పేరును నమోదు చేసుకోవాలని కోరారు. క్యూ ఆర్ కోడ్ ద్వారా ఇప్పుడే రిజిస్ట్రేషన్ చేసు కోవాలని పెద్దగా కష్ట పడకుండానే ఉద్యోగం పొందవచ్చునని తెలంగాణ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

నిరుద్యోగులు అందరూ చేయవలసిందల్లా ఒక్కటే. అక్టోబర్ 25 న మీ అన్ని ధ్రువ పత్రాలు,5 సెట్ల రేజ్యుమ్,2 ఫొటోలతో సహా హుజూర్ నగర్ లోని పెర్ల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్ (విజ్ఞాన్) కు రావడమే.ఉద్యోగం కోసం వచ్చిన ప్రతి ఒక్కరికి తొఫిన్,భోజనం అన్ని సౌకర్యాలు కపించామునిరుద్యోగ యువతా అవకాశం సద్వినియోగం చేసు కోవాలని విజ్ఞప్తి చేశారు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి.

## క్రైస్తవ ఉజ్జీవ సభల పోస్టర్ ఆవిష్కరణ



**కంటోన్మెంట్ అక్టోబర్ 18 (మనసులో మాట)** ఈనెల 24,25,26 తేదీలలో మడ్ ఫోర్డ్ ధోబీఘాట్ హాకీ గ్రౌండ్స్ లో ప్రఖ్యాత ప్రభోదకులు ఫాదర్ బెర్క్ మెన్స్ , ఫాదర్ జార్జ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రైస్తవ ఉజ్జీవ సభల పోస్టర్ ను శుక్రవారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ ఉజ్జీవ సభలకు ఆహ్వానం అందించిన పాస్టర్ లకు ఎమ్మెల్యే శ్రీగణేష్ ఉజ్జీవ సభల విజయవంతానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని చెప్పి వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాస్టర్లు జూలియస్, అరుణ్,దినకరన్,ఆనంద్, సాల్మన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారి



**హైదరాబాద్ అక్టోబర్ 18 (మనసులో మాట)** రాష్ట్రంలో మెరుగైన విద్య అందించడమే లక్ష్యంగా వచ్చే విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు పాలు, బ్రేక్‌ఫాస్ట్, లంచ్ అందించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. 2026 విద్యా సంవత్సరం జూన్ నుంచి అమలు జరిగే విధంగా ఈ కార్యాచరణ ప్రణాళిక ఉండాలని చెప్పారు.విద్యా శాఖ ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారులు కే. కేశవరావు , వేం నరేందర్ రెడ్డి , ఉన్నత విద్యా మండలి చైర్మన్ వి. బాలకిష్టా రెడ్డి లతో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతుల కల్పించాల్సిన అవసరం ఉందని, అందుకు అనుగుణంగా ప్రణాళికలు ఉండాలని స్పష్టం చేశారు. తొలి దశలో ఔటర్ రింగు రోడ్డు లోపల ఉన్న కోర్ అర్బన్ రీజియన్ ప్రాంతంలో దృష్టి సారించాలని చెప్పారు.ప్రతీ ప్రభుత్వ పాఠశాల కార్పొరేట్ స్కూళ్లకన్నా మెరుగ్గా ఉండాలని, ప్లే గ్రౌండ్, అవసరమైన తరగతి గదులతోపాటు మంచి వాతావరణం ఉండేలా చూడాలని చెప్పారు. ఇలాంటి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడానికి విద్యా శాఖ పరిధిలో ఉన్న స్థలాలను గుర్తించాలని సూచించారు. సరైన సౌకర్యాలు లేని పాఠశాలలను దగ్గరలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ స్థలాలకు తరలించాలని చెప్పారు.నర్సరీ నుంచి 4 వ తరగతి వరకు నూతన స్కూల్స్‌ను పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించాలని ముఖ్యమంత్రి గారు చెప్పారు. అక్కడ కార్పొరేట్ స్కూల్ స్థాయిలో అన్ని వసతులతో విద్యను అందించే ఏర్పాటు చేయాలని సూచించారు.

## ఉస్మానియా యూనివర్శిటీలో భారీ ర్యాలీ

**తార్నాక అక్టోబర్ 18 (మనసులో మాట)** తెలంగాణలో వెనుకబడిన వర్గాలకు 42% రిజర్వేషన్ల సాధన ఉద్యమంలో భాగంగా, ఉస్మానియా యూనివర్శిటీలో జరిగిన ర్యాలీ. ఈ ర్యాలీ ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీ నుండి తార్నాక చౌరస్తా వరకు ప్రొఫెసర్లు, రీసెర్చ్ స్కాలర్లు మరియు విద్యార్థులతో కలిసి నిర్వహించారు. ఈ ర్యాలీ ద్వారా తెలంగాణ రాష్ట్రంలో జనాభా నిష్పత్తి ప్రకారం విద్య, ఉద్యోగాలు మరియు రాజకీయ ప్రతినిధిత్వంలో 42% రిజర్వేషన్లు కల్పించాలన్న డిమాండ్‌ను గళం విప్పి తెలియజేశారు. ఈ ఉద్యమం సామాజిక న్యాయం, సమానత్వం మరియు సమగ్ర అభివృద్ధి అనే విలువలపై ఆధారపడి ఉందని వారు స్పష్టం చేశారు.ప్రభుత్వం వర్గాలకు అన్ని రంగాల్లో తగిన వాటా కల్పించాలన్న తమ వాగ్దానాన్ని నెరవేర్చాలని వారు



కోరారు.ఉస్మానియా యూనివర్శిటీకి చెందిన అధ్యాపకులు, పరిశోధకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## భారీగా కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



**టంగుటూరు అక్టోబర్ 18 (మనసులో మాట):** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి, గోపులారం మాజీ సర్పంచ్ శ్రీనివాస్, నాయకులు సత్యనారాయణ రెడ్డి, కృష్ణారెడ్డి ల ఆధ్వర్యంలో టంగుటూరు గ్రామానికి చెందిన టీఆర్ఎస్ పార్టీ నాయకులు దాదాపు 100 మందికి పైగా పెద్ద ఎత్తున శుక్రవారం రోజున చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆయన వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

## భూగర్భ డ్రైయినేజీ పైప్ లైన్ పనులను పరిశీలించిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**హయత్ నగర్ అక్టోబర్ 18 (మనసులో మాట)** :హయత్ నగర్ డివిజన్ లోని శ్రీ దుర్గా నగర్ కాలనీలో జరుగుతున్న భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ పనులను స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, జలమండలి అధికారులతో మరియు కాలనీవాసులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు కాలనీలో మిగిలిన విధుల్లో కూడా పూర్తి స్థాయి లో భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ ఏర్పాటు చైయాలని కార్పొరేటర్ విజ్ఞప్తి చైయడం తో, కార్పొరేటర్ స్పందించి శ్రీ దుర్గా నగర్ కాలనిలో పూర్తి స్థాయి లో భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ ఏర్పాటు చేసే విధంగా ప్రణాళిక రూపొందించాలని జలమండలి మేనేజర్ వాహిని కి సమస్యను గురించి వివరించారు.ఈ కార్యక్రమం లో కాలనీ అధ్యక్షులు బీరప్ప యాదవ్, సంక్షేమ సంఘం సభ్యులు రవి గౌడ్, సత్యనారాయణ, వీర స్వామి గౌడ్, శంకర్ రావు,పుష్పలత, సావిత్రమ్మ, ధనమ్మ మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకుల వేధింపులు తాలు లేక మధుకర్ ఆత్మహత్య

### బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే పరామర్శ



**బెల్లంపల్లి అక్టోబర్ 18 (మనసులో మాట):** వేమనపల్లి మండలం నీల్వాయి గ్రామానికి చెందిన ఏట మధుకర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల వేధింపులు కారణంగా ఇటీవల ఆత్మహత్య చేసుకోగా వారి దినఖర్మకు హాజరై నివాళు లర్పించి వారి కుటుంబసభ్యులను బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే శ్రీ దుర్గం చిన్నయ్యపరామర్శించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ బెల్లంపల్లి నియోజకవర్గంలో ప్రస్తుతం రాక్షస పాలన కొనసాగుతున్నదని, రాజకీయ వేధింపులకు ఎవరూ మనోవేదనకు గురికావద్దని, నియోజకవర్గంలో ఎవరికి ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా తమకు తెలియచేయాలని, ఎవరూ అధైర్యపడవద్దని, ప్రజాసేవకై తామెప్పుడూ సంసిద్ధంగా ఉంటామని తెలిపారు.

## దుర్వాసన కొడుతున్న మంచినీరు

### డంపింగ్ యార్డ్ నుండి వచ్చిన మురికి నీరు మంచినీటి పైపులైనులో కలవడం ప్రధాన కారణం



**మన్సూరాబాద్‌జి అక్టోబర్ 18 (మనసులో మాట)** :పరిధిలోని ఆటోనగర్ డంపింగ్ యార్డ్ నుండి వచ్చే స్టార్మ్ వాటర్ లైన్ ద్వారా కలుషితమైన కెమికల్ నీరు సహారా స్టేట్స్ వెనుక ఉన్న బాక్స్ నాలాలోకి చేరుతోందని ఈ కలుషిత జలం సౌత్ ఎండ్ పార్క్ హనుమాన్ టెంపుల్ సమీపంలోని ప్రధాన నాలాలో చేరి, మార్గమధ్యంలో మట్టి పేరుకుపోవడంతో ఎక్కడికక్కడ నిల్వై తీవ్ర దుర్వాసన వ్యాపిస్తోందని దీనివల్ల పరిసర ప్రాంత ప్రజలు అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొనే ప్రమాదం ఉందని ప్రజల జీవన ప్రమాణాలను దెబ్బతీస్తున్న ఈ సమస్యకు కారణం అవుట్‌లెట్ లేకుండా ప్రణాళిక రహితంగా నిర్మించిన స్టార్మ్ వాటర్ డ్రైన్ ప్రాజెక్టు అని పరిసర కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ప్రజల వినతి పై సమస్యను ప్రత్యక్షంగా పరిశీలించిన డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ:డ్రైయినేజ్ మురుగునీరు కెమికల్ నీటితో కలిపి బాక్స్ నాలాలోకి వదలడం ప్రజల జీవితాలతో ఆటలాడటం వంటిదేనని తీవ్రంగా మండిపడ్డారు. నాలాలో పేరుకుపోయిన మట్టిని అత్యవసరంగా తొలగించాలని కెమికల్ నీటి ప్రవాహాన్ని నిలువరించాలని పేర్కొన్నారు.బాక్స్ నాలాలో అక్రమంగా కలిపిన డ్రైయినేజీ కనెక్షన్లను తొలగించాలని తనిఖీలతోపాటు ఆదేశాలు జారీ చేశారు.స్పందించిన అధికారులు వెంటనే సిబ్బంది ద్వారా బాక్స్ నాలాలో కలిపిన అక్రమ డ్రైయినేజీ కనెక్షన్లను తొలగించడం జరిగినదని అన్నారు.అక్రమంగా బాక్స్ డ్రైన్ నాలాలో స్థానికులు ఎవరైనా డ్రైయినేజీ కనెక్షన్లు కలిపితే కఠినంగా వ్యవహరించి చట్టపరమైన చర్యలు తీసుకొని జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు.

## బిసి రిజర్వేషన్ బిల్లు రాజ్యాంగ సవరణకై తెలంగాణ రాష్ట్ర బంద్

### వికారాబాద్ జిల్లా కేంద్రంలో బందులో పాల్గొన్న సీపీఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకురాలు వై గీత.

**వికారాబాద్ అక్టోబర్ 18 (మనసులో మాట)** :బిసి రిజర్వేషన్ బిల్లు అమలు కొరకు రాజ్యాంగ సవరణ కై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో కృషి చేయాలని,రాష్ట్ర గవర్నర్ కానీ అటు కేంద్ర ప్రభుత్వం కానీ పట్టించుకోకపోవడం వల్ల నోటికాడి ముద్దను లాగేసుకున్నట్లుగా బీసీ ప్రజానీకం పరిస్థితి ఉన్నదనీ,జనాభాలో 60 శాతం ఉన్న బీసీలు వివిధ రాజకీయ పార్టీల జెండాలు మోసే కార్యకర్తలు గానే కొనసాగుతున్నారనీ కానీ రాజ్యాధికారం వైపు ప్రయాణించడం లేదనీ,రిజర్వేషన్ల



అమలుతో నైనా బీసీలు అభివృద్ధి చెందే అవకాశం ఉన్నప్పటికీ అధికారంలో ఉన్న పాలకవర్గ పార్టీలు అందుకు కృషి చేయడం లేదునీ, బీసీ రిజర్వేషన్ బిల్లు అమలు కై రాజ్యాంగ సవరణ చేసి తమ సామాజిక బాధ్యతను నిరూపించుకోవాలనీ వై గీత డిమాండ్ చేశారు

## బీసీలకు 42 శాంతం రిజర్వేషన్ సాధనకై బిసి జేఏసీ బంద్ విజయవంతం

### చేవెళ్ల నియోజకవర్గం లలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ సహాయ కార్యదర్శి గోటూరి చరణ్ గౌడ్

**చేవెళ్ల అక్టోబర్ 18 (మనసులో మాట)** తెలంగాణ రాష్ట్ర బంద్ కు పిలుపునిచ్చిన బీసీ సంఘాలకు మద్దతుగా ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ సహాయ కార్యదర్శి చరణ్ గౌడ్ సంఘం ల తో పాటు వందలాదిమంది బీసీ సంఘాల, వామపక్ష పార్టీలు, విద్యార్థి సంఘాలు, లతోపాటు మొయినాబాద్ మున్సిపల్ ఉన్నటువంటి విద్యాసంస్థలన్నీ కూడా బంద్ చేయించారు.. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ సహాయ కార్యదర్శి చరణ్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న బీసీ సంఘం "బంధు " మొయినాబాద్ మున్సిపల్ లలో సంపూర్ణంగా




నిర్వహిస్తున్నామని.. వెంటనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయం చేసుకొని బీసీలకు న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలి.

### బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**చింతల్ కుతుబుల్లాపూర్ అక్టోబర్ 18 (మనసులో మాట)** ఎమ్మెల్యే కార్యాలయంలో 131 – కుత్బుల్లాపూర్ డివిజన్ పద్మా నగర్ ఫేజ్ – 2 కి చెందిన బాలుడు బొమ్మగాని రేయన్ష్ తండ్రి బొమ్మగాని గౌతమ్ కుమార్ (8) అనారోగ్య సమస్యతో బాధపడుతున్న విషయాన్ని స్థానిక నాయకులు శ్రీనివాస్ ద్వారా తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి బొమ్మగాని రేయాన్ష్ కు (1,10,000/- రూపాయలు) విలువ గల ఎల్వోసీ చెక్కును మంజూరు చేయించారు. మాజీ కార్పొరేటర్ కెఎం.గౌరీష్ గారి చేతుల మీదుగా లబ్ధిదారుల కుటుంబసభ్యులకు ఎల్ఓసి చెక్కును అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఆరోగ్యం బాగోలేక మెరుగైన చికిత్సకై ఎదురుచూస్తున్న ప్రతి ఒక్క నిరుపేద లబ్ధిదారుడు ఈ ఎల్ఓసి సదుపాయాన్ని వినియోగించుకోవాలన్నారు.

## చైన్ స్నాచర్‌ను పట్టుకున్న స్థానికులు దేహశుద్ధి

### పోలీసులకు అప్పగింత

**నల్లగొండ నార్కట్పల్లి అక్టోబర్ 18 ( మనసులో మాట):** రోజురోజుకీ చైన్ స్నాచింగ్ కేసులు ఎక్కువ అవుతున్న తరుణంలో ప్రజలు ఎక్కడికక్కడగా జాగ్రత్తగా ఉండాలని పోలీసులు చెబుతున్నప్పటికీ చైన్స్ స్నాచర్ల చెలరేగిపోతున్నారు.. ఈ నేపథ్యంలో నార్కెట్‌పల్లి మండలం దాసరిగూడెం గ్రామంలో చోరీ ఘటన కలకలం రేపింది. గ్రామంలో ఒంటరిగా ఉన్న మహిళ మెడలోంచి బంగారు పుస్తెలతాడు లాక్కొని పారిపోతున్న దొంగను స్థానికులు వెంటాడి పట్టుకున్నారు. అనంతరం అతడిని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు



## నామినేషన్ వేసిన శ్రీకాంత్



**హైదరాబాద్ అక్టోబర్ 18 ( మనసులో మాట):**అన్ని వర్గాల ప్రజల మద్దతుతో గత పదిహేను రోజులుగా గల్లి గల్లీలో తిరిగి ప్రజల అభిప్రాయాలను తీసుకొని బహుజనుల, దళిత, గిరిజనుల ఉద్యోగుల నిరుద్యోగుల యువకుల మహిళల కార్మికుల ప్రజా సంఘాల అబిప్రాయం తెలుసుకొని వారి అభిప్రాయం మేరకు జూబ్లీహిల్స్ – 61 ఎమ్మెల్యే బై ఎలక్షన్ లో ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేసినట్లు తెలంగాణ ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మరియు రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు మరియు వంచిత్ బహుజన్ ఆఘాడి విబిఏ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ప్రస్తుతం జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థి గవ్వల శ్రీకాంత్ తెలిపినారు అదేవిధంగా వివిధ పార్టీలు ప్రజా సంఘాలు బిసి సంఘాలు దళిత సంఘాలు గిరిజన సంఘాలు ప్రజలు మద్దతు ఇస్తున్నట్లు ఎమ్మెల్యే అభ్యర్థి గవ్వల శ్రీకాంత్ అన్నారు నామినేషన్ వేసిన కార్యక్రమములో రాష్ట్ర కార్యదర్శి సాంబారి ప్రశాంత్ కుమార్ చిన్న మల్లేష్ యాదగిరి రాహుల్ వహీద్ ఖాన్ సల్మొనిద్దీన్ శ్రవణ్ నాయక్ సెద్మకి బీమ్ రావు తదితరులు పాల్గొన్నారు

# చిరుత పులి సంచారం భయాందోళనలో గ్రామస్తులు

## గ్రామస్తులు జాగ్రత్తగా ఉండాలి
## పోచంపల్లి ఎస్ హెచ్ ఓ కే. భాస్కర్ రెడ్డి



**భూదాన్ పోచంపల్లి అక్టోబర్ 18 (మనసులో మాట)**:తెలంగాణ రాష్ట్రంలో అడవులనే నశించిపోతున్న తరుణంలో అడవిలో నివసిస్తున్న జంతువులు మానవరంలోకి సంచరించడం ఇప్పుడు సర్వత్ర భయాందోళనలకు గురిచేస్తుంది. ఇక ఇదే నేపథ్యంలోపోచంపల్లి మండల పరిధి లోని, పిల్లయిపల్లి నుండి దేశముఖి గ్రామానికి వేల్లు దారిలో గల కంపెనీ పరిసర ప్రాంతం లో, చిరుత పులి లాంటి అడుగులు అనుమానస్పదంగా కనిపించగా, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారు వచ్చి, అట్టి అడుగులను పరిశీలించి, హైనా అను అడవి జంతువు అడుగులు గా గుర్తించినారు. కానీ చుట్టూ పక్కల తిరుగు ప్రజలు, రాత్రి సమయం లో వేళ్ళు వారు జాగ్రత్త గా ఉండాలని పోలీసులు హెచ్చరించారు. అంతేకాకుండా రాత్రిపూట ఎవరు బయట సంచరించొద్దని అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడవద్దని పోలీసులు ఈ సందర్భంగా గ్రామస్తులను గట్టిగా హెచ్చరించారు.

# కష్టాల కడలిలో పత్తి రైతులు



కొడకండ్ల జిల్లాలో **అక్టోబర్ 18 (మనసులో మాట)**: పత్తి సాగు చేసిన రైతులను కష్ట నష్టాలు అడుగడుగునా వెంటాడుతున్నాయి. విత్తనాలు నాటిన సమయంలో వర్షాలు లేక మొలకెత్తకపోవడంతో పంటను కాపాడుకునేందుకు నానా అవస్థలు పడ్డారు. మొలకెత్తిన మొక్కల్లో ఎదుగుదల లేకపోవడంతో మందులు చల్లేందుకు అదనపు ఖర్చులయ్యాయి. తీరా మొక్కలు ఎదిగే సమయంలో భారీ వర్షాలు కురవడంతో పత్తి ఎర్రబారి దిగుబడి తగ్గిపోయింది. ఒక్కో ఎకరం నుంచి 10 నుంచి 12 క్వింటాళ్ల పంట దిగుబడి రావాల్సి ఉండగా కేవలం 4 నుంచి 6 క్వింటాళ్ల దిగుబడి మాత్రమే రావడంతో రైతులు నష్టాల ఊబిలో కూరుకుపోయారు. 'కపాస్' యాప్పై అవగాహన కరవు జిల్లాలో 1.26 లక్షల ఎకరాల్లో పంట సాగు చేయగా.. ఈ నెలాఖరు నాటికి 1.36 లక్షల టన్నుల దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేశారు. పత్తి కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై సమీక్షిస్తున్నారు. మరో వైపు కూలీల కొరతతో పత్తిని ఏరే ఖర్చులు పెరగడంతో రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో కిలో పత్తి ఏరినందుకు కూలీలకు రూ.12 నుంచి రూ.14 వరకు చెల్లించగా ఈ ఏడాది రూ.16 నుంచి రూ.18 వరకు పెరిగింది. దీనికి తోడు కూలీల రవాణా ఖర్చులను భరించాల్సి వస్తోంది. ఇన్ని కష్టాలతో పత్తిని పండించినప్పటికీ.. ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'కపాస్' యాప్పై అవగాహన లేపోవడంతో ప్రైవేటు వ్యాపారులకు తక్కువ ధరకే అమ్ముకోవాల్సి వస్తోందని రైతులు వాపోతున్నారు. చాలా మంది రైతుల వద్ద సాధారణ చరవాణులే ఉండటంతో ఈ యాప్ను డౌన్లోడ్ చేసుకోలేని పరిస్థితి నెలకొంది. దీనికి తోడు పల్లెల్లో సిగ్నల్ సమస్యతో యాప్ను వినియోగించలేకపోతున్నారు. చాలా గ్రామాలకు సీసీఐ కేంద్రాలు దూరంగా ఉండటంతో పంట రవాణా ఖర్చులు అదనపు భారంగా మారాయి. క్వింటాల్కు రూ.8100 మద్దతు ధర ఇస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ.. తేమ, నాణ్యత పేరుతో తక్కువ ధర చెల్లిస్తున్నారు. కనీసం రూ.12 వేలు అందించాలని రైతులు కోరుతున్నారు. నష్టాల నివారణ ఇలా.. రైతులు వ్యవసాయాధికారుల సలహాలు పాటిస్తే నష్టాలను తగ్గించుకునే అవకాశం ఉంది. అన్ని గ్రామాల్లో పత్తి రైతులకు కపాస్ యాప్పై అవగాహన కల్పించాలి. సమీపంలో కేటాయించిన సీసీఐ కేంద్రాల గురించి వారికి వివరించాలి. ఉదయం సూర్యోదయం అనంతరం గంట తర్వాత పత్తి ఏరే పనులను ప్రారంభించాలి. కాయల నుంచి పత్తిని పూర్తిగా తొలగించి దుమ్ము, ధూళీ అంటకుండా జాగ్రత్త పడాలి. పంటను పూర్తిగా ఆరబెట్టి కేంద్రాలకు పత్తిని రవాణా చేసే సమయంలో నేలపై రాలి పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఇలా చేస్తే కొంతమేర నష్టాలను తగ్గించుకునే అవకాశముందని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు.

# సృజనకు ప్రోత్సాహం



అచ్చంపేట, **అక్టోబర్ 18 (మనసులో మాట)**: తెలంగాణ సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో బాలల దినోత్సవంలో భాగంగా నవంబరు 23న సాంస్కృతికోత్సవాన్ని నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. హైదరాబాద్లో జరిగే ఈ కార్యక్రమంలో రెండు తెలుగు రాష్ట్రాల్లోని 6-10 విద్యార్థులు పాల్గోవచ్చు. విద్యార్థుల సృజనను వెలికి తీసి ప్రోత్సహించేందుకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని 548 ఉన్నత పాఠశాలలు, 75 కేజీబీవీల్లో 1.62 వేల మంది విద్యార్థులు 6 నుంచి పదోతరగతి వరకు చదువుతున్న వారు బాలల సాంస్కృతికోత్సంలో పాల్గొనేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని కోరుతున్నారు. మొదటి విభాగంలో ఇలా.. : విద్యార్థులకు రెండు విభాగాల్లో పోటీలు నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించారు. మొదటి విభాగంలో వచన కవిత, పద్య కవిత, కథ, పుస్తక సమీక్ష, చిత్రలేఖనం పోటీలు నిర్వహించనున్నారు. 20 పంక్తులకు మించకుండా వచన కవిత, పద్య కవితలో ఐదు పద్యాలు, చేతిరాతతో రెండు పేజీలకు మించకుండా కథ, రెండు పేజీల్లో పుస్తక సమీక్ష, చిత్ర లేఖనంలో ఒక బొమ్మ గీయాలి. ఈనెల 31లోగా 'తెలంగాణ సారస్వత పరిషత్తు, తిలక్రోడ్, ఆబిడ్స్, హైదరాబాద్-1' చిరునామాకు పంపాలి. ఈ-మెయిల్, వాట్సప్ ద్వారా వాటిని పంపడానికి అవకాశం లేదు. కేవలం చేతిరాతతో రాసి పంపాలన్న నిబంధన విధించారు. సొంత రచన అని ధ్రువీకరణ జత చేయాలి. వాట్సప్లో పేర్ల నమోదు : బాలల సాంస్కృతికోత్సవంలో పాల్గొనే విద్యార్థులు పేర్లను వాట్సాప్లో నమోదు చేసుకోవాలి. ఈ పోటీల్లో పాల్గొనేందుకు ఎలాంటి ప్రవేశ రుసుం చెల్లించాల్సిన అవసరం లేదు. పోటీల్లో పాల్గొనే వారికి భోజన వసతి ఏర్పాటు చేస్తారు. పోటీల్లో పాల్గొనే వారు చరవాణి నంబరు 9603727234లో వాట్సప్ ద్వారా పేర్లు నమోదు చేసుకోవాలని జిల్లా ప్రతినిధి సాయిజ్యోతి తెలిపారు.రెండో విభాగం పోటీలు : రెండో విభాగంలో వచన కవిత, పద్య కవిత, కథ, పుస్తక సమీక్ష, మేకప్ లేకుండా ఏకపాత్రాభినయం, దేశభక్తి గీతాలు, వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించనున్నారు. నవంబరు 23న ఉదయం 10 గంటలకు నిర్వహించే పోటీల్లో నేరుగా పాల్గొనాలి. పోటీలతో పాటు నైతిక విలువల ఆవశ్యకత, కాలాన్ని సద్వినియోగం చేసుకోవడం, విద్యార్థులు-ఉపాధ్యాయులు-సమాజం, నా తొలి పుస్తక తొలి ప్రచురణానుభవం తదితర అంశాలపై సదస్సులు నిర్వహిస్తారు.

# ఆటోవాలాకు అండగా



సిద్దిపేట **అక్టోబర్ 18 (మనసులో మాట)**: ఆటో కార్మికుల జీవనశైలి మార్చేందుకు మాజీ మంత్రి హరీశ్రావు తీసుకున్న ప్రత్యేక చొరవ చక్కటి ఫలితాలను అందిస్తోంది. 2019లో 21 మందితో మొదలైన సిద్దిపేట ఆటో క్రెడిట్ కోఆపరేటివ్ సొసైటీ ఆరేళ్లలో పురోగతి సాధించింది. ప్రస్తుతం 1,520 సభ్యులు కొనసాగుతున్నారు. సంస్థ ఆవిర్భావం ముందు వరకు పట్టణంలో అత్యధిక శాతం ఆటోవాలాలు ప్రైవేటుగా తీసుకున్న రుణాలకు వడ్డీ చెల్లించేందుకు సరిపోయేది. ఆ కష్టాల నుంచి గట్టెక్కించి.. సంఘటిత శక్తిగా ముందుకు సాగేలా సొసైటీని ప్రారంభించాలని యోచించిన సొసైటీ అధ్యక్షుడు పాల సాయిరాం హరీశ్రావును సంప్రదించారు. సంస్థ మూలధనానికి బ్యాంకులను ఆశ్రయించగా, నిరాశే మిగిలింది. దీంతో హరీశ్రావు తన సొంత స్థలాన్ని తనఖా పెట్టి సిద్దిపేట డీసీసీబీ బ్యాంకులో రూ.45 లక్షల వరకు రుణం మంజూరు చేయించారు. తద్వారా మూలనిధి పెద్దమొత్తంలో సమీకరించినట్లయింది. ఇప్పటి వరకు తీసుకున్న రుణంలో రూ.5 లక్షలు బ్యాంకుకు తిరిగి చెల్లించారు. ప్రతి నెలా సభ్యుడు రూ.110 చొప్పున పొదుపు చేస్తున్నారు. రూ.10 సంక్షేమ నిధి, రూ.100 వ్యక్తిగత ఖాతాలో జమవుతున్నాయి. 15 కుటుంబాలకు భరోసా.. రెండుసార్లు కార్మికులకు యూనిఫాంలు సహా ఏకరూప దుస్తులు అందించారు. కుటుంబంలోని మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఆడబిడ్డ పెళ్లికి ఆటో లక్ష్మి పేరిట రూ.5 వేల కట్నం అందిస్తున్నారు. అలా ఇప్పటి వరకు దాదాపు 86 మందికి అండగా నిలిచారు. ఏటా హరీశ్రావు కార్మికులందరికీ తన సొంత డబ్బులతో జీవిత బీమా చెల్లిస్తున్నారు. ఇప్పటి వరకు వివిధ కారణాలతో చనిపోయిన 14 మందికి రూ.2 లక్షల చొప్పున, ఒకరికి రూ.4 లక్షలు బీమా సొమ్ము అందించారు. కార్మికులకు ఆటల పోటీలు నిర్వహిస్తున్నారు. వారి పిల్లలను ప్రభుత్వ విద్యా సంస్థల్లో చేర్పించేందుకు ప్రోత్సహిస్తున్నారు. 400 మందికి ఉచితంగా డ్రైవింగ్ లైసెన్సులు ఇప్పించారు. స్టీల్ టిఫిన్ బాక్సులు, వాటర్ బాటిళ్లు పంపిణీ చేశారు.

## బీసీ సంఘాల బంద్ విజయవంతం



**భూధాన్ పోచంపల్లి అక్టోబర్ 18 (మనసులో మాట)**: రాష్ట్ర ప్రభుత్వం ఓకే చెప్పినా కేంద్ర ప్రభుత్వం ఓకే చెప్పట్లేదని మండిపాటు తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘాల నాయకుల పిలుపు మేరకు ఈరోజు పోచంపల్లి లో స్థానిక ఎలక్షన్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ గురించి ఈరోజు జరిగిన బందులో పాల్గొన్న అన్ని రకాల కుల సంఘాలకు అఖిలపక్ష పార్టీలకు మద్దతు తెలిపిన నాయకులకు సహకరించిన ప్రజలకు పత్రిక విలేకరులకు పోలీస్ మిత్రులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాం ఇలాగే భవిష్యత్తులో కూడా బీసీ ల రిజర్వేషన్ గురించి జరిగే ప్రతి పోరాటంలో అందరం కలిసికట్టుగా ఉద్యమించాలని ఇదే రీతిలో ముందుకు సాగాలని కోరుకుంటూ అందరికీ ధన్యవాదాలు.. మనం ఎంతో మన వాటా అంత బీసీల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేస్తూ బీసీ నాయకులు పెద్ద ఎత్తున బందును నిర్వహించారు. వీరిలో మండల అధ్యక్షులు సిలువేరు బాల నరసింహ ప్రజాపతి.. తదితరులు బిసి బందులో భారీ ఎత్తున పాల్గొని బందును విజయవంతం చేశారు

# యువతి ఆత్మహత్య



మాదాపూర్ **అక్టోబర్ 18 (మనసులో మాట)**: మాదాపూర్ లోనిప్రైవేట్ హాస్టల్ లో ఓ యువతి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన శనివారం జరిగింది పోలీసు లు తెలిపిన వివరాల ప్రకారం.. ఓ ప్రైవేట్ సంస్థలో ఇంటర్న్ షిప్ చేసేందుకు వరంగల్ కు చెందిన శ్రేయ (23) పది రోజుల కిందట మాదాపూర్ లోని హాస్టల్ కు వచ్చింది. ఈ రోజు మధ్యాహ్నం హాస్టల్ లో ఫ్యాన్ కు ఉరివేసుకొని ఉండటాన్ని గమనించిన హాస్టల్ నిర్వాహకులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు శవపరీక్ష నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు మాదాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# మీ రాక కోసం నిలువెల్లా కనులై



వరంగల్, వెంకటాపూర్, మడికొండ **అక్టోబర్ 18 (మనసులో మాట)** : ఛత్తీస్గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సమక్షంలో శుక్రవారం లొంగిపోయిన మావోయిస్టుల్లో ఉమ్మడి వరంగల్ జిల్లాకి చెందిన ఇద్దరున్నారు. వీరిలో ఒకరు అగ్రనేతగా గుర్తింపు ఉన్న తక్కళ్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న, అలియాస్ రూపేష్. మరొకరు బస్తర్ జిల్లా దండకారణ్యం ఏరియా కార్యదర్శిగా పనిచేస్తున్న కందగట్ల యాదగిరి అలియాస్ వేణు, అలియాస్ రాజ్మాన్. ఆశన్నది ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవిపేట సమీపంలోని నర్సింగాపూర్. దాదాపు మూడు దశాబ్దాల తర్వాత ఆయన అజ్ఞాతవాసాన్ని వీడుతున్నారు. వీరి రాక కోసం కుటుంబ సభ్యులు వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు. హనుమకొండలో ఉంటున్న ఆయన సోదరుడు, తల్లికి ఈ సమాచారం తెలిసి సంతోషం వ్యక్తం చేస్తున్నారు. భిక్షపతిరావు-సరోజన దంపతులకు ఆశన్న రెండో సంతానం. ఆయనకు అక్క సౌమ్య, తమ్ముడు సహదేవ్రావు ఉన్నారు. ముగ్గురూ లక్ష్మీదేవిపేట ప్రాథమికోన్నత పాఠశాలలో 4వ తరగతి వరకు చదివారు. పిల్లల చదువుల కోసం కుటుంబం హనుమకొండకు తరలివెళ్లింది. ఇక్కడి దర్గా పాఠశాలలో 5వ తరగతి, ఫాతిమానగర్లోని సెయింట్ గాబ్రియల్(ఫాతిమా)లో పదో తరగతి వరకు చదివారు. భువనగిరిలో ఐటీఐ చదువుతూ సాంకేతిక కోర్సు చదివితే ఉద్యోగం వస్తుందనే ఆలోచనతో పాలిటెక్నిక్ దూర విద్య విధానంలో చేరారు. ఈ క్రమంలో ఆర్ఎస్యూ విద్యార్థి సంఘం వైపు ఆకర్షితులయ్యారు. ములుగు ఏరియాలో పీపుల్స్వార్లో పనిచేసిన శేషన్న- భారతక్కలతో పరిచయం ఏర్పడింది. 1989లో ఉద్యమబాట పట్టారు. పార్టీలో అంచెలంచెలుగా ఎదిగి కేంద్ర కమిటీ సభ్యుడి బాధ్యతలు చేపట్టారు. పోలీసుల ద్వారా తెలిసింది..: రాజ్మాన్ సోదరులుకందగట్ల యాదగిరి అలియాస్ రాజ్మాన్ మడికొండ సమీపంలోని భట్టుపల్లిలో యాదగిరి అలియాస్ రాజ్మాన్ కుటుంబం నివాసం ఉండేది. 7వ తరగతి వరకు చదువుకున్న యాదగిరి అప్పట్లో బోరు బావులు తవ్వే పనులకు వెళ్లేవారు. గుట్ట ప్రాంతంలో భోజనాల కోసం వచ్చే నక్సల్స్తో పరిచయం ఏర్పడి వనం బాట పట్టారు. దాదాపు మూడు దశాబ్దాల తర్వాత యాదగిరి లొంగుబాటు సమాచారం పోలీసుల ద్వారా తెలిసిందని ఆయన సోదరులు సత్యనారాయణ, బద్రి చెబుతున్నారు. వీరు ఇక్కడ దుకాణాల్లో పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. తల్లిదండ్రులు కాలం చేయగా, సోదరికి వివాహం జరిగింది. కుటుంబానికి ఉన్న కొంత భూమిలో ఆయన వాటా అలాగే ఉందని సోదరులు చెబుతున్నట్లు గ్రామస్థుల ద్వారా తెలిసింది. యాదగిరి వచ్చాక ఎక్కడ ఉంటాడంటూ గ్రామంలో అడుగుతున్న సందర్భంలో నా ఇంట్లో గదిని ఇస్తానంటూ సత్యనారాయణ చెబుతున్నారు.

# పల్లె పాలన మరింత మెరుగ్గా




గద్వాల కలెక్టరేట్ **అక్టోబర్ 18 (మనసులో మాట)**: మండల అభివృద్ధి, ప్రజా సమస్యలు పరిష్కరించడంతో మండల అభివృద్ధి అధికారులు (ఎంపీడీవో)లు కీలకపాత్ర పోషిస్తారు. ప్రస్తుతం జిల్లాలో 13 మండలాలు ఉండగా 7 చోట్ల ఎంపీడీవో పోస్టులు ఖాళీగా ఉండటంతో ఎంపీవోలతో నెట్టుకొస్తున్నారు. వీరంతా ఇన్ఛార్జి అధికారులు కావడంతో కీలక నిర్ణయాలు తీసుకోవడానికి సుముఖత వ్యక్తం చేయడం లేదు. దీంతో పల్లెపాలనలో అడుగులు తడబడుతున్నాయి. సమస్యను గమనించిన ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన గ్రూప్ -1 ఫలితాల్లో ఎంపికైన అభ్యర్థులను ఎంపీడీవోలుగా నియమించాలని నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్ర మొత్తం ఎక్కడెక్కడ పోస్టులు ఖాళీగా ఉన్నాయనే సమాచారం తీసుకుని అవసరం మేరకు జిల్లాలకు కేటాయింపులు చేపట్టింది. ఈ క్రమంలో జిల్లాకు నలుగురు ఎంపీడీవోలను కేటాయించారు. జిల్లాలో మొత్తం 7 ఖాళీలుండగా, నలుగురిని కేటాయించింది. గద్వాల ఎంపీడీవోగా ఇటీవల శైలజ బాధ్యతలు స్వీకరించారు. మిగిలిన ముగ్గురిని నియమించాల్సి ఉంది. ప్రస్తుతం ఎంపీడీవోలుగా ఎంపికైన గ్రూప్ -1 అభ్యర్థులు శిక్షణ తీసుకుంటున్నారు. త్వరలో వీరిని జిల్లా కేటాయింపుల ప్రకారం ఆయా మండలాలకు బాధ్యతలు అప్పగించనున్నారు.రెగ్యులర్ అధికారులు వస్తే: జిల్లాలో 6 మండలాలు మినహా మిగిలిన మండలాల్లో ఎంపీవోలు మండల అభివృద్ధి అధికారులుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. వీరు అభివృద్ధి కార్యక్రమాలు పర్యవేక్షించడంతో పాటు, సంక్షేమ పథకాల అమలు బాధ్యతలు కూడా వీరిపై ఉండటంతో పనిభారం ఎక్కువవుతోంది. రెగ్యులర్ ఎంపీడీవోలు వస్తే పల్లె పాలన మెరుగు పడేందుకు ఎక్కువగా అవకాశాలు ఉన్నాయని మాజీ సర్పంచులు అభిప్రాయపడుతున్నారు. ఆయా మండలాల్లో నత్తనడకన సాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో వేగం పెరగనుంది. ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న పనుల్లో మరింత పురోగతి కనిపించనుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి మంజూరయ్యే అభివృద్ధి నిధులపై ఎప్పటికప్పుడు పైస్థాయి అధికారులతో సంప్రదింపులు జరపడానికి అవకాశం ఉంటుంది. పంచాయతీ రోడ్ల నిర్మాణాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పనతోపాటు కింది స్థాయి అధికారులు బాధ్యతతో వ్యవహరించే అవకాశం ఉంటుంది. ఇతర అభివృద్ధి కార్యక్రమాల్లో పర్యవేక్షణ పెరిగి అవి వేగం పుంజుకోనున్నాయి

# పగలు గప్‌చుప్ రాత్రి రయ్‌రయ్



గద్వాల, కృష్ణవేణి చౌక్(గద్వాల) **అక్టోబర్ 18 (మనసులో మాట)**: ప్రభుత్వ భూమిలో ఎర్రమట్టి గుట్టలు కనిపిస్తే చాలు.. మాఫియా వాలిపోతోంది. రాత్రి వేళల్లో అక్రమ తవ్వకాలకు పాల్పడి గుట్టలను కరిగించేస్తున్నారు. గద్వాల మండలం అనంతపురం గుట్టల్లో రెండు యంత్రాలను ఏర్పాటు చేసుకొని మూడేళ్లుగా మట్టి మాఫియా దందా కొనసాగిస్తున్నా అధికారుల దృష్టికి రాలేదట.పగలంతా గప్చుప్గా ఉంటూ.. రాత్రి 8 కాగానే తవ్వకాలు ప్రారంభిస్తున్నారు. నిత్యం 40 నుంచి 50 టిప్పర్ల మట్టిని తరలించేస్తున్నారు. అనుమతులున్నాయా అంటే ఏ అధికారిని అడిగినా లేవనే అంటున్నారు. మరి మట్టితరలిస్తున్నారు సార్ అడ్డుకోవాలి కదా అని ఎవరైనా అడిగితే.. మా దృష్టికి రాలేదని తప్పించుకుంటున్నారు తప్పితే చర్యలు తీసుకోవడం లేదు. మైనింగ్, రెవెన్యూ, పోలీసు మూడు శాఖలదీ అదే తీరు కావడంతో మాఫియా చెలరేగిపోతోంది.రూ.కోట్ల ఆదాయానికి గండిఅనంతపురం గుట్టల ప్రాంతంలో దాదాపు 200 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. అందులో కొచ్చగుట్ట, నల్లగుట్టల పరిధిలో 50 ఎకరాల వరకు తవ్వి మట్టి మాఫియా అమ్మేసుకున్నట్లు స్థానిక ప్రజలు అంటున్నారు. మూడేళ్లుగా ఈ దందా సాగుతోంది. అనంతపురం చెర్వుకు వచ్చే పాటు కాల్వను సైతం మూసేసి మట్టి తరలింపునకు దారిని ఏర్పాటు చేసుకున్నారు. ఇప్పటి వరకు 7.50 లక్షల క్యూబిక్ మీటర్ల ఎర్రమట్టి అక్రమార్కులు అమ్మేసుకున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీని కారణంగా మైనింగ్ శాఖకు రావాల్సిన దాదాపు 2.25 కోట్ల ఆదాయానికి గండి పడింది. స్థానిక మైనింగ్ అధికారి వెంకటరమణ, గద్వాల తహసీల్దార్ మల్లికార్జున్ వివరణ కోరగా.. అనంతపురం గుట్టల్లో మట్టి తవ్వకాలకు ఎలాంటి అనుమతులూ ఎవరికీ ఇవ్వలేదని పేర్కొన్నారు. ఇళ్ల నిర్మాణం, ఇతర అవసరాలకు ఎర్రమట్టి అవసరం ఉండటంతో దానికి భారీగా డిమాండ్ పెరిగింది. ఒక్కో టిప్పర్ (45 క్యూబిక్ మీటర్ల) మట్టికి రూ.8 వేల నుంచి రూ.12 వేల వరకు వసూలు చేస్తున్నారు. మైనింగ్ శాఖ అనుమతి తీసుకుంటే ఒక్కో టిప్పర్కు రూ.1,200 ప్రభుత్వానికి చెల్లించాలి. అలాంటి చెల్లింపులేవీ లేకుండానే యథేచ్ఛగా మట్టిని తరిలించేస్తున్నారు. తరలింపు మొత్తం గద్వాల మండలం బ్రాహ్మచెర్వుకు చెందిన ఓ వ్యక్తి, మరి కొందరి కనుసన్నల్లో సాగుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు

# నిల్వచోటేది కొనుగోళ్లకు దిక్కేది



**ఆదిలాబాద్ వ్యవసాయం జైనథ్ అక్టోబర్ 18 (మనసులో మాట)**: గోదాంలో నిల్వచేసిన జొన్న ఉమ్మడి జిల్లాలో మార్కెట్ పరిధిలో ఉండే గోదాంలతో పాటు గతంలో నాబార్డు నిధులతో కొన్ని ప్రాంతాల్లో 2,500- 5,000 మె.ట సామర్థ్యంతో గోదాంలను నిర్మించారు. మార్కెట్ల పరిధిలో మొత్తం 136 ఉన్నాయి. రెండేళ్లుగా కొనుగోలు చేసిన పంట ఉత్పత్తులు అందులో నిల్వ ఉండిపోయాయి. ఉమ్మడి జిల్లాలో రెండేళ్లుగా కొనుగోలు చేసిన కంది, జొన్న, సోయా తదితర పంట ఉత్పత్తులు జిల్లాలోని పలు గోదాంలలో భారీ మొత్తంలో నిల్వ ఉన్నాయి. వీటితోపాటు పౌర సరఫరాలశాఖకు సంబంధించిన బియ్యం నిల్వలు కూడా ఉండటంతో సమస్య ఏర్పడింది.. మరో వైపు పంట కొనుగోలు చేయాలని రైతులు ఒత్తిడి తెస్తున్నారు. రైతులనుంచి మార్క్ఫెడ్, నాఫెడ్ కొనుగోలు చేసిన పంట ఉత్పత్తులను టెండర్ల ద్వారా విక్రయిస్తారు. గత సీజన్లో కొనుగోలు చేసిన జొన్న, సోయా తదితర పంటలు ఇంకా నిల్వ ఉన్నాయి. టెండర్ల ద్వారా కొనుగోలు చేసిన సదరు గుత్తేదారు మార్కెట్లో ధర లేకపోవడంతో వాటిని గోదాంల నుంచి తీసుకెళ్లలేదు.జిల్లాల్లో పరిస్థితి ఇలా.. ఆదిలాబాద్ జిల్లా పరిధిలోని 12 గోదాంలలో 7.21 లక్షల సంచుల్లో 36 వేల మెట్రిక్ టన్నుల జొన్న నిల్వ ఉంది. గుత్తేదారు తీసుకెళ్లకపోవడంతో చాలా సంచులు చెడిపోయాయి. లక్కపురుగు చేరి జొన్న మొత్తం పాడవుతోంది. గత సీజన్లో కొనుగోలు చేసిన సోయా 34 వేల మెట్రిక్ టన్నులు ఆదిలాబాద్లోని 8 గోదాంలతో పాటు మెట్పల్లి, మోర్తాడ్, ఆసిఫాబాద్, నిర్మల్ జిల్లాలోని జామ్, మాటేగావ్లోని గోదాంలలో నిల్వ చేసి ఉంచారు

కుమురంభీం జిల్లాలో నాఫెడ్ కొనుగోలు చేసిన సోయా 573 మెట్రిక్ టన్నులు నాలుగు గోదాంలలో నిల్వ చేశారు. నాఫెడ్ ఆధ్వర్యంలో కొనుగోలు చేసిన 5,852 మెట్రిక్ టన్నుల కంది, 5,600 మెట్రిక్ టన్నుల సెనగ ఆదిలాబాద్, బేల, తలమడుగు మండలాల్లో నిల్వ ఉంది.వివరాలు సేకరిస్తున్నాం ఉమ్మడి జిల్లాతోపాటు ఇతర జిల్లాల్లో ఎక్కడెక్కడ గోదాంలు ఖాళీగా ఉన్నాయనే సమాచారం సేకరిస్తున్నాం.. ఆదిలాబాద్లో 14,500 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో మూడు గోదాంలు ఉన్నాయి.. వాటిని తీసుకుంటాం. కుమురంభీం జిల్లాలో 15 వేల మెట్రిక్ టన్నుల నిల్వ చేయగల మూడు గోదాంలు అందుబాటులో ఉన్నాయి. మొక్కజొన్న కొనుగోలు చేసేందుకు కేంద్రాలు ప్రారంభిస్తున్నాం. ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాగానే సోయా కేంద్రాలు ఏర్పాటు చేస్తాం.

# మీ ఇంట సిరులు పండాలి

దీపావళి.. దీపాల పండగ. కేవలం సంబరాలే కాదు, ఇది ఆర్థిక భవిష్యత్తును ప్రకాశవంతం చేసే ఒక పర్వదినం. మన ఆర్థిక లక్ష్యాలను సమీక్షించి, దీర్ఘకాలిక సంపదను సృష్టించుకునేందుకు అడుగులు వేయొచ్చు. దీపావళి సమయంలో తీసుకునే ఆర్థిక నిర్ణయాలు మీ ఇంట సిరులు పండేలా చేయడమే కాకుండా, ఆర్థిక స్థిరత్వాన్ని అందిస్తాయి. సిరుల పండగగా పిలుచుకునే దీపావళి కొత్త ప్రారంభాలకు శుభంగా భావిస్తారు. భవిష్యత్తు ఆర్థిక లక్ష్యాల సాధనకు ఏం చేయాలన్నది నిర్ణయించుకునేందుకు ఇంతకన్నా మంచి ముహూర్తం ఏముంటుంది చెప్పండి. ఈ నేపథ్యంలో ఆర్థికంగా మనం విజయం సాధించేందుకు ఏం చేయాలన్నది తెలుసుకుందాం.లక్ష్యాలు స్పష్టంగాదీర్ఘకాలిక ఆర్థిక ప్రణాళికకు మొదటి అడుగు మీ లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించుకోవడం. దీపావళి సమయంలో మీరు 5, 10 లేదా 20 ఏళ్ల తర్వాత ఆర్థికంగా ఎక్కడ డాలనుకుంటున్నారో ఆలోచించండి. ఉదాహరణకు 2030 నాటికి ఇల్లు కొనుగోలు కోసం చేతిలో రూ.40లక్షలు జమ చేయడం, 2040 నాటికి పదవీ విరమణ కోసం రూ.1కోటి నిధిని కూడబెట్టడం ఇలా లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించుకోవాలి. ఈ లక్ష్యాలు కచ్చితంగా, చేరుకునేలా, నిర్ణీత వ్యవధితో ఉండాలి. అప్పుడే మీ పెట్టుబడులు, పొదుపు వ్యూహాలను సమర్థంగా తీర్చిదిద్దుకోవచ్చు. విశ్లేషించండి మీ ఆర్థిక పరిస్థితిని లోతుగా అర్థం చేసుకోండి. మీ నెలవారీ ఆదాయం, ఖర్చులు, ఆస్తులు, అప్పులను విశ్లేషించుకోండి. దీపావళి సమయంలో దీనికోసం కొంత సమయం కేటాయిస్తే, మీ ఆర్థిక బలాలు, బలహీనతలు తెలుస్తాయి. ఉదాహరణకు రూ.50,000 సంపాదిస్తూ, రూ.40,000 ఖర్చు చేస్తుంటే, మిగిలిన రూ.10వేలను పెట్టుబడులకు మళ్లించాలి. అనవసర ఖర్చులను గుర్తించి, వాటిని తగ్గించడం ద్వారా మీ ఆర్థిక లక్ష్యాలకు దగ్గర కావచ్చు. అత్యవసర నిధి అనుకోని ఆర్థిక కష్టాలు ఒత్తిడికి గురిచేస్తాయి. దీని నుంచి బయటపడాలంటే



అత్యవసర నిధి ఉండటం తప్పనిసరి. ఈ పండగ వేళ మీ అత్యవసర నిధిని ఒకసారి చూసుకోండి. లేకపోతే దాన్ని ప్రారంభించండి. సాధారణంగా 6-12 నెలల ఖర్చులకు సరిపోయే మొత్తం ఎప్పుడూ అందుబాటులో ఉండాలి. మీ నెలవారీ ఖర్చు రూ.30వేలైతే, కనీసం రూ.1.8 లక్షలైనా ఉండేలా చూసుకోండి. ఈ డబ్బును పొదుపు ఖాతా, లిక్విడ్ ఫండ్లు, స్వీప్-ఇన్ ఫిక్స్‌డ్ డిపాజిట్లలో ఉంచండి. ఇది మీ ఆర్థిక భద్రతకు కవచంగా పనిచేస్తుంది.వైవిధ్యంగా సంపద సృష్టికి పెట్టుబడులు ప్రధానం. మూరత్ ట్రేడింగ్ నుంచే మీరూ మదుపు ప్రారంభించండి. మీ ఆర్థిక లక్ష్యాలు, నష్టభయాన్ని భరించే సామర్థ్యం ఆధారంగా వైవిధ్యమైన పెట్టుబడి వ్యూహాన్ని అమలు చేయండి. ఈక్విటీ మ్యూచువల్ ఫండ్లు, డెట్ ఫండ్లు, బంగారం, స్థిరాస్తి, ఫిక్స్‌డ్ డిపాజిట్లు వంటి వాటిని పరిశీలించండి. ఉదాహరణకు దీర్ఘకాలిక లక్ష్యాల కోసం క్రమానుగత పెట్టుబడి విధానం (సిప్) ద్వారా నెలకు రూ.5,000 ఈక్విటీ ఫండ్లలో పదేళ్ల పాటు మదుపు చేస్తే 12 శాతం సగటు వార్షిక రాబడితో రూ.11,20,179 అయ్యేందుకు వీలుంది. బంగారం వంటివి సురక్షిత పెట్టుబడులు మీ పోర్ట్‌ఫోలియోకు సమతుల్యతను తెస్తాయి. వైవిధ్యంగా మదుపు చేసినప్పుడు నష్టభయం తగ్గి, రాబడి పెరుగుతుంది. పదవీ విరమణ కోసం పదవీ విరమణ ప్రణాళిక దీర్ఘకాలిక ఆర్థిక లక్ష్యాల్లో అత్యంత కీలకమైన అంశం. దీపావళి వేళ మీ పదవీ విరమణ గురించీ ఒకసారి ఆలోచించండి. జాతీయ పింఛను పథకం, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, మ్యూచువల్ ఫండ్లలో మదుపు చేసేందుకు ప్రయత్నించవచ్చు. గుర్తుంచుకోండి. ఉద్యోగం వచ్చిన రోజు నుంచే పదవీ విరమణ తర్వాత జీవితం గురించి ప్రణాళిక వేసుకోవాలి. చిన్న మొత్తాలతోనైనా పదవీ విరమణ పెట్టుబడులు ప్రారంభించాలి. ఆ తర్వాత క్రమంగా పెంచుకుంటూ వెళ్లొచ్చు.ధీమాగా ఉండండి ఆర్థిక ప్రణాళికలో బీమాకు ఎంతో ప్రాధాన్యం ఉంది. మీ ఆరోగ్య, జీవిత బీమా పాలసీలను ఒకసారి పరిశీలించండి. ఎప్పుడో తీసుకున్న పాలసీలు, ఇప్పటి పరిస్థితులకు తగినట్లు ఉండకపోవచ్చు. ఉదాహరణకు టర్మ్ ఇన్సూరెన్స్ పదేళ్ల క్రితం తీసుకున్నారనుకుందాం. అప్పటికీ, ఇప్పటికీ మీ ఆదాయం, బాధ్యతలు మారిపోయి ఉంటుంది. కాబట్టి, దీన్ని మరోసారి సమీక్షించుకోవాలి. మీ వార్షికాదాయానికి కనీసం 12 రెట్ల వరకూ టర్మ్ ఇన్సూరెన్స్ ఉండాలి. రూ.10లక్షల ఆరోగ్య బీమా తీసుకోండి. వైద్య ఖర్చులు పెరిగిన నేపథ్యంలో అధిక బీమా ఉండటమే శ్రేయస్కరం.ఆర్థిక అక్షరాస్యత ఇప్పుడు ఎంతో అవసరం అన్నది మర్చిపోకండి. పత్రికల్లో ఆర్థిక అంశాలపై ఇచ్చే కథనాలను చదువుతూ ఉండండి. ఎప్పటికప్పుడు కొత్త సమాచారం తెలుసుకోవచ్చు. ఆర్థిక సలహాదారులతో చర్చించండి. పెట్టుబడుల పనితీరుపై అవగాహన పెంచుకోవడం వల్ల మీరు సొంతంగా నిర్ణయాలు తీసుకొని, పెట్టుబడులు పెట్టుకోవచ్చు.

# గోల్డ్ ఈటీఎఫ్ కొనొచ్చా




ఈ దీపావళి రోజున నేను కొత్త కారు కొనబోతున్నాను. నేను కారు బీమా పాలసీని ఎంచుకునేటప్పుడు ఏం జాగ్రత్తలు తీసుకోవాలి? సున్నా డిప్రిసియేషన్ కవర్ తీసుకోవాలా?
వరుణ్‌జిదీపావళి వేళ కొత్త కారును తీసుకుంటున్నందుకు శుభాకాంక్షలు. మీకు ఇష్టమైన కారును తీసుకుంటున్నప్పుడు దానికి సరైన రక్షణనిచ్చే వాహన బీమా పాలసీని ఎంచుకోవడమూ ఎంతో ముఖ్యం. ప్రామాణిక పాలసీని ఎంచుకున్నప్పుడు ప్రమాదాలు, దొంగతనం, థర్డ్ పార్టీ బాధ్యతలకు వర్తిస్తుంది. ఇది సరిపోతుందా? అనే ఆలోచన మీకు ముందుగానే వచ్చింది. కొత్త కారు కొనుగోలు చేస్తున్నప్పుడు జీరో డిప్రిసియేషన్ (తరుగుదల) కవర్‌ను ఎంచుకోవడం ద్వారా మెరుగైన భద్రత లభిస్తుంది ప్రామాణిక పాలసీ క్లెయింను పరిష్కరించేటప్పుడు కొంత తరుగును లెక్కిస్తుంది. దీనికి బదులుగా సున్నా తరుగు పాలసీని తీసుకుంటే కొన్ని ప్రయోజనాలు ఉంటాయి. దెబ్బతిన్న విడి భాగాలు మార్పిడి కోసం మొత్తం డబ్బు చెల్లిస్తుంది. బంపర్లు, అద్దం, ప్లాస్టిక్ భాగాలన్నీ ఇందులో కవర్ అవుతాయి. అయిదేళ్ల లోపు కార్లకు ఇది ఒక మంచి ఎంపిక. పండగల వేళ బీమా కంపెనీలు రాయితీలు, అదనపు ప్రయోజనాలతో కూడిన పాలసీలను అందిస్తుంటాయి. వీటిని పరిశీలించండి. నిబంధనలను పూర్తిగా అర్థం చేసుకున్నాకే పాలసీని ఎంపిక చేసుకోండి.సుభాశిష్ మజుందార్, హెడ్- మోటార్ డిస్ట్రిబ్యూషన్, బజాజ్ జనరల్ ఇన్సూరెన్స్ మా అమ్మ పేరు మీద రూ.13 లక్షలను మదుపు చేయాలని ఆలోచిస్తున్నాం. తన వయసు 62. సురక్షితంగా ఉంటూ కాస్త మంచి రాబడినిచ్చే పథకాలు ఏమున్నాయి?మురళిజిప్రస్తుతం మన దేశంలో వడ్డీ రేట్లు తగ్గుతున్నాయి. ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 6.5 -7.5 శాతం వరకూ వడ్డీ లభిస్తోంది. సురక్షితంగా ఉంటూ, కాస్త అధిక వడ్డీ రావాలంటే.. పోస్టాఫీసులో సీనియర్ సిటిజన్ సేవింగ్ స్కీం మంచి పథకం. ఇందులో 8.2 శాతం వరకూ రాబడి లభిస్తోంది. దీన్ని మీరు పరిశీలించండి.

కాస్త నష్టభయం తట్టుకోగలం అనుకుంటే, రూ.5 లక్షలు సీనియర్ సిటిజన్ పథకంలో, రూ.8లక్షలు బ్యాలెన్స్‌డ్ అడ్వాంటేజ్ ఫండ్లలో మదుపు చేయొచ్చు. ఈ రెండింటిలో కలిపి సగటున 9.5-10 శాతం వరకూ రాబడి వచ్చే అవకాశం ఉంది. అయిదేళ్లకు మించి మదుపు చేయగలం అనుకున్నప్పుడే మ్యూచువల్ ఫండ్లను ఎంచుకోవాలి.నేను నెలకు రూ.5వేలతో కొన్ని చిన్న షేర్లను కొంటున్నాను. ఇలా చేయడం మంచిదేనా? అధిక ధర ఉన్న కంపెనీల షేర్లతోనే లాభాలు వస్తాయా?శివజిచిన్న మదుపరులు చాలామంది తక్కువ ధర షేర్లు కొంటే లాభాలు ఎక్కువగా వస్తాయని పెట్టుబడి పెడుతూ ఉంటారు. కొన్ని సందర్భాల్లో ఇది నిజం కావచ్చు. కానీ, చాలామటుకు స్టాక్ మార్కెట్‌లో హెచ్చుతగ్గులకు చిన్న షేర్లు నష్టాలను మిగులుస్తాయి. మంచి షేర్లను ఎంపిక చేసేందుకు, కాస్త నైపుణ్యం ఉండాలి. షేర్లను క్రమం తప్పకుండా మానిటర్ చేసుకోవాలి.ప్రత్యామ్నాయంగా డైవర్సిఫైడ్ ఈక్విటీ మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టే ప్రయత్నం చేయొచ్చు.బంగారం ఈటీఎఫ్‌లలో పెట్టుబడికి ఇది మంచి సమయమేనా? వీటిని వీలున్నప్పుడల్లా కొనొచ్చా? లేకపోతే కచ్చితంగా నెలకు నిర్ణీత మొత్తం కేటాయించాలా? ఎంత కాలం పెట్టుబడి పెట్టాలి?నీరజజిమూడునాలుగేళ్లుగా బంగారం, వెండి చాలా అధిక మొత్తంలో రాబడినిస్తున్న సంగతి చూస్తున్నాం. దీంతో చాలామంది వీటిలో మదుపు చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా లాభం వస్తుందని చెప్పలేం. భవిష్యత్తులో బంగారం అవసరం ఎంతుంటుంది అనేది చూసుకోండి. వీలైనప్పుడల్లా గోల్డ్ ఈటీఎఫ్‌లలో మదుపు చేయండి. ప్రత్యామ్నాయంగా గోల్డ్ ఫండ్లనూ పరిశీలించవచ్చు. నెలనెలా కచ్చితంగా మదుపు చేయాల్సిన అవసరం లేదు.తుమ్మ బాల్‌రాజ్, సర్టిఫైడ్ ఫైనాన్షియల్ ప్లానర్

# ఫాస్టాగ్ వార్షిక పాస్‌నూ గిఫ్ట్‌గా ఇవ్వొచ్చు




దేశ జాతీయ రహదారులపై అతి తక్కువ ఖర్చుతో ప్రయాణించేందుకు వీలుగా కేంద్రం తీసుకొచ్చిన ఫాస్టాగ్ వార్షిక టోల్‌పాస్‌ను మీకు నచ్చిన వారికి గిఫ్ట్‌గానూ ఇవ్వొచ్చని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (%చీనూ×%) పేర్కొంది. దీపావళి పండగ వేళ ఈ కొత్త ఆప్షన్‌ను తీసుకొచ్చింది. రాజమార్గ ద్వారా ఈ పాస్‌ను బహూకరించొచ్చని పేర్కొంది. యాప్‌లోని యాడ్ పాస్ విభాగంలోకి వెళ్లి మీరు గిఫ్ట్‌గా ఇవ్వాలనుకుంటున్న వ్యక్తి వాహన నంబర్, కాంటాక్ట్ వివరాలు ఇవ్వాల్సి ఉంటుందని పేర్కొంది. ఓటీపీ వెరిఫికేషన్ తర్వాత వార్షిక పాస్ యాక్టివేట్ అవుతుందని ఎన్‌హెచ్‌ఏఐ ఓ ప్రకటనలో తెలిపింది.
దేశవ్యాప్తంగా 1150 టోల్‌ప్లాజాల వద్ద టోల్ ప్లాజాల వద్ద ఈ ఫాస్టాగ్ వార్షిక పాస్ చెల్లుబాటు అవుతుంది. ఒక్కసారి రూ.3 వేలు చెల్లించి ఈ పాస్ తీసుకుంటే ఏడాది పాటు లేదా 200 సార్లు (ఏదిముందైతే అది) టోల్‌ప్లాజాలు దాటొచ్చు. ఇది కేవలం ప్రైవేటు నాన్ కమర్షియల్ వాహనాలకు మాత్రమే వర్తిస్తుంది. రాజమార్గ యాప్‌లో యాక్టివేట్ చేసుకన్న రెండు గంటల్లో ఈ పాస్ యాక్టివేట్ అవుతుంది. ఈ ఏడాది ఆగస్టు 15న ఈ పాస్‌ను తీసుకురాగా.. రెండు నెలల్లో 25 లక్షల మంది ఎంపిక చేసుకున్నారు. 5.67 కోట్ల లావాదేవీలు జరిగాయని ఎన్‌హెచ్‌ఏఐ వెల్లడించింది.
ఫొటో తీస్తే రూ.వెయ్యిటోల్‌ప్లాజాల్లో అపరిశుభ్రంగా ఉన్న మరుగుదొడ్లపై ఫిర్యాదు చేసే వాహనదారుల ఫాస్టాగ్ అకౌంట్లకు రూ.1,000 బహుమతి రూపంలో జమచేస్తామని ఇటీవల ఎన్‌హెచ్‌ఏఐ ప్రకటించింది. ఈ రివార్డు అక్టోబరు 31 వరకు మాత్రమే అమలులో ఉంటుందని స్పష్టంచేసింది. జాతీయ రహదారుల వాడకందారులు 'రాజమార్గ్ యాత్ర' యాప్‌ను ఉపయోగించి తమ యూజర్‌నేమ్, లొకేషన్, వాహన రిజిస్ట్రేషన్ నంబర్, మొబైల్ నంబర్ వంటి వివరాలతో పాటు అపరిశుభ్రంగా ఉన్న టోల్‌ప్లాజా శౌచాలయాల చిత్రాలను అప్‌లోడ్ చేయవచ్చని అధికారిక ప్రకటన తెలియజేసింది. టోల్ ప్లాజా టాయిలెట్ల అపరిశుభ్రతపై ఈ పద్ధతిలో ఫిర్యాదుచేసే అర్హత గల వాహనదారులకు రూ. 1,000 ఫాస్టాగ్ రీఛార్జి రూపంలో అందిస్తామని ప్రకటన తెలిపింది

# వెండి వైపే కొనుగోలుదార్ల మొగ్గు

ముంబయి/ దిల్లీ: పసిడి ధర బాగా పెరగడంతో ధనత్రయోదశి సందర్భంగా ఎక్కువ మంది కొనుగోలుదార్లు వెండి వైపు మొగ్గు చూపారు. గతేడాది ధనత్రయోదశితో పోలిస్తే ఈసారి వెండి నాణేల విక్రయాలు 35-40% పెరిగాయి. విలువపరంగానూ అమ్మకాల్లో రెట్టింపునకు పైగా వృద్ధి ఉంది. మరోవైపు ధనత్రయోదశి రోజున పసిడి అమ్మకాలు 15 శాతం తగ్గొచ్చని ఆభరణాల వర్తక సంఘం భావిస్తోంది. ధనత్రయోదశి నాడు పసిడి, వెండి కొనుగోలును హిందువులు శుభప్రదంగా భావిస్తుంటారు. ఈసారి శనివారంతో మొదలై ఆదివారం మధ్యాహ్నం వరకు అంటే రెండు రోజుల పాటు ధనత్రయోదశి కొనసాగనుంది. అందువల్ల విక్రయ కేంద్రాల వద్ద వినియోగదార్ల రద్దీ ఎక్కువగానే ఉండొచ్చని, ఆన్‌లైన్ ద్వారానూ కొనుగోళ్లు పెరగొచ్చని వ్యాపారులు అనుకుంటున్నారు. ఏడాదిక్రితంతో పోలిస్తే ఈ ధనత్రయోదశికి అమ్మకాలు 10-15 శాతం తగ్గొచ్చు. అయితే పండగ విక్రయాల విలువ రూ.50,000 కోట్లను మించొచ్చని భావిస్తున్నామ'ని ఆల్ ఇండియా జెమ్ అండ్ జ్యువెలరీ డొమెస్టిక్ కౌన్సిల్ (జీజేసీ) ఛైర్మన్ రాజేశ్ రోక్డే తెలిపారు. ధరలు అధికంగానే ఉన్నప్పటికీ.. ధనత్రయోదశి రోజున కొనుగోలు సెంటిమెంటును వినియోగదార్లు కొనసాగిస్తుండటంతో వెండి నాణేలు, పూజా వస్తువుల అమ్మకాలు 40 శాతం పెరిగాయని తెలిపారు. ఆన్‌లైన్ ద్వారానూ గిరాకీపసిడి కొనుగోలుకు విక్రయ కేంద్రాలకే వెళ్లాల్సిన అవసరం లేదనే ధోరణి కొందరి వినియోగదార్లలో కనిపిస్తోంది. హాల్‌మార్క్ సర్టిఫికేషన్, సులభతర సేవల ద్వారా డిజిటల్ ప్లాట్‌ఫామ్స్ విశ్వసనీయతను సంపాదిస్తుండటం ఇందుకు కారణంగా కనిపిస్తోంది. తమ ప్లాట్‌ఫామ్‌పై ఏడాదిక్రితంతో పోలిస్తే ఖరీదైన ఆభరణాల విక్రయాలు 96% పెరిగాయని అమెజాన్ ఫ్యాషన్ అండ్ బ్యూటీ ఇండియా డైరెక్టర్ సిద్ధార్థ్ భగత్ చెబుతున్నారు.

# రిస్క్ ఉన్నా మంచి రాబడి అందించగలిగే పెట్టుబడులివే



చాలా మంది తమ పెట్టుబడులపై ఎక్కువ రాబడి సంపాదించాలనుకుంటారు. అయితే, అధిక రాబడి ఉన్న చోట రిస్క్ కూడా అదే స్థాయిలో ఉంటుంది. పెట్టుబడులకు సంబంధించి రిస్క్, రాబడి ఒకదానికొకటి ముడిపడి ఉంటాయి. ఐపీఓల నుంచి స్థిరాస్తిపై పెట్టుబడులు పెట్టడం వరకు, అధిక రాబడి/రిస్క్‌కు అవకాశం ఉన్న కొన్ని పెట్టుబడి ఎంపికలు ఇక్కడ ఉన్నాయి. ఇలాంటి పెట్టుబడుల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.ఒక కంపెనీ తన షేర్లను మొదటిసారి మదుపుదారులకు అందించినప్పుడు అది ప్రాథమిక మార్కెట్‌ను సూచించే ఐపీఓ ద్వారా జరుగుతుంది. మదుపుదారులు..ఈ ఐపీఓ ద్వారా ఒక కంపెనీ వాటా మూలధనాన్ని నిర్ణీత ధరకు కొనుగోలు చేయొచ్చు. ఈ షేర్లు ఒకసారి లిస్ట్ అయిన తర్వాత సెకండరీ మార్కెట్‌కు మారతాయి. ఇక్కడే కొనుగోళ్లు, అమ్మకాలు రెగ్యులర్‌గా జరుగుతుంటాయి. చాలా మంది షేర్లను కొనుగోలు చేసేది, అమ్మేది కూడా సెకండరీ మార్కెట్‌లోనే. ముఖ్యంగా లో షేర్ల కేటాయింపు గురించి చెప్పాలంటే..ఇక్కడ షేర్ల కేటాయింపులో ఎలాంటి హామీ ఉండదు. పెట్టుబడిదారులు దరఖాస్తు చేసుకున్న షేర్లను పొందొచ్చు లేదా పొందలేకపోవచ్చు. అంతేకాకుండా, మార్కెట్..డిమాండ్, సరఫరా ద్వారా నిర్ణయించబడినందున లిస్టింగ్ ధరలు గణనీయంగా హెచ్చుతగ్గులకు లోనవుతుంటాయి. మంచి లిస్టింగ్ గెయిన్స్ కోసం మదుపుదారులు వీటిని పరిశీలించవచ్చు.డైరెక్ట్ ఈక్విటీ డైరెక్ట్ ఈక్విటీ అంటే, షేర్లు లేదా స్టాక్స్. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ లేదా నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్(%చీూజు%)లో ట్రేడింగ్ కోసం అందుబాటులో ఉన్న స్టాక్స్ సెకండరీ మార్కెట్‌ను సూచిస్తాయి. ఇందులో పెట్టుబడి పెట్టడానికి బ్రోకరేజ్ సంస్థ ద్వారా డీమ్యాట్ ఖాతాను తెరవాలి. ఈ పెట్టుబడులపై ఎంచుకున్న స్టాక్స్‌ను బట్టి చాలా సార్లు మెరుగైన లాభాలు వచ్చిన సందర్భాలున్నప్పటికీ, మరికొన్ని సార్లు నష్టాలు తప్పవు. ఎందుకంటే, స్వాభావికంగా ఈక్విటీలు అస్థిరంగా ఉంటాయి. ఇలాంటి పెట్టుబడులపై గణనీయమైన మూలధన నష్ట ప్రమాదం పొంచి ఉంటుంది. అయితే, దీర్ఘకాలికంగా ఇతర పెట్టుబడులతో పోలిస్తే కొన్ని స్టాక్స్ ఎక్కువ రాబడిని ఇచ్చిన సందర్భాలు ఎక్కువే అని చెప్పొచ్చు. వివిధ రంగాలకు సంబంధించిన షేర్లను ఎంచుకోవడం వల్ల పోర్ట్‌ఫోలియోను వైవిధ్యపరచవచ్చు.మిడ్, స్మాల్ క్యాప్ ఫండ్లు మ్యూచువల్ ఫండ్ల ద్వారా పెట్టుబడి పెట్టి దీర్ఘకాలిక ఆర్థిక లక్ష్యాలను చేరుకోవచ్చు. మిడ్, స్మాల్ క్యాప్ స్టాక్స్‌ను లక్ష్యంగా చేసుకునే ఈక్విటీ ఫండ్లు..అధిక వృద్ధి సామర్థ్యాన్ని/అస్థిరతను అందిస్తాయి. సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా(%ూజుదీ×%) ప్రకారం, మిడ్ క్యాప్ ఫండ్లు మార్కెట్ క్యాపిటలైజేషన్ ద్వారా 101-250వ ర్యాంక్ పొందిన కంపెనీల్లో పెట్టుబడి పెడతాయి. స్మాల్ క్యాప్ ఫండ్లు, 251 అంతకంటే తక్కువ ర్యాంక్ పొందిన కంపెనీలపై దృష్టి పెడతాయి. ఈ ఫండ్లు వాటి మొత్తం పెట్టుబడిలో కనీసం 65% మిడ్/స్మాల్ క్యాప్ స్టాక్స్‌కు కేటాయించాలి. మార్కెట్లు వృద్ధిలో ఉన్నప్పుడు, లార్జ్ క్యాప్ ఫండ్లతో పోల్చి చూస్తే ఈ ఫండ్లు అధిక రాబడిని అందించగలవు. అలాగే, మార్కెట్ల క్షీణ దశలో గణనీయమైన నష్టాలను కూడా చవిచూడగలవు.స్థిరాస్తిజిచాలా మంది భారతీయులు స్థిరాస్తిని ప్రధాన పెట్టుబడిగా ఇప్పటికీ భావిస్తుంటారు. ఇందులో పెట్టుబడి పెట్టడం ద్వారా స్థిరమైన అద్దె ఆదాయం పొందడమే కాకుండా కాలక్రమేణ ఆస్తి విలువ పెరుగుతూ ఉంటుంది. రెసిడెన్షియల్, కమర్షియల్ లేదా వివిధ భౌగోళిక ప్రదేశాలలో వివిధ రకాల ఆస్తులలో పెట్టుబడి పెట్టడం ద్వారా పెట్టుబడిని వైవిధ్యపరచవచ్చు. అయితే, ఈ రంగంలో పెట్టుబడికి సాధారణ పెట్టుబడులు సరిపోవు, అధిక మూలధనం అవసరం పడుతుంది. ఆస్తి అమ్మకం, కొనుగోలులో రిస్క్ కూడా ఎక్కువే. స్థిరాస్తి అమ్మకం విషయంలో దీర్ఘకాలం పాటు వేచి ఉండాలి. అత్యవసరంగా నిధులు అవసరం పడినప్పుడు స్థిరాస్తిని అమ్మడం అంత సులభం కాదు. ఆస్తి ధరలు ఎక్కువ కాలం పాటు స్తబ్దుగా ఉంటాయి, తరువాత పెరుగుదల ఉండొచ్చు. స్థిరాస్తిలో ఉండే ఇలాంటి అన్ని అంశాలను పెట్టుబడి పెట్టేటప్పుడు పరిగణనలోకి తీసుకోవాలి. ఒక వ్యక్తి తన సంపదలో కొంత భాగాన్ని, దీర్ఘకాల పెట్టుబడిగా మాత్రమే స్థిరాస్తిలో పెట్టుబడి పెట్టడం మంచిది.



మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## మురుగునీటి సమస్యను పరిష్కరించండి

**ముమ్మిడివరం(మనసులో మాట) అక్టోబరు 18:** ముమ్మిడివరం బళ్లగేటు లో మురుగు నీరు రోడ్డు పై చేరి ఇబ్బందులు పడుతున్నామని ఈ సమస్య నుంచి గట్టెక్కించాలని స్థానికులు కోరుతున్నారు. ఇక్కడ డ్రైన్ సరిగా లేకపోవడం తో మురుగు నీరు రోడ్డు పై చేరుతుంది. ఇప్పటికైనా నగర పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## బస్టాండ్ ను పునరుద్ధరించండి

**ముమ్మిడివరం, (మనసులో మాట)అక్టోబరు 18:** ముమ్మిడివరం లో ఆర్టీసీ బస్టాండ్ ను తిరిగి పునరుద్ధరణ చేసి ప్రయాణికులుకి అందుబాటులోకి తేవాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేస్తున్నారు. డా. బి. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కమిటీ అధ్యక్షులు కారెం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నాయకులు బృందం శనివారం పరిశీలిన చేసింది. ఈ కార్యక్రమం లో జి. దుర్గా ప్రసాద్, సఖిలే సూర్యనారాయణ, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి చీకురుమెల్లి రవి కుమార్ ఉన్నారు.

### టిఫిన్ హెూటల్ లో ఫలహారం తిని

# 18 మందికి అస్వస్థత



**అమలాపురం( మనసులో మాట) అక్టోబరు 18 :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మాచవరం -4 సచివాలయం నందు ఈ నెల 15వ తేదీ పట్టాభి రామయ్య టిఫిన్ సెంటర్ నందు మాచవరం బెల్లం కంపెనీ లో పనిచేస్తున్న పనివారు కోసం అల్పాహారంగా 18 టిఫిన్ పొట్లాలు 2 గారి, 2 ఇడ్లీ పట్టికెళ్ళి ఆరగించగా ఫుడ్ పాయి జన్ కావడంతో అస్వస్థకు గురయ్యారని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం దుర్గారావు దొర శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.అదే విధంగా అదే హెూటల్ నుండి తాపీ పని చేస్తున్న వారు కూడా 8 టిఫిన్ పొట్లాలు పట్టుకుని వెళ్ళారని బెల్లం కంపెనీ లో పనిచే స్తున్న 13 మంది లో అదే రోజు 8 మందికి ఈనెల 15వ తేదీ రాత్రి నుండి కడుపు నొప్పి తో బాధపడుతూ జిగురుగా లూజుగా వీరే చనం అయ్యి వాంతులు అవ్వడం జరిగినదన్నారు. తరువాత 16 వ తేదీన స్థానికంగా ఉన్న ఆర్ఎంపీ వైద్యులకు చూపించుకుని ఇంటి దగ్గరే చికిత్సలు పొందగా విరేచనాలు తగ్గక పోవడం తో ఈనెల 17 వ తేదీన %ాచీవీ% మరియు %వీానా (వీ% ) ఆశా సర్వెలెన్స్ లో విషయం తెలిసి అక్కడ ఉన్న బెల్లం కంపెనీ యజ మాని వారిని ఆటో లో మెడ్ యునైటెడ్ హాస్పిటల్ కి తీసుకుని వెళ్ళి చేర్పించడం జరిగిందన్నారు. తదుపరి రెండు కేసులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రాగా ఒకరు అడ్మిట్ అవ్వగా మరొకరు అవుట్ పేషంట్ ట్యాబ్లెట్స్ తీసుకుని వెళ్ళి పోయారన్నారు. ఆ తరు వాత తాపీ పని వారు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డిఛార్జ్ అయిన వారు కూడా మళ్ళీ మెడ్ యునైటెడ్ హాస్పిటల్ లో అడ్మిట్ అవ్వడం జరిగినదని డిఎం అండ్ హెచ్ ఓ దుర్గారావు దొర పేర్కొన్నారు. ఈ విషయాన్ని సంబంధిత వైద్యులు తమ దృష్టికి తీసుకురాగా, ఫాలో అప్ రిపోర్ట్ ఫోన్ ద్వారా తెలియ జేయడం జరిగిన దన్నారు. ఈనెల 18 వ తేదీ ఉదయం మళ్ళీ మాచవ రం విలేజ్ లో సర్వేల్లన్స్ చేయుంచగా మరి కొందరు అమలాపురం హాస్పిటల్ లో వైద్యం నిమిత్తం చేరారని తెలియగా పంచాయతీ సిబ్బంది ద్వారా శానిటేషన్ కార్యక్రమాలు , ఆరోగ్య సిబ్బంది నుండి డోర్ టూ డోర్ మోటివేషన్ కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం అందరూ కోలుకుంటున్నా రని ప్రమాదం ఏమీ లేదని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం దుర్గారావు దొర తెలిపారు.

# పుట్టగొడుగుల్లా అక్రమ లేఅవుట్లు!

### - ప్రభుత్వం నిబంధనలు సడలించినా పట్టించుకోని రియల్టర్లు
### - చోద్యం చూస్తున్న అధికారులు

**ముమ్మిడివరం (మనసులో మాట) అక్టోబరు 18:** గత వైసీపీ ప్రభుత్వంలో డా. బీ. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో లో ఇష్టారాజ్యంగా అక్రమ లే అవుట్లు వెలిశాయి.. రియల్ఎస్టేట్ పేరుతో కొందరు దందా సాగిస్తున్నారు. అనుమతులు లెక్క చేయకుండా లే అవుట్లు వేసి అక్రమమార్గంలో డబ్బు సంపాదించాలన్న ఆలోచనతో యథేచ్ఛగా అక్రమ లే అవుట్లు వేశారు. ఇలాంటి వెంచర్ల, అక్రమాలపై కూటమి ప్రభుత్వం వచ్చి రాగానే చర్యలకు ఉపక్రమించిన కొందరు అధికారులు రాజకీయ ఒత్తిళ్ల కారణంగా వాటిపైచర్యలు తీసుకోవడంలో వెనుకంజ వేస్తున్నారన్న విమర్శ లున్నాయి.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే భూ ఆక్రమణలు, అక్రమ లే అవుట్లపై చర్యలు ఉంటాయనుకున్నా ఆ స్థాయిలో అధికారులు ఆక్రమణలపై చర్యలు తీసుకోవడంలో వెనుకంజ వేస్తుండడంపై పలు విమర్శ లకు తావిస్తుంది. ప్రభుత్వ ఖజానా కి గండి కొడుతూ కోనసీమ లో అనధికార లే అవుట్ లు పుట్ట గొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. గత, ప్రస్తుత పాలకుల అండదండలతో కొందరు రియల్టర్లు "అడా "నిబంధనలను తుంగలో తొక్కి అడ్డగోలుగా లే అవుట్ లు వేసి ప్లాట్లు విక్రయిస్తున్నారు. అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తుండడం తో పట్టణ, మండల కేంద్రాల సమీప గ్రామాలు లక్ష్యం గా అనధికార వెంచర్లు యధేచ్చగా వెలుస్తున్నాయి. అత్యధిక లేఅవుట్ లు గత ప్రభుత్వ హయాంలో నిబంధనలు పాటించకుండా ఎక్కడ పడితే అక్కడ ఇష్టానుసరంగా వేసినట్లు అధికారులు చెబుతున్నారు. అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ ఆథారిటీ (అడా) పరిధిలో సుమారుగా 300 ఎకరాల్లో అక్రమ లే అవుట్ లు వేసినట్టు వివరాలు వెల్లడిస్తున్నాయి. తాజాగా ప్రభుత్వం ఎల్ ఆర్ యస్ కు గడువు పొడిగించడంతో వీటిని పరిష్కరించేందుకు అవకాశం ఏర్పడింది. విద్య, ఉద్యోగం, వ్యాపార నిమిత్తం పట్టణాల వైపు చూస్తున్న వారి సంఖ్య క్రమ క్రమం గా పెరుగుతోంది. దీని కారణంగా పచ్చటి పంట పొలాలను నాశనం చేసి ఈ లే అవుట్ లను వేస్తున్నారు.పల్లెల నుంచి వలస వచ్చిన కుటుంబాలు అమలాపురం పరిసర ప్రాంతాల్లో స్థిర నివాసం ఏర్పాటు చేసుకునేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. తమకు అందుబాటు ధరలో స్థలం కొనుగోలు చేసి ఇంటిని నిర్మించుకోవాలని చూస్తున్నారు. పట్టణాలతో పోల్చితే సమీప గ్రామాల్లో భూముల ధరలు తక్కువగా ఉండడం తో ఆయా ప్రాంతాల్లో భూములు కొనుగోలు కు ప్రాధాన్యత ఇస్తున్నారు. డిమాండ్ ఉండడం తో పట్టణ, మండల కేంద్రాలకు సమీప గ్రామాల్లో పంట పొలాలను రియల్టర్లు లే అవుట్ లుగా మార్చేస్తున్నారు.



ముమ్మిడివరం -1( అక్రమ లే అవుట్ )



ముమ్మిడివరం -3 (సచివాలయం అధికారి నోటీసు ఇచ్చిన దృశ్యం)



ముమ్మిడివరం -2 (అక్రమ లే అవుట్)

**ప్రభుత్వ ఆదాయానికి గండి:**

అనధికార లే అవుట్ల కారణం గా ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోంది. ప్రభుత్వానికి చెల్లించాల్సిన ఫీజులు, చార్జీలు చెల్లించకుండా తప్పించుకుంటున్నారు. డా. బీ. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా లో మండలాల వారీగా గుర్తించిన అనధికార లే అవుట్ లు పరిశీలిస్తే అమలాపురంలో 62,మామిడికుదురులో 64,ముమ్మిడివరం లో 43,రాజోలు లో 20,ఐ. పోలవరం లో 4,ఉప్పలగుప్తం లో 4,అంబాజీపేట లో 1 ఉన్నాయి. నిబంధనలు మేరకు లే అవుట్ విస్తీర్ణం లో నిర్ణీత శాతంలో కామన్ సైట్ ను పంచాయతీ లేదా పురపాలక సంఘం పేరిట రోడ్లు వేసి డ్రైన్లు, విద్యుత్, తాగునీటి వసతి కల్పించడంతో పాటు ఫీజు చెల్లించి ప్రభుత్వం నుంచి అప్రూవ్ పొందాల్సి ఉంటుంది. కామన్ సైట్ రూపం లో కొంత భూమిని కోల్పోవలసి వస్తుందన్న ఉద్దేశ్యం తో చాలా మంది రియల్టర్లు ఎలాంటి అనుమతులు లేకుండా కనీస సౌకర్యం కల్పించకుండా కేవలం 20 అడుగులు వెడల్పు రోడ్డు తో ప్లాట్లు విడదీసి విక్రయాలు చేస్తున్నారు. ఇటువంటి లే అవుట్ లలో ఇంటి నిర్మాణం చేస్తే భవిష్యత్తు లో కొనుగోలు దారులు ఇబ్బందులు ఎదుర్కోక తప్పదు.

# వీరేశ్వర స్వామి హుండీ ఆదాయం 21 లక్షలు



**ఐ పోలవరం ( మనసులో మాట) అక్టోబర్18.** మురమళ్ళ: నిత్యకళ్యాణం పచ్చతోరణం విరాజిల్లుతున్న మురమళ్ల శ్రీ వీరేశ్వర స్వామి దేవస్థానంలో హుండీల ద్వారా రు 21 లక్షలు పైన ఆదాయం సమకురినట్లు ఆలయ చైర్మన్ శ్రీ దాట్ల రామకృష్ణం రాజు, సహాయ కమీషనర్ మరియు కార్యానిర్వాహణాధికారి వి. సత్యనారాయణ తెలిపారు. శనివారం అంతర్వేది అసిస్టెంట్ కమీషనర్ శ్రీ యం.కే.టి.యన్.వి. ప్రసాద్, తనిఖీ అధికారి రామలింగేశ్వర రావు సమక్షంలో హుండీ లెక్కింపు కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా మాట్లాడుతూ 206 రోజులకు గాను ప్రధాన ఆలయ హుండీ ద్వారా రు 21 లక్ష 5 వేల 651 అలాగే అన్నదాన హుండీ ద్వారా రు 33 వేల 490 వెరసి మొత్తం రు 21 లక్ష 39 వేల 141 ఆదాయం సమకురినట్లు తెలిపారు. బంగారం 17 గ్రా 650 మిల్లి గ్రాములు, 181 గ్రాముల 10 మిల్లి గ్రాములు వెండి వచ్చినట్లు తెలిపారు. హుండీ ఆదాయం సొమ్మును దేవస్థానం ఖాతా కు జమచేస్తున్నట్లు తెలిపారు. తొలుత ఆలయ అర్చకులు బ్రహ్మశ్రీ పేటేటి శ్యామల కుమార్ హుండీలకు హారతి ఇచ్చి ప్రారంభించారు. కార్యక్రమంలో ధర్మకర్తమండలి సభ్యులు ఆలయ సిబ్బంది, బ్యాంక్ సిబ్బంది, రెవెన్యూ, పోలీస్, సత్య సాయి సేవ కార్యకర్తలు, భక్తులు హుండీ లెక్కింపు సేవలో పాల్గొన్నారు.


# తగ్గిన జీఎస్టీపై రవాణాశాఖ ఆధ్వర్యంలో ర్యాలీ




**జగ్గంపేట (మనసులోమాట) అక్టోబర్ 18..** కేంద్ర ప్రభుత్వం తగ్గించిన జీఎస్టీపై రవాణా శాఖ ఆధ్వర్యంలో శనివారం జగ్గంపేటలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కాకినాడ రవాణాశాఖ ఇన్ స్పెక్టర్ కాశీవిశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో జగ్గంపేటలోని అన్ని ద్విచక్ర వాహనాల షోరూం యాజమాన్యం, సిబ్బందితో కలిసి తగ్గిన జీఎస్టీపై ప్రజలకు అవగాహన కల్పించారు. జగ్గంపేట శ్రీ వినాయక మోటార్స్ హీరో షోరూం నుండి మెయిన్ రోడ్డు వరకు ఈ ర్యాలీ జరిగింది. ద్విచక్ర వాహనాలపై గతంలో ఎంతమేర జీఎస్టీ ఉండేది, ప్రస్తుతం ఎంత జీఎస్టీ తగ్గిందనే దానిపై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో హీరో షోరూం వెలమర్తి సూర్యచంద్రరమేష్, నక్కిన దొరబాబు, హెూండా షోరూం రొంగల వెంకటరమణ, సుజుకి పి.శ్రీనివాస్, టీవీఎస్ శ్రీధర్, బజాజ్ రామకృష్ణ, లంక వసంత్, గెద్ద దుర్గాప్రసాద్, స్వామి, రాము, వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే నెహ్రూ పుట్టినరోజు

### వెండి కిరీటం, స్వామి గోల్డ్ ప్లేట్ తో సత్కరించిన తుమ్మలపల్లి రమేష్



**జగ్గంపేట, (మనసులోమాట) అక్టోబర్ 18** జగ్గంపేట పరిణయ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన జగ్గంపేట నియోజకవర్గం కూటమి ఎమ్మెల్యే మరియు టీటీడీ పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ జన్మదిన వేడుకలకు జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ హాజరయ్యి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూకు వెండి కిరీటం పెట్టి, శాలువా తో సత్కరించి, పూలమాలలు వేసి, ఘనంగా సత్కరించారు.నెహ్రూ పాలకమండలి సభ్యులు అయినందుకు 24 క్యారెట్ బంగారు వెంకటేశ్వర స్వామి, పద్మావతి అమ్మవార్ల గోల్డ్ ప్లేట్లు బహుకరించారు. ఈ సందర్భంగా నెహ్రూ మంచి ఆరోగ్యంతో అష్టైశ్వర్యాలతో ఉండాలని రమేష్ అన్నారు. ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ ఎంపీటీసీ లు, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



### వాడపల్లి వెంకన్న ఆలయ అభివృద్ధికి

# తనవంతు కృషి

### కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

**ఆత్రేయపురం (మనసులో మాట) అక్టోబర్ 18 :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే బండారు తెలిపారు. వాడపల్లి ఆలయ బ్రహ్మోత్సవాల్లో తొమ్మిదో రోజు చక్రస్నానం, నీరాజనం మంత్ర పుష్పం తీర్థ ప్రసాద వితరణ ఏకాంత సేవ వంటి కార్యక్రమాల లొ పాల్గొన్నారు. తొలుతుగా ఆలయ చైర్మన్ ముదునూరు వెంకటరాజు, ఆలయ అసిస్టెంట్ కమిషనర్, ఇఓ నల్లం సూర్య చక్రధర్ రావు అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు బండారు కుటుంబ సభ్యులు,సంజయ్ దంపతులు,కొత్తపేట డిఎస్పి ఎస్ మురళీమోహన్ ఆత్రేయపురం సొసైటీ అధ్యక్షులు ముదునూరు రామభద్ర రాజు, లొల్ల సర్పంచ్ కాయల జగన్నాథం, ఆత్రేయపురం మాజీ ఎంపీపీ కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ విద్యార్థికీ చదవడం, రాయడం రావాలి

### - డీఐ బీ దిలీప్ కుమార్



**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 18:** ఎఫ్ఎల్ఎన్ (ఫండమెంటల్ లిటరసీ అండ్ న్యూమరసీ )కు అనుగుణంగా ప్రతీ విద్యార్థి ఆయా తరగతి స్థాయి సామర్థ్యాలు సాధించేలా చూడాలని అర్బన్ రేంజ్ డీఐ బీ దిలీప్ కుమార్ ఉపాధ్యాయులను కోరారు. స్థానిక డీఎం హెచ్ స్కూల్ క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాలు జరుగుతున్న తీరును డీఐ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా క్లస్టర్ స్కూల్స్ లో చేరిన డీఎస్సీ (2025) నూతన ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ప్రతీ ఒక్క విద్యార్థికీ చదవడం, రాయడం రావాలి అన్నారు. తమ తరగతిలో విద్యార్థులందరికీ మూడు నెలల్లో నూరు శాతం చదవడం, రాయడం వచ్చేలా కృషి చేస్తామని ఉపాధ్యాయులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం లో క్లస్టర్ సమావేశాల పరిశీలకులు, డైట్ లెక్చరర్ శ్రీకాకుళపు రవికుమార్, డీఎంహెచ్ క్లస్టర్ చైర్మన్ శీలం రవికుమార్, క్లస్టర్ సెక్రటరీ పరస జగన్నాధరావు, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు మొల్లేటి సూర్య నారాయణ, సీఆర్ఎంటీ జయంతి శాస్త్రి, 68 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర తో

# పర్యావరణ పరిరక్షణ

**కాజులూరు (మనసులో మాట) అక్టోబర్ 18 :** స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్రతో పర్యావరణ పరిరక్షణ కలుగుతుందని ఎంపీడీవో జె .రాంబాబు, డిప్యూటీ ఎంపీడీవో ఎం చక్రపాణి అన్నారు. శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన కాజులూరు, మండల గ్రామాలలో పర్యావరణం పై ర్యాలీలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాంబాబు , డిప్యూటీ ఎంపీడీవో చక్రపాణిరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సంపదలకే కాకుండా సంస్కృతి, సంప్రదాయాలకు పుట్టినిల్లని. స్వర్ణ ఆంధ్ర అనే పదం ఒక అభిలాష, అభివృద్ధికి అర్థం అని అదే విధంగా స్వచ్ఛ ఆంధ్ర అనేది ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి తొలి మెట్టనీ ఈ రెండు లక్ష్యాలు పరస్పరంగా కలిసే అద్భుతమైన లక్షణాలు అభివృద్ధి సాధించాలంటే పరిశుభ్రత మొదటి అంకం అవుతుందనీ తెలిపారు.స్వర్ణ ఆంధ్ర అంటే స్వర్ణ యుగంలా వెలిగే రాష్ట్రం అని మంచి సౌకర్యాలు, విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉండే, వ్యవసాయ, పరిశ్రమల పరంగా అభివృద్ధి చెందిన, సాంకేతికతతో ముందుకు సాగే రాష్ట్రం. ఇది ప్రజల సహకారంతోనే సాధ్యం అవుతుందనీ అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర అనే లక్ష్యం, ప్రధానమంత్రి స్వచ్ఛ భారత్ అభియానం స్ఫూర్తిగా రాష్ట్రానికి ఒక పరిశుభ్రతపైనే ఆధారిత అభివృద్ధి దిశను సూచిస్తుంది. మలిన నివారణ, మురుగునీటి పారుదల వ్యవస్థలు, కట్టుదిట్టమైన మురికి నిర్వహణ, ప్లాస్టిక్ నిషేధం వంటి అంశాలు ఇందులో ముఖ్యమైనవి. స్వచ్ఛత ఒక అలవాటు అయితేనే అది శాశ్వతంగా మారుతుంది. పిల్లల దగ్గర నుంచి పెద్దల వరకు ప్రతి ఒక్కరు పరిశుభ్రత పాటించినపుడే "స్వచ్ఛ ఆంధ్ర" సాధ్యమవుతుంది.

# వీరేశ్వర స్వామి వారి ఆలయానికి వాటర్ కూలర్ బహుకరణ



**ఐ పోలవరం, (మనసులో మాట) అక్టోబర్ 18.** మురమళ్ల. నిత్య కల్యాణం పచ్చతోరణం గా విరాజిల్లుతున్న మురమళ్ల శ్రీ వీరేశ్వర స్వామి వారి ఆలయానికి కాకినాడ కు చెందిన భక్తురాలు 80 లీటర్ల వాటర్ కూలర్ శనివారం బహుకరించారు. వేములపల్లి మోహనరావు, శకుంతల వారి జ్ఞాపకార్థం స్వర్ణ , భైరపునేని మనోజ్ఞ లు ఈ కూలర్ ని ఆలయానికి అందించారు. ఆలయ చైర్మన్ శ్రీ దాట్ల రామకృష్ణం రాజు, అసిస్టెంట్ కమీషనర్ వి. సత్యనారాయణ చేతులు మీదుగా దీనిని ప్రారంభించారు. నిత్యం శ్రీ స్వామి వారి ఆలయానికి కొన్ని వందల మంది భక్తులు విచ్చేస్తూ ఉంటారు. భక్తుల సౌకర్యార్థం వాటర్ కూలర్ ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని దాతను కొనియాడారు. అనంతరం దాతను దుశ్శాలవతో సత్కరించి స్వామి వారి చిత్ర పటం, ప్రసాదం అందించారు. కార్యక్రమంలో ధర్మకర్త మండలి సభ్యులు ఆలయ అర్చకులు, పురోహితులు, సిబ్బంది పాల్గొన్నారు.



## దివ్యాంగుల కేంద్రంలో దీపావళి సంబరాలు



**తాళ్లరేవు(మనసులో మాట) అక్టోబరు 18:** కోరంగి పంచాయతీ సీతారామపురం గ్రామంలోని రిలయన్స్ ధీరూబాయి అంబానీ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్, ఉమా మనో వికాస కేంద్రం (ప్రత్యేక అవసరాలుగల పిల్లల పాఠశాల)లో శనివారం దీపావళి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీపూజను నిర్వహించి దీపావళి ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. అనంతరం దివ్యాంగులచే కాకరపువ్వొత్తులు, మతాబాలు, చిచ్చుబుడ్లు కాల్పించారు. దివ్యాంగ విద్యార్థుల్లో మానసికోల్లాసం కలిగించడంతోపాటు సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేసే ఉద్దేశంతో ఈ సంబరాలను నిర్వహించినట్లు సెంటర్ ఇంఛార్జ్ ఎంజె గోపాలరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టీఫెన్, శ్రీకాంత్, ఉదయకుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఏడుకొండలు కుటుంబానికి ఎంపీ గంటి పరామర్శ



**తాళ్లరేవు(మనసులో మాట) అక్టోబరు18 :** దళిత ఉద్యమ నాయకుడు, విశ్వజన కళామండలి రాష్ట్ర అధ్యక్షుడు వడ్డి ఏడుకొండలు కుటుంబాన్ని అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ పరామర్శించారు. శనివారం ఆయన సుంకరపాలెం పంచాయతీ బాబానగర్లోని ఏడుకొండలు స్వగృహానికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఏడుకొండలు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఏడుకొండలుతో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో చెల్లి అశోక్, కాశి లక్ష్మణస్వామి, వేగేశ్న భాస్కరరాజు, జక్కల ప్రసాద్బాబు తదితరులు ఉన్నారు.

## పర్యావరణ హితంగా దీపావళి జరుపుకుందాం

### జాతీయ పర్యావరణ మిత్ర గంగాధర్



**గండేపల్లి (మనసులో మాట) 18 అక్టోబర్.** గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ: కాలుష్య రహిత దీపావళి పర్యావరణానికి శ్రేయోదాయకం అని ప్రెస్ రిలేషన్ ఆఫీసర్ జాతీయ పర్యావరణ మిత్ర అవార్డు గ్రహీత తోటకూర గంగాధర్ పిలుపునిచ్చారు. విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ కొరకు వారివారి పరిసర ప్రాంత ప్రజలకు ఎకో దీపావళి.గ్రీన్ దీపావళి పట్ల అవగాహన కలిగించాలని పిలుపునిచ్చారు. దీపావళి పండుగ ఇది కొందరి పండుగ కాదు ప్రపంచవ్యాప్తంగా ఎందరో ఆనందోత్సాహాలతో జరుపుకొనే పండుగ ఆనంద దీపావళి .. మరి ఈ ఆనంద దీపావళి సర్వ మానవాళికి శ్రేయోదాయకం గా నిలవాలంటే ప్రకృతి ప్రేమికులు తమ వంతు బాధ్యతగా వాతావరణ కాలుష్యం కాకుండా మంచి ఆలోచనతో ముందుకు సాగాలని .. కాలుష్య రహిత శబ్ద రహిత దివ్యమైన నవ్య కాంతుల దీపావళి జరుపుకోవాలని,ప్రతి ఒక్కరూ ఎకో దీపావళి గ్రీన్ దీపావళితో ప్రకృతిని పరిరక్షిద్దాం..అని పిలుపునిచ్చారు. దీపావళి అనగా దీపాల వరుస ఎంతో సాంప్రదాయ బద్దంగా భక్తి శ్రద్ధలతో జరుపుకునే ఈ పండుగ ప్రజలంతా ఆర్భాటాలకు తావీయకుండా పర్యావరణ హితంగా వృధా ఖర్చులు తగ్గిస్తూ విషపూరిత రసాయనాలు వినియోగించి తయారు చేసే టపాసులు వాడరాదని, వాయు కాలుష్యం,శబ్దకాలుష్యం చేస్తూ వాతావరణానికి ఎటువంటి ముప్పు వాటిల్లకుండా ఉండే విధంగా ఆనందభరిత ఉత్సాహభరిత తేజోవంతమైన దీపావళిని జరుపుకుందాం.. మరొక్క మాట పండుగకు కావలసిన వస్తువులను పెద్ద పెద్ద కార్పొరేట్ సంస్థలు నడిపే మాల్ లో కాకుండా కులవృత్తి దైవంగా భావించి వాటి ఆధారంగా జీవనోపాధి సాగించే చిన్న వర్తకుల వద్దనే కొనండి వారి ఇంత దీపావళి వెలుగులు నింపే లా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.అందరికీ దీపావళి శుభాకాంక్షలు..అని తోటకూర గంగాధర్ అన్నారు.

## వైభవంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

# పుట్టినరోజు వేడుకలు

### కార్యక్రమానికి హాజరైన ఎంపీ,పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, చైర్మన్లు





**గండేపల్లి (మనసులో మాట) 18 అక్టోబర్..** గండేపల్లి మండలం జెడ్ రాగంపేట పరిణయ ఫంక్షన్ హాల్ లో జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండల సభ్యులు జ్యోతుల నెహ్రూ పుట్టినరోజు వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు కాకినాడ ఎంపీ తంగేళ్ల ఉదయ శ్రీనివాస్, ప్రత్తిపాడు, తుని, కాకినాడ, కాకినాడ రూరల్, మండపేట, అమలాపురం ఎమ్మెల్యేలు వరుపుల సత్య ప్రభ, యనమల దివ్య, వనమాడి కొండబాబు, వేగుళ్ళ జోగేశ్వరరావు, పంతం నానాజీ, అయితా బత్తుల ఆనందరావు, ఎమ్మెల్సీలు పేరాబత్తుల రాజశేఖర్, అనంతబాబు, డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు, రూడా చైర్మన్



బొడ్డు వెంకటరమణ చౌదరి, మాజీ శాసనసభ్యులు వరుపుల సుబ్బారావు, మెట్ల రమణబాబు, గుణ్ణం చంద్రమౌళి, గన్ని కృష్ణ, తుమ్మలపల్లి రమేష్, తదితరులు హాజరై ఎమ్మెల్యే నెహ్రూ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజవర్గం నుంచి దాదాపు 15 వేల మంది నాయకులు కార్యకర్తలు అభిమానులు హాజరై తమ అభిమాన నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జ్యోతుల అనీష్ నెహ్రూ, ఎస్వీఎస్ అప్పలరాజు, కోర్పు లచ్చయ్య దొర, అడపా భరత్, జీను మణిబాబు, రాష్ట్ర డైరెక్టర్లు పోతుల మోహనరావు, కొత్త కొండబాబు, వీరం రెడ్డి కాశి బాబు, పిల్లా అర్జున సారథి, పుష్కర, ఏలేరు, సూరంపాలెం ప్రాజెక్ట్ చైర్మన్లు అడబాల భాస్కరరావు, బస్వా చిన్నబాబు, ఉంగరాల రాము, ఉండవిల్లి వీర్రాజు, పాండ్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి, భూపాలపట్నం ప్రసాద్, సొసైటీ చైర్మన్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, జిల్లా నియోజకవర్గ మండలాల అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## జగ్గంపేట టిడిపి శ్రేణుల ఆధ్వర్యంలో జ్యోతుల నెహ్రూ పుట్టినరోజు వేడుకలు



**జగ్గంపేట (మనసులోమాట) అక్టోబరు 18** జగ్గంపేట శాసనసభ్యులు, టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ పుట్టినరోజు వేడుకలు అంగరంగ వైభవంగా జెడ్ రాగంపేట పరిణయ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఈ వేడుకలకు జగ్గంపేట మండలం నుండి వేలాదిగా కూటమి నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు. జగ్గంపేట టౌన్ టిడిపి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూతో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, పాండ్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి, కొత్త కొండబాబు, రాయి సాయి, వేములకొండ జోగారావు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, పీల మహేష్, నండ్ల చిరంజీవి, వెలిశెట్టి బుజ్జి, బాలాజీ రెడ్డి, కోడూరి రమేష్, ముక్క పాలు బాబు, నలమాటి ఆనంద్, వైభోగుల కొండబాబు యాదవ్, వైభోగుల శ్రీనివాస్ యాదవ్, జగ్గంపేట లోని వివిధ సంఘాల నాయకులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ

# బాణసంచా విరమణ

### అలరించిన దివాలి సంబరాలు - ఆకట్టుకున్న శ్రీకృష్ణ, సత్యభామ, నరకాసుర వేషధారణలు



**ఎటపాక (మనసులో మాట) అక్టోబరు 18:** దీపావళి పండుగ సందర్భంగా ఉపయోగించే బాణసంచా వల్ల పర్యావరణానికి హాని కలుగుతుందని, టపాసులు కాల్చకుండా జాగ్రతలు తీసుకోవాలని, మట్టి ప్రమిదలు ఉపయోగిస్తూ పరిసరాలను కాపాడుకుందామని శ్రీ ఆదిత్య స్కూల్ డైరెక్టర్ కడియాల వెంకట్ ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మీ అన్నారు. ఎటపాక మండలం తోటపల్లి శ్రీ ఆదిత్య స్కూల్ లో ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మీ ఆధ్వర్యంలో శనివారం ముందస్తు దీపావళి వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సెల్ఫ్ పాయింట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థులు తరగతుల వారిగా ఫోటోలు దిగేందుకు ఆసక్తి చూపారు. స్టిల్స్ పెట్టి సెల్ఫీ దిగుతూ సందడి చేశారు. ఈ సంబరాలకు దీవాలి ప్రాముఖ్యతను సాక్షాత్కరించేందుకు సత్యభామ, శ్రీకృష్ణ, నరకాసుర వేషధారణల్లో విద్యార్థులు అందరిని ఆకట్టుకున్నారు. ఏవిధంగా నరకాసురునన్ని వధించారూ అనే విషయాన్ని కళ్ళకు కట్టేలా హావ భావాలతో చూపించారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

### డిప్యూటీ ఎంపీడీవో చక్రపాణి



**కాజులూరు(మనసులో మాట) అక్టోబర్ 18:** ప్రజా సమస్యలను గుర్తించి సకాలంలో పరిష్కారానికి కృషి చేయనున్నట్లు డిప్యూటీ ఎంపీడీవో ఎం చక్రపాణిరావు తెలిపారు. శనివారం మనసులో మాట ప్రతినిధితో మాట్లాడుతూ ప్రజలకు అత్యంత సమీపంగా ఉండే పాలనా వ్యవస్థ గ్రామ పంచాయతీ అని అలాంటి వ్యవస్థలో పంచాయతీ కార్యదర్శిగా ప్రజల అవసరాలను నేరుగా అర్థం చేసుకున్న వ్యక్తిగా నేడు అదే మండలంలో ఉన్నత పదవిలో బాధ్యతలు చేపట్టడం ఆనందంగా ఉందన్నారు. కాజులూరు మండల కేంద్ర పంచాయతీలో 2014 నుండి 19 వరకు ఐదు సంవత్సరాలు కార్యదర్శిగా సేవలందించిన చక్రపాణి అనంతర%శీ% సామర్లకోట ఎంపీడీవో శిక్షణ కేంద్రంలోని పనిచేసే పదోన్నతి పై డిప్యూటీ ఎంపీడీవో బాధితులు స్వీకరించారు. గత అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజా సమస్యల తక్షణ పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. గతంలో పనిచేసిన అనుభవంతో గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిపాలన అనుభవంతో పలు అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ప్రజల అభ్యర్థనలపై స్పందనతో పాటు, ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడంలో నైపుణ్యం, ప్రజల మద్దతు పొంది మండల గ్రామాల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. తాగునీటి సమస్యల పరిష్కారం, గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింది పనుల్లో పారదర్శకతతో చేసేందుకు కృషి చేస్తానన్నారు. మండల స్థాయిలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలపై మరింత ప్రభావవంతమైన పర్యవేక్షణ కొనసాగనుందనీ పంచాయతీల పరిపాలన, అభివృద్ధి పథకాల అమలు, స్వచ్ఛ భారత్, హరిత ఆంధ్రప్రదేశ్ వంటి కార్యక్రమాల్లో ప్రజల్ని భాగస్వామ్యం చేసేందుకు కృషి చేస్తానన్నారు. మండలంలోని 26 గ్రామాలపై అవగాహన ఉందని ఆ అనుభవంతో సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది సహకారంతో మరింత అభివృద్ధి చేసి సమస్యలు లేని మండలంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.



## యువత పర్యావరణ పరిరక్షణకు

# కృషి చేయాలి..

### కాకినాడ జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ మనీషా



**తాళ్ళరేవు (మనసులో మాట) అక్టోబరు 18:** యువత పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని కాకినాడ జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ మనీషా కోరారు. శనివారం మండల పరిధిలోని పటవల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతీనెలా మూడవ శనివారం నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా ఎయిర్ పొల్యూషన్ వలన కలిగే నష్టాలు గురించి విద్యార్థినీ విద్యార్థులు కి కలెక్టర్ మనీషా అవగాహన కల్పించారు. ఈసందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ధూళిపూడి వెంకటరమణ (బాబి) మాట్లాడుతూ ప్రతీ విద్యార్థీ ప్లాస్టిక్ ప్లేట్స్, గ్లాసులు వాడకం మానేలా ప్రతిజ్ఞ చెయ్యాలని, అదేవిదంగా పుట్టినరోజు కి మొక్కలు నాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో సి ఇ ఒ రాంగోపాల్, డిఇఒ రమేష్, డివైఇఒ సత్యనారాయణ, యంపిడిఒ లక్ష్మణరావు, విద్యశాఖ అధికారులు మంగాయమ్మ, ఉమ, రాష్ట్ర శెట్టిబలిజ కోర్పరేషన్ డైరెక్టర్ టేకుమూడి లక్ష్మణరావు, ఎం జి సూర్యనారాయణ, ఉంగరాల బూరిబాబు, కూటమి నాయకులు, వివిధ శాఖ ల సిబ్బంది పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు పై అవగాహన సదస్సు



**గండేపల్లి (మనసులో మాట) 18 అక్టోబర్..** గండేపల్లి మండలం రెవెన్యూ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు సిబ్బందికి , గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులకు, కస్టోడియన్ అధికారులకు, రైస్ మిల్లర్లకు, సొసైటీ సీఈవో లకుపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ రైతుకూడా తన పంటను కనీస మద్దతు ధర కన్నా తక్కువకు అమ్ముకోవాల్సిన అవసరం లేదని సదరు విషయం రైతులందరికీ అవగాహన కల్పించాలని , అలాగే రైతు సేవా కేంద్రాలలో ధాన్యం కొనుగోలు సిబ్బంది రైతుకు తమ ధాన్యం అమ్ముకొనేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకొని కొనుగోలుకు సంసిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట సహాయ వ్యవసాయ సంచాలకులు జి . శ్రీనివాస్ గారు , మండల రెవెన్యూ అధికారి ఆర్. శ్రీనివాస రావు గారు , సివిల్ సప్లై ఏజిఎం కే.భాను ప్రియా గారు,మండల వ్యవసాయ అధికారిని జే.లక్ష్మి గారు పాల్గొనడం జరిగింది.

## జగన్నాధరావు మృతికి పలువురు సంతాపం



**తాళ్లరేవు(మనసులో మాట) అక్టోబరు 18:** ముమ్మిడివరం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, వైస్సార్సీపీ కో ఆర్డినేటర్ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ చిన్నాన్న పొన్నాడ జగన్నా ధరావు మృతికి పలువురు సంతాపం తెలియజేసారు. ఈ సందర్భంగా జగన్నాధరావు చిత్రపటానికి పార్టీ తాళ్లరేవు మండల అధ్యక్షుడు కాదా గోవిందకుమార్, పార్టీ యువజన విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి వుంగరాల సంతోష్, పి.మల్లవరం సర్పంచ్ పంపన రామకృష్ణ. వేగేశ్న రమేష్ రాజు, కావూరి వెంకటేశ్వరావు, బల్ల యేసు, మట్టపర్తి పిల్లారాయుడు, శీలం గోవిందు, కామాడి భైరవమూర్తి. నీలపాల శ్రీను, బల్ల దుర్గాప్రసాద్ తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## గండేపల్లిలో సిఐటియు మండల మహాసభ




**గండేపల్లి (మనసులో మాట) 18 అక్టోబర్..** మండల కేంద్రమైన గండేపల్లి లో సిఐటి ఆఫీస్ వద్ద వై శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన సిఐటి యు మహాసభ నిర్వహించారు. ఈ మహాసభకు జిల్లా నుండి సిఐటి ఉపాధ్యక్షురాలు ఈ ,చంద్రావతి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మండలంలోని ఆశ వర్కర్స్ అంగన్వాడి బిల్డింగ్. అలాగే వి.వో .ఏ . రంగాల నుండి కార్మికులు హాజరయ్యారు. ఈ మహాసభలో ఈ మూడు సంవత్సరాల కాలంలో జరిగిన పోరాటాల అనుభవాలు. సిఐటియు కార్యదర్శి నొక్కు లలిత ప్రవేశపెట్టారు. మహాసభ కార్మికులకు కనీస వేతనాలు 26,000 ఇవ్వాలని భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు అమలు చేయాలని స్కీం వర్కర్స్ ని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని పెంచిన పనిగంటలు తగ్గించాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తీర్మానంలో ప్రవేశ పెట్టడం జరిగింది. సభ ఆమోదించడం జరిగింది సిఐటియు చంద్రావతి మాట్లాడుతూ కార్మికులంతా ఏకమై ఐక్యత తో పోరాడి సమస్యలు పరిష్కరించడం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మండల కన్వీనర్ గా నొక్కు లలిత. కో కన్వీనర్ గా వై. శ్రీనివాసరెడ్డి కమిటీ సభ్యులుగా. కె శాంతి. సిహెచ్ దేవి. విష్ణు లక్ష్మి జ్యోతి జి శ్రీహరి. ఎన్ సత్యనారాయణ. లక్ష్మణ్. రాజేశ్వరి . అమ్మాని, కృష్ణవేణి. శ్రీనివాస్. వెంకటేశ్వరరావు . కమిటీ సభ్యులను ఎన్నికవ్వడం జరిగింది.




## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛఆంధ్ర
# అవగాహన ర్యాలీ



**ఎటపాక (మనసులో మాట ) అక్టోబరు 18:** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు డివిజన్ కేంద్రం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛఆంధ్ర కార్యక్రమాన్ని ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశుభ్రత పర్యావరణ పరిరక్షణ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు . ఈ అవగాహన ర్యాలీలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. కె రత్న మాణిక్యం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశు భ్రత పాటించాలన్నారు. వాతావరణ కాలుష్యాన్ని తగ్గించడానికి మొక్కలు నాటడంతోపాటు కార్బన్ మోనాక్సైడ్ ను విడుదల చేసే మోటార్ వాహనాలను సాధ్యమైనంతవరకు నియంత్రించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జి సాయికుమార్ జి వెంకటరావు బి శ్రీనివాసరావు పి మోనిక కె లక్ష్మి ప్రసన్నకుమారి అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వచ్ఛమైన గాలిని భావితరాలకు అందించాలి
### -కార్యాలయానికి నడిచి వచ్చిన వీసీ ప్రసన్నశ్రీ



**రాజానగరం (మనసులో మాట), అక్టోబరు 18:** స్వచ్ఛమైన గాలిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని, వాయు కాలుష్యాన్ని తగ్గించి స్వచ్ఛమైన గాలి కోసం అందరూ కృషి చేయాలని వీసి ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ అన్నారు. మూడవ శనివారం "స్వచ్ఛ ఆంధ్ర %-% స్వర్ణ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా "క్లీన్ ఎయిర్" థీమ్‌తో యూనివర్సిటీ ఎన్ఎస్-ఎస్ విభాగం ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. దీనిలో భాగంగా వీసీ ఆచార్య ఎస్ ప్రసన్న శ్రీ క్యాంపస్ లోని వీసీ బంగ్లా నుండి కేంద్ర పరిపాలన భవనానికి కాలినడకన హాజరయ్యారు. వాహనాల వినియోగం తగ్గించడం ద్వారా వాయు కాలుష్యం తగ్గుతుందని, స్వచ్ఛమైన గాలి అందుతుందని అన్నారు. ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం రాజమహేంద్రవరం ప్రాంగణంలోని అధికారులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు ఒక భవనం నుండి మరో భవనానికి వెళ్లడానికి వాహనాలపై కాకుండా కాలినడకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పర్యావరణ హిత జీవనశైలిని అలవర్చుకోవడం ద్వారా స్వచ్ఛమైన గాలిని, ఆరోగ్యకరమైన జీవనాన్ని పొందవచ్చన్నారు. ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయంలో ప్రతి నెలా మూడవ శనివారం ప్రత్యేక థీమ్‌తో 'స్వచ్ఛ ఆంధ్ర%-%స్వర్ణ ఆంధ్ర' కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. హరిత విస్తీర్ణం పెంపుతో పాటు ప్రజా రవాణా, సౌర విద్యుత్తు వినియోగం ప్రోత్సాహం వంటి చర్యల ద్వారా కాలుష్యాన్ని తగ్గించవచ్చనని, దానికి సంబంధించిన అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఎన్ఎస్ఎస్ విభాగాల పై ఉందన్నారు. అనంతరం యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులచే అవగాహనా ర్యాలీని నిర్వహించారు. అలాగే యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ ఎడ్యుకేషన్ కళాశాలల వారు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు చేపట్టారు.

# వెలుగులు తెచ్చిన దీపావళి...

- టపాసుల వ్యాపారంలో చీకటి వెలుగులు
- బాణసంచా కాల్చేటప్పుడు కాటన్ దుస్తులు ధరించండి.
- పెట్రోల్ బంకులు ఉన్న చోట కాల్చరాదు.
- పిల్లలు బాణసంచా కాల్చేటప్పుడు పెద్దలు దగ్గర ఉండాలి.
- కాల్చి గాల్లోకి ఎగరవేయడం లాంటి చేష్టలు ప్రమాదకరం.
- కొవ్వొత్తి లేదా అగర్బత్తి ఉపయోగించాలి.
- బాణసంచాను గ్యాస్ స్టౌ, పొయ్యిల చెంత ఉంచొద్దు.




కాకినాడ (మనసులో మాట) అక్టోబర్ 18: అమావాస్య చీకట్లను తరిమికొట్టి జీవితంలో వెలుగు జిలుగులు నింపే సంతోషాల సంబరం వచ్చేస్తోంది. ఇంటిల్లిపాది ఎంతో సందడిగా ఆనందంతో చేసుకొనే దీపావళి పండుగకు వేళైంది. దీపావళిని పురస్కరించుకుని కాకినాడ జిల్లాల్లో బాణసంచా సామగ్రి విక్రయానికి వ్యాపారులు దుకాణాల ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో అధికారులకు దరఖాస్తులు అందాయి. శనివారం. నుంచి దుకాణాలు ప్రారంభం అయ్యాయి. జిల్లాల పరిధిలో ఏటా వెయ్యి మంది.వ్యాపారం సాగిస్తారు.ఒక్క రోజు వ్యాపారానికి అధిక ఖర్చుల నుంచి బయటపడేందుకు ఆనధికారిక నిల్వలు చేసుకుని సోమవారం వ్యాపారానికి సన్నద్ధమవుతున్నారు. పోలీసులు, అగ్నిమాపక శాఖ అధికారులు సరిగా దృష్టి పెట్టకపోవడం వల్ల ఏటా ఈ ఆక్రమ వ్యాపారాలు జోరుగా సాగుతున్నాయి.హెూల్ సేల్ వ్యాపారులకు నిత్యం విక్రయాలు ఉంటాయి. వివాహాలు, పుట్టిన రోజు, ఇతర శుభ కార్యక్రమాలతో పాటు, రాజకీయపరమైన కార్యకలాపాలకు, ఎవరైనా చనిపోయినా బాణసంచా కాల్చే సంస్కృతి ఉన్న నేపథ్యంలో ఈ వ్యాపారం నిత్యం జరుగుతుంటుంది. కొంత మంది నిత్యం ఇదే వ్యాపారం చేస్తూ శాశ్వత లైసెన్సులు పొంది ఉన్నారు. వీరే దీపావళి సమయంలో ఎక్కువ దుకాణాలు ఏర్పాటు చేస్తుంటారు. వీరి తోపాటు కేవలం దీపావళి పండగకు ముందు కొద్ది రోజులు విక్రయాలకు తాత్కాలిక అనుమతి తీసుకుని విక్రయాలు చేసే వారు కొంత మంది ఉన్నారు. అలా కాకుండా ఎటువంటి అనుమతీ లేకుండా ఒకటి, రెండు రోజులు వ్యాపారం చేసే వారున్నారు.. అయితే కొన్ని కీలక శాఖల అధికారులకు తృణమో. పణమో ముట్టజెప్పి వ్యాపారాలు చేసుకునే వారు మరికొంత మంది ఉంటున్నారు. అయితే నివాస ప్రాంతాల మధ్య బాణసంచా నిల్వ చేసి పండగ ముందు రోజు విక్రయాలకు బయటకు తీయడం కొంత మంది పరిపాటిగా మారింది. ఏదైనా ప్రమాదం జరిగితేనే ఫలానా చోట నిల్వ ఉన్నట్టు బయటపడుతుంది. లేదంటే యథాతథంగా తమ దుకాణాలు, వ్యాపార సంస్థలు, గిడ్డంగుల్లో నిల్వ చేస్తున్నారు. కొంత మంది వ్యాపారులు ఇతర రాష్ట్రాల నుంచి బాణసంచా సామగ్రిని చౌకగా తెచ్చి ఎంఆర్పి పై 50 నుంచి 70 శాతం వరకు డిస్కొంట్లు ఇస్తున్నట్టు బోర్డులు పెట్టి విక్రయాలు జరపడం కొంత కాలంగా పరిపాటైంది. ప్రధానంగా తమిళనాడులోని శివకాశీ నుంచి ఎక్కువ మంది బాణసంచా ఎక్కువగా జిల్లాకు తీసుకువస్తున్నారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని పట్టణాల్లో పెద్ద ఎత్తున దుకాణాలు ఏర్పాటు చేయనున్నారు. అయితే అనధికారిక విక్రయాలను నిరోధించేందుకు ఎంపిక చేసిన మైదానాల్లోనే విక్రయించాలని అధికారులు నిర్దేశిస్తున్నారు. అయినా కొంత మంది అనధికారికంగా హెూల్ సేల్, రిటైల్గా వ్యాపారం చేస్తున్నారు. ధనిక వర్గాలకు పెద్ద ఎత్తున గిఫ్ట బాక్సుల పేరుతో 50 రకాల వస్తువులను రాయితీపై విక్రయిస్తుంటారు. అర్డర్లపై వీటిని సరఫరా చేస్తున్నారు. పేద, మధ్య తరగతి వర్గాలే దుకాణాలకు వెళ్లి కొనుగోలు చేస్తుంటారు. అయితే అధిక ధరలను బాణసంచా పెట్టెలపై ముద్రించి డిస్కొంట్లు ఇస్తున్నట్టు ప్రజలు తయారీ దారులు, వ్యాపారులు ఇట్టే బురిడీ కొట్టిస్తున్నారు. దీర్ఘకాలిక ఊపిరితిత్తుల వ్యాధులు ఉన్నవారికి (క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్)బాణా సంచా కాల్చడం వలన వెలువడే పొగ, కాలుష్యం తీవ్రమైన ఆరోగ్య ప్రమాదాలను కలిగిస్తాయి. బాణసంచా కాల్చడం వలన వచ్చే కణికలు, విష వాయువుల వలన శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులను మరింత తీవ్రతరం చేస్తుంది. దగ్గును ప్రేరేపిస్తుంది. తగిన జాగ్రత్తలు తీసుకోక పోతే ఆసుపత్రిలో చేరాల్సిన పరిస్థితి కూడా తలెత్తుతుంది. బానిసంచ కాల్చే సమయంలో కాళ్లకు చెప్పులు అవసరం తో పాటుగా కళ్ళకు కళ్ళజోళ్ళు పెట్టుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఎటువంటి అవంచనీయ సంఘటనలు జరగకుండా నియమాలు లోబడి అందరికి లైసెన్స్ లు ఇవ్వడం జరిగిందని కాకినాడ జిల్లా ఆర్డివో మల్లిబాబు తెలిపారు. వచ్చే మూడు రోజులు జిల్లా అగ్నిమపక అధికారులతో కలిసి జిల్లా వ్యాప్తంగా పర్యవేక్షణ ఉంటుంటుందని అయన తెలిపారు.

### కాకినాడలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ పై
# మేధోమధన సదస్సు
### జడ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో వైకాపా, ప్రజాసంఘాల నాయకులు హాజరు



**కాకినాడ (మనసులో మాట) అక్టోబర్ 18:** జై భీమ్ రావ్ భారత పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జడ శ్రావణ్ కుమార్ తలపెట్టిన మేధోమధన సదస్సు కాకినాడ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్ నందు ఘనంగా నిర్వహించారు. ముందుగా కాకినాడ ఇంద్రపాలెం సెంటర్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలో వేసి అక్కడినుండి కలెక్టరేట్ మీదుగా ర్యాలీగా బయలుదేరి డా బిఆర్ అంబేద్కర్ భవన్ వద్దకు చేరుకొని ప్రభుత్వం మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణ పై మేధోమాధన సదస్సు నిర్వహించారు. మొదటిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, కాన్సీరామ్, పూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి సదస్సును ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ ప్రెసిడెంట్, న్యాయవాది జగ్గారపు మల్లికార్జున అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథులుగా జై భీమ్ రావ్ భారత పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రావణ్ కుమార్ హాజరు కాగా, విశిష్ట అతిథులుగా మాజీ మంత్రి కురసాల కనబాబు మాజీ ఎంపీ వంగ గీత విశ్వనాథ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జడ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ఒక హాస్పటల్ నిర్మాణం చేయాలంటే 5 నుండి 60 కోట్ల రూపాయలు అవసరం అవుతుందని, బహుజనులను చదువుకు దూరం చేయాలనే ఆలోచనతో కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. పి పి విధానం అంటే కూటమి ప్రభుత్వానికి ఇప్పటికీ కూడా పూర్తి అవగాహన రాలేదని, కేవలం బినామీలకు దూచిపెట్టడానికే పిపిపి విధానాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ ఆరాటపడుతున్నారన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణ కనుక చేస్తే పేద మధు దొరికితే విద్యార్థులు డాక్టర్లు చదివే అవకాశం పూర్తిగా లేకుండా పోతుందన్నారు. కోట్లు ఖర్చుపెట్టి డాక్టర్లు చదివే అవసరం ఎవరికి ఉంటుందని, ఇదంతా కోటమే ప్రభుత్వం పేదవారిని పేదవారిలా ఉంచడమే వారి ప్రధాన లక్ష్యమన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి 17 మెడికల్ కాలేజీలను తీసుకొచ్చి 5వేల 600కోట్ల రూపాయలు బడ్జెట్లో వెచిస్తే మిగిలిన 3వేల కోట్ల రూపాయలు కూటమి ప్రభుత్వం కేటాయించలేక ప్రైవేటీకరణ చేస్తుందని విమర్శించారు. సంవత్సరానికి 1000 కోట్ల రూపాయలు చొప్పున బడ్జెట్లో కేటాయించిన మూడు సంవత్సరాల 17 మెడికల్ కాలేజీలు పూర్తవుతాయని ఈ మాత్రం అవగాహన లేకుండా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి పాలన చేస్తున్నారంటే సిగ్గుచేటన్నారు. నిరుపేదల విద్యార్థుల డాక్టర్ అనే డ్రీమ్ ను కూటమి ప్రభుత్వం బద్దలు చేస్తుందని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం మాత్రమే తమకు ప్రామాణికమన్నారు. 33 సంవత్సరాల లీజుకు ఇచ్చిన పిపిపి విధానం వల్ల వేల కోట్ల రూపాయల ధనార్జన చేయడం జరుగుతుందన్నారు. పిపిపి విధానంలో చంద్రబాబు పవన్ కళ్యాణ్ లోకేష్ బినామీలు మాత్రమే ఉన్నారని తెలియజేశారు. ఈ విధానంతో క్వాలిటీ లేని డాక్టర్లు రేపు సమాజంలోకి రాబోతారన్నారు. 11 వేల కోట్ల రూపాయల భూమిని కారు చౌకగా ఇచ్చేందుకు కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తుందని దీనిని ఎట్టి పరిస్థితుల్లో అడ్డుకొని తీరుతామన్నారు. దీనిపై కేవలం 10వేల రూపాయలు ఖర్చు చేసి 11 వేల రూపాయల భూమిని కాపాడమని శ్రావణ్ కుమార్ తెలియజేశారు. పిఠాపురం ప్రజలు బాధపడుతున్నారని దేశం మొత్తం పిఠాపురం వైపు చూస్తుందన్న పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు వెనక ఇప్పుడు పిఠాపురం ప్రజలు దేశం వైపు చూస్తున్నారని ఏదైనా చేశారు. రియల్ స్టార్ కి రియల్ స్టార్ కి చాలా తేడా ఉందని పవన్ కళ్యాణ్ అది గుర్తించాలన్నారు. నాలుగు లక్షల కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉందని నకిలీ మద్యంతో చాలా జాగ్రత్తగా కోటమీ ప్రభుత్వం వ్యవహరించాలన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రి ఫోటో ఎందుకు ఉండాలో తెలియజేయాలని దీనిపై రాజు లేని పోరాటం న్యాయస్థానంలో చేయడం జరుగుతుందన్నారు. వైకాపా ప్రభుత్వం చేపట్టిన కోటి సంతకాల సేకరణలో భాగంగా జై భీమ్ రావ్ భారత పార్టీ నుండి ఎనిమిది లక్షల సంతకాల సేకరణ చేపట్టడం జరుగుతుందని హామీ ఇచ్చారు. మాజీ మంత్రి కన్నబాబు, వంగా గీత మాట్లాడుతూ మేధావులలో 10 పేర్లు రాయాలంటే మొదటి పేరు జడ శ్రావణ్ కుమార్ పేరు రాస్తానని, చాలాసార్లు జడ శ్రావణ్ కుమార్ ను కలవాలనుకున్నాను కానీ మొదటిసారిగా కాకినాడలో కలుస్తానని అనుకోలేదన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్లో మేధోమధన సదస్సు పెట్టడం ఎంతో ఆనందంగా ఉందని, ప్రజల పట్ల బాధ్యత లేకుండా కోటమే ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజల్లోకి వచ్చిన మొదటి వ్యక్తి జడ శ్రావణ్ కుమార్ అని, దిగువ మధ్యతరగతి వాళ్లు బాగుండాలని జగన్ కోరుకునే వారిని ఎనిమిది వేల కోట్ల రూపాయలతో మెడికల్ కాలేజీలు నిర్మాణం చేయాలని జగన్ భావిస్తే దానిని ప్రైవేటీకరణ చేయాలని స్వతంత్ర ఆలోచనలతో కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. మూడు వేల కోట్ల రూపాయలు వెచ్చించి మిగిలిన మెడికల్ కాలేజీ ల నిర్మాణాలు చేపట్టలేక పోవటం కోటప్ప ప్రభుత్వం అపవిజియమన్నారు. ఒకరోజు హాస్పిటల్ లో ఉండాలంటే 20 నుండి 25 వేల రూపాయలు ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి నేడు ఉందని, గత 15 రోజులుగా డాక్టర్లు సమ్మె చేస్తుంటే కనీసం వారిని పిలిచి మాట్లాడలేని పరిస్థితిలో కూటమి ప్రభుత్వం ఉందన్నారు. ఆగిపోతున్న గుండెలను తిరిగి కొట్టుకునే విధంగా చేసిన వైయస్సార్ సేవలు గత ప్రభుత్వంలో కరోనా సమయంలో చేసిన జగన్మోహన్ రెడ్డి సేవలో ఆంధ్ర ప్రజలు ఎప్పుడు గుర్తుపెట్టుకుంటారన్నారు. పీహెచ్సీ, సిహెచ్సీ లలో 72 రకాల మందులను ఇంకా ప్రభుత్వం అందించే 14 రకాల ఉచిత టెస్టులను చేసేవారని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదని విమర్శించారు. పార్వతీపురం కేంద్రంలో 230 మంది చిన్నారులు అస్వస్థకు గురై కామెర్లు వస్తే 120 మంది చిన్నారులను కేజీహెచ్ లో చేర్పించే స్థాయికి కూటమి ప్రభుత్వం ఉందన్నారు. తాగే నీళ్లలో మలమూత్రాలు వచ్చాయని రిపోర్టు వచ్చిందన్న విషయాన్ని కోటను ప్రభుత్వం ఇప్పటివరకు ఎక్కడ కూడా బయట పెట్టకుండా ఉంచడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ రావ్ భారత్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి ఏనుగుపల్లి కృష్ణ, న్యాయవాదులు దాడిశెట్టి వీరబాబు గుగ్గిలపు హరీష్,కాకినాడ స్మార్ట్ సిటీ నియోజకవర్గం ఇంచార్జ్ గింజల చక్రవర్తి,డాక్టర్ భానుమతి, సీనియర్ న్యాయవాదులు పృధ్వి, శ్రీనివాస్, వైకాపా మహిళా నాయకులు రాగిరెడ్డి చంద్రకళ దీప్తి, కృష్ణప్రియ, రాగిరెడ్డి బన్నీ, విద్యాసాగర్, హసేన్, ఎస్ఎఫ్ఐ సూరిబాబు, సతీష్, జీవివి వెంకటేశ్వరరావు, కాకిలేటి రవీంద్ర, సిద్ధాంతపు కొండబాబు, ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



### స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స అసోసియేషన్
## ఏకగ్రీవంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు

**అనపర్తి( మనసులో మాట) అక్టోబర్ 18:** అనపర్తి స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ అనపర్తి యూనిట్ సమావేశంలో, మూడు సంవత్సరాలకు గాను ఏకగ్రీవంగా ఎన్నిక జరిగినది. గౌరవ అధ్యక్షుడిగా పి.వి.ఎన్.సూర్యనారాయణ, కె.సాల్మన్రాజు అధ్యక్షుడు,గొలుగూరి రామారెడ్డి కార్యదర్శి, ఎమ్ వి సుబ్రహ్మణ్యం ట్రెజరర్, ఉపాధ్యక్షులు గా ఎమ్.వి. కృష్ణా రెడ్డి,ఎస్.వి.రామారెడ్డి, చాగంటి సుబ్రహ్మణ్యం, సహాయ కార్యదర్శులు గా టి.గణపతిరామారెడ్డి, జె.వి.సూర్యనారాయణమూర్తి,పి.కిషోర్ కుమార్, డి.నాగేశ్వరరావు, డాక్టర్ ఎమ్.కృష్ణారెడ్డిలు, పి.రమేష్ కుమార్, ఎన్.సుబ్బారావు,కె.అప్పారావు,ఏ.రామారావు, శ్రీ మతి టి.మహలక్ష్మి, శ్రీ మతి ఎమ్.కృష్ణవేణిలు కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్అసోసియేషన్ తూర్పు గోదావరి జిల్లా శాఖ అసోసియేట్ ప్రెసిడెంట్ ఎమ్.డి.అక్బర్ఎన్నిక నిర్వహించి, ప్రమాణస్వీకారం చేయించారు.పి వి ఎన్ సూర్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సంఘం నిర్వహణలో సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఇక్కడ సంఘం ఏర్పాటు, స్థలసేకరణ, భవన నిర్మాణానికి చేసిన కృషిని వివరించారు. నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. సాల్మన్ రాజు, చాగంటి సుబ్రహ్మణ్యం లు సంఘం అభివృద్ధి కి తమ వంతు కృషి చేయగలమని చెప్పారు.

# సంక్షేమ హాస్టళ్లలో సౌకర్యాలు మెరుగుపరచాలి

- శాశ్వత భవనాలు నిర్మించాలి
- సంక్షేమ రంగానికి సకాలంలో నిధులు మంజూరు చేయాలి
- సిపిఎం డిమాండ్




**కాకినాడ (మనసులో మాట) అక్టోబర్ 18 :** రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ హాస్టల్లలో సౌకర్యాలు మెరుగుపరచాలని సిపిఎం కాకినాడ నగర కమిటీ డిమాండ్ చేసింది.

శనివారం ఉదయం కాకినాడ సుందరయ్య భవన్ లో సిపిఎం నగర కమిటీ నాయకులు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు, నగర కమిటీ సభ్యుడు కె. సత్తిరాజు లు మాట్లాడుతూ ఇటీవల సిపిఎం బృందం నగరంలో పలు సంక్షేమ హాస్టళ్లలో పర్యటించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమం, అభివృద్ధి జతగా ముందుకు సాగుతామని ప్రకటనలు చేసారన్నారు. కానీ ఆచరణలో సంక్షేమ హాస్టళ్లలో పరిస్థితులు దయనీయంగా ఉన్నాయన్నారు. కాకినాడ నగరంలో సోషల్ వెల్ఫేర్ 12, బిసి వెల్ఫేర్ 8, ట్రైబల్ వెల్ఫేర్ 2 హాస్టల్స్ ఉన్నాయని సగం హాస్టల్స్ కి సొంత భవనాలు లేవన్నారు. విద్యార్థుల సంఖ్యకు తగిన విధంగా టాయిలెట్స్ ఉండడం లేదని, ఉన్న టాయిలెట్స్ కూడా ఎప్పటికప్పుడు శుభ్రం చేయడానికి తగిన ఏర్పాట్లు లేవన్నారు. విద్యార్థుల మెనూ చార్జీలు కూడా 37/-, 48/-, 53/- గా ఉన్నాయన్నారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు పెంచాలన్నారు. కాస్మెటిక్ చార్జీలు కూడా పెంచి, ప్రతినెలా విద్యార్థులకు నేరుగా అందించే ఏర్పాటు చేయాలన్నారు. అన్ని హాస్టళ్లలో ట్యూటర్స్ ఏర్పాటు చేయాలని, హాస్టల్స్ లో సిబ్బంది నియామకాలు చేయాలన్నారు. ఇన్వెర్టర్స్, తగిన సంఖ్యలో బెడ్స్ ఏర్పాటు చేయాలన్నారు. హాస్టళ్లలో విద్యార్థులు అనారోగ్యం బారినపడకుండా రక్షిత మంచినీరు ఏర్పాటు చేయాలని, రెగ్యులర్ గా విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ఆనంద నిలయం లో నిలిచిపోయిన కళాశాల విద్యార్థినుల హాస్టల్ కోర్టు సమస్యలు పరిష్కారం చేసి నిర్మాణం పూర్తి చేయాలన్నారు. గౌరవ బాలయోగి గారు చదువుకున్న అంబేడ్కర్ హాస్టల్ ఇటీవల పునః నిర్మాణం చేయడం అభినందనీయమన్నారు. అయితే ఇంకా పూర్తి స్థాయిలో సౌకర్యాలు, డైనింగ్ ఏర్పాట్లు చేయాల్సి ఉందన్నారు. ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ లో భోజనాలు ఆరుబయటే వండుతున్న పరిస్థితి ఉందన్నారు. వర్షాకాలంలో హాస్టల్ విద్యార్థుల వెతలు వర్ణనాతీతంగా ఉన్నాయన్నారు. కొన్ని హాస్టల్స్ విద్యాసంస్థలకు దూరంగా ఉన్నాయన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి బాలాజీ చెరువు సెంటర్ మధ్యలో హాస్టల్స్ నిర్మాణం జరిగితే విద్యార్థులకు చాలా ఉపయోగంగా ఉంటుందన్నారు. గత కలెక్టర్ కృతిక శుక్లా గారు ఆనంద నిలయం హాస్టల్ లో సౌకర్యాలు మెరుగుదలకు చేసిన కృషి అభినందనీయమన్నారు. జిల్లా స్థాయి అధికారులు సంక్షేమ హాస్టళ్ల సమస్యల పరిష్కారం కొంతసమయం కేటాయించాయిలన్నారు. గౌరవ విద్యా మంత్రి, సంక్షేమ రంగ మంత్రులతో సమన్వయం చేసుకుంటే క్షేత్ర స్థాయిలో అణగారిన వర్గాల విద్యార్థుల భవిష్యత్తుకు తగిన చర్యలు తీసుకోవచ్చున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సంక్షేమ హాస్టళ్లలో సౌకర్యాలు మెరుగుపరచడానికి తగిన విధంగా నిధులు కేటాయించాలని సిపిఎం డిమాండ్ చేస్తోందన్నారు. ఈ సమావేశంలో పలివెల వీరబాబు, కె. సత్తిరాజు లతో పాటు మలక వెంకటరమణ, మేడిశెట్టి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనలకు పాల్పడుతూ... ప్రజాశాంతికి భంగం కలిగిస్తున్న... ఇరువురు అరెస్ట్




గోకవరం (మనసులో మాట), అక్టోబరు 18 : దొంగతనలకి పాల్పడుతూ, ప్రజాశాంతికి భంగం కలిగిస్తున్న ఇరువురు వ్యక్తులను అరెస్ట్ చేసి కోర్టు లో హాజరు పరచిన సంఘటన శనివారం గోకవరం మండలంలో జరిగింది. గోకవరం ఎస్సై పవన్ కుమార్ కథనం ప్రకారం మండల కేంద్రమైన గోకవరం మేజర్ పంచాయతీ పరిధిలోని డ్రైవర్ కాలనీకి చెందిన మేకల అనిల్ కుమార్ (తెలగపాములు ), హైదరాబాద్ ఎల్ బి నగర్, .నందనవనం, గారడి నితిన్ (తెలగపాములు) లను అదుపులోకి తీసుకొని రిమాండ్ నిమిత్తం కోర్టు లో హాజరు పరచడం జరిగిందని ఎస్సై పవన్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎవరైనా ప్రజలను ఇబ్బంది పెట్టిన , ప్రజాశాంతికి భంగం కలిగించిన చట్టపరం గా చర్యలు తీసుకొని వారిపై రౌడీ షీట్ లు ఓపెన్ చేయడం జరుగుతుందని యస్. ఐ పవన్ కుమార్ తెలిపారు.



21న ఆగ్నేయ బంగాళాఖాతంలో

# మరో అల్పపీడనం

## ఏర్పడే అవకాశం ఉంది

- కలెక్టర్

**అమలాపురం (మనసులో మాట) అక్టోబర్ 18 :** ఆగ్నేయ బంగాళాఖాతం చుట్టూ అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపిన నేపథ్యంలో మత్స్యకారులు సముద్ర%శీ%పై ఈనెల 21 వ తేదీ నుండి చేపల వేటకు వెళ్ళరాదని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అల్పపీడనం పశ్చిమ వాయువ్య దిశగా ప్రయాణించి రాబోయే 36 గంటల్లో వాయుగుండంగా మారే అవకాశం ఉందన్నా రు.చాలా చోట్ల తేలికపాటి నుండి భారీ, అతి భారీ వర్షపాతం నమోదు కాబడే అవకాశం ఉందన్నారు. ఆగ్నేయ మధ్య అరేబియా సముద్రం, లక్షద్వీప్ ప్రాం తం కర్ణాటక, కేరళను ఆనుకుని ఉన్న దక్షిణ తమిళనాడు తీరాల వెంబడి అక్టోబరు 19 సాయం త్రం వరకు గంటకు 35-45 నుండి 55 కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశం ఉందన్నారు ఈ అల్ప పీడనం మరింత పెరిగి, అక్టోబరు 19 సాయం త్రం నుండి అక్టోబరు 21 వరకు దక్షిణ అరేబియా సముద్రం మధ్య భాగాలలో నైరుతి, పశ్చిమ మధ్య అరేబియా సముద్రంలో అక్టోబర్ 22న గంటకు 40-50 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందన్నారు. అక్టోబరు 19 సాయంత్రం నుండి అక్టోబరు 21 వరకు దక్షిణ అరేబియా సముద్రం మధ్య భాగంలో అక్టోబరు 22, న నైరుతి పశ్చిమ- మధ్య అరేబియా సముద్రం అల్లకల్లోలంగా దక్షిణ తమి ళనాడు తీరాల వెంబడి ఆనుకుని ఉన్న పశ్చిమ మధ్య అరేబియా సము ద్రంలోకి మత్స్యకారులు సముద్రంపై వేటకు వెళ్ల వద్దని సూచించారు ఇది పశ్చిమ-వాయువ్య దిశగా ప్రయాణించి తదుపరి 48 గంటల్లో దక్షిణ మరియు దానిని ఆనుకుని ఉన్న పశ్చిమ-మధ్య బంగాళా ఖాతం మధ్య భాగాలలో వాయుగుండం గా మారే అవకాశం ఉందన్నారు. మత్స్యకారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు.

శాస్త్రీయ అంశాలపై

# అంతర్జాతీయ సదస్సు

## -డిసెంబరు 5, 6 తేదీలలో



**రాజానగరం (మనసులో మాట), అక్టోబరు 18:** ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయంలో డిసెంబరు 5, 6 తేదీలలో "భౌతిక, రసాయన, జీవ శాస్త్రాలలో సరిహద్దులు, వ్యవసాయ-ఆహార సాంకేతికత, ఔషధ ఆవిష్కరణ, పర్యావరణ స్థిరత్వంలో అనువర్తనాలు" అనే అంశంపై అంతర్జాతీయ సదస్సును నిర్వహిస్తున్నామని వీసీ ఆచార్య ఎస్ ప్రసన్న శ్రీ తెలియజేశారు. యూనివర్సిటీలో అంతర్జాతీయ సదస్సుకు సంబంధించిన బ్రోచర్ ను వీసీ ఆవిష్కరించి వివరాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అలియోంకి పబ్లిష్కో హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ సదస్సు ను నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ సదస్సుకు నవంబరు 24వ తేదీ లోపు పరిశోధన పత్రాలు సమర్పించవచ్చునని తెలిపారు. కాన్ఫరెన్స్ చైర్మన్ గా అలియోంకి పబ్లిష్కో సంస్థ చైర్మన్ ప్రొఫెసర్ చంద్ర మౌళి పావులూరి, కన్వీనర్ గా యూనివర్సిటీ ఇంచార్జ్ ఆఫీసర్ ప్రొఫెసర్ బీ జగన్మోహన్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా కెమిస్ట్రీ విభాగాధిపతి డాక్టర్ కే దీప్తి, అలియోంకి పబ్లిష్కో డైరెక్టర్ స్వాతి గోనుగుంట్ల వ్యవహరిస్తారని తెలిపారు. దేశ విదేశాల నుండి శాస్త్ర సాంకేతిక రంగంలో నిష్ణాతులు ఈ అంతర్జాతీయ సదస్సులో వక్తలుగా హాజరవుతారని చెప్పారు. విశ్వ విద్యాలయం పరిధిలోని ఆధ్యాపకులు పరిశోధకులు ఈ అంతర్జాతీయ సదస్సును విజయవంతం చేయడంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ ప్రొఫెసర్ చంద్ర మౌళి పావులూరి, ఇంచార్జ్ ఆఫీసర్ ప్రొఫెసర్ బీ జగన్మోహన్ రెడ్డి, కెమిస్ట్రీ విభాగాధిపతి డాక్టర్ కే దీప్తి, విభాగ అధ్యాపకులు పాల్గొన్నారు.

సాంప్రదాయ శక్తి నుంచి

# పునరుత్పాదక శక్తి వైపు ముందడుగు

- పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం కావాలి
- సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్.. అవగాహనా కార్యక్రమంలో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి





**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 18:** సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై అవగాహన కార్యక్రమంలో భాగంగా శనివారం సోలార్ యూనిట్లు ప్రదర్శన మెగా ఎక్స్పో స్థానిక త్యాగరాజు కల్యాణ మండపంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ సాంప్రదాయ శక్తి నుంచి పునరుత్పాదక శక్తి దిశగా మారడం కాలానుగుణమైన ఆవశ్యకత అన్నారు. విద్యుత్తు రంగంలో పెరుగుతున్న వాతావరణ కాలుష్యాన్ని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం "సూర్యఘర్" పథకాన్ని ప్రవేశపెట్టి, సోలార్ ఎనర్జీ వినియోగాన్ని ప్రోత్సహించేందుకు సబ్సిడీ అందిస్తోందని తెలిపారు. వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచిస్తూ, సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ పథకం ద్వారా అదనంగా 7 శాతం పన్ను తగ్గింపును కూడా పొంద వచ్చన్నారు. సోలార్ యూనిట్లు ఏర్పాటు చేయడం ద్వారా విద్యుత్తు బిల్లులో గణనీయమైన ఆదా సాధ్యమవుతుందని, గతంలో నెలకు రూ.15 వేల విద్యుత్తు బిల్లు చెల్లించే వినియోగదారులు ప్రస్తుతం రూ.3%-%4 వేలకే పరిమితం చేసుకున్నారని ఉదాహరణగా తెలిపారు. రానున్న కార్తీక మాసం పర్యావరణ పరిరక్షణ మాసమని, ప్రతి పౌరుడు వ్యక్తిగత బాధ్యతగా సోలార్ యూనిట్లు ఏర్పాటు చేసుకుని పచ్చదనాన్ని పెంపొందించాలన్నారు. సోలార్ పరికరాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రదర్శనలో ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీ-2.0 సంస్కరణలు చిన్న, మధ్య తరగతి ప్రజలకు కూడా నిత్యావసర వస్తువులు అందుబాటులోకి తెచ్చేలా రూపొందించబడినవని చెప్పారు. "సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్" నినాదంతో పన్నులు వివిధ రంగాల్లో తగ్గించడం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 8,000 కోట్ల రూపాయల మేర ప్రజలకు లబ్ధి చేకూరనుందని వివరించారు. ముఖ్యంగా లైట్స్, ఫ్యాన్స్, ఏసీలు, ఫ్రిజ్‌లు, కంప్యూటర్లు, వాటర్ హీటర్లు, వాషింగ్ మెషీన్లు, పునరుత్పాదక శక్తి పరికరాలపై తగ్గింపు ప్రయోజనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సోలార్ యూనిట్లు ఏర్పాటుపై వివరాలను ప్రజలకు చేరవేసేందుకు విద్యుత్తు సంస్థ ఉద్యోగులు అందుబాటులో ఉంటారని సూపరింటెండింగ్ ఇంజనీర్ కే తిలక్ కుమార్ తెలిపారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

కార్యక్రమంలో ఇంజనీరింగ్ సిబ్బంది, విద్యుత్తు శాఖ అధికారులు, వ్యాపార వర్గాలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

రూ.15 కోట్లతో త్వరలోనే నిడదవోలులో

# అద్భుతమైన రోడ్ల నిర్మాణం

- ▶ మంత్రి కందుల దుర్గేష్
- ▶ నియోజకవర్గంలో రూ.8 కోట్లతో కొత్త రోడ్ల నిర్మాణం చేపట్టేందుకు కేంద్రం స్పష్టం
- ▶ ఈ ఏడాది నుండి సన్నబియ్యంతో పాఠశాలల్లో మధ్యాహ్నం భోజన పథకం అమలు





**నిడదవోలు (మనసులో మాట) అక్టోబర్18...** రూ.15 కోట్లతో త్వరలోనే నిడదవోలులో అద్భుతమైన రోడ్ల నిర్మాణం చేపట్టి వాహనదారులకు కష్టాల నుండి విముక్తి కలిగిస్తామని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. శనివారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో రూ.1.70 కోట్ల నాబార్డు నిధుల సాయంతో జాతీయ రహదారి 16 నుండి కొత్తపల్లి అగ్రహారం మీదుగా కాపవరం పోవు రహదారి నిర్మాణానికి మంత్రి కందుల దుర్గేష్ శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిడదవోలు నియోజకవర్గంలో రూ.8 కోట్లతో కొత్త రోడ్ల నిర్మాణం చేపట్టేందుకు కేంద్రం సూత్రప్రాయంగా అంగీకరించిందని అదే విధంగా మరో 7.34 కోట్ల నాబార్డు నిధుల సాయంతో కొత్త రోడ్ల నిర్మాణాలు చేపడుతామని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ రోడ్లు బాగుంటేనే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని విశ్వసించి ప్రస్తుతం శంకుస్థాపన చేసిన రహదారితో పాటు రూ.1.50 కోట్లతో కానూరు నుండి నడిపల్లి కోట, రూ.1.45 కోట్లతో సింగవరం నుండి నందమూరు, తాళ్లపాలెం మీదుగా నిడదవోలు మండలం వరకు, రూ.2.69 కోట్లతో ఉండ్రాజవరం మండలంలోని పైడిపర్రు నుండి సత్యవాడకు వెళ్లే రహదారుల నిర్మాణం చేపట్టాలని సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఆర్ అండ్ బి మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డిని కలిసి ప్రతిపాదనలు పెట్టానని ఈ మేరకు ఈ రోడ్లకు అనుమతులు మంజూరు కావడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు. మూడు గ్రామాలను కలిపే ఈ రోడ్డును త్వరలోనే అద్భుతంగా తీర్చిదిద్దుతామన్నారు. తాను ప్రతిపాదనలు పెట్టిన 4 రహదారులకు ఇప్పటికే అగ్రిమెంట్లు పూర్తయ్యాయని, పరిపాలన అనుమతులతో పాటు ఆర్థిక అనుమతులు లభించాయని, కాంట్రాక్టర్లను లిస్ట్ చేశామని మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు. ఈ 4 రోడ్లను త్వరితగతిన ప్రారంభించుకుందామని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ నాబార్డు, రిజర్వ్ బ్యాంక్, కేంద్ర ప్రభుత్వ సహకారంతో నిధులు సమీకరించి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పూర్తి చేస్తున్నామన్నారు. ఈ క్రమంలోనే రోడ్ల నిర్మాణం చేపట్టామన్నారు.

నిడదవోలు నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వానికి సైతం అనేక ప్రతిపాదనలు పెట్టానని మంత్రి దుర్గేష్ అన్నారు.నియోజకవర్గంలో నాడు ఎమ్మెల్యేగా ఉన్న బూరుగుపల్లి శేషారావు వేసిన రోడ్లే ఇప్పటికీ ఉన్నాయని, గడిచిన ఐదేళ్లలో ఎలాంటి రోడ్లను చేపట్టలేదని మంత్రి దుర్గేష్ అన్నారు. మళ్లీ కూటమి ప్రభుత్వ హయాంలోనే రోడ్ల అభివృద్ధి జరుగుతోందన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిడదవోలు నియోజకవర్గంలో రోడ్లన్నీ అధ్వాన్న స్థితికి చేరుకున్నాయని, వాహనదారులకు రహదారులు నరకానికి మార్గాలుగా మారాయన్నారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలో చాలా కాలంగా అపరిష్కృతంగా ఉన్న రోడ్లకు పరిష్కార మార్గం చూపిస్తున్నామన్నారు.

పెరవలి నుండి నిడదవోలు వెళ్లే రహదారిపై గుంతల పూడ్చివేత కార్యక్రమం చేపట్టినప్పటికీ కొంత డ్యామేజ్ జరిగిందని, మళ్లీ ఈ రహదారిని ప్రాధాన్యత క్రమంలో తీసుకొని త్వరితగతిన మరమ్మత్తులు చేపట్టాలని ఆర్ అండ్ బీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్స్ ను ఆదేశించానన్నారు. దీపావళి పండుగ అనంతరం వర్షాలు ముగిసిన వెంటనే రోడ్డు మరమ్మతు ప్రక్రియను చేపడతామని వారు తెలిపినట్లు మంత్రి దుర్గేష్ వివరించారు.వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ అధికారులను ఆదేశించారు. ఇదే రహదారిలో మధ్యలో కొంత దూరం బాగోలేకపోతే రూ. కోటితో సిమెంట్ రోడ్డు వేయిస్తున్నామన్నారు

గతేడాది కన్నా ధాన్యం దిగుబడి పెరిగిన నేపథ్యంలో నిడదవోలు నియోజకవర్గంలో ఈ సీజన్ లో తొలుత 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ చేపడతామని, అవసరమైతే 5.29 లక్షల ధాన్యం కొనుగోళ్లు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి దుర్గేష్ అన్నారు. రాష్ట్రం మొత్తం మీద 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు మంత్రి దుర్గేష్ వివరించారు. ధాన్యం సేకరణ అంశంపై పౌర సరఫరా శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రత్యేక శ్రద్ధ వహించారన్నారు.

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చొరవతో పాఠశాలల్లో డొక్కా సీతమ్మ పేరుతో మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్నామని మంత్రి దుర్గేష్ తెలిపారు. డిప్యూటీ సీఎం సూచనల మేరకు సీఎం చంద్రబాబునాయుడు డొక్కా సీతమ్మ పేరును మధ్యాహ్న భోజన పథకానికి అంగీకరించినట్లు మంత్రి దుర్గేష్ గుర్తు చేశారు. ఈ ఏడాది నుండి సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం పథకం అమలు చేస్తామన్నారు.

కూటమి ప్రభుత్వంలో సూపర్ సిక్స్ పథకాలు సూపర్ సక్సెస్ అయ్యాయన్న మంత్రి దుర్గేష్ ఆయా పథకాల తీరును, ప్రజలకు ఒనగూరుతున్న లబ్ధిని వివరించారు. గత ప్రభుత్వం ఖజానాను పూర్తిగా ఖాళీ చేసి వెళ్లినప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తన విజన్ తో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నారని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. మంత్రి కందుల దుర్గేష్ కృషితో నిడదవోలు నియోజకవర్గంలో అనేక రోడ్లు అందమైన రహదారులుగా మారుతుండటంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో డి.సి.ఎం.ఎస్ చైర్మన్ భూపతి రాజు రవి వర్మ, సర్పంచ్ బండారు వెంకటరమణ సాయిబాబా, ప్రాజెక్టు ఇంప్లిమెంటేషన్ యూనిట్ డిఈఈ పి. శ్రీనివాస్, జేఈ ఎంఎం ఆల్ స్టీ న్, కే. ప్రసాద్, ఎమ్మార్వో నిరంజన్, ఎంపీడిఓ కె.వి.ఆర్ పద్మజ, తదితరులు పాల్గొన్నారు.



# సైన్స్ పట్ల అభిరుచి పెంపొందించుకోవాలి

## గొల్లప్రోలులో ప్రారంభమైన చెకుముకి సైన్స్ సంబరాలు



**గొల్లప్రోలు( మనసులో మాట) అక్టోబరు 18 :** గొల్లప్రోలు మండల పరిధిలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చెకుముకి సైన్స్ సంబరాలు శనివారం జడ్పీ బాలుర పాఠశాలలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ టాలెంట్ టెస్ట్ కు మండలంలోని వివిధ ప్రైవేటు, ప్రభుత్వ 14 పాఠశాలల నుంచి సుమారు 1800 మంది విద్యార్థులు చెకుముకి సైన్స్ పాఠశాల స్థాయి టాలెంట్ టెస్ట్‌లో ఉత్సాహంగా పాల్గొన్నారు. అదేవిధంగా మండల స్థాయి పోటీలు నవంబర్ 1న నిర్వహించనున్నట్లు కన్వీనర్ అనిశెట్టి సీతారామరాజు తెలిపారు.ఈ సందర్భంగా జె.వి.వి. మండల అధ్యక్షులు ఏలేటి నాని బాబు మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి సైన్స్ పట్ల అభిరుచి పెంపొందించుకోవాలి. విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచన, దృక్పథాన్ని అభివృద్ధి చేయడంలో చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.పాఠశాల స్థాయి టాలెంట్ టెస్ట్‌ను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పర్యవేక్షించారు.

ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు రైతు సేవా కేంద్రాల ద్వారా

# పారదర్శకంగా జరగాలి

-ఎమ్మార్వో రామ్ కుమార్ ఆదేశాలు.



**గొల్లప్రోలు (మనసులో మాట) అక్టోబర్ 18:** గొల్లప్రోలు మండల పరిషత్ కార్యాలయంలో శనివారం రైస్ మిల్లర్ల యజమానులు మరియు రైతు భరోసా కేంద్రం సిబ్బంది, ధాన్యం కొనుగోలు సిబ్బంది, వీఆర్వోల లతో సంయుక్తంగా మండల తహసిల్దార్ అధ్యక్షతన రైతు సేవ కేంద్రాల ద్వారా రాబోయే కరీఫ్ సీజన్ కి ధాన్యం కొనుగోలుపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తహసిల్దార్ రామ్ కుమార్ మాట్లాడుతూ...రాబోయే ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలులో రైతు భరోసా కేంద్ర సిబ్బంది మరియు ధాన్యం కొనుగోలు సిబ్బంది ప్రతి ఒక్కరు కూడా రైతులకు అవగాహన కల్పించి రైతులు కళ్ళల్లోకి వెళ్లి దగ్గరుండి ధాన్యం యొక్క మొయిజరైజర్ తనిఖీ చేసి ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతు భరోసా కేంద్రాల ద్వారా రైస్ మిల్లులకు తరలించాలని, అదేవిధంగా రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా చెయ్యాలని ఆదేశించారు. అదేవిధంగా రైస్ మిల్లర్ యజమానులు కూడా ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలుపై ప్రభుత్వ విధానాల ప్రకారం పారదర్శకంగా కొనుగోలు చేపట్టాలని సూచించారు. ఈ సీజన్‌లో ప్రభుత్వం నిర్ణయించిన MSP (Minimum Support Price) కంటే తక్కువ ధరకు ఎట్టి పరిస్థితుల్లోనూ ధాన్యం కొనరాదని, దాన్యం యొక్క మొయిజరైజర్ 17 శాతం ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని తెలియజేశారు.అలాగే రైతు సేవా కేంద్రాల ద్వారా సేకరించిన ధాన్యం రైస్ మిల్లులకు పంపిణీ చేయబడుతుందని తెలియజేశారు. ధాన్యం మిల్లుకు చేరిన వెంటనే ఎన్రోల్మెంట్ ఇచ్చి ప్రభుత్వం నుంచి వచ్చే ధాన్యం నగదుకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా రైతులకు సహకరించాలని తెలియజేశారు.రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఎలాంటి అక్రమ కొనుగోళ్లు, ప్రభుత్వ బిల్లులకి ఆలస్యం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మిల్లర్ల యజమానులకు ఎమ్మార్వో సూచించారు. అదేవిధంగా ధాన్యం కొనుగోలులో ఎటువంటి ఇబ్బందులు జరిగిన జిల్లా కంట్రోల్ రూమ్ నంబర్ 73373 59375, రాష్ట్ర హెల్ప్‌లైన్ 1967 / 88869 03611 ద్వారా రైతులు లేదా మిల్లర్లు సమాచారం అందించవచ్చని తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత

- సా.సా.' సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి
- జెండా ఊపి సైకిల్ ర్యాలీ ప్రారంభించిన డీపీఓ



**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 18:** రాజమహేంద్రవరం రూరల్ కడియం మండలంలోని జడ్పీపీ ఉన్నత పాఠశాలలో "స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" (సాసా) కార్యక్రమంలో భాగంగా అక్టోబరు నెల థీమ్ "క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్" నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు వెలుగుబంటి వెంకట సత్య ప్రసాద్ ఆధ్వర్యం వహించారు. వాయు కాలుష్య నియంత్రణ, పచ్చదనం పెంపు, పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం వంటి అంశాలపై ఆయన ప్రసంగించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా పంచాయతీ అధికారి వీ శాంతామణి "స్వచ్ఛ గాలి %-% ఆరోగ్య జీవితం" అనే సందేశంతో మొక్కలు నాటి, విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్‌ను సందర్శించారు. అనంతరం విద్యార్థులతో కలిసి సైకిల్ ర్యాలీలో పాల్గొని వాయు కాలుష్యం నివారణపై ప్రజల్లో చైతన్యం కల్పించారు. ఈ సందర్భంగా వారంలో కనీసం ఒక రోజు సైకిల్‌పై ఆఫీసుకు రావడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములవుదామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎండీఓ కే రమేష్, ఇంచార్జి తహసీల్దార్ ఎం సునీల్ కుమార్, కడియం సర్పంచ్ మోసగంటి సత్యవతి, పంచాయతీ కార్యదర్శి ఎం శ్రీనివాస్ రెడ్డి, సచివాలయ సిబ్బంది, అశా వర్కర్లు, వెలుగు సిబ్బంది, జిల్లా పరిషత్ హైస్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.



# యానాంలో మళ్లీ గెలుపు నాదే..

- వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి సై..
- తన గెలుపుకు సైనికుల్లా కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపు
- రాజకీయాన్ని వ్యాపారంగా మార్చారు
- సీఎం, మల్లాడిలపై ఎమ్మెల్యే ఘాటు విమర్శలు

**యానాం(మనసులో మాట) అక్టోబరు 18:** యానాంలో త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఈసారి కూడా గెలుపు తనదేనని యానాం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస అశోక్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం స్థానిక గాజుల మినీ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే అశోక్ ఉద్వేగంగా మాట్లాడారు. వచ్చే ఏడాది జరగనున్న యానం అసెంబ్లీ ఎన్నికల్లో తాను కచ్చితంగా పోటీ చేస్తానని, ఈసారి కూడా యానం ప్రజలు తననే గెలిపిస్తారని జోస్యం చెప్పారు. తన విజయానికి కార్యకర్తలందరూ సైనికుల్ల పనిచేయాలని కోరారు. తనపై విమర్శలు చేసేవారికి, అభివృద్ధి పనులకు ఆటంకం కలిగించే వారికి త్వరలోనే తగిన గుణపాఠం ఉంటుందన్నారు. ఎన్నికలు సమీపించే తరుణం ఆసన్నమైందని ప్రతీ కార్యకర్త ఒక సైనికుడు వలే పని చేసి దేశాన్ని ఏవిధంగా సైనికులు కాపాడుతారో అదే రీతిలో యానాన్ని కాపాడుకోవాలన్నారు. యానం ఓటర్లు తన వైపే ఉన్నారని, ఎవరు ఎన్ని మాటలు మాట్లాడినా, పనులతోనే సమాధానం చెపుతానని అన్నారు. రాజకీయాన్ని మల్లాడి కృష్ణారావు వ్యాపారంగా మార్చారని విమర్శించారు. ఏ వ్యాపారం చేయకుండా అంత ఆస్తి ఎలా సంపాదించారని ప్రశ్నించారు. సీఎం సైతం ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు. పనుల కోసం గంటల తరబడి ఎదురుచూపులు చూడాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. నీతిగా, నిజాయితీగా పనిచేసే తనకే యానాం ఓటర్ల మద్దతు ఉంటుందని గొల్లపల్లి తెలిపారు. ఈనెల 23వ తేదీన తమ కుమారుని పుట్టినరోజు నాడు నిరుపేదలుకు సొంత ఇల్లు కట్టుకునే విధంగా కార్యాచరణ చేపట్టానని ఆ వివరాలు తెలియజేస్తానన్నారు. ఈ కార్యక్రమానికి భారీగా కార్యకర్తలు, గొల్లపల్లి అభిమానులు హాజరయ్యారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ కుటుంబానికి
# ఆర్థిక సహాయం



**అమలాపురం (మనసులో మాట) అక్టోబరు 18:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం కొండకుదురు గ్రామపంచాయతీ పరిధిలో కొండకుదురులంక గ్రామానికి చెందిన పెట్టా నరేష్ (35) ఇటీవల మృత్యువాత పడ్డారు. అతను ఫీల్డ్ అసిస్టెంట్లుగా విధులు నిర్వహిస్తున్నారు . నరేష్ కు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. శనివారం లంక గ్రామాల అభివృద్ధి సంఘం ఆ కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సంతాపం తెలిపారు. అనంతరం లక్ష రూపాయలు నరేష్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసారు. దీనిలో 75 వేల రూపాయలు మృతుడు పెట్టా నరేష్ పిల్లలు పేరున ఫిక్స్ డిపాజిట్ చేస్తామని మరో 25 వేల రూపాయలు కుటుంబ అవసరాలకు నరేష్ భార్యకు అందజేసామన్నారు. సంఘం ఇటీవల ఏర్పడి బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం చేయడం పట్ల పలువురు సంఘాన్ని అభినందించారు. అనంతరం సంఘం అధ్యక్షుడు గుర్రాల రాంబాబు మాట్లాడుతూ లంక గ్రామాల అభివృద్ధి సంఘం పరిధిలో ఉన్న గ్రామ ప్రజలకు ఎటువంటి ఆపద వచ్చినా ముందుండి వారిని ఆదుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కమిని లంక, కుండుకుదురు లంకా ఆఫ్ ఠానే లంక పొట్టిలంక గ్రామ ప్రజలు సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# ప్రాణాలతో చెలగాటం తగదు

## బెల్ వెదర్ స్కూలు యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి - జేపీసీ సభ్యులు





**తణుకు (మనసులో మాట) అక్టోబర్18** తణుకు పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా మూడవ అంతస్తు నిర్మాణం చేపడుతూ , విద్యార్థుల ప్రాణాలతో చలగాటమాడుతున్న బెల్ వెదర్ స్కూల్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల జేఏసీ డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా శనివారం ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ (ఐసా) ,ఆంధ్ర విద్యార్థి సంఘం( ఏవీఎస్ ) , ఏపీ విద్యార్థి జే ఏ సి ఆధ్వర్యంలో తణుకు లో ఉన్న స్థానిక బెల్ వెదర్ స్కూల్ వద్ద ధర్నా నిర్వహించారు అనంతరం ఉప విద్యాశాఖ అధికారి ( డి వై ఈ ఓ) కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ కే వెంకటలక్ష్మి కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఐసా జిల్లా కార్యదర్శి టి అప్పలస్వామి, ఏ వి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్ వంశి , ఏ పి విద్యార్థి జే ఏ సి ఉభయగోదావరి జిల్లాల నాయకులు చివటం శివ లు మాట్లాడుతూ తణుకు లో ఉన్న బెల్ వెథర్ స్కూల్ యాజమాన్యం వారికి విద్యార్థి సంఘాల నాయకులను చిన్న చూపు చూడడం పరిపాటిగా వస్తుందని ఆ పద్ధతి మార్చుకోవాలని హితబోధ చేశారు. ఈ స్కూలు నడుస్తూ ఉండగా నాలుగవ అంతస్తు నిబంధనలకు విరుద్ధంగా నియమిస్తున్నారని పైన పని జరుపుతున్నా సందర్భంలో పని ప్రదేశం నుండి యిటుకులు గాని ఊసలు గాని క్రిందకు పడితే విద్యార్థుల ప్రాణాలు గాల్లో కలిసిపోయే ప్రమాదం ఉందని విద్యార్థి సంఘాలుగా వారం రోజులు క్రితం సంబంధిత బెల్ వెథర్ స్కూల్ యాజమాన్యానికి చెబితే కనీసం స్పందించలేదని అన్నారు. అదే విషయాన్ని వెంటనే విద్యాశాఖ అధికారులకు కూడా తెలియజేసినట్లు తెలిపారు.కానీ ఇప్పటి వరకు స్కూల్ యాజమాన్యం గాని విద్యాశాఖ అధికారులు గాని ఎవరూ కూడా కనీసం స్పందించలేదని పైగా ఈ స్కూల్ నాలుగవ అంతస్తు నిర్మాణం యధావిధిగా జరుపుతున్నారని జేఏసీ సభ్యులు ధ్వజమెత్తరు. ఈ విధంగా బెల్ వెదర్ స్కూల్ యాజమాన్యం వారు విద్యార్థుల ప్రాణాలతో చలగాటమాడుతున్నారని విద్యాశాఖ అధికారులు స్పందించకపోవడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. కావున తక్షణమే ఈ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో జిల్లా స్థాయిలో ఈ ఉద్యమాన్ని మరింత ఉదృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో. ఏ ఐ ఎస్ ఏ నాయకులు యు. మురళి , పి రమేష్, ఏ వి ఎస్ నాయకులు ఏ అరవింద్ , వివేక్, ఏపి విద్యార్థి జే. ఏ. సి.నాయకులు ఎన్.ప్రేమ్ కుమార్ , ఆకుల రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికయే
# మండల లీగల్ కమిటీ
## - న్యాయవాది బుగతా శివ






**ఏలేశ్వరం (మనసులో మాట) అక్టోబర్ 18** ప్రజా సమస్యల పరిష్కార వేదిక లీగల్ సెల్ అని ప్రత్తిపాడు న్యాయవాదులు బొగతా శివ అవసరాల దేవి ఆకాశపు మల్లేశ్వరరావు కలవలపల్లి సుజనా తెలిపారు. ఏలేశ్వరం మండలం ఎర్రవరం గ్రామంలో పంచాయతీ కార్యాలయం వద్ద మండల్ లీగల్ కమిటీ ప్రత్తిపాడు ఆధ్వర్యంలో జాగృతి కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు న్యాయవాదులు బుగత శివ అవసరాల దేవి ఆకాశపు మల్లేశ్వరరావు కలవలపల్లి సుజన పాల్గొని వివిధ లీగల్ అంశాల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ భీశెట్టి అప్పలరాజు అధ్యక్షతన నిర్వహించగా గ్రామ కార్యదర్శి రామరాజు వర్మ ఆశా కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.గ్రామం ఎవ్వరైనా ఆదార్ కార్డులు లేని వారు ఉంటే తమ దృష్టికి తెస్తే వాటిని వెంటనే పరిస్కారం చేస్తామ్మన్నారు. ఇంకా ఇతర సమస్య లు ఉంటే ఈ జాగృతి కార్యక్రమం లో వారి సమస్యలను విన్నవించ వలసిందిగా మండల్ లీగల్ కమిటీ ని సంప్రదిస్తే వారికీ తమ సహాయ సహకారం అందిస్తామని సూచించారు. ఈ సందర్భంగా వారు సమావేశం లో పాల్గొన్నారు. ఎ ఎన్ ఎమ్ లు, ఆశ వర్కర్లు అంగనవాడి టీచర్స్ ఆయాలు గ్రామ ప్రజలకు వివిధ చట్టాల పట్ల అవగాహన కలిపించారు.

# కూటమి పాలనలో అన్ని వర్గాలకూ కష్టాలే

- తూర్పుగోదావరి జిల్లా వైయస్ఆర్‌సీపీ అధ్యక్షులు చెల్లుబోయిన వేణు
- వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు నిరసనగా సంతకాల సేకరణ





**అనపర్తి, (మనసులో మాట) అక్టోబరు 18:** కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలూ కష్టాలు పడుతున్నారని వైయస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ అన్నారు. అనపర్తి మండలం పొలమూరు గ్రామంలో మాజీ శాసనసభ్యులు, పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి రచ్చబండ, కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వేణు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేసిన మంచితో పాటు కూటమి ప్రభుత్వ మోసాన్ని ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం దోచుకోవడానికి, దాచుకోవడానికే పనిచేస్తుందన్నారు. గూగుల్ సంస్థకు రూ.20 వేల కోట్లకు పైగా రాయితీలు ఇచ్చిన చంద్రబాబు.. ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు కేవలం రూ.5 వేల కోట్లు కేటాయించలేక ప్రైవేటుపరం చేస్తున్నారని దుయ్యబట్టారు. దానివల్ల పేదలకు వైద్య విద్య దూరమవుతుందని, భవిష్యత్తులో ప్రజారోగ్యానికి భరోసా ఉండదన్నారు. చంద్రబాబు సకాలంలో బిల్లులు చెల్లించకుండా ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో నకిలీ మద్యం ఏరులై పారుతోందని, కూటమి ప్రభుత్వం ప్రజల ప్రాణాలతో ఆటలాడుకుంటుందని వేణు గారు విమర్శించారు.

రూ.99 విలువైన క్వార్టర్ మద్యాన్ని రూ.130కు విక్రయిస్తూ పేదలను దోచుకుంటున్నారన్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటకరణను అడ్డుకోవడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. సంతకాలు సేకరించిన తర్వాత వాటిని గవర్నర్ గారికి సమర్పిస్తామన్నారు. అనపర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం దోపిడీకి రాష్ట్రంలో వైద్యం, విద్యతో పాటు అన్ని రంగాలూ కుదేలు అయ్యాయన్నారు. మెడికల్ కళాశాల లను ప్రైవేటీకరణ చేయాలనే కూటమి ప్రభుత్వ దుర్మార్గపు ఆలోచనను తిప్పికొట్టాలన్నారు. ఈ సందర్భంగా సబ్బెళ్ళ కృష్ణారెడ్డి (అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, తూర్పుగోదావరి జిల్లా వైయస్ఆర్‌సీపీ అధికార ప్రతినిధి), సత్తి రామకృష్ణారెడ్డి(రాంబాబు)(అనపర్తి మండల వైయస్ఆర్‌సీపీ కన్వీనర్, రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్) ప్రసంగించారు.

ఈ కార్యక్రమంలో గుడాల ధనలక్ష్మి వెంకట్రావు(సర్పంచ్), సత్తి గీతావరలక్ష్మి వెంకటరెడ్డి(జడ్పీటీసీ) సత్తి సూరారెడ్డి (ఉప సర్పంచ్), సత్తి కనకా రెడ్డి (ఎంపీటీసీ సభ్యులు), సత్తి వెంకటరెడ్డి, మండ స్వామిచంద్రారెడ్డి (చందు) (గ్రామ శాఖ అధ్యక్షులు), మేడపాటి గంగిరెడ్డి (మాజీ సర్పంచ్), సత్తి అమ్మిరెడ్డి (దొరబాబు), సత్తి రామారెడ్డి(జిల్లా పరిషత్ మాజీ ప్రతిపక్ష నేత), తమలంపూడి ఆదిరెడ్డి, గుడాల మాచరరావు, పంచాయతీ వార్డు సభ్యులు, ప్రజా ప్రతినిధులు, వైయస్ఆర్‌సీపీ శ్రేణులు పాల్గొన్నారు.




## నిడదవోలు నియోజకవర్గంలోని నిరుద్యోగ
# మహిళలకు శుభవార్త

- జూట్ బ్యాగ్ లు, కుట్టు తయారీ శిక్షణా తరగతులకు ౦ నిరుద్యోగ మహిళలకు ఆహ్వానం
- అక్టోబర్ 23న నిడదవోలులోని మంత్రి కార్యాలయంలో అవగాహన సదస్సు
- యూనియన్ బ్యాంక్ సహకారంతో త్వరలోనే నిష్ణాతులైన శిక్షకుల నేతృత్వంలో జ్యూట్ బ్యాగ్, కుట్టు తయారీలో ఔత్సాహిక మహిళలకు శిక్షణ
- శిక్షణా కాలంలో ఉచిత భోజన సౌకర్యం సదుపాయం
- అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- నియోజకవర్గంలోని నిరుద్యోగ మహిళలకు స్వయం ఉపాధి కల్పన, ఆర్థికంగా ఎదిగేందుకు కృషి

**నిడదవోలు (మనసులో మాట)అక్టోబర్ 18...** నిడదవోలు నియోజకవర్గంలోని నిరుద్యోగ మహిళలకు స్వయం ఉపాధి కల్పించి, ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేస్తున్నామని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. అక్టోబర్ 23న నిడదవోలులోని మంత్రి కందుల దుర్గేష్ క్యాంపు కార్యాలయంలో యూనియన్ బ్యాంక్ సహకారంతో జ్యూట్ బ్యాగ్, కుట్టు తయారీలో శిక్షణ ఇచ్చే అంశంపై అవగాహన సదస్సు ఉంటుందని శనివారం మంత్రి దుర్గేష్ కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది. నిష్ణాతులైన శిక్షకులచే క్యాంపు కార్యాలయంలోని మొదటి అంతస్థులో శిక్షణా తరగతులు నిర్వహిస్తామని, శిక్షణా కాలంలో ఉచిత భోజన సౌకర్యం కల్పిస్తామని స్పష్టం చేసింది. శిక్షణలో భాగంగా మహిళలకు యూనిఫామ్స్, కిట్ అందిస్తామని వెల్లడించింది. ఔత్సాహిక మహిళలు అవగాహన సదస్సుకు హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించింది. రిజిస్ట్రేషన్, ఇతర వివరాల కోసం 9347651157, 98481 66644 నంబర్ లను సంప్రదించాలని తెలిపింది. రిజిస్ట్రేషన్ కోసం 4 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలతో పాటు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్ తీసుకురావాలని పేర్కొంది.

## రాష్ట్ర జిల్లా వైఎస్ఆర్సిపి
# గోక'వరం' రథ సారథులు వీరే



**గోకవరం (మనసులో మాట), అక్టోబరు 17 :** రాష్ట్ర , జిల్లా వైఎస్ఆర్సిపి గోక"వరం" మండల రథ సారథులుగా అధిష్టానం గుర్తించిందన్నారు. వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి. వై యస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జగ్గంపేట నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ మంత్రి, మాజీ పార్లమెంటు సభ్యులు తోట నరసింహం , రాష్ట్ర వైస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తోట శ్రీరాంజీ సిఫార్సుతో రాష్ట్ర వైస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం సంయుక్త కార్యదర్శిగా గోకవరం మండలం కృష్ణునిపాలెం గ్రామానికి చెందిన దాసరి వెంకటేశ్వరరావు (చినబాబు)ని నియమించారు. అలాగే మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన నన్ను రాంబాబు ని వైఎస్ఆర్సిపి జిల్లా ఆర్టిఐ విభాగం కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియమించారు. మల్లవరం గ్రామానికి చెందిన పల్లెల కొండలు కాకినాడ జిల్లా వైఎస్ఆర్ పార్టీ ఎగ్జిక్యూటివ్ నెంబర్ గా నియమించారు. రంపయర్రంపాలెం గ్రామానికి చెందిన మండలం వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాటి రాంబాబు తనయుడు పాటి సాయి వివేక్ ని వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కాకినాడ జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా నియమించడం జరిగిందన్నారు. దీంతో గోకవరం మండలం వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అభినందనలు తెలిపారు

## మాతా శిశు సంరక్షణలో భాగంగా కొడవలిలో
# టీకాల కార్యక్రమం



**గొల్లప్రోలు (మనసులో మాట) అక్టోబరు 18 :** గొల్లప్రోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో కొడవలి గ్రామం స్థానిక ఎస్సీ పేటలో యూడబ్ల్యూఐ ఎన్ - యూపీఐ కార్య క్రమంలో భాగ ంగా మాతా శిశు సంరక్షణ టీకాల కార్యక్రమం శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా హెల్త్ సూపర్వైజర్ భాష మాట్లాడుతూ.. ప్రాణహాని వ్యాధులు పిల్లలకు దరిచేరకుండా, ప్రణాళిక ప్రకారం టీకాలు వేయడం ఎంతో అవసరమని తెలిపారు. అప్పుడే పుట్టిన శిశువుకి హెూమ్ బేస్డ్ సంరక్షణ సంబంధిత తల్లులకు జాగ్రత్తలు సూచించడం తో పాటు, సీజనల్ వ్యాధుల నుండి పిల్లలను ఏ విధంగా రక్షించుకోవాలి, తల్లులు పిల్లల పట్ల ఏ విధంగా అప్రమత్తంగా ఉండాలి అని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.



## పిఠాపురం భాష్యం స్కూలు లో దీపావళి వేడుకలు...


**పిఠాపురం మనసులో మాట అక్టోబరు 18..** పిఠాపురం పట్టణం స్థానిక వైయస్సార్ గార్డెన్స్ లో గల భాష్యం స్కూల్ నందు దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు శ్రీకృష్ణ సత్యభామ, నరకాసుర వేషధారణలో వచ్చి అందరిని అలరించారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీ పోలిపర్తి వేణు మాట్లాడుతూ దీపావళి అంటే దీపాల వరుస అని సత్యభామ శ్రీకృష్ణులు నరకాసురుడిని వధించిన రోజు దీపావళి జరుపుకుంటామని చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా బాణాసంచా కాలుస్తామని దీపావళి విశిష్టతను గురించి వివరించారు అలాగే పాఠశాల ప్రైమరీ హెచ్ఎం శ్రీమతి అరుణ మాట్లాడుతూ దీపావళి యొక్క ప్రత్యేకతను అలాగే దీపావళి రోజు విద్యార్థులు బాణాసంచా కాలుస్తున్నప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించారు, పాఠశాల ప్రాంగణమంతా రంగవల్లులతో, దీపాలతో అలంకరించి, బాణాసంచా కాల్చి విద్యార్థినీ విద్యార్థులు అందరూ సంబరంగా దీపావళి జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయ సిబ్బంది తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఎస్ కరపత్రాలు ప్రతి ఇంటికి చేరాలి



**గోకవరం (మనసులో మాట), అక్టోబరు 18 :** గడపగడపకి ఆర్ఎస్ఎస్ కరపత్రం అందించాలని కోరుకొండ ఖండ ఆర్ఎస్ఎస్ సమావేశంలో ముఖ్య వక్తల పిలుపు నిచ్చారు. కోరుకొండ సర్పంచ్ కర్రి గణేష్ కార్యాలయంలో ఆర్ఎస్ఎస్ కోరుకొండ ఖండ సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా శివ బాల, ఏపీ ఆర్ చౌదరి విచ్చేసి మాట్లాడుతూ ఈనెల 26వ తేదీ నుండి నవంబర్ రెండవ తేదీ వరకు గృహ సంపర్కం కార్యక్రమం నిర్వహించాలన్నారు. ఆర్ఎస్ఎస్ ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సంస్థ సాధించిన విజయాలు కరపత్రాల రూపంలో ప్రతి ఇంటికి చేరవేయాలని, ప్రతి గ్రామంలో కనీసం ఐదుగురు సభ్యులు గృహ సంపర్కం కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ మట్టా మంగరాజు, మద్దిపాటి రజిని, సామవేదపు రమణి, అడపా సుధీర్ కుమార్, సూరి ప్రసాద్, నీలపాల వెంకన్న, సత్తిరాజు సుబ్రహ్మణ్యం, గండి సత్యనారాయణ, తనకాల శ్రీనివాస రావు, సత్తి గోవింద రెడ్డి, కోనా వెంకట సురేష్, ఇనకోటి బాపన్న దొర, ఉంగరాల ఆది విష్ణు, అందే మల్లేశ్వరరావు, ఏగి సాంబశివ, దాసరి నరసింహారావు, గొంతెన బాపిరాజు, కటకం బూరయ్య, రాపేటి సూర్యచంద్రం, పెనకటి రాంబాబు, తగరంపూడి గణపతి, చింతల దేవి కన్నారావు, తదితరులు పాల్గొన్నారు

## మహిళ అనుమానాస్పద మృతి



**అనపర్తి, ( మనసులో మాట) అక్టోబర్ 18:** నమ్మి శిరీష భర్త సంతోష్ వయసు 30 అనపర్తి సింధు టవర్స్ అనపర్తి లొ ఆమెను తన భర్త అయినా సంతోష్ జండుబాం అడగగా, జండుబాం కనిపించకపోవడంతో ఇంట్లో వస్తువులు ఎక్కడ పెట్టావు నీకు తెలియదా అని భర్త మృతురాలిని మందులించినందుకు, మనస్థాపం చెంది ఇంట్లో ఉరి చేసుకుని చనిపోయినట్లు ప్రాథమిక విచారణలో తేలినది. మృతురాలి తల్లి అయిన లంక అమ్మాజీ ధవలేశ్వరం గ్రామం, ఫిర్యాది లో మృతురాలి చావుకి కారణం భర్త సంతోష్ మరియు అత్త, ఆడపడుచు వేధింపుల వలన చనిపోయినట్లుగా ఆరోపిస్తున్నారు. సదరు విషయంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయుచున్నట్లు ఎస్. ఐ. శ్రీను నాయక్ తెలియచేసారు.

# విద్యతోనే బలమైన భవిష్యత్తు

### బాలికలు చట్టాలను తెలుసుకోవాలి - మండల విద్యాశాఖ అధికారి శ్యాంబాబు





**పిఠాపురం (మనసులో మాట )అక్టోబరు 18 :** మహిళ అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖా ప్రాజెక్ట్ డైరెక్టర్ సి. హెచ్. లక్ష్మి ఆదేశాల మేరకు, పిఠాపురం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ దుర్గాదేవి ఆధ్వర్యంలో ఐసిడిఎస్ మరియు జిల్లా బాలల పరిరక్షణ విభాగం సంయుక్తంగా పిఠాపురం ఐసిడిఎస్ కార్యాలయంలో బాలికా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రాజెక్ట్ అధికారిణి దుర్గాదేవి మాట్లాడుతూ.. ఈ ఏడాది "బాలికగా నాతోనే మార్పు - రండి ముందుకు" అనే అంశంపై అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశ్యం. బాలికలు ఎదుర్కొనే లింగ అసమానతలు, విద్య, పోషణ, హక్కులు, వైద్య సంరక్షణ, హింస, బాల్య వివాహాలపై అవగాహన కల్పించడం ఈ దినోత్సవ లక్ష్యం అని తెలిపారు. మండల విద్యాశాఖ అధికారి జి. శ్యాంబాబు మాట్లాడుతూ.. విద్యార్థులకు ఒక లక్ష్యం అవసరమని, బాలికలు విద్యలో మరియు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలనీ, తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఎవరైనా బాల్య వివాహాలు లేదా లైంగిక వేధింపుల ఘటనలు ఉంటే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 లేదా పోలీసు 112 కు సమాచారం ఇవ్వాలని సూచించారు. డా.వరలక్ష్మీ మాట్లాడుతూ..కౌమార దశలో బాలబాలికలకు శరీర మార్పులపై, ఆరోగ్యపరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, సురక్షిత మరియు అసురక్షిత స్పర్శలపై అవగాహన కల్పించారు. అనంతరం అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని సందర్భంగా వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి సి. హెచ్. ఎస్. కె. దుర్గాదేవి, మండల విద్యాశాఖ అధికారి జి. శ్యాంబాబు, డాక్టర్లు వై. వినయ్, సి. హెచ్. వరలక్ష్మీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఐసిడిఎస్ సూపర్ వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

## జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కి ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ గజమాలతో సత్కారం



**ప్రత్తిపాడు (మనసులో మాట) అక్టోబర్ 18..** జగ్గంపేట పరిణయ ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సమక్షంలో శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలకు ప్రత్తిపాడు నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా తమ అనుచరులు, కూటమి శ్రేణులతో కలిసి హాజరై, నెహ్రూ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సత్య ప్రభ రాజా స్వయంగా నెహ్రూ తో కలిసి కేక్ కట్ చేయించి, ఆయనకు పుష్పగుచ్ఛం అందజేశారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నిండు నూరేళ్ల ఆ య ు ర ా ర ో గ్యా ల తో , సుఖసంతోషాలతో జీవించి ప్రజలకు మరింత సేవలందించాలని, వారు భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని ఎమ్మెల్యే సత్యప్రభ అన్నారు. ఈ వేడుకల్లో ఆమె తో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని నెహ్రూ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## కళ్ళల్లో వెలిగే కాంతులే నిజమైన దీపావళి





**తణుకు (మనసులో మాట) అక్టోబర్18.** తణుకు రైల్వే స్టేషన్ రోడ్ లో ఉన్న సాల్విన్ ఆర్మీ హోమ్ నందున్న బాలికలకు శ్రీ తారకపురి లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ పవన్ కుమార్ ఆధ్వర్యంలో 40 మంది విద్యార్థులకు దీపావళి పండుగ సందర్భంగా బట్టలు,దీపావళి టపాసులు,స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వావిలాల సరళ దేవి మాట్లాడుతూ ఈ కార్యక్రమం గత 12 సంవత్సరాల నుంచి హోం లో ఉన్న విద్యార్థులకు తమ వంతు గా పంపిణీ జరుగుతుంది అని ఆమె అన్నారు. దీపావళి పండుగ అర్థాన్ని తెలుపుతూ బాలికలకు బట్టలు, మతాబులు పంపిణీ చేసారు. దీపావళి టపాసులు కాలుస్తున్నప్పుడు వాళ్ళ కళ్ళల్లోనే వెలిగే కాంతులే అసలైన దీపావళిగా భావిస్తాను అని తెలిపారు. కార్యక్రమానికి రీజనల్ చైర్ పర్సన్ లైన్ సుంకర శ్రీనివాస్ అతిధిగా పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంత మంచి కార్యక్రమానికి ఆహ్వానించిన తారకాపురి లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ సెక్రటరీలను అభినందిచారు. చక్కని సేవలను ప్రజలకు అందిస్తున్న సరళ దేవి అందరికీ ఆదర్శం అన్నారు. వారి సూచనలతో ఈ క్లబ్ మరింత ఉన్నత స్థితికి వెళ్లాలని కోరుకున్నారు. క్లబ్ ప్రెసిడెంట్ వావిలాల పవన్ కుమార్ మాట్లాడుతూ అమ్మ చేసే సేవలు నాకు స్ఫూర్తిదాయకమన్నారు. సెక్రటరీ రాంకుమార్ మాట్లాడుతూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న మాకు ఈ దీపావళి సేవా కార్యక్రమం అత్యంత ఆనందాన్నిచ్చింది అని అన్నారు.ట్రెజర్ గోపి కృష్ణ,లైన్ మెంబర్స్ బెజవాడ సూరి బాబు, కె.శ్యామల, జి.సోమశేఖర్ అభినందన తెలుపుతూ పలు విషయాలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో లైన్ సీనియర్ నాయకులు డాక్టర్ నాగేశ్వరావు, బత్తుల వెంకటరమణ, బి.సత్య కుమారి,గుప్తా రమేష్, ఎం. జ్యోతి బి. హోం నడిపే టీచర్ జె. స్వరాజ్యం తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు నూతన మండల కమిటీ ఎన్నిక




**పిఠాపురం, (మనసులో మాట) అక్టోబరు 18.** సిఐటియు మండల మూడవ మహాసభ స్థానిక బైపాస్ రోడ్డు వద్ద ఉన్న భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయంలో కరణం విశ్వనాధం అధ్యక్షతన జరిగింది,ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా అధ్యక్షులు డి శేషాబాబ్జి హాజరయ్యి మాట్లాడుతూ రాష్ట్రంలో కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుండా గత ప్రభుత్వంలో చేస్తున్న తప్పులు కూటమి ప్రభుత్వం కూడా చేసుకుంటూ పోతుందని విమర్శించారు,10 గంటల పని విధానాన్ని తీసుకువచ్చి కార్మికుల పై పని భారాన్ని మరింత పెంచుతున్నారన్నారు.గతంలో కార్మిక చట్టాలు రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్ లు తీసుకువచ్చి రాష్టలకు ఇవి అమలుచేయాలని కేంద్ర ప్రభుత్వం చెపుతుంటే రాష్ట్ర ప్రభుత్వం వాటిని అమలు చేయడం దారుణం అన్నారు.విశాఖ స్టీల్ ప్లాంట్ కి కావలసినవి నిధులు కాదని గనులు కేటాయించి దాన్ని ప్రభుత్వ ఆధీనంలోనే కొనసాగేలాగా చూడాలన్నారు.కూటమి ప్రభుత్వం అధికరంలోకి వచ్చి 17 నెలలు కావస్తున్న నేటికీ కూడా భవన నిర్మాణ కార్మికులకి వెల్ఫేర్ బోర్డు పునర్ధరణ చేస్తాం అని చెప్పిన వాగ్దానాన్ని మరిచారన్నారు.ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న స్కీమ్ వర్కర్లకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం వేతనాలు చెల్లించాలని ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. అనంతరం సిఐటియు మండల నూతన కమిటీ కన్వీనర్ గా కుంచె చిన్న, కో కన్వీనర్లుగా జి వీరబాబు,విజయశాంత, ఎం పద్మావతి,పప్పుల వీరబాబు,ఏ లోవరాజు, పి సూర్యచక్రం, అప్పన్న బాబు, డి సత్యనారాయణ, సభ్యులుగా ఎం సూరిబాబు,దుర్గ, సుజాత, గోవిందు, డి,నాగేశ్వం రావు,మోహనాచార్యులు మణికంఠ,వి సూర్యనారాయ ణ, గోపాలకృష్ణ, తదితరులు ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో గొల్లప్రోలు యూ, కొత్తపల్లి మండలాల సిఐటియు కార్యదర్శులు ఓ నందీశ్వర రావు కే సత్యనారాయణ,సిఐటియు అనుబంధ ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మీసాల వెంకన్న ఆలయంలో ప్రత్యేక పూజలు - అన్నదానం



**యానాం(మనసులో మాట) అక్టోబరు 18:** కేంద్రపాలిత ప్రాంతమైన యానంలో కొలువై ఉన్న రెడ్డి రాజుల కాలంనాటి పురాతన ఆలయమైన శ్రీ భూ సమేత వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. సుంకర ప్రణవ్ కార్తీక్, మద్దింశెట్టి ఏసుబాబు, గుబ్బల పరంజ్యోతి, బృందం సుమారు 700 మంది భక్తులకు అన్నసంరాధన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి శనివారం దాతల సహకారంతో అన్న సమారాధన కార్యక్రమాన్ని ఇటీవల ప్రారంభించామని, దీనికి దాతల నుంచి మంచి స్పందన వస్తుందని ఆలయ ప్రధాన అర్చకులు పెద్దింటి రఘురాం వినోద్ తెలిపారు.



### రాజానగరం మండలంలో

## అక్రమంగా గ్రావెల్ త్రవ్వకాలు

**- జిల్లా గనులు, భూగర్భ శాఖ అధికారుల ఆకస్మిక తనిఖీలు**

**- సీజ్ చేసిన యంత్రాలు, వాహనాలు**

**రాజానగరం (మనసులో మాట)అక్టోబరు 18 :** రాజానగరం మండలంలోని కొండగుంటూరు గ్రామ పరిధిలో 132 కేవీ బొమ్మూరు - కొండగుంటూరు హై టెన్షన్ విద్యుత్తు లైన్ సమీపంలో అక్రమంగా గ్రావెల్ త్రవ్వకాలు జరుగుతున్నాయి. ఈ మేరకు అందిన సమాచారంపై శనివారం జిల్లా గనులు, భూగర్భ శాఖ అధికారి డీ ఫణి భూషణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫణి భూషన్ రెడ్డి మాట్లాడుతూ అక్రమ త్రవ్వకాలను అరికట్టేందుకు జిల్లాలో నిరంతరం పర్యవేక్షణ కొనసాగుతుందని, నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ సంయుక్త తనిఖీలో జిల్లా గనులు, భూగర్భ శాఖతోపాటు ఏపీ ట్రాన్స్కో అధికారులు కూడా పాల్గొన్నారు. అక్రమ త్రవ్వకాలకు ఉపయోగిస్తున్న ఒక ప్రొక్లెయిన్, రెండు టిప్పర్లు, ఒక ట్రాక్టర్లను గుర్తించారు. తనిఖీ అనంతరం యంత్రాలు, వాహనాలను సీజ్ చేయడానికి సిబ్బందిని పంపేలా రాజమహేంద్రవరం ఆర్డీఓ తో చర్చించి తగిన చర్యలు చేపట్టినట్లు జిల్లా గనులు అధికారి డీ ఫణి భూషణ్ రెడ్డి తెలిపారు. ఆ మేరకు సదరు వాహనాలు సీజ్ చేయడం జరిగిందన్నారు. ఈ తనిఖీలో జ్యోతిర్మయి (రాయల్టీ ఇన్స్పెక్టర్), శ్రీనివాస్ (సర్వేయర్) పాల్గొన్నారు. విద్యుత్తు శాఖ డీఈఈ జీవీ సత్యనారాయణ, ఏఈ ఎన్ వెంకటేశ్వరరావు, ఎల్ఎం జే అచ్యుత రామయ్య పాల్గొన్నారు.

### అన్ని ఇసుక స్టాక్ యార్డుల నుండి నిర్మాణ రంగానికి అనుగుణంగా

## ఇసుక సరఫరా చేయాలి

### జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్



**అమలాపురం (మనసులో మాట) అక్టోబరు 18:** జిల్లాలో ఉన్న అన్ని ఇసుక స్టాక్ యార్డు నుండి నిర్మాణ రంగ డిమాండ్ కనుగు ణంగా ఇసుకను సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ కమిటీ సభ్యులను ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం సభ్యుల తో నిర్వహించి, ఇసుక యార్డులలో ఇసుక విక్రయాలు ఓపెన్ రీచెస్లో ఈనెల 16 నుండి ఇసుక త్రవ్వకాలు పునరుద్ధరణ వశిష్ట, గౌతమి నదులలో సెమీ మెకా నైజుడ్, పట్టాభూములలో ఇసుక త్రవ్వకాలు, ప్రస్తుతం ఉన్న అనుమతులు, పెండింగ్ రీచ్లు అంశాలపై సమీక్షించారు. అదేవిధంగా స్టాక్ యార్డులో అందుబాటులో ఉన్న ఇసుక నిల్వలు,నిర్మా ణరంగానికి డిమాండ్కు అనుగుణంగా సరఫరా చేస్తూ నిర్మాణ రంగానికి ఎటువంటి ఆటంకం లేకుండా సభ్యులు పాటుపడాలన్నారు. స్టాక్ యార్డులో ఇసుక నిల్వలు సంపూర్ణ పరిమాణం, ధర వివరాలు ప్రతి రోజు భూ గర్భ గనులు శాఖ అధికారిక వెబ్ సైట్లో అప్‌డేట్ చేస్తూ పారదర్శకంగా ఇసుక సరఫరా చేయాలని ఆదేశించారు. ప్రతి కస్టమర్‌కు రోజువారి పరిమితి ప్రకారం ఇసుక సరఫరా చేయా లని తద్వారా ఎక్కువ మందికి లబ్ధిపొందేలా చర్యలు తీసుకో వాలన్నారు. నిర్మాణ రంగానికి ఇసుక డిమాండ్ ప్రకారం నిర్మాణ రంగంలో పెరుగుతున్న ఇసుక డి మాండ్ ను తీర్చేం దుకు కొత్త ఇసుక రీచులు అన్వే షించా లన్నారు. ఈనెల 16 నుండి అనుమతులు ఉన్న 27 రీచులలో ఇసుక త్రవ్వకాలు పునరుద్ధరణకు ఆదేశాలు ఇవ్వడం జరిగిం దన్నారు. రుతుపవనాల సీజన్లో స్టాకీ యార్డుల నందు సుమారుగా 10 లక్షల మెట్రిక్ టన్నులు నిలువ ఉంచగా వీటిలో స్టాక్ యార్డ్ నుండి 3 లక్షల 72 వేల 431 విక్రయాలు జరిగాయని ఇంకా యార్డుల నందు 6, 27, 951 మెట్రిక్ టన్నులు ఇసుక నిల్వలు ఉన్నాయన్నారు. బల్క్ బుకింగ్ విధానం ద్వారా భారీ నిర్మాణ ప్రాజెక్టులకు ఇసుకను పొందవచ్చునన్నారు జిల్లా స్థాయి కమిటీ స్టాక్ యార్డుల నిర్వహణ, సరఫరా, ట్రాన్స్పోర్ట్, ధర నియంత్రణ బాధ్యతలను కమిటీ సక్రమంగా నిర్వహిం చాలన్నారు అక్రమ ఇసుక తవ్వకాలు అక్రమ ఇసుక రవాణా నిరోధానికి జిపిఎస్ రెగ్యులర్ వెరిఫికేషన్ ఉండా లన్నారు.అక్రమ ఇసుక నిల్వ, బ్లాక్ మార్కెట్ నిరోధానికి ప్రభుత్వపరంగా పటిష్టమైన చర్యలు గైకొనాలన్నారు. ఉచిత ఇసుక విధానం ద్వారా ప్రజలం దరికీ ప్రయోజనం చేకూరాల న్నారు .వ్యవస్థలో ఉన్న లోపా లను వినియోగించి దుర్వి నియోగం చేసే అవకాశాలు లే కుండా నిబంధనలను మరింత కఠినంగా అమలు చేయాలన్నా రు. అక్రమ ఇసుక త్రవ్వకాలు రవాణా అంశాలపై నిఘా వ్యవ స్థను పటిష్టం గావించాలన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా భూగర్భ గనుల శాఖ సహాయ సంచాల కులు ఎల్ వంశీధర్ రెడ్డి ,ఆర్డీవోలు కే మాధవి పి శ్రీకర్ డి అఖిల డిపిఓ శాంత లక్ష్మి జిల్లా రవాణా అధికారి డి శ్రీనివా సరావు ఆర్ అండ్ బి ఎస్సీ బి రాము పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## సత్యదేవుని మాలధారణతో ముక్తి పొందవచ్చు



**ప్రత్తిపాడు (మన సులో మాట), అక్టోబరు 18:** ప్రముఖ పుణ్య క్షేత్రమైన అన్నవరం రత్నగిరి కొండపై కొలువైయున్న శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి మాలాధారణ ఆచరించి స్వామి వారి కృపా కటాక్షం పొందాలని సత్య దీక్ష ప్రచారకర్త నల్లమిల్లి కృష్ణబాబు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవస్థానం ఈఓ సుబ్బారావు, చైర్మన్ రోహిత్ ఆదేశాల మేరకు శనివారం ఆయన మండల కేంద్రం ప్రత్తిపాడు ధర్మవరం గ్రామాలలో కరపత్రాలను అందజేశారు.ఈ నెల 26నుండి నవంబరు 13 వరకు పద్దెనిమిది రోజుల పాటు పాటించే సత్య దేవుని మాలధారణతో బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల దీక్ష చేసిన పలితం దక్కుతుందన్నారు. అలాగే నవంబరు 2న తెప్పమహోత్సవం, 5న గిరి ప్రదక్షిణ కార్యక్రమాలకు భక్తులు తరలిరావాలని వారు కోరారు.



# పెర్త్‌లో ఎర్త్ ఎవరికో ?

పెర్త్, అక్టోబర్ 18: భారత వన్డే క్రికెట్‌లో సరికొత్త శకానికి తెరలేవబోతోంది. కొత్త కెప్టె న్ శుభ్‌మన్ గిల్ తొలిసారి వన్డే ఫార్మాట్‌లో జట్టును లీడ్ చేయబోతున్నాడు. మిషన్ వన్డే ప్రపంచకప్‌కు ఆస్ట్రేలియా టూర్ నుంచే శ్రీ కారం చుట్టిన టీమిండియా ఆదివారం పెర్త్ వేదికగా తొలి వన్డే ఆడబోతోంది. మూడు వన్డేల సిరీస్‌లో తొలి మ్యాచ్ గెలిచి శుభారం భం చేయాలని ఇరు జట్లు భావిస్తున్నాయి. ప్రపంచ క్రికెట్‌లో రెండు అత్యుత్తమ జట్లు తలపడుతుండడంతో క్రికెట్ అభిమానుల్లో ఎక్కడలేని ఆసక్తి నెలకొంది. నిజానికి భారత్, ఆసీస్ ఏ ఫార్మాట్‌లో తలపడినా హెూరాహెూరీ పోటీనే ఉంటుంది. ప్రస్తుతం ఈ సిరీ స్ కూడా నువ్వా నేనా అన్నట్టు సాగడం ఖా యమయితే ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్‌లో స్టార్ ప్లేయర్స్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీపైనే అందరి చూపు ఉంది. టీ20, టెస్టులకు వీడ్కోలు పలికిన తర్వాత వన్డేల్లో మాత్రమే ఆడుతున్న రోకో ద్వయం మళ్ళీ చాలారోజులకు గ్రౌండ్‌లో అడుగుపెడుతోంది. వన్డే ప్రపంచకప్ ఆడడమే లక్ష్యంగా పెట్టుకున్న రోహిత్, కోహ్లీ ఈ సిరీస్‌లో రాణించడంపైనే వారి ఫ్యూచర్ డిసైడ్ కాబోతోంది. అదే సమయంలో కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు కూడా ఈ సిరీస్ పరీక్షగానే చెప్పాలి. ఇంగ్లాండ్ టూర్ లో టెస్ట్ కెప్టెన్‌గా ఆకట్టుకున్న గిల్ ఇప్పుడు వన్డే ఫార్మాట్‌లో జట్టును ఎలా నడిపిస్తాడనేది ఆసక్తికరంగా మారిందితుది జట్టు కూర్పును చూస్తే ఓపెనర్లుగా గిల్, రోహిత్ రానున్నారు. వన్ డౌన్‌లో విరాట్ కోహ్లీ.. ఆ తర్వాత శ్రేయాస్ అయ్యర్, కేఎల్ రాహుల్ బ్యాటింగ్‌ను నడిపించనున్నారు. రాహుల్ వికెట్ కీపింగ్ బాధ్యతలను కూడా తీసుకున్నాడు. ఆరో స్థానంలో తెలుగుతేజం నితీష్ కుమార్ రెడ్డిపై అంచనాలున్నాయి. పాండ్యా స్థానంలో వచ్చిన నితీష్ ఈ అనకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పట్టుదలగా ఉన్నాడు. మరోవైపు బౌలింగ్ కాంబినేషన్ ఆసక్తిని రేకెత్తిస్తోంది. సాధారణంగా ఆసీస్ పిచ్ లు ఫాస్ట్ బౌలర్లకు అనుకూలంగా ఉం టాయి. పెర్త్ వికెట్ కాస్త బ్యాటర్లకు కూ డా అనుకూలిస్తుంది. దీంతో ఆల్‌రౌండర్లకు ఎక్కువ ప్రాధాన్యతనివ్వొచ్చు. అయితే స్పిన్ విభాగంలో అక్షర్ పటేల్‌కు చోటు ఖాయం. మరో స్పిన్నర్‌గా వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్‌లో ఒకరికే ప్లేస్ ఉంటుంది. పేస్ విభాగాన్ని సిరాజ్ లీడ్ చేయనుండగా.. అర్షదీప్‌సింగ్‌తో పాటు మూడో పేసర్‌గా హర్షిత్ రాణా లేదా ప్రసిద్ధ కృష్ణలలో ఒకరికి చోటు దక్కుతుందిమరోవైపు ఆస్ట్రేలియాను వరుస గాయా లు వెంటాడుతున్నాయి. ప్యాట్ కమ్మిన్స్ లేకపోవడంతో మిచెల్ మార్ష్ సారథిగా బాధ్య తలు తీసుకున్నాడు. కామెరూన్ గ్రీన్, మాక్స్‌వెల్ గాయాలతో దూరమవగా...ఆడమ్ జంపా తొలి వన్డేకు అందుబాటులో లేడు. అయినప్పటకీ ఆసీస్ పేస్ ఎటాక్ బలంగానే ఉంది. హ్యాజిల్‌వుడ్, మిచెల్ స్టార్క్, నాథన్ ఎల్లిస్ కీలకం కానున్నారు. జంపా స్థానంలో మమ్యాట్ కునే మన్ స్పిన్నర్‌గా రానున్నాడు. మ్యాట్ రెన్షా, మిఛ్ ఓవెన్ ఈ మ్యాచ్ తో అరంగేట్రం చేయనున్నారు. గత రికార్డులు : ఓవరాల్‌గా ఇరు జట్లు 152 మ్యాచ్‌లలో తలపడితే ఆసీస్ 84, భారత్ 58 సార్లు గెలిచాయి. 10 మ్యాచ్‌లలో ఫలితం తేలలేదు.పిచ్ రిపోర్ట్ : పెర్త్ పిచ్ సాధారణంగా ఫాస్ట్ బౌలర్లకు అనుకూలంగా ఉంటుంది. ఈ పిచ్‌పై పరుగులు చేసేందుకు బ్యాటర్లు ఇబ్బంది పడుతుంటారు. షాట్ సెలక్షన్‌లో తెలివిగా ఉండి, ఓపిగ్గా ఆడకుంటే మాత్రం తక్కువ స్కోరుకే పరిమితమవ్వాల్సి ఉంటుందివర్షం ముప్పు : ఈ మ్యాచ్‌కు వర్షం అడ్డంకిగా నిలిచే అవకాశాలున్నాయి. వెదర్ రిపోర్ట్ ప్రకారం ఆదివారం 63 శాతం వర్షం పడే అవకాశమున్నట్టు తెలుస్తోంది.దీంతో మ్యాచ్‌కు పలుసార్లు అంతరాయం కలగవచ్చుభారత్ తుది జట్టు (అంచనా): గిల్(కెప్టెన్), రోహిత్, కోహ్లీ, శ్రేయాస్,రాహుల్(కీపర్) ,నితీష్,అక్షర్ పటేల్,వాషింగ్టన్ సుందర్/కుల్దీప్,సిరాజ్,అర్షదీప్,హర్షిత్ ణా/ప్రసిద్ధ కృషఆస్ట్రేలియా తుది జట్టు





# మహిళల వన్డే ప్రపంచకప్

ఇండోర్, అక్టోబర్ 18: మహిళల వన్డే ప్రపంచకప్‌లో భారత జట్టు డూ ఆర్ డై మ్యాచ్‌కు సిద్ధమైంది. వరుస ఓటములతో సెమీస్ అవకాశాలను సంక్లిష్టం చేసుకున్న భారత్ ఆదివారం ఇండోర్ వేదికగా ఇంగ్లాండ్‌తో తలపడబోతోంది. మెగాటోర్నీని వరు సగా రెండు విజయాలతో ఘనంగా ఆరంభించిన హర్మన్ ప్రీత్ కౌర్ అండ్ టీమ్ తర్వా త వరుసగా సౌతాఫ్రికా, ఆస్ట్రేలియా చేతిలో పరాజయం పాలైంది. ప్రస్తుతం 4 పాయింట్లతో నాలుగో స్థానంలో కొనసాగుతున్న భారత్ ఇతర జట్లతో సంబంధం లేకుండా సెమీఫైనల్‌కు చేరాలంటే మిగిలిన 3 మ్యాచ్ లూ గెలిచి తీరాల్సిందే. ఒక్కటి ఓడినా రన్‌రేట్, ఇతర జట్ల సమీకరణాలపై ఇంగ్లాండ్ తో భారత్‌కు చావోరేవోఆధారపడాల్సి ఉం టుందిదీంతో ఇంగ్లాండ్‌తో మ్యాచ్ ఒకవిధంగా భారత్‌కు చావోరేవో పోరుగానే చెప్పాలి. నిజానికి ఈ టోర్నీ ఆరంభానికి ముందు టీమిండియా ఆసీస్‌తో సిరీస్‌లో బాగానే ఆడింది. తీరా వరల్డ్‌కప్‌లో మాత్రం నిరాశపరుస్తోంది. బ్యాటింగ్‌లో హర్మన్‌ప్రీత్‌కౌర్ వైఫల్యం మిడిలార్డర్‌పై ఒత్తిడి పెంచు తోంది. ఆరంభ మ్యాచ్‌లలో నిరాశపరిచిన స్మృతి మంధాన గత మ్యాచ్‌లో మళ్ళీ ఫామ్ అందుకుంది. మిగిలిన బ్యాటర్లు కూడా నిలకడగా రాణిస్తే మంచి స్కోర్లు చేయొచ్చు. అ టు బ్యాటర్లు ఎక్కువ డాట్ బాల్స్ ఆడుతుండడం కూడా మైనస్‌గా మారింది. గత నాలు గు మ్యాచ్‌లలోనూ ఇతర జట్లతో పోలి స్తే మన జట్టే ఎక్కువ డాట్ బాల్స్ ఆడింది. కెప్టెన్‌గానూ హర్మన్ ప్రీత్ నిరాశపరుస్తోందిఫీల్డింగ్ మోహరింపు, బౌలర్ల మార్పు వంటి కీలక అంశాల్లో వ్యూహాత్మకంగా వ్యవహరించలేకపోవడం విమర్శలకు తావిస్తోంది. ఇది లా ఉంటే బౌలర్ల వైఫల్యం కూడా భారత్ కొంపముంచుతోంది. నిజానికి సౌతాఫ్రికా, ఆసీస్ మ్యాచ్‌లఉ రెండూ కూడా భారత్ గెలవాల్సినవే. డెత్ ఓవర్లలో పేలవ బౌలింగ్‌తో ప్రత్యర్థికి మ్యాచ్‌లను అప్పగించింది. బౌలిం గ్ కాంబినేషన్‌లో మార్పులు చేయకుంటే మాత్రం కష్టమే. ఆరో బౌలర్ కోటాలో ఆల్‌రౌండర్ రాధాయాదవ్‌ను జట్టులోకి తీసు కుంటే మంచిది. ఫీల్డింగ్ పరంగా బాగానే రాణిస్తుండడం కాస్త రిలీఫ్‌మరోవైపు ఇంగ్లాండ్ వరుస విజయాల తో అదరగొడుతోంది. సౌతాఫ్రికా, శ్రీలం క, పాకిస్థాన్ జట్లపై గెలిచి ప్రస్తుతం పా యిం ట్ల పట్టికలో మూడో ప్లేస్‌లో కొనసాగుతోం ది. ఇప్పుడు భారత్‌పై గెలిస్తే ఇంగ్లాండ్ దా దాపుగా సెమీస్‌కు చేరినట్టే. పాక్ తో మ్యాచ్ లో ఇంగ్లాండ్‌ను వరుణుడు కాపాడాడు. ఆ జట్టు 31 ఓవర్లలో కేవలం 131 పరుగులే చేసింది. వర్షంతో మ్యాచ్ రద్దవడం తో ఓట మి తప్పించుకోగలిగింది. అలాగని ఇంగ్లాండ్‌ను తేలిగ్గా తీసుకుంటే ప్రమాదమే.

## సాత్విక్ జోడీ ఔట్‌చిరాగ్, సాత్విక్

ఒడెన్స్ (డెన్మార్క్): డెన్మార్క్ ఓపెన్ సూపర్ 750 టోర్నమెంట్లో సాత్విక్ సాయిరాజ్–చిరాగ్ శెట్టి పోరాటం ముగిసింది. శనివారం పురుషుల డబుల్స్ సెమీఫైనల్లో సాత్విక్ జంట 21–23, 21–18, 16–21తో తకురో హెూకి–యుగో కొబాయషి (జపాన్) జోడీ చేతిలో ఓడింది. పోరాడినా తొలి గేమ్‌ను చేజార్చుకున్న సాత్విక్ జంట.. రెండో గేమ్‌లో దూకుడుగా ఆడింది. ప్రత్యర్థి జోడీ నుంచి పోటీ ఎదురైనా గేమ్ గెలిచి మ్యాచ్‌లో నిలిచింది. నిర్ణయాత్మక మూడో గేమ్‌లో ఒక దశలో 11–10తో ఉన్న భారత జంట.. తర్వాత లయ కోల్పోయింది. వరుస తప్పిదాలతో పాయింట్లు చేజార్చుకుని ఓటమి చవిచూసింది.



# రోహిత్.. విరాట్.. కావాలి సూపర్ హిట్



టీమ్‌ఇండియా దిగ్గజ క్రికెటర్లు రోహిత్ శర్మ విరాట్ కోహ్లీ ఎట్టకేలకు మైదానంలో కనిపించనున్నారు. రేపటి నుంచి (అక్టోబర్ 19) భారత జట్టు ఆస్ట్రేలియాలో పర్యటించనుంది. ఈ నేపథ్యంలో మూడు వన్డేలు, అయిదు టీ20 మ్యాచ్‌లు ఆడనుంది. ఇప్పటికే టెస్ట్, టీ20 ఫార్మాట్‌కు వీడ్కోలు పలికిన రోహిత్, విరాట్ ఆసీస్‌తో వన్డే మ్యాచ్‌లు ఆడనున్నారు. వీరిద్దరూ చివరిసారిగా ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో (%×జజ జష్ట్రుఎజూఅశీఅం ుతీశీజూష్ట్రఎ%) భాగంగా న్యూజిలాండ్‌తో టీమ్‌ఇండియాకు జరిగిన ఫైనల్ పోరులో కనిపించారు. అప్పటినుంచి వారు అంతర్జాతీయ క్రికెట్‌కు దూరంగా ఉన్నారు. తిరిగి దాదాపు 7 నెలల విరామం తర్వాత బ్యాట్ పట్టనున్నారు. ఈ నేపథ్యలో రో–కో పునరాగమనం కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారకోహ్లీకి అద్భుతమైన అవకాశంఆసీస్ గడ్డపై విరాట్‌కు మంచి రికార్డే ఉంది. ఇప్పటివరకు అక్కడ 29 వన్డేలు ఆడిన అతడు 51.03 సగటుతో 1,327 పరుగులు చేశాడు. అతడు మరో 54 పరుగులు చేస్తే.. అద్భుతమైన రికార్డ్‌ను సొంతం చేసుకొనే అవకాశం ఉంది. కోహ్లీ ప్రస్తుతం వన్డేల్లో 14,181 పరుగులతో మూడో స్థానంలో ఉన్నాడు. అతడి ముందు కుమార్ సంగక్కర (14,234), సచిన్ తెందూల్కర్ (18,426) మాత్రమే ఉన్నారు. ఈ ఆసీస్ టూర్‌లో అతడు.. శ్రీలంక మాజీ ఆటగాడు సంగక్కరను అధిగమించే అవకాశముందిరో'హిట్' శర్మ కోసం.ఆస్ట్రేలియాలో ఇప్పటివరకు 30 వన్డేలు ఆడిన రోహిత్ 53.12 సగటుతో 1,328 పరుగులు చేశాడు. ఇందులో అయిదు సెంచరీలు, నాలుగు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. 171లి అతడి వ్యక్తిగత అత్యధిక స్కోర్. అలాగే ఇప్పటివరకు 499 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన రోహిత్, రేపు (అక్టోబర్ 19) ఆసీస్‌తో జరగబోయే పోరుతో 500వ మైలురాయిని అందుకోనున్నాడు. అతడి కంటే ముందు కేవలం నలుగురు భారత క్రికెటర్లు మాత్రమే ఉన్నారు. సచిన్ తెందూల్కర్ (664), విరాట్ కోహ్లీ (550), ఎంఎస్ ధోని (538), రాహుల్ ద్రవిడ్ (509).. రోహిత్ కంటే ముందు ఆ రికార్డ్ సొంతం చేసుకున్నారు.అలాగే రోహిత్ శర్మ ప్రస్తుతం వన్డేల్లో 344 సిక్స్‌లతో రెండో స్థానంలో ఉన్నాడు. అతడి కంటే ముందు షాహిద్ అఫ్రిదీ (351) మాత్రమే ఉన్నాడు. ఈ సిరీస్‌లో రోహిత్ మరో 8 సిక్స్‌లు కొడితే.. ఆ రికార్డును అధిగమించే అవకాశముంది. హిట్‌మ్యాన్ బ్యాట్‌తో చెలరేగి మరో సెంచరీ బాదితే.. అతడికది 50వ అంతర్జాతీయ శత కం అవుతుంది. భారత క్రికెట్ చరిత్రలో ఈ ఘనత సాధిం చిన తొమ్మిదో ఆటగాడిగా అతడు నిలిచే అవకాశముందిఇలా రో–కో ద్వయం పునరాగమనంలో ఘనమైన రికార్డులు సాధించే అవకాశముంది. మరికొన్ని గంటల్లోనే వారు మైదానంలో బ్యాటింగ్ చేసూనిపించనున్నారు. దీనికోసం

## అమాయకులను బలితీసుకుంటారా? మీతో చేయి కలపం..



కయ్యాలమారి పాకిస్థాన్ అఫ్గానిస్థాన్‌లోని ఈస్టన్ పాక్టికా ప్రావిన్స్‌పై వైమానిక దాడికి పాల్పడింది. ఈ ఘటనలో 8 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో ఏడుగురు క్షతగాత్రులయ్యారు. మృతుల్లో ముగ్గురు దేశవాళీ క్రికెటర్లు ఉన్నట్లు అఫ్గానిస్థాన్ క్రికెట్ బోర్డు ధ్రువీకరించింది. అలాగే వచ్చే నెలలో పాకిస్థాన్, శ్రీలంక జట్లతో జరగనున్న ముక్కోణపు సిరీస్ నుంచి తమ టీమ్ వైదొలుగుతున్నట్లు ఏసీబీ ప్రకటించింది. పాకిస్థాన్ వైమానిక దళం చేసిన ఈ దాడిపై అఫ్గానిస్థాన్ మాజీ క్రికెటర్ కరీం సాదిక్ స్పందించాడు. దీన్నో పిరికి చర్యగా అతడు అభివర్ణించాడు.పాక్ దాడిలో అఫ్గానిస్థాన్ యువ క్రికెటర్లు ముగ్గురు మృతి చెందడంతో, తాము మా దేశంలో చాలా మంది పేదవారున్నారు. కేవలం ఒక్కపూట తినగల స్థోమత మాత్రమే వారికి ఉంది. అలాంటి అమాయకులపై పాకిస్థాన్ పిరికిదాడికి పాల్పడింది. ఇవి మా క్రికెట్‌ను ఆపలేవు. మేం టీమ్‌ఇండియా క్రికెటర్లలానే ఇకపై పాకిస్థాన్‌తో కరచాలనం చేయం' అని కరీం సాదిక్ వివరించాడుఅఫ్గాన్ వెళ్లిపోయినా.. షెడ్యూల్ ప్రకారమే ట్రై సిరీస్: పాక్ బోర్డుతాజా దాడుల నేపథ్యంలో.. నవంబర్‌లో పాకిస్థాన్ వేదికగా జరగనున్న ముక్కోణపు సిరీస్ నుంచి తాము వైదొలుగుతున్నట్లు అఫ్గానిస్థాన్ క్రికెట్ బోర్డు ప్రకటించింది. దీనిపై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు స్పందించింది. 'ముక్కోణపు సిరీస్ ఆగదు. శ్రీలంక, పాకిస్థాన్‌తో తలపడబోయే మూడో దేశ జట్టును త్వరలోనే ప్రకటిస్తాం' అని పేర్కొంది.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# నేనేమీ పర్ఫెక్ట్ కాదు, తప్పులు చేశా! కానీ..



సౌత్ స్టార్ హీరోయిన్ సమంత వివిధ రీజన్స్ తో ఈ మధ్య ఎక్కువగా వార్తల్లో నిలుస్తున్నారు. మయోసైటిస్ కారణంగా సినిమాల నుంచి కాస్త బ్రేక్ తీసుకున్న సమంత, దాన్నుంచి కోలుకుని ఇప్పుడు మళ్లీ స్క్రీన్ పై సందడి చేయడానికి రెడీ అయ్యారు. కెరీర్లో బిజీ అయ్యేందుకు ప్రయత్నిస్తూ, అందులో భాగంగానే సినిమాలు, బ్రాండ్ ఎండార్స్‌మెంట్స్ తో బిజీ అవుతున్నారుఎన్నో ఎదురుదెబ్బలు తినారీసెంట్ గా ఎన్డీ టీవీ వరల్డ్ సమ్మిట్ లో పాల్గొన్న సమంత ఆ కార్యక్రమంలో తన కెరీర్ తో పాటూ పర్సనల్ విషయాల గురించి కూడా ప్రస్తావించారు. తన లైఫ్ లో జరిగిన ప్రతీదీ ప్రజల సమక్షంలోనే జరిగిందని చెప్పిన సమంత, హెల్త్ విషయంలో ఎంతో ఇబ్బంది పడ్డానని, అయినప్పటికీ ఆ టైమ్ లో తనపై ఎన్నో విమర్శలొచ్చాయని, సోషల్ మీడియాలో అలా ఉండబట్టే ఇలా జరిగిందని తీర్పులు కూడా ఇచ్చేశారని, తన లైఫ్ లో జరిగే వాటికి తనక్కూడా ఆన్సర్ తెలియదని, కానీ వాటి గురించే మాట్లాడాల్సి వస్తుందని, తానేమీ పర్ఫెక్ట్ కాదని, తాను కూడా జీవితంలో తప్పులు చేసి ఉండొచ్చని, ఎదురుదెబ్బలు తిన్నానని, కానీ ఇప్పుడు బెటర్ అయ్యానని చెప్పుకొచ్చారు సమంతఅందుకే పుష్పలో ఐటెం సాంగ్ చేశఎంత స్టార్ హీరోయిన్ అయినప్పటికీ సమంత ఇమేజ్ కు ఓ తరహా పాత్రలే వచ్చేవి. అందుకే ఇమేజ్ మేకింగ్ కంటే సెల్ఫ్ ఛాలెంజ్ ముఖ్యమని భావించిన సమంత తన కెరీర్ ను నెక్ట్స్ లెవెల్ కు తీసుకెళ్లే పాత్రలు చేయాలని కోరుకుని అందులో భాగంగానే పుష్పలో ఐటెం సాంగ్ చేసినట్టు చెప్పుకొచ్చారు. ఐటెం సాంగ్ చేయాలనే డెసిషన్ తన పర్సనల్ అని, తన బౌండరీస్ ఏంటో తెలుసుకోవడానికే తాను ఆ సాంగ్ ను చేశానని ఆమె పేర్కొన్నారుపట్టించుకోవడం మానేతాను సెక్సీగా ఉంటానని తనకే అనిపించలేదని, అందుకే డైరెక్టర్లు కూడా తనకు బోల్డ్ క్యారెక్టర్లు ఇవ్వలేదని చెప్పిన సమంత, పుష్పలో ఐటెం సాంగ్ రూపంలో తనకు ఛాన్స్ావడంతో దాన్ని ఛాలెంజ్ గా తీసుకుని తన లిమిట్స్ ఏంటో తెలుసుకోవాలనుకున్నానని, ఎవరూ ఊహించని విధంగా ఊ అంటావా సాంగ్ కు నేషనల్ లెవెల్ లో గుర్తింపు వచ్చిందని సమంత చెప్పారు. గత కొన్నాళ్లుగా తాను అన్నింటినీ పట్టించుకోవడం మానేశానని చెప్తున్న సమంత, క్రమశిక్షణ, ప్రశాంతతకు ప్రాధాన్యత ఇస్తున్నట్టు తెలిపారు. ప్రతీ ఒక్కరికీ ఆశయాలు ఉండాలని, ఆ ఆశయాలకు ఓ ఉద్దేశం కూడా తోడవ్వాలని సమంత సూచించారు. కాగా సమంత ఆఖరిగా సిటాడెల్ లో కనిపించారు.



## సినీ 'క్రిస్మస్'..
# ఏ సినిమాలు రాబోతున్నాయి?

2025లో చూస్తుండగానే.. మరో 12 రోజుల్లో 10 నెలలు కంప్లీట్ అయిపోతున్నాయి. ఇప్పటి వరకు ఎన్నో సినిమాలు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. తమ లుక్ ను టెస్ట్ చేసుకున్నాయి. కొన్ని అనుకోకుండా హిట్స్ గా నిలిచాయి. మరికొన్ని చిత్రాలు అంచనాలు అందుకుని సత్తా చాటాయి. ఇంకొన్ని హైప్ తో రిలీజ్ అయ్యి డిజాస్టర్స్ గా నిలిచాయిఅయితే దీపావళి కానుకగా నాలుగు సినిమాలు థియేటర్స్ లో రిలీజ్ కాగా.. ఇప్పుడు క్రిస్మస్ ఫెస్టివల్ కు థియేటర్లలో సందడి చేసేందుకు పలు చిత్రాలు రెడీ అవుతున్నాయి. ఇప్పటికే మూడు సినిమాలు రిలీజ్ డేట్స్ ఫిక్స్ చేసుకోగా.. మరొక మూవీ విడుదల విషయంలో క్లారిటీ లేదు. అవే డెకాయిట్, ఫంకీ, చాంపియన్, శంబాలనిజానికి.. అన్నింటి కన్నా ముందు డెకాయిట్ మూవీ రిలీజ్ డేట్ ను ఖరారు చేసుకుంది. క్రైమ్ అండ్ యాక్షన్ డ్రామాగా పాన్ ఇండియా రేంజ్ లో రూపొందుతున్న ఆ సినిమా డిసెంబర్ 25వ తేదీన విడుదల చేస్తామని మేకర్స్ అనౌన్స్ చేశారు. కానీ హీరో అడివి శేష్ ఇటీవల గాయపడడంతో షూటింగ్ కు బ్రేక్ పడింది. దీంతో సినిమా వాయిదా పడుతుందని టాక్ వినిపిస్తోందిఅదే సమయంలో డిసెంబర్ 24వ తేదీన యంగ్ హీరో విశ్వక్ సేన్ ఫంకీ మూవీ రిలీజ్ అవ్వనున్నట్లు తెలుస్తోంది. జాతిరత్నాలు ఫేమ్ అనుదీప్ దర్శకత్వం వహిస్తున్న ఆ కామెడీ ఎంటర్టైనర్.. విడుదల తేదీని మరికొద్ది రోజుల్లో మేకర్స్ అధికారికంగా ప్రకటించనున్నారని సమాచారం. స్పెషల్ అప్డేట్ తో అనౌన్స్ చేయనున్నారటయంగ్ హీరో రోషన్ మేకా లీడ్ రోల్ లో నటిస్తున్న చాంపియన్ మూవీ.. డిసెంబర్ 25వ తేదీన రిలీజ్ కానుంది. సినిమా స్టార్ట్ అయ్యి చాలా కాలం అయినా మొన్నటి వరకు ఎలాంటి అప్డేట్ లేదు. దీంతో అనేక రూమర్స్ వచ్చాయి. రీసెంట్ గా మేకర్స్.. సినిమా విడుదల తేదీని అనౌన్స్ చేశారు. అద్భుతమైన ప్రయాణానికి సిద్ధమవ్వాలని కోరుతూ ప్రకటించారురీసెంట్ గా మరో యంగ్ హీరో ఆది సాయి కుమార్ శంబాల మూవీతో డిసెంబర్ 25వ తేదీన రానున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేసిన విషయం తెలిసిందే. మిస్టికల్ థ్రిల్లర్ గా రూపొందుతున్న ఆ మూవీ రిలీజ్ డేట్ ను ఇటీవల ప్రకటించారు. మొత్తానికి 2025 క్రిస్మస్ కు అంతా యంగ్ హీరోలే బాక్సాఫీస్ వద్ద గట్టిగా పోటీ పడనున్నారన్నమాట. మరి ఎవరు.. ఏ సినిమాతో ఎలాంటి హిట్ అందుకుంటారో వేచి చూడాలి.

# చీరకట్టులో సాంప్రదాయంగా మెరిసిన శృతిహాసన్!

హీరోయిన్లు పొట్టి పొట్టి బట్టలు వేస్తే ఎలా ఉంటుందో తెలియదు కానీ ఒకసారి చీర గానీ లేక లంగా వోనిలో గానీ కనిపిస్తే మాత్రం వారి అందాన్ని వర్ణించడానికి మాటలు కూడా రావు%హీరోయిన్లు పొట్టి పొట్టి బట్టలు వేస్తే ఎలా ఉంటుందో తెలియదు కానీ ఒకసారి చీర గానీ లేక లంగా వోనిలో గానీ కనిపిస్తే మాత్రం వారి అందాన్ని వర్ణించడానికి మాటలు కూడా రావు. అంత అద్భుతంగా కనిపిస్తారు.. మామూలుగా చీరకట్టులోనే అందం ఉట్టి పడుతుంది. అలాంటిది హీరోయిన్లు ఇలాంటి చీరకట్టులో మెరిస్తే వారి అందం మరింత రెట్టింపు అవుతుంది. అయితే తాజాగా అలాంటి చీరలోనే మెరిసింది సౌత్ హీరోయిన్ శృతిహాసన్.. తాజాగా శృతిహాసన్ చీరకట్టులో తన ట్రెడిషనల్ స్టైల్ తో మెస్మరైజ్ చేసిందితాజాగా శృతిహాసన్ సిల్వర్ కలర్ శారీలో మెరిసింది.. సిల్వర్ కలర్ శారీ తో బ్లాక్ కలర్ బ్లౌజ్ ని పెయిర్ చేసి, తన లుక్ ని మరింత ఎలిగేంట్ గా మార్చింది.. సిల్వర్ కలర్ శారీ కి లేటెస్ట్ ట్రెండింగ్ లో ఉన్న జరీ బార్డర్ ట్రెడిషనల్ వైబ్ ని తీసుకువచ్చింది.. శృతిహాసన్ చీరలో ఉన్న ఫోటోలు ఆమె లుక్ కి మరింత రిచ్ నెస్ ని యాడ్ చేసాయి. చీర యొక్క సిల్వర్ టోన్ శృతిహాసన్ అందాన్ని రెట్టింపు . అలా అద్భుతమైన చీరలో కుందనపు బొమ్మలాగా ఉన్న శృతిహాసన్ ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాని షేక్ చేయడంతో పాటు ఈమె అందానికి ఎంతోమంది బానిసలైపోతున్నారు.చాలామంది హీరోయిన్లు తమలో ఉన్న బోల్డ్ నెస్ ని చూపించడానికి పొట్టి పొట్టి బట్టలు స్టైల్ చేస్తారు. కానీ ఇలాంటి చీరకట్టులోనే వారి అందం మరింత అద్భుతంగా కనిపిస్తుంది అని కామెంట్లు పెడుతున్నారు. శృతిహాసన్ అలా తన కట్టు బొట్టుతో ఇంటర్నెట్ ని షేక్ చేస్తోంది. అలాగే ఈ ఫోటోలకు బ్లాక్ కలర్, వైట్ కలర్ హార్ట్ ఎమోజీలను క్యాప్షన్ గా పెట్టిందిశృతిహాసన్ సినిమాలు, కెరియర్ విషయానికి వస్తే..



## బ్లాక్ డ్రెస్ లో హీట్ పెంచిన
# దిశా పటాని.. ఫోటోలు వైరల్!



బాలీవుడ్ బోల్డ్ బ్యూటీ దిశా పటాని అత్యంత స్టైలిష్ నటీమణులలో ఒకరని మరోసారి నిరూపించుకుంది. తాజాగా దిశాపటాని ముంబైలో జరిగిన ఓ ఈవెంట్లో బ్లాక్ డ్రెస్ లో మెరిసింది. రీసెంట్గా ముంబైలో జరిగిన ఓ ఈవెంట్లో దిశాపటాని బ్లాక్ కలర్ షీర్ కార్సెట్ డ్రెస్ ధరించి అందర్నీ ఆకర్షించింది. దిశా పటాని అందం ఆ డ్రెస్ లో మరింత అద్భుతంగా కనిపించడమే కాకుండా చాలామందిని అసూయపడేలా చేసింది.. తన సిగ్నేచర్ స్టైలింగ్ తో ఫోటోలకు ఫోజులు ఇచ్చింది. ప్రస్తుతం దిశా పటానికి సంబంధించిన ఈ బ్లాక్ కలర్ డ్రెస్ లో ఉండే ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. దిశా పటాని బ్లాక్ కలర్ లేస్ కార్సెట్ ని ధరించి ఆమెలో ఉన్న బోల్డ్ నెస్ ని మరోసారి బయట పెట్టింది.దిశా పటాని తన బోల్డ్ నెస్ కి అనుగుణంగా ఉండే ఫిట్టెడ్ సిల్హౌట్ తో పెయిర్ చేసిన షీర్ ఫ్యాబ్రిక్ డ్రెస్ ని వేసుకుంది. అలాగే గోల్డ్ చైన్ మినీ బ్యాగ్ ని వేసుకొని కర్లీ హెయిర్ తో సింపుల్గా తన లుక్ ని కంప్లీట్ చేసింది. అలా దిశపటాని బోల్డ్ దుస్తులు వేసుకున్నప్పటికీ అక్కడ ఉన్న వారితో మాట్లాడేటప్పుడు చాలా ఆత్మవిశ్వాసంతో చిరునవ్వుతో పలకరించింది. ప్రస్తుతం దిశా పటానీకి సంబంధించిన ఈ ఫోటోలు, వీడియోలు నెట్టింట చక్కర్లు కొట్టడంతో చాలామంది అభిమానులు ఫైర్ ఎమోజీలను షేర్ చేస్తూ దిశా పటాని అంటేనే హాట్ నెస్ కి నిర్వచనం లాంటిది.. ఇలాంటి డ్రెస్ లకు దిశా పటానీ మాత్రమే అర్హురాలు అన్నట్లుగా కామెంట్లు పెడుతున్నారు.. అలా ఎప్పుడూ పొట్టి పొట్టి బట్టలు వేసుకుంటూ హాట్ ఫోజులు ఇస్తూ సోషల్ మీడియాలో ట్రెండింగ్ లో ఉంటుంది దిశా పటానిఈ హీరోయిన్ సినిమాల విషయానికి వస్తే.. దిశా పటాని మొదట సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది.తెలుగు సినిమా ద్వారానే.. మెగా హీరో వరుణ్ తేజ్ నటించిన లోఫర్ మూవీతో 2015లో సినీ ఇండస్ట్రీలోకి అరంగేట్రం చేసింది. ఈ సినిమా తర్వాత ఎంఎస్ ధోని: ది అన్ టోల్డ్ స్టోరీ అనే సినిమాలో నటించి గుర్తింపు తెచ్చుకుంది. అలా టాలీవుడ్ ద్వారా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చినప్పటికి ఎక్కువ గుర్తింపు మాత్రం బాలీవుడ్ సినిమాల ద్వారానే తెచ్చుకుంది. అలా బాలీవుడ్ లో ఈ హీరోయిన్ నటించిన భాగి–2, రాధే,యోధ,మలంగ్ వంటి సినిమాలు పేరు తెచ్చిపెట్టాయిగత ఏడాది దిశా పటాని బ్లాక్ బస్టర్ హిట్ అయినటువంటి కల్కి 2898 %ాణ% మూవీలో ఒక కీ రోల్ పోషించింది. దిశాపటాని అప్ కమింగ్ సినిమాల విషయానికి వస్తే ..వెల్కమ్ టు ద జంగిల్,మలంగ్ మూవీకి సిక్వెల్ గా వస్తున్న మలంగ్–2 వంటి బాలీవుడ్ సినిమాలతో పాటు తమిళంలో ఓ సినిమా చేస్తున్నట్టు తెలుస్తుంది.

## ఎట్టకేలకు పెళ్లి పీటలెక్కిన
# యంగ్ హీరోయిన్.. పోస్ట్

అందులో భాగంగానే పెళ్లికి వారం రోజులు ముందుగానే తమ పెళ్లి పనులకు సంబంధించిన ప్రతి విషయాన్ని కూడా అభిమానులతో పంచుకుంటూ ఉంటారు.%పెళ్లి.. మూడు ముళ్ళు.. ఏడడుగులు.. ఇద్దరి వ్యక్తుల మనసుల కలయిక.. జీవితంలో ఒకసారి చేసుకునే అత్యంత పవిత్రమైన ఈ పెళ్లి.. జీవితాంతం గుర్తుండి పోవాలని ఎంతోమంది కలలు కంటూ ఉంటారు. అందులో ప్రత్యేకించి సెలబ్రిటీల గురించి అయితే ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. కానీ కొంతమంది సెలబ్రిటీలు వైవాహిక బంధంలోకి అడుగు పెట్టడాన్ని చాలా థ్రిల్ ఫీల్ అవుతూ ఉంటారు. అందులో భాగంగానే పెళ్లికి వారం రోజులు ముందుగానే తమ పెళ్లి పనులకు సంబంధించిన ప్రతి విషయాన్ని కూడా అభిమానులతో పంచుకుంటూ ఉంటారుకానీ కొంతమంది సెలబ్రిటీలు సైలెంట్ గా వివాహం చేసుకొని ఆ తర్వాత అభిమానులకు తెలియజేస్తూ ఉంటారు. ఈ క్రమంలోనే ఒక యంగ్ బ్యూటీ.. అది కూడా అత్యంత సింపుల్ గా రిజిస్టర్ మ్యారేజ్ చేసుకొని ఈ విషయాన్ని అభిమానులతో పంచుకుంది. మరి ఆమె ఎవరో ఇప్పుడు చూద్దాం.ఆమె ఎవరో కాదు అమీర్ ఖాన్ లీడ్ రోల్ పోషిస్తూ ప్రేక్షకుల ముందుకు వచ్చిన చిత్రం దంగల్. ఈ సినిమాలో అమీర్ ఖాన్ కు రెండవ కూతురిగా నటించిన జైరా వాసిం. తాజాగా ఈమె పెళ్లి చేసుకుంది. ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా ప్రకటిస్తూ పెళ్లి జరిగినట్లు రెండు ఫోటోలను పంచుకుంది. ఒకటి రిజిస్టర్ పై సంతకం చేస్తున్నట్టు.. మరొక ఫోటోలో ముఖం చూపించకుండా అటు తిరిగి భర్తతో కలిసి..నెలవంకను చూస్తున్నట్లు ఆ ఫోటోలను షేర్ చేసింది. దీనితో సెలబ్రిటీలు, అభిమానులు ఈమెకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఇకపోతే ఈ ఫోటోలలో తన ముఖం కానీ తన భర్త ముఖం కానీ చూపించకుండా.. ఫోటోలు షేర్ చేయడంతో అభిమానులు అతడు ఎవరు? ఎలా ఉంటాడు? అని తెలుసుకోవడానికి తెగ ఆసక్తి కనబరుస్తున్నారుజైరా వాసిం కెరియర్ విషయానికి వస్తే.. 16 ఏళ్ల ప్రాయంలోనే అమీర్ ఖాన్ హీరోగా నటించిన దంగల్ సినిమాతో వెండితెరకు పరిచయమైంది. ఈ సినిమా ఇండస్ట్రీ హిట్ గా నిలవడమే కాకుండా ఇండియన్ బాక్స్ ఆఫీస్ వద్ద అత్యధిక కలెక్షన్లు సాధించిన చిత్రంగా నెంబర్ వన్ స్థానాన్ని దక్కించుకుంది. దాదాపు 2000 కోట్లకు పైగా కలెక్షన్లు వసూలు చేసింది. ఈ సినిమా రికార్డ్స్ ను బ్రేక్ చేయడానికి ఎన్ని సినిమాలు ప్రయత్నం చేస్తున్నా.. కుదరడం లేదు అని చెప్పవచ్చు. అలాంటి ఈ సినిమాలో చిన్నప్పటి గీత ఫోగట్ పాత్రలో నటించిన ఈమెకు.. జాతీయస్థాయిలో ఉత్తమ సహాయనటి అవార్డు కూడా లభించింది.ఆ తర్వాత సీక్రెట్ సూపర్ స్టార్ సినిమాలో కూడా నటించింది ఈ చిన్నది. ఈ చిత్రానికి కూడా నేషనల్ అవార్డు లభించడం గమనార్హం. ఈమె నటించిన మూడవ చిత్రం ద స్కై ఈజ్ పింక్. ఇదే ఆమె చివరి చిత్రం కూడా. అలా 2019లో ఇండస్ట్రీకి దూరమైన ఈమె సోషల్ మీడియా నుండి తన ఫోటోలను కూడా డిలీట్ చేసింది. అప్పటి నుంచి ఇండస్ట్రీకి కూడా దూరంగా ఉన్న ఈమె ఇప్పుడు సడన్గా పెళ్లి చేసుకుని అభిమానులను ఆశ్చర్యపరిచింది.



Chief In Editor By KANCHARLA ATCHUTA RAO PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA...D.NO. 1-96-3,LIG-239/5,SECTOR-5,MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. "RNI,Title-Code:-APTEL/25/A2169", PRINTED By CHAITANYAVARADHI PRINTERSD.NO. 3-9, BHARINIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL : kancharlamedi-apvtltd@gmail.com, CELL : 8374758811*